21-8Pg1exHMNWJQE.qxdO/P:21-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:00 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
శ్రీకాకుళం
: fb.com/vaartha Digital
Published from Srikakulam ,Visakhapatnam,Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,
21-8-2025 గురువారం సంపుటి: 31 సంచిక: 201 పేజీలు: 14 వెల: 6.50

**గాజాపై ఇజ్రాయెల్ మలిదశ పోరాటం**
**అఫ్గాన్ బస్సులో మంటలు.. 71 మంది దుర్మరణం**
5లో

# వచ్చే మార్చికి 10 లక్షల ఇళ్లు

## ఇళ్లులేని పేదలను గుర్తించేందుకు 15 రోజుల్లో సర్వే

## నెల రోజుల్లో 3 లక్షల కుటుంబాలకు గృహప్రవేశాలు

### - సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు


బుధవారం సచివాలయంలో జరిగిన గృహనిర్మాణ శాఖ సమీక్షలో సిఎం చంద్రబాబు నాయుడు

**విజయవాడ,ఆగస్టు 20.ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో ప్రతీ పేద కుటుంబానికి సొంతిల్లు ఉండాలని. ఇందుకోసం తలపెట్టిన గృహనిర్మాణ ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖపై అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. వచ్చే ఏడాది మార్చి నాటికి 10 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి కావాలనే లక్ష్యాన్ని ముఖ్యమంత్రి నిర్దేశించారు. వీటిలో 3 లక్షల ఇళ్లకు వచ్చే నెలలో గృహప్రవేశాలు జరగాలని స్పష్టం చేశారు. సంక్రాంతి కల్లా మరో 2 లక్షల ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలన్నారు. ప్రస్తుతం చేపట్టిన ప్రాజెక్టులను ఏ, బీ, సీ కేటగిరీలుగా విభజించి నిర్మాణం చేపట్టాలని సూచించారు. రాష్ట్రంలో ఇంకా ఇళ్లులేని పేద కుటుంబాలను గుర్తించి జాబితా రూపొందించాలని ఆదేశించారు. దీనిపై 15 రోజుల్లోగా సర్వే పూర్తి చేయాలన్నారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్లు పేద కుటుంబాలకు ఇస్తామన్న హామీ మేరకు అవసరమైన స్థలాలను గుర్తించాలన్నారు. పెద్ద కుటుంబాలకు ఉమ్మడి ఇళ్లు నిర్మించే యోచన చేయాలన్నారు. ఎన్టీఆర్ హౌసింగ్ పూర్తి చేసేందుకు విడతల వారీగా నిధులు ఇవ్వాలని చెప్పారు.

**త్వరలో 2,73,709 మంది లబ్దిదారులకు రూ.919 కోట్ల చెల్లింపు**

రాష్ట్రానికి పిఎంఎవై(అర్బన్)బిఎల్సీ, పిఎంఎవై (గ్రామీణ్), పిఎం జన్మాన్ కింద మొత్తం 18,59,504 ఇళ్లు మంజూరు కాగా, వీటిలో ఇప్పటికి 9,51,351 ఇళ్ల నిర్మాణం పూర్తయ్యింది. ఈ ఏడాది కాలంలోనే 2.81 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేసుకున్నాయి. వచ్చే నెలలో ఇంకో 19 వేల ఇళ్లు అందుబాటులోకి వస్తాయి.

ఈ ఏడాది కాలంలో గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2,013.50 కోట్లు ఖర్చు చేసింది. రాష్ట్రంలో 50 శాతానికి పైగా ఇళ్ల నిర్మాణం పూర్తయిన మొత్తం 4,305 లే అవుట్లలో రహదారులు, డ్రైనేజీలు తదితర మౌలికవసతుల కోసం రూ.3,296.58 కోట్ల వ్యయం కానుంది. కుప్పం నియోజకవర్గంలో 4,647 మంది గృహ నిర్మాణ లబ్దిదారులకు రూ.16.37 కోట్లు చెల్లించగా, రాష్ట్రంలోని 2,73,709 >>2


బుధవారం న్యూఢిల్లీలో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నామినేషన్ పత్రాలు సమర్పిస్తున్న రాధాకృష్ణన్

## ఎన్‌డిఎ ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్

# నామినేషన్ దాఖలు

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** ఎన్‌డిఎ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా సి.పి.రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలుచేశారు. బుధవారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీతోపాటు పలువురు కేంద్రమంత్రుల సమక్షంలో నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి సమర్పించారు. రాధాకృష్ణన్ నామినేషన్ దాఖలు చేసే సమయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ అధ్యక్షుడు, జెపి నడ్డా, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ వంటి అగ్రనేతలు ఆయన వెంట ఉన్నారు. కూటమిలోని కీలక నేతలంతా హాజరుకావడంతో ఈ కార్యక్రమానికి రాజకీయ ప్రాధాన్యత ఏర్పడింది. సెప్టెంబర్ 9వ తేదీన ఉపరాష్ట్రపతి ఎన్నిక జరగనుంది. లోకసభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీలో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ కూటమికి స్పష్టమైన మెజారిటీ ఉంది. ఈ నేపథ్యంలో రాధాకృష్ణన్ విజయం లాంఛనప్రాయమేనని రాజకీయ వర్గాలుభావిస్తున్నాయి. సంఖ్యాబలం దృష్ట్యా ఆయన ఎన్నిక ఏకపక్షంగానే జరగనుందని అంచనావేస్తున్నారు. ప్రతిపక్షాల ఉమ్మడి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డిని ఏకగ్రీవంగా ఎంపికచేసినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే ప్రకటించిన విషయం తెలిసిందే.

# స్టార్టప్‌లకు కొత్త ఊపిరి

## రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### అమరావతి సహా ఐదు చోట్ల ఆర్టీఐహెచ్ కేంద్రాలు

**విజయవాడ.ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలందరికీ ఉన్నత జీవన ప్రమాణాలు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. సంపద సృష్టితో పాటు పేదరిక నిర్మూలన ప్రధానమని, ప్రజలందరికీ మెరుగైన జీవన ప్రమాణాలే ప్రాధాన్యమన్నారు. ప్రభుత్వ విధానాలు రూపొందాలంటే వినూత్న ఆవిష్కరణలు ఎంతో అవసరమన్నారు. ఆవిష్కరణలు వినూత్నంగా, ఉన్నతంగా ఉంటేనే పోటీలో నిలబడగలం. నాణ్యమైన ఉత్పత్తులు తయారుచేసి అంతర్జాతీయ ప్రమాణాలు సాధించాలన్నారు. అమరావతిలో రతనాటాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు ప్రభుత్వ శ్రీకారం చుట్టింది. ఇన్నోవేషన్ హబ్‌ను లాంఛనంగా సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లు దీనిని ప్రారంభించారు. మంగళగిరిలోని మయూరి టెక్ పార్క్ ప్రాంగణంలో దాదాపు 50 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు అయ్యింది. ప్రపంచ అవసరాలు తీర్చే స్టార్టప్ కేంద్రంగా విలసిల్లేలా కార్యాచరణను సిద్ధం చేశారు.



బుధవారం అమరావతిలో ఇన్నోవేషన్ హబ్‌ను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు .ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రులు లోకేష్, వివిధ సంస్థల ప్రతినిధులు.

కుటుంబానికో పారిశ్రామికవేత్త నినాదాన్ని సాకారం చేయడంలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా గ్రిడ్ ప్రారంభిస్తున్నట్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం చంద్రబాబు తెలిపారు. అమరావతి కేంద్రంగా హబ్, తిరుపతి, విశాఖపట్నం, రాజమహేంద్రవరం, విజయవాడ, అనంతపురంలో స్పోక్‌లు ఏర్పాటు కానున్నాయని వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలు సాధించడంలో మన పరిశ్రమలు మెరుగైన ఫలితాలు సాధించాలి. ప్రభుత్వం, పరిశ్రమలు, పరిశోధనలు, ఎకో సిస్టం కలిసి పనిచేయాలి. అంతా కలిసి పనిచేస్తేనే అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఉత్పత్తులు సాధ్యం. సమస్యకు పరిష్కారం కనుగొంటే అందరికీ ఉపయోగపడుతుందన్నారు.సమస్య కాదు పరిష్కారంపై ఆలోచనలు చేయడం ఉత్తమ విధానమన్నారు. పి4 అమలు సహా నేను ఎన్నో వినూత్నఆలోచనలు పంచుకున్నా. నా ఆలోచనలు పంచుకున్నప్పుడు ఇది అసాధ్యమని చాలామంది విమర్శించారు. ఆచరణలో ఫలితాలను చూపి అంతా అసాధ్యమనుకున్నవి సుసాధ్యం చేసి చూపామన్నారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ప్రారంభించడం చరిత్రాత్మక ఘట్టమన్నారు. వినూత్న ఆలోచనలతో ముందు కొచ్చే పారిశ్రామికవేత్తలకు పారదర్శకంగా ప్రోత్సాహకాలుపోత్స హిస్తున్నామని వెల్లడించారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కీలకవేదిక కానుందని తెలిపారు. ఆలోచనలకు తగ్గ ఫలితాల సాధనే లక్ష్యంగా ఈ వేదిక పని చేస్తుందన్నారు. అమరావతిని కా ంటమ్ వ్యాలీ కేంద్రంగా తీర్చిదిద్దడంతో పాటు ఆవిష్కరణ ఆధారిత ఆర్థిక వ్యవస్థలకు ప్రామాణికంగా రూపొందిస్తారు. >>2



## ఢిల్లీ సిఎం రేఖా గుప్తాపై దాడి

### ప్రజల ఫిర్యాదులు స్వీకరిస్తుండగా ఘటన

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తాపై దాడి జరిగింది. సివిల్ లైన్స్‌లోని అధికారిక నవాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు బిజెపి వర్గాలు వెల్లడించాయి. 35 యేళ్ల వయసున్న ఓ వ్యక్తి ఈ దాడికి పాల్పడినట్లు తెలిపాయి. తొలుత అతడు కొన్ని పేపర్లను సిఎంకు అందించిన తర్వాత ఈ దాడికి పాల్పడినట్లు తెలుస్తోంది. ఈ ఘటనను బిజెపి ఢిల్లీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్‌దేవ్ ఖండించారు. పోలీసులు >>2

## అర్హులైన నేతన్నలకు 'ముద్ర' రుణాలు

### కొత్త చేనేత సహకార సంఘాలు ఏర్పాటు చేయండి: మంత్రి సవిత

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతదార్తప్రతినిధి:** అర్హులైన నేతన్నలందరికీ సకాలంలో ముద్ర రుణాలు అందజేయాలని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత ఆదేశించారు. చేనేత కుటుంబాలకు ఉచిత విద్యుత్ ఫలాలు అందజేసేలా గ్రామ స్థాయిలో అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. ఆప్కో ద్వారా అమ్మకాలు పెంచాలని, ముఖ్యంగా నూతన డిజైన్లతో తయారు చేసిన చేనేతదుస్తులపై సోషల్‌మీడియా ద్వారా వినియోగదారులకు ఎప్పటికప్పుడు సమాచారం అందించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి దిశా నిర్దేశం చేశారు. మంగళగిరిలో చేనేత, జౌళి శాఖ కమిషనరేట్‌లో బుధవారం ఆ శాఖాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కమిషనర్ రేఖారాణి చేనేత, జౌళి శాఖలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధికార్యక్రమాలపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. వన్ డిస్ట్రిక్ - వన్ ప్రొడెక్ట్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 36 ఉత్పత్తులు గుర్తించినట్లు వివరించారు. ఈసందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, వన్ డిస్ట్రిక్ - వన్ ప్రొడక్ట్‌గా కింద జిల్లాలో మరిన్ని ఉత్పత్తులను ఎంపిక చేయాలని సూచించారు. ఇటీవల కేంద్రం ప్రకటించిన ఓడీ ఓపీ అవార్డుల్లో 9 అవార్డుల ఎపికి రావడం ఆనందకరమంటూ అభినందించారు. వచ్చే ఏడాది మరిన్ని అవార్డులు వచ్చేలా కృషి చేయాలని. రాష్ట్రంలో క్లస్టర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో 93 వేల చేనేత కుటుంబాలకు 200 యూనిట్లు, మరమగ్గం కలిగిన 11,488 కుటుంబాలకు 500 యూనిట్లు అందజేస్తున్నామన్నారు. చేనేతలకు ఇచ్చే ఉచిత విద్యుత్‌పై విస్తృత ప్రచారం కల్పించాలన్నారు.

రాష్ట్రంలో చేనేత సహకార సంఘాల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సమాయత్తమవుతోందని మంత్రి సవిత వెల్లడించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. సహకార సంఘాల ఏర్పాటులో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. నూతన సహకార సంఘాల ఏర్పాటుపై తరుచూ సమీక్షలు చేయాలని కమిషనర్ రేఖారాణిని మంత్రి సవిత ఆదేశించారు.

2025-26లో ముద్ర రుణాలు ఎంతమందికి ఇచ్చినట్లు మంత్రి సవిత అడిగి తెలుసుకున్నారు. అర్హులైన నేతన్నలందరికీ ముద్ర రుణాల సకాలంలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు తమ పరిధిలో ఉన్న బ్యాంకర్లతో చర్చించి, రుణాల మంజూరు >>2

### ఎఐ సాయంతో 1, 2 గంటల్లో

# శ్రీవారి దర్శనం

## టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు


బుధవారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతున్న టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు

**హైదరాబాద్,ఆగస్టు20, ప్రభాతవార్త:** శ్రీవారి భక్తులకు టిటిడి గుడ్ న్యూస్ చెప్పింది. తిరుమల శ్రీవారి దర్శనం వేగంగా జరిగేలా చర్యలు తీసుకుంటోంది. ఈ విషయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. ఎఐ సాయంతో తిరుమల శ్రీవారి దర్శనం 1,2 గంటల్లోగా కల్పించేలా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. అలాగే తిరుమలలో కొత్త క్యాంటీన్లు, శ్రీవాణి దర్శనం వేళల మార్పు, విఐపి దర్శన సమయం గురించి హైదరాబాద్‌లో జరిగిన విలేకర్ల సమావేశంలో కీలక వివరాలు వెల్లడించారు. తిరుమల శ్రీవారి భక్తులకు టిటిడి శుభవార్త వినిపించింది. తిరుమలలో ఏటికేడు భక్తుల రద్దీ పెరుగుతోంది. శ్రీనివాసుడి దర్శనం కోసం విచ్చేస్తున్న భక్తుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. ఈ క్రమంలో తిరుమలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా టిటిడి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటోంది. అయితే విశేష పర్వదినాలు, ఉత్సవాలు, పండుగల సమయంలో తిరుమలలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంటోంది. దీంతో ఇలాంటి రోజులలో శ్రీవారి దర్శనానికి గంటలు గంటలు సమయం పడుతోంది.

ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకుని టిటిడి సరికొత్త ఆలోచన చేస్తోంది. దేవదేవుడి దర్శనం కోసం వచ్చే భక్తులకు వేగంగా దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతోంది. ఆర్టిఫిషియల్‌ఇంటెలిజెన్స్ సాయంతో గంటనుంచి రెండు గంటల్లో శ్రీవారి దర్శనం కల్పించేందుకు చర్యలు తీసుకుంటోంది. అలాగే తిరుమలలో త్వరలోనే కొత్త క్యాంటీన్లను ప్రారంభిస్తామని టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు వెల్లడించారు. టిటిడిలో పనిచేసే అన్యమత సిబ్బందిని బదిలీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. అలాంటి వారిని స్వచ్ఛంద పదవీ విరమణ పథకం కింద పంపించేలా ప్రణాళికలురచిస్తున్నట్లు వెల్లడించారు.

అలాగే సిబ్బంది ఎవరైనా అన్యమత ప్రచారంలో పాల్గొంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మరోవైపు తిరుమలలో శ్రీవాణి టికెట్ల దర్శన సమయాలు మారుస్తామన్న టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు.. ఉదయం శ్రీవాణి దర్శనం టికెట్లు తీసుకున్న భక్తులు సాయంత్రాని కల్లా శ్రీవారిని దర్శనం చేసుకునేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు.అలాగే తిరుమలలో విఐపి దర్శనాలను ఉదయం 8 నుంచి 8.30 గంటలకు ముగించేలా చర్యలు తీసుకుంటున్నట్లు టిటిడి ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు.



### అరెస్టయి, 30 రోజులు నిర్బంధంలో ఉంటే పిఎం, సిఎం, మంత్రులను తొలగించే బిల్లు

### 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టిన అమిత్‌షా

### తీవ్రంగా వ్యతిరేకించిన విపక్షం

### బిల్లు కాపీలు చించేసిన కాంగ్రెస్ సభ్యులు

### జెపిసి పరిశీలనకు బిల్లులు

# ప్రధానికైనా ఉద్వాసనే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు20:** దేశంలో నేరం చేస్తే ప్రధానికైనా ఉద్వాసనే జరిగేలా కేంద్ర ప్రభుత్వం బిల్లులను తీసుకొచ్చింది. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధాని, ముఖ్యమంత్రులు, మంత్రులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లుతో సహా మూడు బిల్లులను బుధవారం కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. ఈ సందర్భంగా ప్రతిపక్షాల నుంచి పెద్దఎత్తున నిరసన వ్యక్తమైంది. బిల్లుల కాపీలను చింపి అమిత్ షాపైకి విసిరారు. ప్రతిపాదిత బిల్లులు రాజ్యాంగం,సమాఖ్యవాదానికి వ్యతిరేకంగా ఉన్నట్లు విపక్షాలు ఆరోపించాయి. అయితే ఈ బిల్లులను హడావుడిగా తీసుకొచ్చారనే విమర్శలను కేంద్ర హోం మంత్రి అమిత్ షా తోసిపుచ్చారు. వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జెపిసి)పరిశీలనకు పంపనున్నట్లు ప్రకటించారు. నేరం చేస్తే ప్రధాని, సీఎంలు, మంత్రులకు సైతం ఉద్వాసన పలికేలా కేంద్రం ఈ మూడు కీలక బిల్లులను తీసుకువచ్చింది. ప్రతిపక్షాల ఆందోళనల మధ్యే బిల్లులను కేంద్ర హోం మంత్రి అమిత్ షాలోక్ సభలో ప్రవేశపెట్టారు. గవర్నమెంట్ ఆఫ్ యూనియన్ టెరిటరీస్ సవరణబిల్లు, 130వ రాజ్యాంగ సవరణబిల్లు, జమ్ముకశ్మీర్ పునర్వ్యవస్థీకరణ సవరణ బిల్లులుగా వాటిని పేర్కొన్నారు. ఈ సమయంలో అధికార విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది. కాంగ్రెస్ సహా విపక్ష పార్టీల ఎంపీలు బిల్లు కాపీలు చింపి సభలో విసిరారు. వెల్ దగ్గరికి వెళ్లి చింపిన బిల్లు ప్రతులను టిఎంసి ఎంపీలు విసిరారు.హోం మంత్రి అమిత్‌షా స్థానం వైపు >>2

## వినాయక మండపాలకు సింగిల్‌విండో విధానం: డిజిపి

**విజయవాడ ఆగస్టు 20, ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న వినాయక చవితి పండుగను దృష్టిలో పెట్టుకుని, వినాయక ఉత్సవ మండప నిర్వాహ కులు సింగిల్‌విండో విధానం ద్వారా, ఆన్‌లైన్లో అనుమతులు పొందడానికి వీలుగా ..ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ రూపొందించిన వినాయక ఉత్సవ్. వెబ్‌సైట్‌ను రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావడం జరిగిందని డిజిపి హరీష్ కుమార్ గుప్తాతెలిపారు. వినాయకఉత్సవ మండప నిర్వా హకులు ఆన్ లైన్లో తమ, తమవివరాలను నమోదు చేసుకుని ఎన్వోసి (నిరభ్యంతరపత్రం) పొందవ చ్చని తెలిపారు. మండప నిర్వాహకులు అనుమ తులుకోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకున్న వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్ ముఖ్యాధికారి మండ పాలు ఏర్పాటు చేసే ప్రాంతాలను పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా ఉన్న వినాయక ఉత్సవ మండపాలకు క్యూఆర్ కోడ్‌తో కూడినా ఎన్‌ఒసి (నిరభ్యంతర పత్రం) జారీ చేస్తారని డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. బహిరంగ ప్రదేశాలలో ఏర్పాటు చేసే వినాయక ఉత్సవ మండపాలకు మాత్రమే ఈ అనుమతులు అవసరం అని డిజిపి స్పష్టం చేశారు. ఈ సేవలు పూర్తిగా ఉచితమని ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ప్రజలు వినాయక నవరాత్రి ఉత్సవాలను సురక్షి తంగా, ఆనందంగా జరపుకునేందుకు, మండప నిర్వాహకులు పూర్తి పారదర్శకంగా, సులభతరంగా పోలీసు శాఖ అనుమతులు పొందేందుకు ఈ ఆన్ లైన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. నిర్వాహకులు వినాయక ఉత్సవ్ వెబ్‌సైట్ ద్వారా అనుమతులు పొందవల సిందిగా డిజిపి హరీష్ కుమార్ గుప్తా కోరారు.

## జైలునుంచి కాకాణి విడుదల

**నెల్లూరు క్రైం, ఆగస్టు 20, ప్రభాతవార్త:** గత 85 రోజులుగా జిల్లా కేంద్ర కారాగారంలో పలు కేసుల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి బుధవారం జైలు నుండి విడుదలయ్యారు. సోమవారం ఉన్నత న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసినప్పటికీ, ఉత్తర్వులు జైలు చేరడంలో ఆలస్యం కావడంతో మంగళవారం విడుదల కావాల్సిన కాకాణి ఎట్టకేలకు బుధవారం విడుదల అయ్యారు. విడుదల అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తనకున్న ఆస్తి ప్రజల అభిమానమేనని, జిల్లా కేంద్ర కారాగారం లోపల అందరూ వైఎస్సార్సీ వారేనని అన్నారు. జైలు అంటే భయపడాల్సిన అవసరం లేదని,చంద్రబాబు నాయుడు దయవల్ల జైల్లో వైఎస్సార్సీ వారితో >>2

## నీటి గుంటలో పడి ఆరుగురు విద్యార్థులు మృతి

### చిగిలి గ్రామంలో విషాదం

**కర్నూలు,ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి :** కర్నూలుజిల్లా ఆస్పరిమండలం చిగలి గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. బుధవారం నీటి కుంటలో ఆరుగురువిద్యార్థులు మృతి చెందారు. మృతి చెందిన వారంత స్తానిక ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థులు. ఈత కోసం వెళ్లిన విద్యార్థులు ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతు వ్యాత పడ్డారు. దీంతో కుటుంబీకుల రోదనలు మిన్నంటాయి. వివరాల మేరకు చిగిలి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు స్కూలువిడిచిన తరువాత ఎవరి ఇళ్లకు వారు వెళ్లిపోయారు. ఇంటిలో >>2



రాజీవ్ జయంతి సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలోని వీర్‌భూమి వద్ద నివాళులర్పిస్తున్న ప్రియాంక గాంధీ, వాద్రా తదితరులు

# ఢిల్లీ సిఎం రేఖా గుప్తాపై దాడి

>> దీనిపై దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తా తన అధికారిక నివాసంలో ప్రతివారం 'జన్ సున్‌వాయ్' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన ఓ యువకుడు కొన్ని పేపర్లను ముఖ్యమంత్రికి అందించాడు. అంతలోనే గట్టిగా అరుస్తూ సిఎంపై దాడి చేశాడు. దీంతో వెంటనే అప్రమత్తమైన వ్యక్తిగత భద్రతాసిబ్బంది నిందితుడిని అదుపులోకితీసుకున్నారు. అతడిని రాజ్‌కోట్‌కు చెందిన వ్యక్తిగా గుర్తించినట్లు సమాచారం. ఊహించని పరిణామంతో ముఖ్యమంత్రి షాక్‌కు గురైనట్లు తెలుస్తోంది. ఆమెను వెంటనే వైద్య పరీక్షల కోసం ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రిపై దాడిని రాజకీయ పక్షాలు ఖండించాయి. ఢిల్లీ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా మాట్లాడుతూ.. ఢిల్లీ ప్రజల కోసం తీవ్రంగా శ్రమిస్తోన్న ముఖ్యమంత్రిపై దాడిచేయడం దారుణమన్నారు. ఇది ప్రత్యర్థుల కుట్రకావచ్చని అనుమానం వ్యక్తం చేశారు. దీనిలో ఏదైనా రాజకీయ పార్టీ ఉందా? అన్న కోణంలోనూ దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత అతిశీ కూడా ఈ ఘటనను ఖండించారు. ప్రజాస్వామ్యంలో హింసకు చోటులేదన్నారు. నిందితులపై ఢిల్లీ పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి క్షేమంగా ఉన్నారని భావిస్తున్నామన్నారు. ఈ దాడిని ఖండించిన ఢిల్లీ కాంగ్రెస్.. దురదృష్టకమైన ఘటన అని పేర్కొంది. ముఖ్యమంత్రికే రక్షణ లేకుంటే సాధారణ మహిళల పరిస్థితి ఏమిటని ఢిల్లీ కాంగ్రెస్ అధ్యక్షుడు దేవందర్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు.





బుధవారం పార్లమెంటు వద్ద నిరసన ప్రదర్శన జరిపిన పలువురు ఎంపీలు

# స్టార్టప్‌లకు కొత్త ఊపిరి

>> ప్రపంచ మేధను ఆకర్షించి పెట్టుబడులు, ఇన్నోవేషన్ ఆధారిత విధానాలకు అధిక ప్రాధాన్యం ఇస్తారు. ఆవిష్కరణల్లో స్పోక్‌ల వారీ ప్రాధాన్యతలున్నాయి, వాటిలో అనంతపురంలో ఉత్పత్తి, ఆటోమోటివ్, టవిశాఖపట్నంలో సాఫ్ట్‌వేర్ సేవలు, ఫార్మా, మారిటైమ్‌లున్నాయి. విజయవాడకు మొబిలిటీ,పబ్లిక్ సెక్టార్,ఉత్పత్తిరంగంలో, రాజమహేంద్రవరంలో వ్యవసాయం,ఆక్వా ప్రాధాన్యతలున్నాయి. ముందున్న సవాళ్లకు తగ్గట్టుగానే అవకాశాలను అందిపుచ్చుకునే కార్యాచరణతో పని చేస్తు న్నట్లు చెప్పారు.

అమరావతి కేంద్రంగా ఏర్పాటయ్యే రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్... డీప్‌టెక్,, కృత్రిమ మేధ,సుస్థిర,సమ్మిళిత ఆవిష్కరణలకు వేదికగా నిలుస్తుంది. దీనిలో భాగంగా తిరుపతిలో ఆగ్రో ప్రాసెసింగ్,ఎలక్ట్రానిక్ మాన్యుఫాక్చరింగ్ డబుల్ ఇంజన్ సర్కార్ రాష్ట్రంలో పని చేస్తున్నందున దేశానికి ఎపి ఆవిష్కరణల హబ్‌గా అభివృద్ధి చెందాలని ఆకాంక్షి స్తున్నామన్నారు. వ్యాపారంఅంటే లాభాలు మాత్రమే కాదని విలువలు, మానవ త్వంతో కూడిన పని అని చాటిన మహనీయుడు రతన్ టాటా అని లోకేశ్ కొనియాడారు. అలాంటి మహోన్నత వ్యక్తికి ఈ వినూత్న ఆవిష్కరణల వేదికను అంకితమిస్తున్నట్లు తెలిపారు. వినూత్న నూతన ఆవిష్కరణలు సంస్కృతిగా మారాయని టాటా గ్రూప్ ఛైర్మన్ చంద్రశేఖరన్ స్పష్టం చేశారు. ఆ సంస్క ృతిని అందరికీ పరిచయం చేసే బాధ్యత సీఎం చంద్రబాబు తీసుకున్నారని అన్నారు. ప్రపంచీకరణలో సమస్యల పరిష్కారానికి నూతన ఆవిష్కరణలే కీలకమవుతు న్నాయని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా వైద్య, రక్షణ, ఆర్థిక ఇలా అనేక సమస్యల పరిష్కారానికి లక్ష్యాలను నిర్దేశించుకుని పనిచేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని తెలిపారు. సమస్యల పరిష్కార వేదికగా ఇన్నోవేషన్ హబ్ లు కీలకపాత్ర పోషించనున్నాయని ఆశాభావం వ్యక్తంచేశారు. రతన్ టాటా పేరుతో వినూత్న ఆవిష్కరణల వేదికకు శ్రీకారం చుట్టినందుకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు టీజీ భరత్, నాదెండ్ల మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లోకేష్ చొరవతో విద్యాశాఖకు అదనంగా నిధులు మంజూరు

**విజయవాడ,ఆగస్టు 20,ప్రభాతవార్త ప్రతినిధి:** సమగ్ర శిక్షణలో ఈ విద్యాసంవత్సరం గతంలో కంటే అదనంగా రూ.432.19 కోట్ల నిధులను రాష్ట్రానికి కేంద్రం మంజూరు చేసింది. మంత్రి లోకేష్ చొరవతో నిధుల కేటాయింపు విషయంలో రాష్ట్రానికి కేంద్రం అధిక ప్రాధాన్యతనిస్తోంది. సెకండరీ,సీనియర్ సెకండరీ పాఠశాలలను బలోపేతం చేయడానికి ఐసిటి లాబ్స్,సా ర్ట్ తరగతులు,సైన్స్ ల్యాబ్‌లఏర్పాటుకు కేంద్రం ఈసారి రూ.167.46కోట్ల అదనపు నిధులను మంజూరు చేసింది. దీంతో పాటు డైట్ కళాశాలలను సెంటర్స్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌గా మార్చడానికి గతంలో 50శాతం మాత్రమే నిధులు వచ్చాయి. ఈ ఏడాది రూ.45 కోట్లకు గాను 96 శాతం మేర రూ.43.23 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఆదివాసీ విద్యార్థులకు వసతి గృహాలకోసం రూ.11 కోట్లు మంజూరు చేసింది.

# అటవీశాఖ సిబ్బందిపై ఎమ్మెల్యే, అనుచరుల దాడి

## విధుల నిర్వహణకు ఆటంకం

## కిడ్నాప్ చేసి ఫారెస్ట్ సిబ్బందిని బంధించి జీపులో తీసుకెళ్లి దౌర్జన్యం

**పెద్దదోర్నాల, ఆగష్టు 20, ప్రభాతవార్త :** శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి, ఆయన అనుచరులు విధి నిర్వహణలో ఉన్న అటవీశాఖ సిబ్బందిని కొట్టి దాడి చేసి దౌర్జన్యంగా జీపులో కిడ్నాపు చేసి తీసుకెళ్లి ఊరంతా తిప్పి భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన కలకలం రేపుతుంది. స్థానికంగా ఈ ఘటన తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. ప్రజా ప్రతినిధిగా ఉండి, చట్టాన్ని కాపాడాల్సిన ఎమ్మెల్యేనే దాడికి తెగబడటం ప్రజాస్వామ్య వ్యవస్థకు చేటని అటవీశాఖ ఉద్యోగులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ఆయన అనుచరులు తీరు రౌడీయిజం తీరు భయభ్రాంతులకు గురి చేసిందని, అటవీ క్షేత్ర అధికారి ఇద్దరు బీట్ అధికారులు, ఇతర సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. అసభ్య పదజాలాన్ని ఉపయోగిస్తూ వారి వద్ద ఉన్న వాకిటాకీలు, సెల్ ఫోన్లు, నగదు ఇతర వస్తువులను దోచుకున్న తీరు భయానకం సృష్టించిందని, ప్రభుత్వ వాహనమైన అటవీ క్షేత్రాధికారులోనే సిబ్బందిని బంధించి శ్రీశైలం, సున్నిపెంట రోడ్లన్నీ తిప్పుకుంటూ దాడి చేశారని, అనంతరం గెస్ట్ హౌస్‌లో బంధించి చిత్రటహింసలకు గురి చేసి రాత్రి రెండుగంటలకు వదిలి పెట్టారని అన్నారు.

దాడికి గురైన ఉద్యోగు లంతా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ వర్గాలకు చెందిన వారే. ఈ సంఘటనపై అటవీ ఉద్యోగ సంఘాలు చెంచు గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాం. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీశాఖ మంత్రి పవన్ కల్యాణ్ వెంటనే స్పందించి దాడి జరిగిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆయ నను, అనుచర ముఠాను అరెస్టు చేయాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుడ్డ రాజశేఖర్‌రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. ఎమ్మెల్యే పదవికి బుడ్డా రాజశేఖర్ రెడ్డితో రాజీనామా చేయించాలని ఆంధ్ర ప్రదేశ్ జూనియర్ ఫారెస్ట్అధికారుల అసోసియేషన్ మార్కాపురం యూని యన్ అధ్యక్షుడు షేక్ కరిముల్లా, ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సుధాకర్, సంయుక్త కార్యదర్శి బాల కుమారి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు శివ, జెఫిలిప్ ఇన్‌ఛార్జీ డివైఆర్‌ఓ కే.చెన్నయ్య, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ప్రభు, ఎఫ్‌బీఓ వెంకటేశ్వర్లు బుధవారం పెద్దదోర్నాల అటవీశాఖ రేంజ్ కార్యాలయంలో జరిగిన విలేకర్ల సమావేశంలో డిమాండ్ చేశార. ఈ ఘటనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని అలా జరగని పక్షంలో తాము ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఇలాంటి భౌతిక దాడులు చేసి, దౌర్జన్యాలకు పాల్పడటం, దుర్భాషలాడడం ప్రజా ప్రాతినిధ్యానికి ఒక చెరగని మచ్చ అని అన్నారు.

అటువంటి వారు ఎమ్మెల్యేగా ఉండడం అనర్హులని, ఉద్యోగులందరం కలిసి రాష్ట్ర వ్యాప్తంగా చేపడతామని హెచ్చరించారు. నల్లమల అరణ్యంలోని శిఖరం ఫారెస్టు చెక్ పోస్టు వద్ద మంగళవారం రాత్రి 10గంటలకు చోటు చేసుకున్న ఈ సంఘటన సంచలనం సృష్టించింది. ప్రజా ప్రతినిధుల పేరుతో జరిగే ఇలాంటి దాడులను అరికట్టకపోతే భవిష్యత్తులో అటవీ సంపద, వన్య ప్రాణి సంపద రక్షణ కష్టతరమవుతుందని, ఇలాంటి దాడులు పునరావృతం అయితే అడవిని కాపాడడం ప్రశ్నార్థకమవుతుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## 'వ్యూహం' చిత్ర నిర్మాత దాసరి కిరణ్‌కుమార్ అరెస్ట్

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడ పటమట పోలీసులు ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో జరిగినదాడి కేసుల్లో వ్యూహం చిత్ర నిర్మాణ దాసరి కిరణ్‌కుమార్‌ను అరెస్ట్ చేసారు.కిరణ్‌కుమార్ తన సమీప బంధువు గాజుల మహేష్ దగ్గర సుమారు రూ.అయిదు కోట్లు అప్పు తీసుకున్నారు.ఈ మొత్తాన్ని చెల్లించాలని కోరుతూ మహేష్ తన కుటుంబ సభ్యులతో కలిసి కిరణ్ ఇంటికి వెళ్లారు.కిరణ్ ఆయనకు బాకీ చెల్లించక పోగా, వారిపై దాడి చేయించారు.దీనిపై మహేష్ విజయవాడ పటమట పోలీసులకు ఫిర్యాదు చేసారు.పోలీసులు కేసు నమోదు చేసి, బుధవారం కిరణ్‌కుమార్‌ను హైదరాబాద్‌లో ఉండగా అరెస్ట్ చేసారు.

# 'స్త్రీ శక్తి' పథకం విజయవంతం

## - మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

**విజయవాడ, ఆగస్టు 20,ప్రభాతవార్తప్రతినిధి:** స్త్రీ శక్తి పథకం రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలవుతుండటంపై సంతోషంగా ఉందని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అన్నారు. ఆర్టీసీ హౌస్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ఎప్పుడొస్తుందా అని మీడియా, ప్రతిపక్షాలు ఎదురు చూశాయన్నారు ఇప్పుడు సినిమా సక్సెస్ మీట్ లాగా, స్త్రీ శక్తి సక్సెస్ మీట్ నిర్వహించడం నాకు ఎంతో ఉత్సాహంగా ఉందని ఆయనఅన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలలో ఒకదాన్ని మించి ఒకటి ప్రజల ఆదరణ పొందుతున్నాయని తెలిపారు. వాటిలో ఎక్కువ మంది లబ్ధిదారులు ఉన్న పథకం స్త్రీ శక్తి అని, దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. స్త్రీ శక్తి పథకం ప్రారంభించి ఆరవ రోజుకే సుమారు 65 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణం చేసారని మంత్రితెలిపారు. ఇప్పటివరకు సుమారు ..25కోట్లు ఖర్చయిందని, ఆ మొత్తం మొత్తాన్ని ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తున్నామని వివరించారు.

ఘాట్ రోడ్ల విషయంలో మొదట్లో వచ్చిన కొన్ని విమర్శలను గంటల్లోనే పరిష్కరించామని చెప్పారు. ప్రతిపక్షాల్లో ఉన్న మాజీ ఎమ్మెల్యేలు కూడా స్త్రీ శక్తి పథకం అమలును కొనియాడటం రాష్ట్ర ప్రభుత్వానికి గర్వకారణమని తెలిపారు. త్వరలోనే 750 ఎలక్ట్రిక్ ఏసీ బస్సులు రానున్నాయని, రాబోయే 4 ఏళ్లలో 2500 ఎలక్ట్రిక్ బస్సులు ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. తిరుమల మినహా రాష్ట్రంలోని అన్ని ఘాట్ రోడ్లలో మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందని స్పష్టం చేశారు.రాష్ట్ర బోర్డర్ ప్రాంతాల్లో ఉన్న సమస్యలను వారం రోజుల్లో పరిష్కరిస్తామని మంత్రి మండిపల్లి తెలిపారు. కండక్టర్ల కొరత అంశం తమ దృష్టికి వచ్చిందని, తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

పురుషులు ఇబ్బందులు పడుతున్నారనే అంశంపై ఇప్పటివరకు ఎలాంటి ఫిర్యాదులు రాలేదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో మహిళలకు ప్రత్యేక గుర్తింపుకోసం స్మార్ట్ కార్డ్ జారీ చేసే ఆలోచన ఉందని మంత్రి ప్రకటించారు. పెట్టుబడిదారులను రాష్ట్రానికి ఆకర్షించడంలో భాగంగా మాత్రమే భూములను కేటాయిస్తున్నామని, ఆ భూములు పూర్తిగా ఏపీఎస్ఆర్టీసీ ఆధీనంలో ఉన్నవే అని స్పష్టం చేశారు.ఈ పథకం అమలు చేయగలగడం మా పూర్వ జన్మ సుకృతంగా భావిస్తున్నాం. స్త్రీశక్తి భారంకాదు, ఇదిరాష్ట్ర ప్రభుత్వ బాధ్యత. మహిళలఆశీస్సుల వలననే చంద్రబాబు గారు నాలుగోసారి సిఎం అయ్యారు. మహిళల కోసం ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వకారణం అని అన్నారు.

# ప్రధానికైనా ఉద్వాసనే!

>> కూడా విసిరారు. గుజరాత్ హోంమంత్రిగా ఉన్న సమయంలో అమిత్ షా అరెస్టయిన అంశాన్ని కాంగ్రెస్ ఎంపీ కెసి వేణుగోపాల్ లేవనెత్తారు. దీన్ని అమిత్ షా ఖండిస్తూ అరెస్టుకు ముందే నైతిక కారణాలతో తాను రాజీనామా చేశానని, కోర్టు నిర్దోషిగా ప్రకటించాకే ప్రభుత్వంలో చేరానని స్పష్టంచేశారు. తీవ్రమైన నేరారోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ, రాజ్యాంగ పదవుల్లో కొనసాగడం తగదని హితవు పలికారు.ప్రతిపాదిత బిల్లులను అమిత్ షా, సంయుక్త పార్లమెంటరీ కమిటీకి సిఫారసు చేశారు. ఈ బిల్లులపై విపక్ష సభ్యులకు అభ్యంతరాలుంటే జెపిసికి వెల్లడించాలని సూచించారు. ఈ క్రమంలో ప్రతిపక్షాల నిరసనలు తెలిపాయి.ఈ గందరగోళం మధ్యలోనే అమిత్ షా మూడు బిల్లుల కోసం ప్రవేశపెట్టిన తీర్మానానికి లోక్‌సభ ఆమోదం తెలిపింది. దీంతో విపక్షాలు వెల్‌లోకి దూసుకురాగా, సభ వాయిదా పడింది. అయినప్పటికీ ప్రతిపక్ష ఎంపీలు ఆందోళనలు చేశారు.ఇక ఈ బిల్లులు ప్రకారం, ఐదేళ్ల జైలు శిక్ష పడే కేసుల్లో వరుసగా 30 రోజులు అరెస్ట్ లేదా నిర్బంధంలో ఉంటే ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు 31వ రోజున తమ పదవిని కోల్పోతారు. ఒకవేళ ఎవరైనా మంత్రి పదవిలో ఉండి అరెస్టైతే వారిని తొలిగించేందుకు 30 రోజుల్లోపు రాష్ట్రపతికి ప్రధాని సిఫారసు చేయకపోయినా 31వ రోజు సదరు మంత్రి పదవిని కోల్పోతారు. ఒక వేళ ప్రధాని 30 రోజుల పాటు అరెస్టైతే ఆయన 30 రోజుల్లోపు రాజీనామా చేయకున్నా 31వ రోజున పదవి కోల్పోతారు. ఈ నేపథ్యంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ బిల్లుపై సోషల్ మీడియా వేదికగా వివరణ ఇచ్చారు. రాజకీయాల్లో నైతిక విలువలను పునరుద్ధరించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఈ కీలక బిల్లు తెచ్చిందని స్పష్టం చేశారు. అరెస్ట్ అయి జైల్లో ఉన్న వ్యక్తులు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి లేదా మంత్రులు వంటి ఉన్నత రాజ్యాంగ పదవుల్లో కొనసాగకుండా నిరోధించేందుకు ఉద్దేశించిన మూడు రాజ్యాంగ సవరణ బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టినట్టు వెల్లడించారు. స్పీకర్ అనుమతితో సభ ముందు ఈ బిల్లులను ఉంచినట్లు ఆయన తెలిపారు.

**బిల్లుల్లోని ప్రధాన నిబంధనలు ఇవే: అమిత్ షా**

1. జైల్లో ఉంటే పదవిలో కొనసాగలేరు

ఏదైనా కేసులో అరెస్ట్ అయి జైలులో ఉన్న వ్యక్తి.. ప్రధానమంత్రి, ముఖ్యమంత్రిగా గానీ, కేంద్ర లేదా రాష్ట్ర మంత్రిగా గానీ తన విధులను నిర్వర్తించలేరు. వారు తమ పదవిలో కొనసాగడాన్ని ఈ బిల్లులు పూర్తిగా నిరోధిస్తాయి.

2. 30 రోజుల గడువు

అరెస్టయిన రాజకీయ నాయకుడు 30 రోజుల్లోగా బెయిల్ పొందడంలో విఫలమైతే, 31వ రోజున వారిని పదవి నుంచి తప్పించాల్సి ఉంటుంది. ఒకవేళ ప్రధానమంత్రి లేదా ముఖ్యమంత్రి వారిని తొలగించకపోతే, చట్టప్రకారం వారు ఆ పదవిలో కొనసాగే అర్హతను వాటంతట అవే కోల్పోతారు. అయితే, న్యాయ ప్రక్రియ ద్వారా బెయిల్ పొందిన తర్వాత తిరిగి వారిని ఆ పదవుల్లో నియమించేందుకు అవకాశం ఉంటుంది.

3. నైతిక విలువల పరిరక్షణే లక్ష్యం రాజ్యాంగాన్ని రూపొందించిన సమయంలో, నేతలు అరెస్ట్ అయిన తర్వాత కూడా నైతిక బాధ్యతతో రాజీనామా చేయరని బహుశా మన రాజ్యాంగ నిర్మాతలు ఊహించి ఉండరని అమిత్ షా వ్యాఖ్యానించారు. ఇటీవల కాలంలో కొందరు ముఖ్యమంత్రులు, మంత్రులు అరెస్ట్ అయినా రాజీనామా చేయకుండా జైలు నుంచే ప్రభుత్వాలను నడుపుతున్న దిగ్భ్రాంతికరమైన సంఘటనలు దేశం చూసిందని ఆయన గుర్తుచేశారు. ఈ జాడ్యంపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, రాజకీయాల్లో దిగజారుతున్న ప్రమాణాలను దృష్టిలో ఉంచుకునే ఈ బిల్లులను తీసుకొచ్చినట్లు ఆయన వివరించారు. ఈ సందర్భంగా, ఒక మంత్రి, ముఖ్యమంత్రి లేదా ప్రధానమంత్రి జైలు నుంచి ప్రభుత్వాన్ని నడపడం సరైనదేనా? అనే విషయాన్ని దేశ ప్రజలు తేల్చుకోవాలని అమిత్ షా అన్నారు.

## వారం - వర్జ్యం

21-08-2025, గురువారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, కృష్ణపక్షం
త్రయోదశి మ.12.48
పుష్యమి రా.12.11
వర్జ్యం : మ1.03-2.39
దు.ఉ.10.05-10.55, 2) మ.3.08-3.58
శుభసమయం: ఉ6.30-8.30
రాహుకాలం - మ.1.30-3.00

## వార్తాఫలం

**మేషం :** బంధువుల నుండి వచ్చిన ఆనందం కలిగిస్తుంది. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**వృషభం :** ఇంటర్వ్యూలకు హాజరవుతారు. షేర్లు, భూముల క్రయవిక్రయాలలో ప్రోత్సాహం లభిస్తుంది.

**మిథునం:** ధైర్యం, పట్టుదలతో ముందుకు సాగుతారు. రుణాలు తీరుస్తారు.

**కర్కాటకం :** ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదురుతాయి. వాహన సౌఖ్యం.

**సింహం:** భూమి, ఇళ్ల కొనుగోలు యత్నాలు సాగిస్తారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభిస్తాయి.

**కన్య :** ఉద్యోగులకు హోదాలు కలుగుతాయి. కళలు, రాజకీయ రంగాల వారికి అన్ని విధాలా అనుకూలిస్తాయి.

**తుల :** చిన్న చిన్న నిర్మాణపనులకు పన్నులు కట్టడానికి ధనం ఖర్చుచేయవలసి వస్తుంది.

**వృశ్చికం:** వృత్తి వ్యాపారాలలో చెప్పుకోదగిన ఒడిదుడుకులు ఉండవు. ధనలాభం.

**ధనుస్సు:** సెంటిమెంటు వస్తు భద్రతపట్ల జాగ్రత్తలు పాటించండి. సోదరుల కలయిక.

**మకరం:** మీ వెంటే ఉంటూ మీ వైరి వర్గానికి సహాయసహకారాలు అందించే వారిని గుర్తిస్తారు.

**కుంభం:** కీలక వ్యవహారాలలో గోప్యతను వహించి లాభపడతారు. వస్తులాభం.

**మీనం :** దగ్గరి బంధువులతో చర్చించి ఒక శుభకార్యాన్ని ఖరారుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వచ్చే మార్చికి 10 లక్షల ఇళ్లు

>> మంది లబ్దిదారులకు రూ.919.29 కోట్లు త్వరలో చెల్లించనుంది. పిఎం జన్మాన్ కింద నిర్మించిన 15,753 ఇళ్లకు రూ.100 కోట్లు, పీఎంఏవై గ్రామీణ్ కింద నిర్మించిన 15,582 ఇళ్లకు రూ.75 కోట్ల నిధులు మంజూరు చేయనుంది. మరోవైపు పీఎంఏవై అర్బన్ కింద ఇళ్లు మంజూరైనప్పటికీ 1,84,510 మంది లబ్దిదారులు ఇంకా గృహ నిర్మాణం చేపట్టలేదని అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

**తుది దశకు 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం**

2018లో 104 పట్టణ స్థానిక సంస్థల్లో 4,54,706 టిడ్కో ఇళ్లకు టెండర్లు పిలవగా, వీటిలో ప్రస్తుతం 1,77,546 ఇళ్లు పూర్తయ్యాయి. వీటిలో 300 చ.అ. విస్తీర్ణం కలిగిన 45,848 ఇళ్లు, 365 చ.అ. విస్తీర్ణం ఉన్న 12,550 ఇళ్లు, 430 చ.అ. విస్తీర్ణం ఉన్న 25,172 ఇళ్లు... మొత్తం 83,570 ఇళ్లను లబ్దిదారులకు ప్రభుత్వం అందించింది. మరో 84,094 టిడ్కో ఇళ్ల నిర్మాణం తుది దశకు చేరిందన్నారు.

# జైలునుంచి కాకాణి విడుదల

>> ఎక్కువ సమయం గడిపే అవకాశం వచ్చిందని అన్నారు. హైకోర్టు బెయిలు మంజూరు చేసిన తర్వాత కూడా ఉద్దేశపూర్వకంగానే విడుదల ఆలస్యం చేశారని ఆరోపించారు. తన కోసం మంగళవారం సాయంత్రం ప్రజలు వచ్చారని, బుధవారం ఉదయం కూడా వచ్చారు ప్రజల అభిమానం మర్చిపోలేనిదని భావోద్వేగానికి గురయ్యారు. జిల్లాలో రెండు సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన వ్యక్తిని ఇన్ని రోజులు జైల్లో ఉంచడం చరిత్రలో ఇదే మొదటిసారని పేర్కొన్నారు. తనపై 6 సోషల్ మీడియా కేసులు పెట్టారని, ఓట్లు వేస్తే లిక్కర్ ఇస్తా అని తాను చెప్పానంటూ హాస్యాస్పదంగా లిక్కర్ కేసులను నమోదు చేశాని ఆరోపించారు. జైల్లో వేసినంత మాత్రాన మనోధైర్యం కోల్పోలేదని, తాను ఆరోగ్యంగానూ మానసికంగా ధైర్యంగానూ ఉన్నట్లు పేర్కొన్నారు. సోమిరెడ్డి, ఆయన కొడుకు చేసే తప్పులను కచ్చితంగా ఎత్తిచూపుతానని స్పష్టం చేశారు.

# 'ముద్ర' రుణాలు

>> ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ఏడాది డిసెంబర్ నాటికి నిర్దేశించిన లక్ష్యంలో 70 శాతం మేర ముద్ర రుణాలు అందించాలని స్పష్టంచేశారు. లబ్ధిదారుల ఎంపికలో ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకోవాలని మంత్రి సవిత తెలిపారు. రాష్ట్రంలో ఉన్న 92 ఆప్కో షో రూమ్‌ల ద్వారా అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సవిత ఆదేశించారు. ఆప్కో షో రూమ్‌ల ద్వారా గతేడాది 35.60 కోట్ల అమ్మకాలు జరిగాయన్నారు. ఈఏడాది అమ్మకాలు మరింత పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. కస్టమర్లకు వేగవంతమైన సేవలు అందించాలని, షో రూమ్‌లను ఆకర్షించేలా తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. నూతన డిజైన్లతో రూపొందించిన దుస్తులను షో రూమ్‌ల్లో ప్రదర్శనగా పెట్టాలన్నారు. ముఖ్యంగా ఈ కామర్స్ ద్వారా అమ్మకాలు పెంచాలన్నారు. చేనేత దుస్తుల సోషల్ మీడియా ద్వారా చేనేత దుస్తులపై విస్తృతంగా ప్రచారం కల్పించాలన్నారు. ఎయిర్ పోర్టుల్లో ఉన్న ఆప్కో షో రూమ్ ల్లో చేనేత దుస్తులతో పాటు హస్త కళా రూపాలను కూడా అమ్మకానికి పెట్టాలని మంత్రి సవిత ఆదేశించారు.

# ఆన్‌లైన్ గేమ్‌లపై నిషేధం

## కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం

**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** డబ్బులతో ముడిపడిన ఆన్‌లైన్ గేమింగ్ నిర్వహణను నిషేధించే కీలక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. 'ది ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు-2025' పేరిట తీసుకొచ్చిన ఈబిల్లును కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటిశాఖమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. మూజువాణి ఓటుతో ఈ బిల్లు ఆమోదం పొందింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌యాప్‌లకు కొంతమంది బానిస కావడం, మనీలాండరింగ్, ఆర్థిక మోసాల వంటివి ఇటీవల కాలంలో పెరిగిపోయిన నేపథ్యంలో కేంద్రం ఈ బిల్లును ప్రవేశపెట్టింది. ఆన్‌లైన్ గేమ్స్, ఇ-స్పోర్ట్స్ మధ్య విభజన చూపించేలా బిల్లును రూపొందించారు. నిబంధనల్ని ఉల్లంఘించి ఆన్‌లైన్ గేమ్స్ అందిస్తున్న వారికి మూడేళ్ల వరకు జైలుశిక్ష లేదా రూ. కోటివరకు జరిమానా లేదా ఆరెండూ విధించాలని ప్రతిపాదించారు. సంబంధిత అడ్వర్టయిజ్‌మెంట్లలో భాగం పంచుకున్న వారికి గరిష్ఠంగా రెండేళ్ల జైలుశిక్ష, రూ. 50 లక్షల వరకు జరిమానా విధిస్తారు. వీటి ఆర్థిక లావాదేవీల్లో ప్రమేయం ఉన్నవారికీ గరిష్ఠంగా మూడేళ్ల శిక్ష, రూ. కోటి వరకు జరిమానా వేస్తారు. ఆన్‌లైన్ మనీ గేమ్స్ ఆడేవారిని నేరస్థులుగా కాకుండా.. బాధితులుగా ఈ బిల్లులో పేర్కొన్నారు. మరోవైపు.. ఈ బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్రనష్టం కలుగుతుందని ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు లేఖ రాసింది. గేమింగ్‌పై నిషేధం విధించే కంటే.. నియంత్రణ ఉంచాలని సూచించింది.

## ప్రకాశం బ్యారేజీ వద్ద కొనసాగుతున్న

# మొదటి ప్రమాద హెచ్చరిక

**విజయవాడ.ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం బ్యారేజి వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతున్నదని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి ప్రఖర్ జైన్ పేర్కొన్నారు. ప్రస్తుత ఇన్ ఫ్లో, ఔట్ ఫ్లో 4.92 లక్షల క్యూసెక్కులుగా ఉంది. గోదావరిలో నీరు ప్రవహిస్తున్నది. భద్రాచలం వద్ద నీటిమట్టం 42.2 అడుగులు ఉంది ప్రభావిత ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండాలని జిల్లా అధికార యంత్రాంగం హెచ్చరించింది. సహాయక కార్యకలాపాలకు రూ.16 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. రక్షణ చర్యలకు ఎస్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేశారు. కృష్ణా నదిపరీవాహక లంక గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. వాగులు/కాలువలు దాటే ప్రయత్నం చేయరాదని పేర్కొన్నారు. కృష్ణా నదికి విస్తృతంగా వచ్చి చేరుతున్న దృష్ట్యా ప్రకాశం బ్యారేజీ ఎగువ నుంచి దిగువకు ఉన్న లోతట్టు ప్రాంతాలను అధికార యంత్రాంగం అప్రమత్తం చేసింది. ఇప్పటికే ముంపు ప్రమాదం ఉన్న గ్రామాల ప్రజలను పునారావాస కేంద్రాలకు తరలించారు.ఈ సాయంత్రానికి ఆనకట్ట వద్ద వరద నీరు తగ్గుముఖం పడుతుందని అధికారులు తెలిపారు. మరో వైపు గోదావరి నదికి వరద భారీగానే చేరింది.ధవళేశ్వరం బ్యారేజీ ప్రాంతంలోను,రాజమండ్రి వంతెన సమీపంలో పెరుగుతున్న వరదను దృష్టిలో ఉంచుకుని అనేక సహాయక చర్యలను సన్నద్ధం చేసారు.

# ఆరుగురు విద్యార్థులు మృతి

>> స్కూల్ బ్యాగులు పెట్టిన అనంతరం గ్రామ శివారులోని హైస్కూల్ శివారులోని బిల్డింగ్ నిర్మాణపు పనులు జరుగుతున్న సమీపంలోని నీటి కుంటలో సరదాగా ఈత కొట్టడానికి శశికుమార్, కిన్నెరసాయి, భీమా, సాయికిరణ్, వీరేంద్ర, మహాబాబు, ధుర్గాప్రసాద్ మొత్తం ఏడు మంది విద్యార్థులు ఈతకు వెళ్లారు. ఇటీవలే కురిసిన భారీ వర్షాలకు కుంటలోకి భారీ వర్షం నీరు చేరడడంతో కుంటలో ఈతకు దిగిన ఆరుగురు విద్యార్థులు శశికుమార్, కిన్నెరసాయి, భీమా, సాయికిరణ్, వీరేంద్ర, మహాబాబు నీటి కుంటలో మునిగిపోయారు. గమనించిన మరో విద్యార్థి ధుర్గాప్రసాద్ సమీపంలోని గ్రామంలోకి చేరుకొని జరిగిన విషయాన్ని గ్రామస్తులకు సమాచారాన్ని తెలియజేశాడు. గ్రామస్తులు వచ్చి నీటికుంటలో చిక్కుకు పోయిన 6 మంది మృత్యుదేహాలను వెలికి తీశారు. విషయం తెలుసుకున్న సిఐ గంగాధర్ పోలీసు సిబ్బందితో గ్రామానికి వెళ్లి సంఘటనా స్థలాన్ని పరిశీలించి విచారణ చేపట్టారు. అలాగే పత్తికొండ ఆర్డీవో భరత్‌నాయక్, తహాసిల్దార్ రామేశ్వర్‌రెడ్డి, ఎంపిడివో గీతావాణీ చిగలి గ్రామాన్ని సంధర్శించి ప్రమాదం జరిగిన ఘటనా వివరాలను అధికారులు తమ గ్రామస్తులను, విద్యార్థుల కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. నీటి కుంటలో పడి మృతి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులను గడప గడపకు వెళ్లి ఓదార్చారు. హైస్కూల్ నిర్మాణపు పనులు జరుగుతున్న కొండ సమీపంలో అక్రమంగా గరుసును తోలడంతో పెద్దగుంత ఏర్పడి ఈ రోజు 6 మది విద్యార్థుల మృతికి కారణమైందన్నారు.

**రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లిచాలి: ఎమ్మెల్యే విరుపాక్షి**

చిగలి గ్రామంలో ఈతకు వెళ్లి మృత్యువాత పడ్డ విద్యార్థుల మృతుల కుటుంబానికి రూ.50లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని బూషినేని విరుపాక్షి ప్రభుత్వాన్ని కోరారు.

# అనర్హులను ఏరివేసేందుకే సదరం సర్టిఫికెట్ల పునఃపరిశీలన



## - మంత్రి కొలుసు పార్థసారధి

**సచివాలయం,ఆగస్టు 20,ప్రభాతవార్త:** బోగస్ సదరం సర్టిఫికేట్లతో దివ్యాంగుల ఫించన్లను పొందే అనర్హులను ఏరివేసేందుకే సదరం సర్టిఫికెట్ల పునఃపరిశీలన కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖమంత్రి కొలుసు పార్థసారధి స్పష్టం చేశారు.గతంలో ఉన్న అర్హతలను బట్టే సర్టిఫికెట్ల పునః పరిశీలన జరుగుతుందని, అర్హతను మార్చి ఫించనుదారులకు అన్యాయం చేసే విధంగా కూటమి ప్రభుత్వం ఏ మాత్రం ప్రవర్తించడం లేదని ఆయన తెలిపారు. బుధవారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా ఫించను పథకం క్రింద దివ్యాంగులకు ప్రభుత్వం ఇచ్చే రూ.6000ల ఫించన్ గత ప్రభుత్వ హయాంలో అనర్హులకు కూడా మంజూరు చేసి దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు.రాష్ట్రంలో మొత్తం 7.86లక్షల మంది దివ్యాంగ ఫించన్లు పొందడం జరుగుతుందని,వారిలో 5.10లక్షల మందికి చెందిన సదరం సర్టిఫికేట్లను పున:పరిశీలించేందుకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. అయితే ఇప్పటివరకు 4.50 లక్షల మంది వారి సర్టిఫికేట్లు తనిఖీ చేయించుకోగా వారిలో దాదాపు ఒక లక్ష మంది అనర్హులు ఉన్నట్లు గుర్తించడమైందన్నారు.అదే విధంగా మిగిలిన వారు తమ సర్టిఫికెట్లు రీవెరిఫై చేయించుకునేందుకు ముందుకు రాలేదన్నారు. వీరందరికి మరోసారి నోటీసులు జారీ చేస్తామని,అప్పటికీ వారు ముందుకు రాకపోతే వారి ఫించన్లు నిలుపుదల చేస్తామని తెలిపారు.అయితే వైద్యులు ఎవర్నైనా ఇబ్బంది పెట్టినట్లు దృష్టికొస్తే వారు మరోసారి తమ అర్జీని మండలాభివృద్ధి అధికారికిగాని, మున్సిపల్ కమీషనర్ కు గాని అందజేసినట్లయితే మరోసారి వారి అర్హతను పరిశీలించడం జరుగుతుందన్నారు. అన్ని జిల్లాల్లో సదరం సర్టిఫికెట్ల రీవెరిఫికేషన్ జరిగిందని,అయితే అత్యధికంగా పులివెందులలోనే 1708మంది బోగస్ ఫించను దారులు ఉన్నట్లు గుర్తించడమైందన్నారు.అదే విధంగా మచిలీపట్నంలో 1539మంది, చంద్రగిరిలో 1604మంది బోగస్ ఫించను దారులను గుర్తించడమైందన్నారు. అదేవిధంగా అత్యల్పంగా కాకినాడలో 19మంది,విశాఖ దక్షిణ నియోజకవర్గంలో 39మంది మరియు తాడికొండలో 55మంది బోగస్ ఫించను దారులను గుర్తించడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం రూ.3వేలు ఫించను ఇస్తానని హామీ ఇచ్చి ఘోరంగా మోసం చేయడం జరిగిందని,అయితే తమ ప్రభుత్వం రూ.3వేల నుండి రూ.4వేలకు పెంచడమే కాకుండా అధికారంలోకి వచ్చే మూడు మాసాల ముందు నుండే పెంచిన ఫించను ఎరియర్స్ ను కూడా ఫించనుదారులకు చెల్లించడం జరిగిందన్నారు. తమ కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు రూ.6వేలు,మంచంపట్టి నుండి లేవలేని అంగవికలురకు రూ.15వేలు,దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రూ.10వేలు ఫించన్ తమ ప్రభుత్వం అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఇమేజ్ ను డ్యామేజ్ చేసే విధంగా ప్రధాన ప్రతిపక్ష పార్టీ విష ప్రచారం చేస్తుందని ఇది దురదృష్టకరమన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిపై గత ప్రభుత్వం ఉన్న దేశంలో ఎటువంటి అభివృద్ది పనులు నిర్వహించక పోవడం వల్లే నేడు రాజధాని ప్రాంతం ముంపుకు గురవ్వడానికి కారణ మన్నారు. రాజధాని ప్రాంతంలో భవిష్యత్తులో జరిగే నిర్మాణాలు,కట్టడాలు ఏ మాత్రం వరద నీటికి గురవ్వకుండా ఉండేందుకు అవసరమైన వరద నీటి పారుదల వ్యవస్థలను ప్రభుత్వం ప్రణాళికా బద్దంగా నిర్మిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

# మహిళలకు భద్రతా కవచంలా శక్తి యాప్

## - మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

**విజయవాడ,ఆగస్టు 20,ప్రభాతవార్తప్రతినిధి:** మహిళలకు భద్రతా కవచంలా శక్తి యాప్ ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ పేర్కొన్నారు. విజయవాడ కెబిఎన్ కళాశాలలో "మహిళల సంక్షేమం భద్రత, రక్షణ సాధికారికతపై" అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళల హక్కులు, భద్రత, సాధికారికతే మహిళా కమిషన్ లక్ష్యమని చెప్పారు. మహిళలు, బాలికలు శక్తి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఇటీవల సైబర్ నేరాలు అనే కొత్త ముప్పు పొంచి ఉందని, మహిళలు, డిజిటల్ భద్రతా చైతన్యం పెంపొందించుకోవాలన్నారు. అవసరమైన సమయంలో ప్రభుత్వ హెల్ప్‌లైన్స్, చట్టపరమైన రక్షణకు ఉపయోగించు కోవాలన్నారు. సోషల్ మీడియాలో మహిళలపై వేధింపులు జరుగుతున్నాయని, నకిలీ ఖాతాలు సృష్టించి అవమానాలు చేయడం, వ్యక్తిగత ఫోటోలు, వీడియోలు దుర్వినియోగం చేయడం వంటి వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలు, ప్రత్యేక రక్షణ కోసం 181 హెల్ప్‌లైన్ ద్వారా తక్షణ సహాయం పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యురాలు రాధాకుమారి, మహిళా కమిషన్ కార్యదర్శి అనూరాధ, వన్‌స్టాఫ్ సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు.

# తిరుమల సమాచారం

## పూర్ణాహుతితో ముగిసిన సాంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం



**తిరుమల,ఆగస్టు 20ప్రభాత వార్తప్రతి నిధి:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందు భక్తుల ఐశ్వర్యం, ఆయురారోగ్యం, సంపదలు కాంక్షిస్తూ చేపట్టిన సంగోపాంగ శ్రీనివాస విశ్వశాంతి మహాయాగం బుధవారం మధ్యాహ్నం పూర్ణాహుతితో శాస్త్రోక్తంగా ముగిసింది. తిరుమల లలో ధర్మగిరి శ్రీవేంకటేశ్వర వేదవిజ్ఞాన పీఠంలో నిర్వహించిన శ్రీనివాస విశ్వశాంతి మహాయాగంలో నాలుగు రోజులుగా 32మంది వేదపండితులు పాల్గొని వేదపారాయణం, సుందరకాండపారాయణం తదితర వైదిక క్రతువులు జరిపించారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో విశ్వశాంతి యాగాలు, హవనాలను నిర్వహించాలని టిటిడి నిర్ణయం తీసుకుందని టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి వెల్లడించారు. త్వరలోనే ఈ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. మహాయాగం కార్యక్రమాలు వేదోక్తంగా నిర్వహించారు.పూర్ణాహుతిలో టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఎస్వీవేదవిజ్ఞానపీఠం ప్రిన్సిపాల్ కుప్పాశివసుబ్రమణ్యం అవధాని, అర్చకులు. వేదపండితులు పాల్గొన్నారు.

# ప్రయాణికులకు మెరుగైన సేవలు

## - తిరుమల భక్తులకు ప్రాధాన్యత

## - దక్షిణ మధ్య రైల్వే జిఎం సంజయ్‌కుమార్‌శ్రీవాస్తవ



**తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రయాణీకులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యంగా రైల్వే సేవలందిస్తుందని, ఇంకా తిరుమల క్షేత్రాన్ని దృష్టిలో ఉంచుకుని నడుస్తున్న రైళ్ళలో భద్రతకు ప్రాధాన్యత ఉంటుందని దక్షిణమధ్యరైల్వే జిఎం సంజయ్ కుమార్‌శ్రీవాస్తవ తెలిపారు. తిరుపతి రైల్వేస్టేషన్ అంతర్జాతీయంగా విస్తరణ, అభివృద్ధి పనులు అనుకున్న స్థాయిలో సాగుతున్నాయన్నారు. పలు మార్పులు కూడా జరిగాయన్నారు. శ్రీవాస్తవ దంపతులు తిరుమలకు చేరుకున్నారు. ఆలయ అధికారులు స్వాగతం పలికి శ్రీవారి దర్శనం చేయించారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు.

# భక్తులకు అందుబాటులోకి పుష్కరిణి



**తిరుమల,ఆగస్టు 20ప్రభాత వార్తప్రతి నిధి:** నెలరోజుల మరమ్మతుల అనంతరం తిరుమలలో శ్రీవారి పుష్కరిణి భక్తులకు బుధవారం నుండి అందుబాటులోకి వచ్చింది, పాతనీటిని తొలగించి ఇటీవల కొత్తగా నీటితో నింపారు. స్వామి వారి పుష్కరిణి మెట్లకు ఆకర్షణీయమైన రంగులు అద్దకంతో శోభాయమానంగా తీర్చిదిద్దారు. దాదాపు కోటిలీటర్ల నీటితో స్వామి పుష్కరిణి నింపారు. ప్రతిరోజూ నిర్వహించే పుష్కరిణి హారతి పునరుద్దరణ చేశారు.

# బ్రహ్మోత్సవాలకు సర్వాంగసుందరంగా సిద్ధమవుతున్న ఏడుకొండలు!

**తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్ 24నుండి మొదలుకానున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తిరుమలలో ఏర్పాట్లు వేగంగా సాగుతున్నాయి. తొమ్మిదిరోజులుపాటు జరిగే దేవుని ఉత్సవాలకు దేశవిదేశాల ఉండి అశేషంగా భక్తులు తరలివస్తారనే ముందుచూపుతో అన్ని విధాలా అవసరమైన ఏర్పాట్లు, సౌకర్యాలు,ఆలయ గోపురాలకు రంగులు వేయడం, చక్కగా తీర్చిదిద్దడం, ఆలయం ప్రహరీగోడలకు రంగులేసే పనులు మొదలయ్యాయి. ఇంకా మాఢవీధుల్లో గ్యాలరీలు నిర్మాణం, ఆలయానికి ఎదురుగా చలువపందిళ్ళు, జర్మన్‌షెడ్లు,ఆస్థాన మండపం వద్ద భక్తులు వానకు తడవకుండా ఉండేలా షెడ్ల నిర్మాణం జరుగుతోంది. మాఢవీధుల్లో ఎండకు.వానకు రక్షణగా గ్యాలరీలు నిర్మితమవుతున్నాయి. ఇంజనీరింగ్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఈ ఏడాది సాలకట్ల బ్రహ్మోత్సవాలు మాత్రమే జరగనున్నాయి.తొమ్మిదిరోజులు వాహనసేవలను భక్తుల మధ్య జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం సిద్ధమవుతోంది. ఆలయం పరిసరాలు ,మాఢవీధుల్లో గ్యాలరీలు, ఇనుప పైపులతో నింపేస్తున్నారు. బ్రహ్మోత్సవాలకు కొండను సర్వాంగసుందరంగా ముస్తాబుచేసే పనులు జోరందుకున్నాయి. శ్రీవారి పుష్కరిణి మరమ్మతులు పనులు పూర్తిచేసి నీటిని వదలడంతో బుధవారం సాయంత్రం పుష్కరిణి హారతితో పున:ప్రారంభమైంది.

## ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లే : టిటిడి మాజీఛైర్మన్ భూమన

**తిరుపతి,ఆగస్టు 20ప్రభాతవార్త:** ఏడాదికాలంలోనే టిటిడిలో అనేక తప్పిదాలు జరిగాయని టిటిడి మాజీ ఛైర్మన్, వైసిపి అధికారప్రతినిధి భూమన కరుణాకర్‌రెడ్డి విమర్శించారు. వైకుంఠ ఏకాదశి టిక్కెట్ల జారీకేంద్రం వద్ద తొక్కిసలాట జరిగిందని, ఆరుగురు ప్రాణాలు కోల్పోయారని ఆరోపించారు. తొక్కిసలాట ఘటనపై కూడా క్షమాపణ చెప్పలేని అహం అడ్డువచ్చిందని, పాపవినాశనంలో బోటుషికారుచేయించారని మండిపడ్డారు. బుధవారం తిరుపతిలో మీడియాతో భూమన మాట్లాడారు. భక్తులకు మసాల లేక మసాల వడ వడ్డించడమే గొప్పనా అని ఎద్దేవాచేశారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేసింది మీరు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటమా అని విమర్శించారు. ఏఐ పరిస్థితి అమలుకాదని తెలిసినా పట్టుకుని ఊగలాడటం ఎంతవరకు సబబన్నారు.

# కేతిరెడ్డి పెద్దిరెడ్డికి హైకోర్టులో షాక్

# తాడిపత్రి వెళ్లేందుకు అనుమతి రద్దు

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** మాజీ ఎంఎల్ఏ కేతిరెడ్డి పెద్దరెడ్డి హైకోర్టులో షాక్ ఎదురైంది,ఆయనకు తాడిపత్రి వెళ్ళేందుకు ఇటీవల హైకోర్టు సింగిల్ జడ్జి ఇచ్చిన అనుమతిని డివిజన్ బెంచి బుధవారం కొట్టేసింది. ఎంఎల్ఏ కేతిరెడ్డికి తాడిపత్రి వెళ్ళేందుకు అనుమతినిస్తే తగిన భద్రత కల్పించలేమని అనంతపురం ఎస్పీ జగదీష్ హైకోర్టు డివిజన్ బెంచిలో హైకోర్టు డివిజనల్ బెంచీలో పిటిషన్ దాఖలు చేసారు.

ఆయన తాడిపత్రి వస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని

డివిజన్ బెంచి ఎదుట పిటిషనర్ తరపు న్యాయవాదులు వాదించారు. దీనిపై డివిజన్ బెంచి న్యాయమూర్తులు సింగిల్ బెంచి ఇచ్చిన తీర్పును రద్దు చేసారు.

# డిఎ, పిఆర్‌సి బకాయిల పిటిషన్‌పై విచారణ వాయిదా

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** వైసిపి ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న కరువు భత్యం (డిఎ), 11వ పిఆర్‌సి బకాయిలను చెల్లింపునకు ఉత్తర్వులు ఇవ్వాలంటూ ఎపి కాం ట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏపీసీపీఎస్ఈఏ) వేసిన పిటిషన్‌లో ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు ఇచ్చింది. కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి, ట్రెజరీస్, అకౌంట్స్ డైరెక్టరేట్, పే అండ్ అకౌంట్స్ ఆఫీసర్, వర్క్ అకౌంట్స్ డైరెక్టర్లకు నోటీసులు ఇచ్చింది. అసోసియేషన్ అధ్యక్షుడు పఠాన్ బాజీ వేసిన వ్యాజ్యంపై తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేస్తూ జస్టిస్ ఎన్. విజరు ఆదేశాలిచ్చారు.

# భూమనపై భూ ఆక్రమణ కేసు కొట్టివేత

**విజయవాడ,ఆగస్టు20,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి కుటుంబ సభ్యులకు మంగళవారం హైకోర్టులో ఊరట లభించింది. వాళ్లకు చెందిన భూమిని ఆక్రమిత భూమిగా పేర్కొంటూ తిరుపతి రూరల్ మండల తహసీల్దార్ జారీ చేసిన నోటీసును హైకోర్టు రద్దు చేసింది. ఆ నోటీసు చట్ట నిబంధనలకు వ్యతిరేకమని భూమాన కుటుంబసభ్యుల తరఫు సీనియర్ న్యాయవాది చిత్తరవు నాగేశ్వరరావు వాదనను ఆమోదిస్తూ జస్టిస్ తర్లాడ రాజశేఖరరావు మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తిరుపతి గ్రామీణ మండలం, తిరుచానురు గ్రామంలోని సర్వే నెంబర్ 479లో ఉన్న 9.33 ఎకరాల భూమిని ఆక్రమిత భూమిగా పేర్కొంటూ తహసీల్దార్ ఇచ్చిన నోటీసును కరుణాకర్ రెడ్డి భార్య జంగా రేవతి, కుమారుడు భూమన అభినయ రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ఉత్తర్వులతో ఆ తొమ్మిది ఎకరాల భూమిని పిటిషనర్లు ఆక్రమించుకున్నారని ప్రభుత్వం చేసిన వాదన వీగిపోయింది. యాపిల్ ఫోన్ లాక్ తీయలేదు లిక్కర్ స్కాం కేసులో నిందితుడు వెంకటేష్ నాయుడు ఫోన్‌లోని సమాచారాన్ని సిట్ ఆఫీసర్లు మీడియాకు లీక్ చేశారనే అభియోగాలు వాస్తవం కాదని సిట్ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాదించారు. యాపిల్ ఫోన్ లాక్ ఓపెన్ చేసేందుకు నిందితుడు సహకరించలేదని, యాపిల్ ఫోన్‌ను ఓపెన్ చేయలేమని తెలిపారు. ఈ కేసులో గ్యాగ్ ఆర్డర్ పొందేందుకు వెంకటేష్ భార్య మహిత ప్రయత్నిస్తున్నారని చెప్పారు. లిక్కర్ స్కాంపై సిట్ దర్యాప్తు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తన భర్త ఫోన్‌లోని సమాచారన్ని సిట్ లీక్ చేసిందంటూ వెంకటేష్ నాయుడు భార్య మహిత దాఖలు చేసిన వ్యాజ్యంపై మంగళవారం హైకోర్టు విచారణ జరపింది. ప్రభుత్వ వాదనలు తరువాత విచారణను ఆగస్టు 22కి వాయిదా వేస్తూ జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఉత్తర్వులు జారీ చేశారు.

# కొత్త క్రిమినల్ చట్టాలపై చర్చలు

## సిఎస్, డిజిపిలతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్

**విజయవాడ,ఆగస్టు20, ప్రభాతవార్తప్రతి నిధి:** నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై బుధవారం కేంద్ర హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ఢిల్లీ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, డిజిపి హరీశ్ కుమార్ గుప్తాలతో వీడియో సమావేశం నిర్వహించారు.మన దేశంలో కొత్త క్రిమినల్ చట్టాలు అనగా భారతీయ న్యాయ సంహిత,భారతీయ నాగరిక్ సురక్ష సంహిత,భారతీయ సాక్ష్య అధినియం అనే చట్టాలు పాత క్రిమినల్ చట్టాలైన ఇండియన్ పీనల్ కోడ్,క్రిమినల్ ప్రొసీజర్ కోడ్.ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ల స్థానే అమలులోకి వచ్చాయి.ఈనూతన క్రమినల్ చట్టాలను క్షేత్ర స్థాయిలో పటిష్టవంతంగా అమలు చేసేందుకు వివిధ పోలీస్ స్టేషన్లు, కోర్టులు,జైళ్ళు,ఫోరెన్సిక్ లేబరేటరీల్లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలు, సాంకేతిక పరిజ్ఞానం తదితర అంశాలపై ఆయన చర్చించారు.ఈసందర్భంగా హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ ఫోరోన్సిక్ ఇకో సిస్టమ్ ను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందని దానిలో భాగంగా ప్రస్తుతం ఉన్న ఫోరెన్సిక్ సైన్స్ లేబరేటరీలను మరింత పటిష్టం వంతం చేయాలని ఆదిశగా తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు.వాటిలో వివిధ ఖాళీలను భర్తీ చేసేందుకు అర్హులైన వారిని కాంట్రాక్టు విధానంలో భర్తీ చేయాలని చెప్పారు.నూతన క్రమినల్ చట్టాల అమలులో ఎపి దేశానికి రోల్ మోడల్ గా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సిఎస్,డిజిపిలకు సూచించారు.నేరం జరిగిన ప్రాంతాల్లో అనగా సీన్ ఆఫ్ అఫెన్స్ లో పూర్తిగా ఆడియో వీడియో చిత్రీకరణ చేయాలని,అన్ని ఎఫ్ఐఆర్లను ఇసాక్ష్యంలో పొందుపర్చాలని డిజిపికి హోంశాఖ కార్యదర్శికి గోవింద్ మోహన్ సూచించారు. నూతన క్రిమినల్ చట్టాల పటిష్ట అమలుకు సంబంధించి కోర్టు రూములు,జైళ్ళు, ఫోరన్సిక్ సైన్స్ లేబొరేటరీలు,ప్రభుత్వ కార్యాలయాల,బ్యాంకులు తదితర చోట్ల వీడియో కాన్ఫరెన్సింగ్ విధానం అందుబాటులో ఉండేలా చూడాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సిఎస్,డిజిపిలకు సూచించారు.అలాగే ట్రైనింగ్ అండ్ కెపాసిటీ బిల్డింగ్,జీరో ఎఫ్ఐఆర్, ఇఎఫ్ఐఆర్,మానిటంరింగ్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్,వివిధ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీల ఆధునికీకరణ,తగిన సిబ్బంది ఏర్పాటు,సిటిజన్ సెంట్రిక్ ప్రొవిజన్స్ అయిన ఎస్ఎంఎస్,ఇమెయిల్ సేవలను సిసిటిఎన్స్తో ఇంటిగ్రేషన్,ఫిర్యాదుదారులకు ఎస్ఎంఎస్ అలెర్టులు పంపించడం వంటి అంశాల్లో ఎపి పోలీసులు చేపట్టిన ఎపి పోలీస్ సేవా,సిటిజన్ పోర్టల్,శక్తి యాప్ వంటి వినూతన్న చర్యలను హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ ప్రశంసించారు.



నూతన క్రిమినల్ చట్టాలపై కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిర్వహించిన వీడియో సమావేశం

# బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌలభ్యంగా ఏర్పాట్లు

## - మాఢవీధుల్లో ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చౌదరి తనిఖీలు



**తిరుమల,ఆగస్టు 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలశ్రీ వేంకటేశ్వరస్వామికి సెప్టెంబర్24నుండి తొమ్మిదిరోజులు జరగనున్న సాలకట్ల బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌలభ్యంగా ఏర్పాట్లు చేపడుతున్నట్లు టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి తెలిపారు.తొమ్మిదిరోజులు ఉదయం ,రాత్రి వాహనసేవలు ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నందున వేడుకలకు అశేషంగా భక్తులు తరలివస్తారని అంచనాతో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేపట్టడం జరుగుతోందన్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో గ్యాలరీలకు ప్రవేశ నిష్క్రమణ మార్గాలు, అందులో ఉండే భక్తులకు సౌకర్యాలు, సదుపాయాలు,భద్రత పరంగా తదనుగుణంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పటిష్ట ఏర్పాట్లపై బుధవారం సాయంత్రం ఆలయ మాడవీధుల్లో తనిఖీలు చేశారు. తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు, టిటిడి సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ ఐ.రామకృష్ణ, డిఎస్పీ కె.విజయశేఖర్, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, టిటిడి విజిలెన్స్ విఎస్ఒలు ఎన్టీవిరామ్‌కుమార్, సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, తిరుమల సిఐలు విజయకుమార్,రాముడు,సిఇ సత్యనారాయణ, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవి, పిఆర్ఒ నీలిమతో కలసి టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఏర్పాట్లను పరిశీలించారు.మాఢవీధుల్లో వాహనసేవలు జరిగే సమయంలో గత అనుభవాల దృష్ట్యా భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సదుపాయాలు ఉంటాయన్నారు. పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. మాఢవీధుల్లోని గ్యాలరీల్లో పోలీసులు, శ్రీవారిసేవకులు, ఎస్‌పిఎఫ్, ఆక్టోపస్, విజిలెన్స్ బలగాలు భద్రతాపరంగా, సేవలకు సిద్దంగా ఉంటారన్నారు. దాదాపు 2లక్షలమంది లోపు భక్తులు రావచ్చని అంచనాతో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నారు. ఆలయం ముందు, మాఢవీధుల్లో గ్యాలరీలు నిర్మాణం పనులు తనిఖీ చేశారు. గ్యాలరీల్లో భక్తులకు అన్నప్రసాదాలు, తాగునీరు. టీ,కాఫీ,పాలు అందించేలా శ్రీవారిసేవకులు, టిటిడి ఉద్యోగులను నియమిస్తున్నామన్నారు. తిరుమలలో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నారని, అదనపు పార్కింగ్ ప్రదేశాలకు సూచిక బోర్డులు ఏర్పాటుచేస్తున్నారు. ఆ తొమ్మిదిరోజులు అన్ని ఆర్జితసేవలు, ఇతర ప్రత్యేక దర్శనాలు, సిఫార్సు దర్శనాలు,బ్రేక్ దర్శనాలు పూర్తిగా రద్దుచేస్తున్నారు.

# రాష్ట్ర వ్యాప్తంగా పిపిలు, ఎపిపిలపై క్రమశిక్షణా చర్యలు తీసుకున్న ప్రభుత్వం

## - డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్ 'బైరా' సిఫార్సు మేరకు తొలగింపు

## - నిబంధనలు ఉల్లంఘించిన పిపిలు, ఎపిపిలుగా ఉన్న 17 మంది లాయర్లపై వేటు

**విజయవాడ క్రైం,ఆగస్టు 20,ప్రభాతవార్త** నిబంధనలు ఉల్లంఘించినందుకు గాను పీపీలు,ఏపీపీలుగా పనిచేస్తున్న 17 మంది లాయర్లపై క్రమ శిక్షణా చర్యల్లో భాగంగా తొలగించాలని ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్ బైరా రామకోటేశ్వరరావు చేసిన సిఫార్సు మేరకు ప్రభుత్వం వేటు వేసింది. రాష్ట్ర వ్యాప్తంగా పలు కోర్టులో చేసే ఇద్దరు పీపీలతో పాటు 15 మంది ఏపిపిలను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తొలగించబడిన పిపిలు,ఎపిపిలు: 1.కర్నూలు సెషన్స్ కోర్టులో పీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న వెంకటరెడ్డి 2.ఒంగోలు ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో పీపీగా విధులు నిర్వహిస్తున్న సుందర 3.కర్నూలు జిల్లా ఆత్మకూరు కోర్టులో అసిస్టెంట్ పీపీ ఆసిఫ్ ఆలీ ఖాన్ 4.కర్నూలు నాలుగో అడిషనల్ జిల్లా సెషన్స్ కోర్టు ఏపీపీ ప్రకాశరెడ్డి 5.కర్నూలు అదనపు జిల్లా కోర్టులో ఏపీపీ బాల రంగస్వామి 6.అనంతపురం జిల్లా గుత్తి నాలుగో అదనపు జిల్లా కోర్టులో ఏపీపిగా విధులు నిర్వహిస్తున్న సుదర్శనరెడ్డి 7.కడప ఏడవ అదనపు జిల్లా కోర్టులో ఏపీపీగా పనిచేస్తున్న మొఘల్ ఎస్మిన్ బేగం 8.కడప జిల్లా 6వ అదనపు,డిస్ట్రిక్ట్ సెషన్స్ కోర్టులో ఏపిపిగా విధులు నిర్వహిస్తున్న ప్రతాప్‌కుమార్ రెడ్డి 9.మదనపల్లి కోర్టులో ఏపీపీగా ఉన్న వి.జయనారాయణ రెడ్డి 10.రాయచోటి ఐదవ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో ఏపిపిగా పనిచేస్తున్న టి.జగన్మోహనరెడ్డి 11.మచిలీపట్నం అడిషనల్ జడ్జి కోర్టులో ఏపిపిగా పనిచేస్తున్న సియాద్రి చిన్నారావు 12.గుడివాడ 11వ అదనపు డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో ఏపిపిగా పనిచేస్తున్న పల్లవు కృష్ణ, 13.గుంటూరు అడిషనల్ డిస్ట్రిక్ట్,సెషన్స్ కోర్టులో ఏపీపీ పల్లపు కృష్ణ 14.గుంటూరు నాలుగో అసిస్టెంట్ జడ్జి కోర్టులో ఏపీపీ జ్యోత్న 15.గుంటూరు 12వ జిల్లా అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ కోర్టులో ఏపీపీగా పనిచేస్తున్న బొడ్డు కోటేశ్వరరావు 16. నెల్లూరు అసిస్టెంట్ సెషన్స్ కోర్టులో ఏపీపీగా విధులు నిర్వహిస్తున్న ప్రసాదరావులను తొలగిస్తూ చర్యలు తీసుకోవాలని ప్రాసిక్యూషన్స్ డైరెక్టర్‌కు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

# తిరుపతిలో హాథీరాంజీ బాబా మఠం భవనాన్ని కూల్చొద్దు

## - మఠం భూముల పరిరక్షణకు కృషి చేస్తాం : తెలంగాణ జనసేన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ నాయక్

**తిరుపతిరూరల్,ఆగస్టు20 ప్రభాతవార్త:** తిరుపతిలో పురాతన కట్టడమైన శ్రీహథీరాంజీ బావాజీ మఠం భవనాలను కూల్చొద్దని, బాబా మఠానికి చెందిన 16వేల ఎకరాల విలువైన ఆస్తులను పరిరక్షించాలని తెలంగాణా జనసేన పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సంపత్ నాయక్ డిమాండ్ చేసారు. బుధవారం తిరుపతిరూరల్ మండలం వేదాంతపురం పంచాయతీలోని విద్యుత్ నగర్‌లో బంజరా బిడ్డలు నిర్మించే శ్రీహథీరాంజీ బావాజీ ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు. ఆలయ నిర్మాణ పనులు నిలుపుదలపై ఆవేశం వ్యక్తపరిచారు. బాలలయంలో వున్న బావాజీ విగ్రహాన్ని సంపత్ నాయక్ దర్శించుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సాక్షత్తు వేంకటేశ్వరస్వామితో పాచికలు ఆడిన పరమభక్తుడు బావాజీ బంజరా బిడ్డ కావడం తమ జాతి చేసుకున్న అదృష్టమన్నారు. శ్రీవారికి పరమభక్తుడైన బావాజీ మఠం నుంచే మొదటి నైవేద్యం వెళ్ళుతుందని, అంతటి వైశిష్ట్యం కలిగిన బావాజీ మఠాన్ని, ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత టిటిడిపైన, ప్రభుత్వంపైన ఉందన్నారు.


నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్

NIWAS HOUSING FINANCE

(పూర్వపు) ఇండోస్టార్ హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నెం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ, అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్: -connect@niwashfc.com CIN నంబర్: U65990MH2016PTC271587 సంప్రదించు నం.: శ్రీ కాగిత కిషోర్-9966111777

[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన [8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన. సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే రుణగ్రహీత(లు) నుండి రుణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా రుణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరింపబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అనగా credauction.com యొక్క వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి. సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం రుణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. 'ఏది ఎక్కడ ఉన్నదో అక్కడ అలా', ప్రాతిపదికన 'ఏది ఎలా ఉన్నదో అలా' ప్రాతిపదికన 'అక్కడ ఉన్నది అలా' ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| రుణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం తేది & సమయం |
|---|---|---|---|
| LNANDLAP-06210017171 బ్రాంచి : ఆంధ్రప్రదేశ్-విజయనగరం రుణగ్రహీత: జగదీష్ తాపా సహ-రుణగ్రహీత(లు): టికే తాపా | 24.02.2023 రూ.5,13,631/- (రూపాయలు ఐదు లక్షల పదమూడు వేల ఆరు వందల ముప్పై ఒకటి మాత్రమే) 10.02.2023 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు చార్జీలతోసహా | రూ.7,20,000/- రూ.72,000/- రూ.10,000/- | 09.09.2025 సమయం: ఉ.10.30 నుండి మ.12.30 గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఆస్తి కలిగి ఉన్నది: ఇ.నం.4-4-67, వార్డ్ 4 బ్లాక్, RCC స్లాబ్ బిల్డింగ్, నివాసిత భవనం, 48 చ.గ. విస్తీర్ణంలో, TS నం.153-2, ఇ.నం.4-67, Adm 429 చ.అ. కొండపాలెం, గరివిడి మండలం, విజయనగరం-535101 యొక్క ఆస్తి మొత్తం అదంతా. నాలుగు సరిహద్దులు: ఉత్తరం: CC రోడ్, దక్షిణం: మంచు సూర్యారావు యొక్క ఒక ఇల్లు, తూర్పు: బొత్స రాములు యొక్క ఒక ఇల్లు, పడమర: కెల్లా సూర్యారావు యొక్క ఒక ఇల్లు.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, Credauction.com యొక్క NHFPL వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్స్ https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురింపబడినవి.
3. కాబోరు బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీకి, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణకు మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. Credresolution ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టెలి. నం.: +91 9137100020 & 9819167197 మరియు ఇ-మెయిల్ ID: balram@credsolv.com లేదా amit@credsolv.com NHFPL యొక్క అధీకృత అధికారి కాగిత కిషోర్ - 9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను రుణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందు మూలముగా ప్రకటించడమైనది.

ప్రదేశం : విజయనగరం, ఆంధ్రప్రదేశ్
తేదీ : 21.08.2025

సం/ అధీకృత అధికారి
నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

వార్త


అందరికీ మంచిగా ఉండాలనుకోవడం అవకాశవాదమే తప్ప ఆచరణీయం కాదు.

-రామకృష్ణ పరమహంస

# సయోధ్య కుదిరేనా?

రష్యా ఉక్రెయిన్ యుద్ధం ఆగాలంటే పుతిన్ మడతపేచీ పెడ్తున్నాడని నిన్న మొన్నటివరకు అన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పుతిన్‌తోభేటీ అయ్యాక ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ దిగిరాక తప్పదని హెచ్చరిస్తున్నారు. ట్రంప్‌యూటర్న్ తీసుకున్నట్లుంది. అంతకుముందు 'పుతిన్ తన మాట వినడం లేదని అక్కసు కొద్దీ జెలెన్‌స్కీని ఉదరగొట్టి పుతిన్ మీద యుద్ధానికి ఆయుధాలు సమకూరిస్తే యుద్ధానికి వెళ్లగలవా? అనే ధోరణిలో మాట్లాడారు. అప్పుడు రెచ్చగొట్టి ఇప్పుడు సముదాయించే మాటలు మాట్లాడడం ట్రంప్‌కే చెల్లింది. ఆయన చేష్టలకు అర్థాలుండవు. కానీ ఆయన ఎప్పుడూ ఒక మాట మీద నిలబడే మనిషి కాదన్నది అర్థమవుతుంది. అలస్కాలో ట్రంప్, పుతిన్‌ల మధ్య భేటీ శాంతి ఒప్పందాలపై ఎలాంటి కీలక నిర్ణయాలు లేకుండానే ముగిసింది. ఉక్రెయిన్, రష్యాలు నేరుగా శాంతి ఒప్పందం చేసుకోవడమే యుద్ధాన్ని ముగించేందుకు మేలైన మార్గాలని తన సొంత 'ట్రూత్' సోషల్ మీడియాలో చేసిన వ్యాఖ్యలు సారాంశం. ఒకరినొకరు స్తుతించుకునే వ్యాఖ్యానాలు ఈ భేటీ ప్రధాన ఆకర్షణ. 2022లో అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఉంటే ఉక్రెయిన్ యుద్ధమే జరిగి ఉండేదికాదని పుతిన్ ట్రంప్‌ను కీర్తించారు. వారిద్దరి తాజా భేటీ ఉక్రెయిన్, రష్యా యుద్ధానికి తెరపడుతుందని, ఆశించిన ఉక్రెయిన్ ప్రజలకు రాజకీయనేతలకు నిరుత్సాహమే మిగిలింది. రష్యా విషయంలో ట్రంప్ జోక్యానికి ఏమాత్రం అవకాశమివ్వని పుతిన్ చాణక్యం బాగా బోధపడింది. కాగా మరోసారి చర్చలకు అవకాశముందని పుతిన్ ప్రకటన ఆశాజనకంగానే ఉంది. దీనిని బట్టి ఉక్రెయిన్, రష్యాలు ఏదో ఓ రోజు శాంతి ఒప్పందానికి సిద్ధమవుతాయని అనుకోవచ్చు. రష్యా ఆక్రమించుకున్న తమ భూభాగాల నుంచి వైదొలగాలని అనడంలో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఎంతో తెలివిగా చాకచక్యంగా చూసారు. రష్యా 12ఏళ్ల నాడు క్రిమియాను ఉక్రెయిన్ నుంచి స్వాధీనం చేసుకుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఇదో జీడిపాకం వ్యవహారం. అయితే తాజాగా జెలెన్‌స్కీతో ట్రంప్‌ను కలిసివెళ్లాకఅన్ని అభయాలూ ఇచ్చి కూడా క్రిమియా గురించి నోరెత్తరాదని సూచించినట్లు తెలిసింది. ఇలాంటి అంశాల్లో జెలెన్‌స్కీ వైపు నుంచి సకారాత్మక అంగీకార ధోరణి ప్రకటిస్తేనే ముందుకు కదిలే అవకాశం ఉండొచ్చు. ఉక్రెయిన్ తన డిమాండ్లను వదులుకోవల్సిందేనని హితవు చెప్పిన ట్రంప్ రష్యా ఉక్రెయిన్‌ను అడుగుతున్న మరికొన్ని భూభాగాల విషయంలో ఎలా వ్యవహరించాలో ప్రస్తావించలేదు. మూడున్నరేళ్లుగా కొనసాగుతున్న యుద్ధానికి రేపోమాపో ముగింపు పలికే సమయం ఆసన్నమైందనే భావన అందరిలోనూ ఉంది. కానీ ఫలితం నిష్క్రియ. గతంలో ఫిబ్రవరిలో ట్రంప్, జెలెన్‌స్కీల భేటీలో వాగ్వాదం తప్ప జెలెన్‌స్కీ వద్దట్రంప్ ప్రతిపాదనలేవీ చెల్లలేదు. తర్వాత ఇన్నాళ్లకు భేటీ జరిగింది. గత భేటీలో ట్రంప్,జెలెన్‌స్కీ మధ్య పొత్తు పొసుగకపోవడంతో ఈసారి ఐరోపా దేశాల అగ్రనేతలు కూడా భాగస్వాములైనారు. అయితే ఉక్రెయిన్‌కు అమెరికా దళాలు, ఐరోపా దేశాలు బాసటగా వెన్నంటి ఉంటాయని ముక్తకంఠంతో జెలెన్‌స్కీకి భరోసా ఇచ్చారు. ఆఇరుదేశాల మధ్య శాంతి కోసం తమవంతు సాయం ఉంటుందని సంకేతాలు ఇచ్చారు. బలమైన సైన్యం ఆయుధాలు, శిక్షణ, నిఘా వ్యవస్థలు, తనకు తోడుగా నిలిస్తే చాలునని జెలెన్‌స్కీ సంతోషించాలి. ఇన్ని ప్రయోజనాలు జరుగుతున్నా పుతిన్ కేవలం కాల్పుల విరమణకు సిద్ధంగా లేరు. ఈ భేటీ జరుగుతున్న సమయంలోనే ఉక్రెయిన్‌పై రష్యా దాడులు జరిపి ఏడుగురిని పొట్టనపెట్టుకొంది. దానినే ఆసరాగా చేసుకొని ఉక్రెయిన్ అధ్యక్షుడు రష్యా దుశ్చర్యలను ట్రంప్ తదితర నేతల దృష్టికి తెచ్చారు. ఈ ఇరు దేశాల మధ్య శాంతి కోసం ఎన్నోదేశాల అధ్యక్షులు హాజరవడం అరుదైన విషయం. ట్రంప్‌తో భేటీ జరిగాకరష్యా అధ్యక్షుడు పుతిన్ సోమవారం భారత ప్రధాని మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. దౌత్యం, శాంతి మార్గాల ద్వారా దేశాల శ్రేయస్సుకోసం ఒప్పందాలు చేసుకోవాలని పుతిన్‌కు మోడీ సూచించారు. ఎన్ని భరోసాలున్నా, ఎన్ని ప్రతిపాదనలున్నా పూచిక పుల్లంత భూభాగాన్ని కూడా వదులుకునేందుకు ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ సిద్ధంగా లేరు. అయినా తాను ట్రంప్‌తో కలిసి పుతిన్‌తో త్రైపాక్షిక సమావేశం ద్వారానే యుద్ధ శాంతి జరుగగలదని జెలెన్‌స్కీ ఆశాభావం వ్యక్తం చేయడం కొసమెరుపు. భేటీ సవ్యంగా జరిగితే యుద్ధాన్ని ముగించేందుకు సహేతుకమైన అవకాశాలుంటాయని ట్రంప్ ఆశాభావం. పుతిన్‌కు కూడా దౌత్య, శాంతి మార్గాల ద్వారా శాంతి ఒప్పందాలు చేసుకోవడం మేలని భారత ప్రధాని నరేంద్రమోడీ హితబోధలు పనిచేయగలవు. వారి భేటీ సుగమం కావాలి. మూడున్నరేళ్లుగా యుద్ధంలో మునిగిన రష్యా ఉక్రెయిన్‌ల మధ్య శాంతి సమకూరాలని ఆకాంక్షలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. యుద్ధకాంక్ష ఉన్న చోట శాంతికి ఎన్ని దారులున్నా వారి ఆకాంక్షలు తీరే వరకు యుద్ధం ఆపేందుకు ఏఅవకాశాలు సానుకూలంగా కనిపించవన్నసూత్రం రష్యా, ఉక్రెయిన్‌ల యుద్ధానికి వర్తిస్తుంది. ఉక్రెయిన్‌కు నాటో కూటమి తరహాలో అమెరికా ఐరోపా దేశాలు రక్షణ భరోసా ఇచ్చినా తనకేమీ అభ్యంతరం లేదంటూ పుతిన్ ఫ్రీ హ్యాండ్ ఇవ్వడమే అమెరికా ఐరోపా సమాఖ్య చేయజూస్తున్న సయోధ్యకు మార్గమయ్యేందుకు కీలకం కానుంది. నాటోలో ఉక్రెయిన్ చేరకూడదన్న షరతును పుతిన్‌దాదాపు వదులుకున్నందున రష్యా,ఉక్రెయిన్‌లమధ్య శాంతి కుదిరేందుకు ఏ ఇతర అభ్యంతరాలు అడ్డుకావు.

మన ప్రవర్తనలో ముందుగా మార్పువస్తే, సహజంగానే ప్రపంచంలోనూ మార్పు వస్తుంది.



షేక్ స్పియర్

మిత భోజనం వల్ల ఆరోగ్యం, ఆయుష్షు, బలం, సుఖం, మంచితనం అనే ఆరు గుణాలు లభిస్తాయి.



అరిస్టాటిల్

# ఫిరాయింపులు ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ

**చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు, మినహాయింపులతో పార్టీలు మారుతున్న శాసనసభ్యులు తప్పించు కోగలుగుతున్నారు కానీ నైతికత ఒకటి ఉంటుంది ఆ నైతిక ప్రమాణాలను పాటిస్తే ఒక పార్టీ బీఫామ్‌పై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యుడు రాజీనామా చేయాలి. అలాగే సభాపతులు కేవలం చట్టం ప్రమాణికంగానే కాకుండా కళ్లముందే పార్టీ మారిన వాస్తవాలు కనపడుతున్నాయి కాబట్టి పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలి. పార్టీలో నాయకులు సిద్ధాంతాల ప్రతిపదికను కాకుండా అవకాశాలు అధికారం ప్రాతిపదికన పనిచేస్తున్నంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి. ఎలాంటి మినహాయింపులు లేకుండా పిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేసినప్పుడే ఫిరాయింపులను నిరోధిం చగలుగుతారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత పదును తేలాల్సిన అవసరం ఉంది.**



డాక్టర్ తిరునహరి శేషు

తెలంగాణ రాష్ట్రంలో 2023 శాసనసభ ఎన్నికల తరువాత పార్టీ మారిన 10మంది శాసన సభ్యుల అనర్హత పిటిషన్‌లపైమూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ధర్మాసనం సూచనల నేపథ్యంలో పార్టీ ఫిరాయింపులు, ఫిరాయింపుదారులపై అనర్హత వేటు మరొక మారు రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారిపోయింది.ఒకనాడు సిద్ధాంతాలు, భావజాల ప్రాతిపదికన పార్టీలు నాయకులు రాజకీయాలు చేస్తే నేడు మాత్రం అధికారం, అవకాశాల కోసమే నాయకులు రాజకీయాలుచేస్తున్నట్లుగా కనిపిస్తుంది. రాత్రికి రాత్రే కండువాలు మారుస్తూ పార్టీలు ఫిరాయిస్తున్న నాయకులతో రాజకీయ విలువలు మరింత దిగజారిపోతున్నాయి.ఒకనాడు హర్యానా, పంజాబ్ ఈశాన్య రాష్ట్రాలకి పరిమితమైన ఆయారాం, గయారామ్‌ల సంస్కృతి నేడు దేశవ్యాప్తంగా ఫిరాయింపు రాజకీయాలు పరాకాష్టకు చేరుకున్నాయి. రాష్ట్ర విభజన తరువాతతెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రం అవకాశవాద అధికారదాహ రాజకీయాలకు ఫిరాయింపులకి కేంద్రంగా మారిపోయిందనే చెప్పాలి. 2014 తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, తెలుగుదేశం, బహుజన సమాజ్ పార్టీ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, సిపిఐ పార్టీలకు చెందిన 29 మంది శాసనసభ్యులు పార్టీ మారితే 2018 శాసనసభ ఎన్నికల తరువాత కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీలకి చెందిన 14 మంది శాసనసభ్యులు అలాగే 2023 శాసనసభ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీకి చెందిన పది మంది శాసన సభ్యులు అంటే మొత్తం తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అయిన తర్వాత 53 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయింపులకు పాల్పడినారు. కానీ విచిత్రం ఏంటంటే ఇప్పటివరకు పార్టీ ఫిరాయించిన ఏ ఒక్క శాసనసభ్యుడుపై అనర్హత వేటు పడలేదు. ఈ దశాబ్ద కాలంలో తెలంగాణ రాష్ట్రంలో జరిగిన పార్టీ ఫిరాయింపులు రాష్ట్ర ప్రతిష్టను దిగజార్చేయనే చెప్పాలి. నాటి అధికార బిఆర్ఎస్ నేటి అధికార కాంగ్రెస్ పార్టీలు రెండూ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించాయనే అపఖ్యాతిని మూటగట్టుకున్నాయి. నాటి ప్రభుత్వంలో కీలకమైన ఉపముఖ్యమంత్రిగా వ్యవహరించిన వ్యక్తి పార్టీ ఫిరాయించటం నాటి శాసనసభ స్పీకర్ నేటి పార్టీ ఫిరాయింపుదారుడుగా ఉండటం కూడా తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపులు పరాకాష్టకు చేరాయనే భావన వ్యక్తం అవుతుంది. వివాదాస్పదమవుతున్న స్పీకర్లు చట్టపరంగా పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులపై చర్యలు తీసుకునే విషయంలో స్పీకర్లు కాలయాపన చేస్తున్నారనే అభిప్రాయాలు కలుగుతున్నాయి. అనేక రాష్ట్రాలలో స్పీకర్లు వ్యవహరిస్తున్న తీరు పై వాదానికి బలం చేకూర్చుతుంది. నిర్ణయాలు తీసుకోవటంలో స్పీకర్లు ఒక్కొక్క రాష్ట్రంలో ఒక్కొక్క విధానాన్ని అనుసరిస్తున్నారనే విమర్శలు కూడా వస్తున్నాయి. 2023లో హిమాచల్‌ప్రదేశ్‌లో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి ఆరుగురు శాసనసభ్యులు బిజెపిలోకి ఫిరాయిస్తే ఆ రాష్ట్ర శాసనసభ స్పీకర్ పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారంగా పార్టీఫిరాయించిన ఆరుగురు శాసనసభ్యులను అర్హులుగా ప్రకటించారు. కానీ అదే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న తెలంగాణ రాష్ట్రంలో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీ నుండి అధికార కాంగ్రెస్ పార్టీలోకి 10 మంది శాసన సభ్యులు ఫిరాయిస్తే ఇప్పటివరకు వారిపై చర్యలు తీసుకోకపోవడం వివాదాస్పదమవుతున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004 శాసనసభ ఎన్నికల తరువాత టిఆర్ఎస్ పార్టీకి చెందిన పదిమంది శాసనసభ్యులు నాటి అధికార కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయిస్తే అనర్హత వేటు వేయకుండా తీవ్ర



జాప్యం చేసి శాసనసభ కాల పరిమితి ముగియటానికి కొద్ది నెలల ముందు పార్టీఫిరాయించిన వారిపై వేటువేసిన ఉదంతంతో పాటు ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో కూడా పార్టీ ఫిరాయించిన ఎనిమిది మంది శాసనసభ్యులపై కూడా అదే విధంగా వేటు వేసినారు. అనేక రాష్ట్రాలలో శాసనసభ స్పీకర్లు చట్ట నిబంధనల మేరకు ఫిరాయించిన శాసనసభ్యులపై చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలతో పాటు నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదనే ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. చట్టం వచ్చినా ఆగని ఫిరాయింపులు పార్టీ ఫిరాయింపులకి అడ్డుకట్ట వేయాలనే తలంపుతో 1985లో 52వ రాజ్యాంగ సవరణ ద్వారా పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం చేసి పదో షెడ్యూల్‌లో చేర్చినారు. ప్రారంభంలో చట్టం బలంగా పని చేసిందని చెప్పాలి. చట్టాన్ని మరింత బలోపేతం చేయటం కోసం 2003లో 91 వ రాజ్యాంగ సవరణ ద్వారా పదో షెడ్యూల్‌కి సవరణలు చేశారు కానీ చట్టంలో ఉన్న మినహాయింపులను అడ్డంపెట్టుకొని ఫిరాయింపులను కొనసాగిస్తూనే ఉన్నారు. ఫిరాయింపుల నిరోధక చట్టం వచ్చినతర్వాత ఫిరాయింపులు వ్యక్తిగత ఫిరాయింపుల స్థాయినుండి సామూహిక ఫిరాయింపుల స్థాయికి దారితీసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సభ్యుని ఫిరాయింపుపై నిర్ణయం తీసుకునే అధికారం కేవలం సభాపతి స్పీకర్‌కి ఇవ్వటం ప్రధాన లోపంగా కనిపిస్తుంది. 2/3 వ వంతు సభ్యులు పార్టీ మారినప్పుడు చట్టంవర్తించకుండా మినహాయించటం కూడా సామూహిక ఫిరాయింపులను ప్రోత్సహించే నిబంధనగా మారిపోయింది. చట్టం వచ్చిన తర్వాత ఫిరాయింపులు ఆగలేదు కానీ ఫిరాయింపులరూపం మారిందనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈదశాబ్ద కాలంలో పార్టీలు ఫిరాయించిన ఏ ఒక్క శాసనసభ్యుడి పైనైనా వేటుపడిన దాఖలాలు లేవు. గతంలో పార్టీ మారిన శాసనసభ్యులు ఫిరాయింపుల నిరోధక చట్టానికి దొరకకుండా ముక్కుమడిగా పార్టీలు మారి అనర్హత వేటు నుండి తప్పించుకున్నారు. గత రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీ లెజిస్లేటివ్ పార్టీ బిఆర్ఎస్‌లో విలీనం కావడంతో ఫిరాయింపుల నిరోధక చట్ట పరిధిలోకి రాకుండా అనర్హత వేటునుండి తప్పించుకున్నారు కానీ ప్రస్తుతం బిఆర్ఎస్ పార్టీ నుండి ఫిరాయించిన పదిమంది శాసనసభ్యులు ఫిరాయింపుల నిరోధక చట్ట పరిధిలోకి వస్తారు. 2023శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ నుండి 39 మంది శాసనసభ్యులు విజయం సాధించారు. చట్టం ప్రకారంగా బిఆర్ఎస్ పార్టీ నుండి 26 మంది శాసనసభ్యులు పార్టీ ఫిరాయిస్తేనే వేటుపడకుండా తప్పించుకోగలుగుతారు కానీ పదిమంది శాసనసభ్యులుపార్టీ మారటం వలన వారిపై చట్ట ప్రకారంగా వేటుపడాలి. కానీ నిర్ణయాలు తీసుకునే అధికారం సభాపతిగా స్పీకర్‌కి ఉండటం వలన పార్టీ మారిన శాసనసభ్యులు ఇంతకాలం వేటు నుండి తప్పించుకోగలిగారు. పార్టీ మారిన పదిమంది శాసన సభ్యుల పైన వేటువేయాలని బిఆర్ఎస్ పార్టీ చట్టసభలను న్యాయస్థానాలలో పోరాటం చేస్తుంది. రాజ్యాంగం ప్రకారంగా కోర్టులకి ఉన్న పరిధి దృష్ట్యా స్పీకర్ తీసుకునే నిర్ణయాలలో కోర్టులు జోక్యం చేసుకోలేవు కాబట్టి సుప్రీంకోర్టు తెలంగాణ శాసనసభ స్పీకర్‌కి పార్టీ ఫిరాయించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది శాసనసభ్యులపైమూడు నెలల లోపు నిర్ణయం తీసుకోవాలని ఒక సూచన మాత్రమే చేసినది. కాబట్టి ఆ పది మంది శాసనసభ్యుల వివరణ మరొకసారి స్పీకర్ కోరి ఏదైనా నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించే అధికారం చట్ట ప్రకారంగా కోర్టులకు లేదు కాబట్టి తుది నిర్ణయం స్పీకర్ మాత్రమే తీసుకోగలుగుతారు. పార్టీ ఫిరాయించిన శాసనసభ్యులపై వేటు పడటానికి ఒక్క అవకాశమే ఉంటే వేటునుండి తప్పించుకోవటానికి అనేక మార్గాలున్నాయి. చట్టంలో ఉన్న లొసుగులు, లోపాలు, మినహాయింపులతో పార్టీలు మారుతున్న శాసనసభ్యులు తప్పించుకోగలుగుతున్నారు కానీ నైతికత ఒకటి ఉంటుంది ఆ నైతిక ప్రమాణాలను పాటిస్తే ఒక పార్టీ బీఫామ్‌పై గెలిచి మరొక పార్టీలోకి ఫిరాయించిన శాసనసభ్యుడు రాజీనామాచేయాలి. అలాగే సభాపతులు కేవలం చట్టం ప్రమాణికంగానే కాకుండా కళ్లముందే పార్టీ మారిన వాస్తవాలు కనపడుతున్నాయి కాబట్టి పార్టీ మారిన శాసనసభ్యులను అనర్హులుగా ప్రకటించాలి. పార్టీలో నాయకులు సిద్ధాంతాల ప్రతిపదికను కాకుండా అవకాశాలు అధికారం ప్రాతిపదికన పనిచేస్తున్నంతకాలం వలసలు ఫిరాయింపులు కొనసాగుతూనే ఉంటాయి.ఎలాంటి మినహాయింపులు లేకుండా పిరాయింపుల నిరోధక చట్టాన్ని కఠినంగా అమలు చేసినప్పుడే ఫిరాయింపులను నిరోధించగలుగుతారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటానికి పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం మరింత పదును తేలాల్సిన అవసరం ఉంది. ●

# పునరుత్పాదక ఇంధనాలే రేపటి శక్తికి నిధులు!

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జన్మదినం రోజున భారత ప్రభుత్వ పునరుత్పాదక శక్తి మంత్రిత్వశాఖ 2004 నుంచి ప్రతి ఏటా నిర్వహిస్తున్న జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం లేదా నేషనల్ రెన్యువబుల్ ఎనర్జీడే పాటించడం జరుగుతున్నది. పునరుత్పాదక లేదా తరగని శక్తి వనరులను విరివిగా వాడుకోవడం,అవగాహన కలిపించడం, ప్రయోజనాలను వివరించడం, తరిగే శిలాజ ఇంధనాల వినియోగాన్ని క్రమంగా తగ్గించడం, పునరుత్పాదక శక్తిని సులభంగా ఉత్పత్తి చేయడం, పునరుత్పాదక శక్తి అభివృద్ధికి తగిన సాంకేతిక పరిజ్ఞానాలను మెరుగుపరచడం లాంటి అంశాలను సామాన్య జనాలకు వివరించడానికి ఈ వేదికలు ఉపయోగపడుతున్నాయి. 2025 జాతీయ పునరుత్పాదక శక్తి దినోత్సవం సందర్భంగా పోటీతత్వంతో తరగని ఇంధనాలను ఉత్పత్తి చేయడం, సమిష్టిగా శిలాజ ఇంధనాల వినియోగాన్ని తగ్గించడంతో పాటు వాతావరణ సమతుల్యతకు కృషి చేయడానికి నేటి ప్రభుత్వమే కాకుండా పౌర సమాజం కూడా నిరంతర కృషిని కొనసాగించాలి. సహజ వనరుల నుండి ఎంత కాలం వాడినా, ఎంత పరిమాణం ఉత్పత్తి చేసినా తరగని ఇంధన వనరుల ద్వారా ఉత్పత్తి చేసే శక్తిని పునరుత్పాదక లేదా తరగని శక్తి అని అంటాం. సూర్యరశ్మి (సౌర శక్తి), గాలి (పవన శక్తి), సముద్రం (అలల శక్తి), నదులు లేదా జలాశయాలు (జల విద్యుత్తు శక్తి), నీటి బుగ్గలు (భూ ఉష్ణశక్తి), బయోమాస్ (జీవ ఇంధనాలు) వంటి సహజ తరగని శక్తి వనరుల నుంచి ఉత్పన్నం చేస్తున్న శక్తిని పునరుత్పాదక లేదా తరగని శక్తి లేదా సాంప్రదాయేతర శక్తి" అని అర్థం చేసుకోవాలి. అనాదిగా మనం వాడుతున్న సాంప్రదాయ వనరులైన బొగ్గు, డీజిల్, పెట్రోల్, కిరోసిన్, వంట గ్యాస్ లాంటి వనరులను శిలాజ ఇంధనాలు లేదా సాంప్రదాయ తరిగే ఇంధనాలుగా పిలుస్తున్నాం. ఇవి ప్రకృతిలో పరిమితంగా ఉంటాయి.వీటిని వాడిన కొద్దీ క్రమంగా తగ్గుతాయి. కొంత కాలం తర్వాత ఈ వనరులు పూర్తిగా అయిపోవచ్చు. ఇలాంటి భూమి నుంచి లభించే శిలాజ ఇంధనాలను వాడినపుడు కార్బన్ ఉద్గారాలు విడుదల అవడం వల్ల భూతాపంతో పాటు పర్యావరణ కాలుష్య సమస్య కూడా ఉత్పన్నం అవుతున్నది. పునరుత్పాదక శక్తి వినియోగం ఫలితంగా వాతావరణ కాలుష్యం తగ్గడం, కార్బన్ ఉద్గారాలు తగ్గడంతో భూతాపం అదుపులో ఉండడం, నిరంతరం అందుబాటు ఉంటూ సుస్థిరాభివృద్ధికి దోహదపడడం, ఉద్యోగ ఉపాధులు కల్పించడం లాంటి పలు ప్రయోజనాలు కలుగుతాయి. నేటివరకుభారత దేశంలో ఉత్పత్తి అవుతున్న 452 గీగా వాట్ల విద్యుచ్ఛక్తిలో దాదాపు 46 శాతం (191 గీగా వాట్లు) పునరుత్పాదక శక్తి వినియోగపడుతున్నది. నేడు దేశవ్యాప్తంగా 203 గీగావాట్ల విద్యుత్తు తరగని ఇంధన వనరుల నుంచి ఉత్పత్తి అవుతుండగా, 2030 నాటికి 500 గీగా వాట్ల సామర్థ్యానికి పెంచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తున్నది. ప్రపంచ దేశాల్లో అధికంగా పునరుత్పాదక శక్తి ఉత్పత్తి చేస్తున్న దేశాల జాబితాలో (అమెరికా, చైనా, బ్రెజిల్ తర్వాత) భారత్‌కు 4వ స్థానం లభించడం హర్షదాయకం. ●

# కొత్త చరిత్ర లిఖించే సామర్థ్యం యువతకే

డి జె మోహన రావు

భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువ జనాభా కలిగిన దేశం. తాజా నివేదికల ప్రకారం, మన దేశం మొత్తం జనాభాలో 15 నుండి 29ఏళ్ల వయస్సుగల యువ జనాభా 42కోట్ల మంది ఉన్నారు. వీరు మొత్తం జనాభాలో సుమారు 29శాతం ఉన్నారు. భారతదేశ భవిష్యత్తుకు యువతే మూల స్తంభాలు. వారి కలలు, ఆశయాలు, శక్తి దేశాభివృద్ధికి చోదక శక్తులు. నేటి యువత కేవలం రేపటి నాయకులు మాత్రమే కాదు, నేటి మార్పులకూ నాయకులు. సాంకేతికతను, సృజనాత్మకతను ఉపయోగించి దేశాన్ని సరికొత్త శిఖరాలకు చేరుస్తున్నారు. కష్టాలకు వెరవని ధైర్యం, సరికొత్త ఆలోచనలతో ముందుకు సాగే పట్టుదల, సమాజంలో మార్పు తీసుకురావాలన్న తపన ఇవే భారత యువతకు ఉన్న ముఖ్య లక్షణాలు. అవకాశాలను అందిపుచ్చుకుంటూ, సవాళ్లను ఎదుర్కొంటూ, భారత యువత కొత్త చరిత్రను లిఖిస్తోంది. వారి శక్తి, సామర్థ్యం దేశ ప్రగతికి కొత్త దిశానిర్దేశం చేస్తాయి. ప్రస్తుత యువత వివిధ దేశాల యువతతో కలిసి వాతావరణ మార్పు, టెర్రరిజం, ఆర్థిక అసమానతలు వంటి అంతర్జాతీయ సమస్యలపై పని చేస్తున్నారు. ఐక్యరాజ్యసమితి యూత్ ఫోరం వంటి అంతర్జాతీయ వేదికలపై మాతృదేశ గళాన్నివినిపిస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించి యువ పారిశ్రామికవేత్తలు కొత్త స్టార్టప్‌లను స్థాపించి, సామాజిక సమస్యలకు వినూత్న పరిష్కారాలను అందిస్తున్నారు. ఈ సానుకూల అంశాలతో పాటు, తమ కలలు, ఆకాంక్షలను నెరవేర్చుకోవడానికి యువత కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కొంటున్నారు. ఈ సవాళ్లు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు. భారతీయ విద్యా వ్యవస్థ సిద్ధాంతపరమైన జ్ఞానానికి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తోంది. కానీ పరిశ్రమలకు అవసరమైన ఆచరణాత్మక నైపుణ్యాలను అందించడంలోవిఫలమవుతోంది. దీని ఫలితంగా, ఉన్నత విద్య పూర్తి చేసిన యువతలో కూడా నిరుద్యోగ రేటు ఎక్కువగా ఉంది. పట్టభద్రులలో నిరుద్యోగ రేటు 29.1 గా ఉందని అంతర్జాతీయ కార్మిక సంస్థ భారతదేశ ఉపాధి నివేదిక 2024 తెలిపింది. ఇది వారి నైపుణ్యాలకు, ఉద్యోగ మార్కెట్ అవసరాలకు మధ్య ఉన్న అంతరాన్ని స్పష్టంగా సూచిస్తోంది. ఉద్యోగ లేమి, ఆర్థిక అనిశ్చితి, సామాజిక ఒత్తిళ్లు, పోటీ వాతావరణం వంటివి యువతపై తీవ్రమైన మానసిక ఒత్తిడిని పెంచుతున్నాయి. జాతీయ నేర గణాంక సంస్థ గణాంకాల ప్రకారం, దేశంలో రోజుకు సుమారు 30మంది విద్యార్థులు ఆత్మహత్య చేసుకుంటున్నారు. ఇది యువతలో పెరుగుతున్న మానసిక ఆరోగ్య సమస్యలకు, తగిన మద్దతు వ్యవస్థ లేకపోవడానికి స్పష్టమైన నిదర్శనం. భారతదేశం డిజిటల్ విప్లవంలో దూసుకుపోతున్నప్పటికీ, గ్రామీణ, పట్టణ యువత మధ్య డిజిటల్ విభజన ఇంకా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో ఇంటర్నెట్ కనెక్టివిటీ, స్మార్ట్‌ఫోన్ల లభ్యత తక్కువగా ఉన్నాయి. ఇది వారికి ఆన్‌లైన్ విద్య, ఉద్యోగ అవకాశాలు, సమా



చారం అందుబాటులోకి రాకుండా అడ్డుకుంటోంది. 2023లో సెంటర్ ఫర్ డిజిటల్ ఫైనాన్షియల్ ఇంక్లూజన్ విడుదల చేసిన నివేదిక ప్రకారం, గ్రామీణ యువతలో కేవలం 35 మందికి మాత్రమే ఇంటర్నెట్ సౌకర్యం అందుబాటులో ఉంది. యువత జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ, రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో వారి భాగస్వామ్యం తక్కువగా ఉంది. రాజకీయ రంగంలో మార్పులు తీసుకురావాలన్న ఆసక్తి ఉన్నప్పటికీ, అందుకు తగిన మార్గదర్శకత్వం, ప్రోత్సాహం లభించడం లేదు. దీనివల్ల విధానాల రూపకల్పన, అమలులో తమ గళాన్ని వినిపించలేకపోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, ప్రాజెక్టుల వంటి వాటిలో అవినీతి కారణంగా యువత నిరాశకు గురవుతున్నారు.మెరిట్ ఉన్నప్పటికీ, సరైన అవకాశాలు లభించకపోవడం వారిలో అసంతృప్తిని పెంచుతోంది.పారదర్శకత లోపించడంవల్ల ప్రభుత్వ వ్యవస్థలపై వారికి నమ్మకం సన్నగిల్లుతోంది. మహిళా యువత ఇంకా అనేక రంగాల్లో అసమానతలను ఎదుర్కొంటున్నారు. విద్య, ఉద్యోగ అవకాశాలు, సమాజంలో గుర్తింపు వంటి విషయాల్లో వారికి పురుషులతో సమాన అవకాశాలు లభించడం లేదు. ఇది దేశ అభివృద్ధికి ఒకపెద్ద అడ్డంకిగా ఉంది. నైపుణ్యాల అంతరాన్ని తగ్గించడానికి, పాఠ్య ప్రణాళికలో మార్పులు తీసుకురావాలి. భవిష్యత్తు అవసరాలకు తగ్గట్టుగా విద్యా వ్యవస్థను సంస్కరించాలి. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా ఆచరణాత్మక శిక్షణ, ఇంటర్న్‌షిప్‌లను తప్పనిసరి చేయాలి. స్కిల్ ఇండియా మిషన్ వంటి కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాలి. విద్యా సంస్థలు, కార్యాలయాల్లో మానసిక ఆరోగ్య కౌన్సిలింగ్, అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలి. యువతకు సహాయం అందించే హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసి, వాటి గురించి విస్తృతంగా ప్రచారం చేయాలి. గ్రామీణ ప్రాంతాల్లో హైస్పీడ్ ఇంటర్నెట్ సదుపాయాన్ని విస్తరించాలి. డిజిటల్ అక్షరాస్యతను పెంచేందుకు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యంతో కార్యక్రమాలను చేపట్టాలి. ఉపాధి అవకాశాలను కల్పించడానికి స్టార్టప్‌లను, చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించాలి. వీటికి అవసరమైన ఆర్థిక వనరులు, సరళమైన రుణ విధానాలను అందుబాటులోకి తీసుకురావాలి. పాఠశాలలు, కళాశాలల్లో రాజకీయ వ్యవస్థ, పౌర బాధ్యతలపై అవగాహన కల్పించాలి. యువత రాజకీయాల్లో చురుకుగా పాల్గొనేలా ప్రోత్సహించడానికి యువ పార్లమెంట్‌లు, డిబేట్‌ల వంటి కార్యక్రమాలను నిర్వహించాలి. రాజకీయ నిర్ణయాలు తీసుకునే ప్రక్రియలో యువత భాగస్వామ్యాన్ని పెంచాలి. పంచాయతీల నుండి పార్లమెంట్ వరకు యువతకు మరింత ప్రాతినిధ్యం కల్పించాలి. ప్రభుత్వ వ్యవస్థల్లో పారదర్శకతను పెంచడానికి డిజిటల్ టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు, ప్రాజెక్టుల కేటాయింపుల్లో పారదర్శకతను కచ్చితంగా పాటించాలి. అవినీతికి వ్యతిరేకంగా పోరాడే యువ సంస్థలకు మద్దతు ఇవ్వాలి. పాఠశాలల నుంచే లింగ సమానత్వం గురించి బోధించాలి.మహిళా యువతకు విద్య,ఉపాధిలో సమాన అవకాశాలు కల్పించాలి. ఉద్యోగాల్లో లైంగిక వేధింపుల నుంచి రక్షణ కల్పించే చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. రేపటి భారతదేశానికి పునాదులు వేయగల యువత భవిష్యత్తుకు సంబంధించిన సవాళ్ళను పరిష్కరించడం ద్వారా, మన దేశంలోని యువత శక్తిని పూర్తిగా వినియోగించుకోవచ్చు. ఇది దేశాన్ని సుస్థిర అభివృద్ధి లక్ష్యాల దిశగా వేగంగా నడిపిస్తుంది. ●

# ప్రజావాక్కు



## నీతి లేని చదువు జీతాల చేటు

రక్తి లేని యాట రాత్రి నిద్దుర చేటు, భక్తి లేని పూజ పత్రి చేటు, నీతిలేని చదువు జీతాల చేటురా అని తెలుగుబాల శతకంలో కరుణశ్రీ చెప్పినట్లు నీతి లేని చదువులే ఎక్కువౌతున్నాయి. సార్వత్రిక విద్యలు, ఒకే సంవత్సరంలో రెండు సంవత్సరాల ఇంటర్, ఒకే ఏడాదిలో మూడు సంవత్సరాల డిగ్రీ,రెండు సంవత్సరాల పి.జి.కోర్స్ చదవకుండానే సర్టిఫికేట్,డబ్బులకుడాక్టరేట్ పట్టాలతో? ప్రమోషన్ల కోసంపరపతిని, ధనాన్ని వినియోగించి మీది మీదికి ఉన్నతోద్యోగులుగా కీలకమైన స్థానాల్లో స్థిరపడి, మాతృ సంస్థలకు చేయవలసిన పనుల నైపుణ్యం కొరవడి, దానిని కప్పిపుచ్చుకోవడానికి, వారి ఉన్నతోద్యోగ ఆధిక్యాన్ని ప్రదర్శించుకోవడానికి సంస్థలోని ఇతర నిజాయితీగా పని చేసిన ఉద్యోగుల చెడ్డచేస్తూ గొప్పవారిగా చెలామణీ అవుతుంటారు. వీరు వచ్చిన మార్గం అక్రమం కావున ఫ్రాడ్ పాలకులుగా మారుతారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

## మోసపోతున్న భక్తులు

ప్రపంచంలో అతి పెద్ద వైభవ ప్రాచుర్యం కల్గిన దేవుడు తిరుపతి నారాయణుడు. దాని పరిపాలన పరిధి కూడా అంతే.ధనంతో ప్రమేయం లేకుండా ఏ ఏర్పాట్లు అయినా సులువుగా చేయొచ్చు. గానీ భక్తులదర్శనానికి దేవస్థానం వసతిగానీ ప్రత్యేకదర్శన టిక్కెట్లు గానీఆన్లైన్‌లో భక్తులకు మోసగించి నకిలీ ఫేస్బుక్ లేక ఇంటర్నెట్‌లో చదువుకున్న వారినిసైతందగా చేస్తున్నారు.ఇక్కడ భక్తుల అతితొందర, అజ్ఞానం ఉండొచ్చు.గానీ వారికి ఆవెబ్సైట్లు, వగైరా ఎలా పొందుచున్నారు ఆశ్చర్యం తప్పదు.ఎన్ని సూచనలు ఇచ్చినా, దేవస్థానం నిఘా వ్యవస్థ తగిన చర్యలు చేయాలి. ఏ సడలింపు లేకుండా వారి ఆగడాలను అరికట్టాలి.

- బొల్లోజు మేఘనాథం, విశాఖపట్నం

## విపత్తులను ముందే గుర్తించాలి

ప్రపంచంలో వచ్చేసమస్యలను విపత్తులనుగుర్తించి ప్రభుత్వాలు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటేఆస్తి, ప్రాణనష్టాలు జరిగే అవకాశంఉంది.ముఖ్యంగా తుఫానులు, భూకంపాలు, సునామీలు,ప్రకృతి ప్రళయాలు, కాలుష్యం,కార్చిచ్చులు,లావాలు,తదితర విపత్తులనుండి బయటపడేందుకు ప్రజలను అప్రమత్తం చేయాలి.ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోవాలి.

- డి. చాంద్ బాషా, కర్నూలు

## సమస్యకు పరిష్కారం చూపాలి

ఆగస్టు 15వ తారీకున ట్రంప్‌కు పుతిన్‌కు మధ్య అమెరికాలోని అలాస్కా రాష్ట్రంలో ఉక్రెయిన్ రష్యాల మధ్య యుద్ధ పరిసమాప్తికోసం జరిగినచర్చలు ఫలప్రదమయ్యాయని ఇద్దరు మహానేతలు చెప్పుకున్నారు. కాని యుద్ధం ఆపడానికి రష్యా అధినేత పూర్తిగా సమ్మతించినట్టు లేదు. ఉక్రెయిన్ అధినేత జలెన్ స్కీ లేకుండాసంధి ఏలాసాధ్యం? యుద్ధాలు చేసుకుంటున్న దేశాలు స్వయంగా ఒప్పందాలు చేసుకుంటేనే కదా సమస్యలు సమసిపోయేది.ఉక్రెయిన్‌లోఆపారంగా లభించే భూగర్భసంపద అమెరికాకు కావాలి. అందుకోసం యుద్ధం ఆపాలి. ఈ యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన వేలాది మంది సైనికులు, అమాయక పౌరులు ప్రాణాలు పోతున్నాయి. ఆస్తులు, ఆయుధాలు, ఆర్థిక వ్యవస్థ నాశనమోతున్నాయి. జలెన్ స్కీ కోరుతున్నట్లు భారత ప్రధాని నరేంద్ర మోడీ కూడా చర్చల్లో పాల్గొంటేనే సమస్యకు పరిష్కారం దొరుకుతుందేమోననిపిస్తోంది.

-ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## సవాలు విసురుతున్న ప్రకృతి విపత్తు

మేఘ విస్ఫోటనం అనేది వాతావరణశాస్త్రంలో అత్యంత విధ్వంసకరమైన ప్రకృతి విలయ ఘటనల్లో ఒకటి. ఇది తక్కువ కాలవ్యవధిలో, స్వల్పవిస్తీర్ణంలో అసాధారణ వర్షపాతం కురిసే పరిస్థితి. శాస్త్రీయంగా,1015చ.కి.మీ.పరిధిలో గంట వ్యవధిలో 10 సెం.మీ. కంటే ఎక్కువ వర్షం పడితే దానిని మేఘ విస్ఫోటనంగా నిర్వచిస్తారు. సాధారణ వర్షం క్రమంగా కురుస్తుంది. అయితే మేఘ విస్ఫోటనంలో నీరు ఒక్కసారిగా కురవడం వల్ల నాశనం విపరీతమవుతుంది. పర్వత ప్రాంతాలు, లోయలు, పర్యావరణ సున్నిత భూభాగాల్లో ఇవిఎక్కువగా చోటుచేసుకునే ప్రాంతాలు. ఒరోగ్రాఫిక్ లిఫ్టింగ్, కాన్వెక్టివ్ అస్థిరత్వం, మాన్సూన్ ప్రభావం, గ్లోబల్ వార్మింగ్, వాతావరణ సంఘర్షణ వంటి కారకాలు దీనికి ప్రాథమిక శక్తులుగా నిలుస్తాయి.

- వెంకట రమణ గిలకత్తుల, హైదరాబాద్

## ఓట్ల చోరీ

నిత్య జీవితంలో ప్రజాస్వామికరణ ప్రజాస్వామ్యం అనే మాటను విరివిగా వాడుతుంటాము. ఆ ప్రజాస్వామికరణ నిలబడడానికి పౌరులకు అధికారణ 324 ద్వారా రాజ్యాంగ రూపకర్తలు ఇచ్చారుకదా. మరి ఎందుకు పౌరులు బ్రతికుండగానే చంపి వేస్తున్నారు అనేది ఒక అంశం. ఇకపోతే కర్ణాటకలోని ఒక నియోజక వర్గంలోనే ఒక లక్ష ఓట్ల దాకా ఓట్ల చోరీ జరిగింది.

-భారత అవినాష్, జనగామ

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

21-8Pg5.qxd:21-8Pg5.qxd 1/1/02 6:25 AM Page 1



# ఢిల్లీ సిఎంపై దాడి ఎందుకు చేశాడు?

## నిందితుని అరెస్టుచేసి దర్యాప్తు జరుపుతున్న పోలీసులు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖాగుప్తాపై ఓ వ్యక్తి దాడి చేయడం సంచలనం రేపిన విషయం తెలిసిందే. నిందితుడిని అరెస్టు చేసిన పోలీసులు అతడిని గుజరాత్‌లోని రాజ్‌కోట్‌కు చెందిన రాజేశ్ భాయ్ ఖీమ్జీ భాయ్ సకారియా (41)గా గుర్తించారు. గుజరాత్‌లోనూ అతడిపై దర్యాప్తు ముమ్మరం చేసిన అధికారులు దాడికి గల కారణాలు తెలుసుకొనే పనిలో పడ్డారు. ఈ సందర్భంగా అతడి కుటుంబ సభ్యులను విచారిస్తున్నారు. ముఖ్యమంత్రిపై సకారియా ఎందుకు దాడి చేశాడనే విషయంపై భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. నిందితుడి బంధువు జైల్లో ఉన్నాడని, అతడిని విడుదల చేయాలని సిఎంకు విజ్ఞప్తి చేసేందుకు ముఖ్యమంత్రి అధికార నివాసానికి వచ్చినట్లు వార్తలు వచ్చాయి. ఇందుకు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో పెండింగులో ఉందని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి. అయితే వీటిని పోలీసులు దృవీకరించాల్సి ఉంది. మరోవైపు గుజరాత్‌లో నిందితుడి తల్లిని ప్రశ్నించిన అధికారులు, ఆమె నుంచి వివరాలు సేకరించే పనిలో పడ్డారు. కుమారుడు ఢిల్లీ సిఎంను కలిసేందుకు వెళ్లిన విషయం తనకు తెలియదని ఆమె చెప్పినట్లు సమాచారం. అతడు జంతు ప్రేమికుడని, ఇటీవల వీధి శునకాలపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో అసంతృప్తిగా ఉన్నాడని పేర్కొన్నట్లు తెలుస్తోంది. అయితే, అతడి మానసిక పరిస్థితి బాగా లేదని, గతంలోనూ ఓసారి ఢిల్లీ వెళ్లి వచ్చా డనిపోలీసులకు వివరించినట్లు సమాచారం. అజీ డ్యామ్ ప్రాంతంలో నివాసముండే రాజేష్‌పై స్థానిక పోలీస్ స్టేషన్‌లో తొమ్మిది కేసులు ఉన్నట్లు సమాచారం. 2017–22 మధ్యకాలంలో బెదిరింపులు, స్థానికులపై దాడి, మద్యం మత్తులో దుష్ప్రవర్త నకు సంబంధించి ఈ కేసులు నమోదైనట్లు తెలిసింది.

అయితే జైల్లో ఉన్న బంధువు విడుదల కోసం వెళ్లినట్లు వార్తలు వచ్చినప్పటికీ అటువంటిదేమీ లేదని గుజరాత్ పోలీసులు గుర్తించినట్లు వెల్లడైంది.

ఇదిలా ఉంటే ఢిల్లీ సివిల్ లైన్స్‌లోని సిఎం అధికారిక నివాసంలో 'జన్ సున్‌వాయ్' నిర్వహిస్తున్న సమయంలో ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై రాజ్‌కోట్ వ్యక్తి దాడికి పాల్పడ్డాడు. కొన్ని పేపర్లను సిఎంకు అందించిన తర్వాత అతడు గట్టిగా అరుస్తూ సిఎంపై దాడి చేసినట్లు ప్రత్యక్ష సాక్షులు మీడియాకు వెల్లడించారు. ఈ ఘటనను బిజెపి సహా విపక్ష పార్టీలు తీవ్రంగా ఖండించాయి.

# ఆగిపోని చమురు కుంపట్లు.. ట్రంప్ కార్యవర్గం లక్ష్యమే భారత్!



**వాషింగ్టన్, ఆగస్టు 20:** రష్యా చమురుపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కార్యవర్గం గత 10 రోజులుగా అదేపనిగా భారత్‌ను లక్ష్యంగా చేసుకొని ప్రకటనలు గుప్పిస్తోంది. ముఖ్యంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెస్సెంట్ మరోసారి ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఈసారి భారత పారిశ్రామిక వేత్తలను లక్ష్యంగా చేసుకొన్నారు. పశ్చిమదేశాలు విధించిన ఆంక్షల లబ్ధిని భారత్ పొందుతోందని ఆరోపించారు. సిఎన్‌బిసికి ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ భారత వైఖరి ఆమోదయోగ్యం కాదన్నారు. 'రష్యా నుంచి భారత్ చౌకగా చమురు కొనుగోలు చేసి.. దానిని ఉత్పత్తి చేసినట్లు బయట విక్రయిస్తోంది. ఈ యుద్ధ సమయంలో ఇది మొదలుపెట్టింది. దీనిని ఏమాత్రం ఆమోదించలేము. వారు మారువిక్రయం చేసి.. లబ్ధి పొందుతున్నారు. 16 బిలియన్ డాలర్ల వరకు వారికి మిగులుతున్నాయి. ఈ వ్యవహారంలో భారత్‌లోని కొన్ని సంపన్న కుటుంబాలు భాగస్వామ్యం అయ్యాయి. యుద్ధానికి భారత్ రష్యా నుంచి 1 శాతం చమురు కొనుగోలు చేస్తే.. సంక్షోభం మొదలయ్యాక అది 40 శాతానికి చేరింది' అని బెస్సెంట్ పేర్కొన్నారు. మరోవైపు అమెరికా మాజీ అధ్యక్షుడు జార్జి డబ్ల్యు బుష్ సలహాదారు సిఎన్‌బిసితో మాట్లాడుతూ అమెరికా కోరిక మేరకు భారత్ పెద్దఎత్తున రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్నారు. ప్రస్తుతం ఆయన రాపిడన్ ఎనర్జీకి ప్రెసిడెంట్‌గా చేస్తున్నారు. బైడెన్ కార్యవర్గం రష్యా నుంచి వచ్చే చమురు తీసుకోమని భారత్‌ను కోరిందన్నారు. చమురు ధరల్లో భారీ వృద్ధి ఉండకుండానే ఈ చర్యలు చేపట్టినట్లు పేర్కొన్నారు. అమెరికా రూపొందించిన ఆంక్షల చట్రంలో భారత్ ధరలను అదుపు చేసే పాత్రను పోషించిందన్నారు.

# కేంద్రం బిల్లును సమర్ధించిన శశిథరూర్

## కాంగ్రెస్ వైఖరికి భిన్నంగా వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** గత కొంతకాలంగా కాంగ్రెస్ విధానాలతో విభేదిస్తున్నారు ఆ పార్టీ ఎంపి శశి థరూర్. తాజాగా తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించేలా కేంద్ర ప్రభుత్వం తీసుకురానున్న సరికొత్త బిల్లుపైకూడా ఆయన పార్టీ అధిష్టానానికి భిన్నంగా వ్యాఖ్యలు చేశారు.

ఈ బిల్లును ప్రతిపక్ష ఎంపిలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దీనిపై కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ మాట్లాడుతూ ఈ బిల్లు క్రూరమైనదన్నారు. అన్యాయంగా ముఖ్యమంత్రులను అరెస్టు చేస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఇది పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమన్నారు. అయితే, విపక్షాలు ఈ బిల్లును వ్యతిరేకించడాన్ని శశిథరూర్ తప్పుబట్టారు. ఇది ఇంగిత జ్ఞానానికి సంబం ధించిన విషయం. ఇందులో నాకు ఎలాంటి తప్పు కనిపించడంలేదు అని ఓ వార్తా సంస్థతో పేర్కొన్నారు. ఈ బిల్లును మరింత అధ్యయనం చేసేందుకు సెలక్ట్ కమిటీకిపంపే అవకాశం ఉందని అధికార వర్గాలు పేర్కొన్నాయి. దీనిపై థరూర్ మాట్లాడుతూ అదిఎంతో మంచి విషయ మన్నారు.

అది మనప్రజాస్వామ్యానికి ఎంతో మేలు చేస్తుందని తాను భావిస్తున్నట్లు తెలిపారు. తీవ్రమైన నేరారోప ణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్రమంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లు ప్రవేశపెట్టేందుకు కేంద్రం సిద్ధమైంది. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంత వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.

# అలాస్కా వ్యక్తికి 'పుతిన్' గిఫ్ట్‌గా ఖరీదైన యూరల్ బైక్!

**వాషింగ్టన్, ఆగస్టు 20:** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఇటీవల అలాస్కాలో ట్రంప్‌తో భేటీ అయిన విషయం తెలిసిందే. ఆ సమయంలో ఓ ఆసక్తి కర పరిణామం చోటుచేసుకుంది. అలాస్కాకు చెందిన ఓ వ్యక్తికి రూ. 19లక్షల విలువైన బైక్‌ను పుతిన్ బహుమతిగా ఇచ్చారు. రష్యాలో తయారైన యూరల్ బైక్‌ను అతడు వాడుతుండటమే అందుకు కారణం. ఈ ఊహించని పరిణామానికి అలాస్కా వ్యక్తి ఆనందంతో మునిగిపోయాడు. అలాస్కా వేదికగా అమెరికా అధ్యక్షుడు ట్రంప్, రష్యా అధ్యక్షుడు పుతిన్‌ల భేటీ జరిగింది. అంతకు ఓవారం ముందే యాంకరేజ్‌కు చేరుకున్న రష్యన్ మీడియా ప్రతినిధులు స్థానికులతో ముచ్చటించే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో యూరల్ కంపెనీకి చెందిన ఓ పాత బైక్ వాడుతున్న మార్క్ వారెన్ అనే రిటైర్డ్ ఫైర్ ఇన్‌స్పెక్టర్ రష్యా జర్నలిస్టుల కంటపడ్డాడు. ఈ బైక్‌అంటే చాలాఇష్టమని చెప్పినవారెన్.. యుద్ధం నేపథ్యంలో ఆ బైక్ విడిభాగాలు దొరకట్లేదని, నిర్వహణ కష్టంగా మారిందని వాపోయాడు. ట్రంప్–పుతిన్ భేటీ వల్ల ఈ యుద్ధానికి ముగింపు లభిస్తే ప్రయోజనం ఉంటుందా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు అవునంటూ సమాధానమిచ్చాడు.

ఇందుకు సంబంధించిన న్యూస్ రష్యాలో వైరల్‌గా మారింది. క్రెమ్లిన్ దృష్టికీ వెళ్లింది. దీంతో స్పందించిన రష్యా అధికారులు వారెన్‌కు ఫోన్ చేసి బైక్ గురించి ఆందోళన చెందవద్దని భరోసా ఇచ్చారు. పుతిన్ వచ్చిన విమానంలోనే ఆ బైక్‌ను తీసుకొచ్చినఅధికారులు.. అమెరికా అధికారుల సాయంతో స్థానిక ఎంబసీకి తరలించారు. భేటీ మరుసటి రోజు దీనిని వారెన్‌కు అప్పగించే ఏర్పాట్లు చేశారు. సతీమణితో రష్యా ఎంబసీకి వెళ్లిన వారెన్‌కు.. రష్యా అధ్యక్షుడు మీకు ఇచ్చిన బహుమానం ఇదేనని బైక్‌ను చూపించడంతో ఆనందంతో మునిగిపోయాడు.



# గాజాపై ఇజ్రాయెల్ మలిదశ పోరాటం

## రంగంలోకి 50 వేల మంది రిజర్వ్ బలగాలు!

**టెల్‌అవీవ్, ఆగస్టు 20:** గాజా నగరంపై పూర్తిస్థాయిలో పట్టు సాధించే దిశగా అడుగులు వేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం మరో దశ సమరానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన ప్రణాళికకు అత్యున్నత స్థాయి సైనికాధికారులు ఆమోదం తెలిపినట్లు సైనికవర్గాలు వెల్లడించాయి. ఇందుకోసం రానున్న రోజుల్లో దాదాపు 50 వేల మంది రిజర్వు బలగాలను రంగంలోకి దించనున్నట్లు పేర్కొన్నాయి. గాజా నగరంలోని పలు ప్రాంతాల్లో హమాస్ ఇంకా చురుకుగా ఉన్నట్లు ఇజ్రాయెల్ సైన్యం భావిస్తోంది. తమ సైన్యం కార్యకలాపాలు లేని అటువంటి ప్రాంతాలపై దృష్టి పెట్టామని.. త్వరలోనే అక్కడ సైన్యాన్ని మోహరించే ప్రయత్నాలు చేస్తున్నామని ఓ అధికారి వెల్లడించారు. ఇందుకు సంబధించిన ప్రణాళిక తుది దశలో ఉందన్నారు. అయితే, ఈ ఆపరేషన్ ఎప్పుడు మొదలవుతుందనే విషయంపై స్పష్టత లేదు. రానున్న నెలల్లో 50 మంది రిజర్విస్టులను రంగంలోకి దించనున్నట్లు ఆ అధికారి వెల్లడించారు. దీంతో క్రియాశీల రిజర్విస్టుల సంఖ్య 1.2 లక్షలకు చేరుకుంటుందన్నారు.

మరోవైపు గాజాను స్వాధీనం చేసుకోవాలనే ప్రతిపాదనకు సెక్యూరిటీ కేబినెట్ ఆమోదం తెలిపినట్లు ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయం ఇటీవల ప్రకటించింది. ఐడిఎఫ్ దళాలు ఆ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోవడానికి సిద్ధమవుతున్నాయని, యుద్ధభూమికి వెలుపల ఉన్న ప్రజలకు మానవతా సాయం అందించనున్నట్లు పేర్కొంది. ఈ చర్య హమాస్ దగ్గర బందీలుగా ఉన్న వారిని వెనక్కి తీసుకొచ్చే ప్రణాళికలలో భాగమని వివరించింది. అయితే, ప్రధాని నెతన్యాహు మాత్రం గాజాను స్వాధీనం చేసుకోవడం తమ ప్రణాళిక కాదన్నారు. హమాస్‌ను నాశనం చేసి బందీలను వెనక్కి తీసుకున్న తర్వాత, ఆ ప్రాంతాన్ని తాత్కాలిక ప్రభుత్వానికి అప్పగించడమే తమ లక్ష్యమన్నారు.

# పాక్ క్రికెటర్ వాసిం అక్రంపై బెట్టింగ్ యాప్ కేసు

**హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త:** భారత్‌లో బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి సినీ తారలతో పాటు క్రికెటర్లు, సెలబ్రటీలపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ)తో పాటు ఆయా రాష్ట్రాలు వేరు వేరుగా కేసులు నమోదు చేయడం తెలిసిందే. దీనికి సంబంధించి నిందితులుగా వున్న వారిలో క్రికెటర్ సురేష్ రైనా, టాలీవుడ్ నటులు పలువురిని ఈడీతో పాటు ఆయా రాష్ట్రాల పోలీసులు ఇప్పటికే విచారించి వారి వాంగ్మూలం కూడా తీసుకు న్నారు. ఇప్పుడు ఇదే బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేసినందుకు పాకిస్తాన్‌కు చెందిన దిగ్గజ క్రికెటర్ వాసిం అక్రంపై లాహోర్ లోని నేషనల్ సైబర్ క్రైం ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీ (ఎన్‌సిసిఐఎ)లో కేసు నమోదయ్యింది. లాహోర్‌కు చెందిన ఫైజ్ అనే వ్యక్తి చేసిన ఫిర్యాదు మేరకు వాసిం అక్రంపై కేసు నమోదయ్యింది. వాసిం అక్రం కొన్నేళ్లుగా బాజీ అనే విదేశీ బెట్టింగ్ యాప్‌కు బ్రాండ్ ప్రమోటర్‌గా వ్యవహరిస్తున్నాడని ఫైజ్ తన ఫిర్యాదులో తెలిపాడు. దీనికి సంబంధించి సోషల్ మీడియాలో వున్న పోస్టర్లు, వీడియో క్లిప్‌ను అతను పోలీసులకు అందించాడు. వాసిం అ క్రం వంటి సెలబ్రటీ బెట్టింగ్ యాప్‌లను ప్రమోట్ చేయడం వల్ల సామాన్యులు ముఖ్యంగా యువత జూదం వైపు మళ్లీ అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆ ఫిర్యాదులో ఫైజ్ తెలిపాడు. ఇందుకుగానూ వాసిం అక్రంపై ఎలక్ట్రానిక్ క్రైం యాక్ట్ 2016 కింద చర్యలు తీసుకోవాలని ఫిర్యా దిదారుడు కోరాడు. ఈ ఫిర్యాదు మేరకు ఎన్‌సిసిఐఎలో వాసిం అక్రంపై కేసు నమోదయ్యింది.

# ఆడుకుంటూ కారులోకి వెళ్లిన అన్నదమ్ములు

## ఆటో లాక్ పడి ఊపిరాడక మృతి



**జైపూర్, ఆగస్టు 20:** ఆట ఆడుకుంటూ కారులోకి వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు మరణించారు. కారు ఆటో లాక్ పడటంతో ఊపిరాడక అక్కడిక్కడే ప్రాణాలు కోల్పోయారు. తమ పిల్లలు కనిపిచడం లేదని వెతికినా తల్లిదండ్రులకు ఇంటికి కేవలం 20 మీటర్ల దూరంలో పార్క్ చేసిన కారులో విగత జీవులుగా కనిపించారు. ఈ ఘటన రాజస్థాన్‌లో జరిగింది. ఇది ప్రమాదవశాత్తూ జరిగిన ఘటనగా పోలీసులు భావిస్తుండగా, తల్లిదండ్రులు మాత్రం హత్య అని అనుమానిస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం, జయపుర్‌లోని గలతా గెట్ పోలీస్ స్టేషన్ పరిధికి చెందిన ఇద్దరు మైనర్ సోదరులు మంగళవారం సాయంత్రం అకస్మాత్తుగా కనిపించకుండా పోయారు. ఒకరికి 8 యేళ్లు కాగా, మరొకరికి 5సంవత్సరాల వయసు ఉంటుంది. వారి కుటుంబసభ్యులు అర్ధరాత్రి వరకు వెతికినా, ఎక్కడా ఆచూకీ లభించలేదు. చివరకు తమ పిల్లలు కనిపించడం లేదని గలతా గెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వెంటనే ఆ పిల్లల ఇంటి చుట్టుపక్కల ప్రాంతాల్లో పోలీసులు వెతకడం ప్రారంభించారు. ఇంటికి కొంచెం దూరంలో పార్క్ చేసి ఉన్న కారులో ఆ పిల్లల మృతదేహాలు కనిపించారు. ఆ మైనర్ సోదరులు ఊపిరాడక మృతి చెందారని ప్రాథమిక దర్యాప్తులో తేలిందని ఎసిపి రామ్ గంజ్ తెలిపారు. చిన్నారులు ఇద్దరు ఆటలాడుతూ కారులో వెళ్లారు. అది ఆటో లాక్ కావడం వల్ల లోపలే చిక్కుపోయారు. దీంతో ఊపిరాడక మృతి చెంది ఉంటారని తెలిపారు.

శవపరీక్షల నిమిత్తం మృతదేహాలను ఎస్ఎంఎస్ ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అలాగే ఫోరెన్సిక్ బృందాన్ని పిలిపించి కారులోని వేలిముద్రలను సేకరించినట్లు తెలిపారు. ఆ ప్రాంతం చుట్టుపక్కల ఉన్న సిసిటివిలను పరిశీలిస్తున్నట్లు పేర్కొన్నారు. దర్యాప్తు తర్వాతే స్పష్టత వస్తుందని అన్నారు. అయితే తల్లిదండ్రులు మాత్రం తమ పిల్లలను హత్య చేసినట్లుగా అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

మృతదేహాలపై గాయాలు ఉన్నట్లు ఆరోపిస్తున్నారు. ఈ ఘటన గురించి సమాచారం అందుకున్న స్థానిక ఎమ్మెల్యే రఫీక్‌ఖాన్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

# ప్రియుడితో దొరికిన భార్య - వారిద్దరికీ వివాహం చేసిన భర్త!

**లక్నో, ఆగస్టు 20:** ఆ ఇద్దరికి వివాహం జరిగి 25 యేళ్లు. వారికి ఇద్దరు ఎదిగిన పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో భార్య తన ప్రియుడితో కలిసి రెడ్ హ్యాండెడ్‌గా భర్త కంటపడింది. దాంతో ఆ భర్త విచిత్రమైన నిర్ణయం తీసుకున్నాడు. ఇద్దరికీ దగ్గరుండి వివాహం జరిపించాడు! ఉత్తరప్రదేశ్ లోని వారణాసి నగరంలో ఈ ఘటన జరిగింది. ఈ వార్త ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వివరాల్లోకి వెళ్తే.. మీర్జాపూర్ జిల్లాకు చెందిన అర్వింద్ పటేల్, చందౌలి జిల్లా హమీద్‌పూర్‌కు చెందిన రీనాకు 25 ఏళ్ల క్రితం వివాహం జరిగింది. పాతికేళ్లుగా ఇద్దరూ కాపురం చేస్తున్నారు. వారికి ఇద్దరు ఎదిగిన పిల్లలు ఉన్నారు. ఈ క్రమంలో రీనాకు చందౌలికే చెందిన సియారామ్ యాదవ్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం క్రమంగా వివాహేతర బంధానికి దారితీసింది. సియారామ్ గతంలో అర్వింద్ పటేల్‌కు చెందిన దుకాణంలో పనిచేసేవాడు. ఆ సమయంలోనే అతడికి రీనాతో పరిచయం ఏర్పడింది. అది క్రమంగా వివాహేతర బంధానికి దారితీసింది.

# పాకిస్థాన్‌కు అది సిగ్గు చేటు

## ఐరాసలో దాయాది దురాగతాలను ఎండగట్టిన భారత్

**న్యూయార్క్, ఆగస్టు 20:** పాకిస్థాన్‌లో మైనారిటీ వర్గాల మహిళలపై లైంగిక హింస నేటికీ కొనసాగుతోందని భారత్ ఆందోళన వ్యక్తం చేసింది.

మునుపటి తూర్పు పాకిస్థాన్‌లో వేలాది మంది మహిళలపై దారుణమైన నేరాలకు పాల్పడిన చరిత్ర పాక్ సైన్యానిదని, అయినప్ప టికీ వారిపై చర్యలు శూన్యమని దుయ్యబట్టింది. ఆ దురాగతాలు నేటికీ కొనసాగుతున్నాయని ఐరాస వేదికగా మండిపడింది.

'1971లో మునుపటి తూర్పు పాకిస్థాన్‌లో వేలాది మంది మైనారిటీ వర్గాల మహిళపై దారుణమైన లైంగిక హింసకు పాల్పడిన చరిత్ర పాక్ సైన్యానిది. అయినప్పటికీ నిందితులపై ఎటువంటి శిక్షలు విధించకపోవడం సిగ్గుచేటు. అటువంటి దుర్భర పరిస్థితి నేటికీ పాక్‌లో కొనసాగుతోంది. మహిళల అపహరణ, అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లైంగికహింస, బలహీనవర్గాల మహిళ బలవంతపు మత మార్పిడిలు, బాలికలపై వేధింపులకు సంబంధించి ఐరాస మానవ హక్కుల కమిషన్‌తోపాటు ఎన్నో అంతర్జాతీయ సంస్థలు తమ నివేదికల్లో వివరించాయి' అని ఐరాసలో భారత రాయబారి ఎల్డోస్ మాథ్యూ పున్నూస్ వెల్లడించారు.

ఐరాస భద్రతా మండలిలో 'సంఘర్షణ– సంబంధిత లైంగిక హింస' అనే అంశంపై పున్నూస్ ప్రసంగిస్తూ పాక్ తీరును ఎండగట్టారు. గతంలో బంగ్లాదేశ్‌లో మహిళలపై పాకిస్థాన్ సైన్యం చేసిన దురాగతాలను ప్రపంచం ముందుంచారు. వీటికి అక్కడి న్యాయవ్యవస్థకూడ వంత పాడుతోందని విమర్శలు గుప్పించారు. క్రూరమైన చర్యలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆయన.. హేయమైన చర్యలకు పాల్పడేవారిని శిక్షించాలన్నారు. సంఘర్షణ ప్రాంతాల్లో లైంగిక హింస అనేది వ్యక్తిగత జీవితాలను నాశనం చేయడమే కాకుండా సమాజంలోనూ భయాలను సృష్టిస్తుందన్నారు.

ఇటువంటి అంశాలకు పరిష్కార మార్గం చూపిన దేశాల్లో భారత్ ఒకటని, సెక్రటరీ జనరల్ ట్రస్ట్ ఫండ్‌కు సాయం అందిస్తున్న విషయాన్ని గుర్తుచేశారు.

# నిషేధం కాదు.. నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

## ఆన్‌లైన్ బెట్టింగ్ గేమ్స్‌పై కేంద్ర మంత్రి అమిత్ షాకు గేమింగ్ ఫెడరేషన్ లేఖ

**న్యూఢిల్లీ,ఆగస్టు 20:** ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ ఆగడాలు ఇటీవల మరీ పెరిగిపోయాయి. దీన్ని అరికట్టడంలో భాగంగా 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకొచ్చేందుకు కేంద్రం సిద్ధమైన సంగతి తెలిసిందే. ఈ బిల్లుపై ఆందోళన వ్యక్తం చేస్తూ ఆల్ ఇండియా గేమింగ్ ఫెడరేషన్ కేంద్ర హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసింది. ఆన్‌లైన్ బెట్టింగ్‌లను అరికట్టేందుకు కేంద్రం తీసుకొచ్చే బిల్లు కారణంగా తమ రంగానికి తీవ్ర నష్టం కలుగుతుందని ఎఐజిఎఫ్ ఆందోళన వ్యక్తం చేసింది.

ఇది అమల్లోకి వస్తే తమ పరిశ్రమకు భారీ నష్టం జరుగుతుందని, కోట్ల మంది చట్టబద్ధమైన గేమర్‌లు అక్రమంగా నెట్‌వర్క్‌లను నడిపేవారి వైపు వెళ్లేలా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేసింది. అంతేగాక ఈ రంగంలోని అనేక మంది ఉద్యోగులపై కూడా దీని ప్రభావం ఉంటుందని హెచ్చరించింది. ఈ సందర్భంగా దీన్ని పూర్తిగా నిషేధం విధించేకంటే దానిపై నియంత్రణ చర్యలు తీసుకోవాలని కేంద్రానికి సూచించింది. ఆటగాళ్లను రక్షించడంతో పాటు వారు బాధ్యతాయుతంగా ఆడేలా చర్యలు తీసుకోవాలని కోరింది. కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించాలని, పరిశ్రమను పూర్తిగా చీకట్లోకి నెట్టేయొద్దని అభ్యర్థించింది. ఈ ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్స్ వాడకం ఇటీవల విపరీతంగా పెరిగిపోయింది. దీనికి బానిసైన కొందరు అప్పుల ఊబిలో కూరుకుపోయి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. వీటిని ప్రమోట్ చేసిన ప్రముఖులు ప్రస్తుతం దర్యాప్తు సంస్థల నుంచి విచారణ ఎదుర్కొంటున్నారు.

ఈ క్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌ను నేరంగా పరిగణిస్తూ 'ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు'ను తీసుకువచ్చేందుకు కేంద్రం సిద్ధమైంది. ప్రధాని మోడీ నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో దీనికి ఆమోదం లభించిందని అధికార వర్గాలు తెలిపాయి. నేడు దీన్ని లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.

# సంక్షిప్తంగా..

## అఫ్ఘాన్ బస్సులో మంటలు, 71 మంది మృతి

**కాబూల్, ఆగస్టు 20:** అఫ్ఘానిస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఇరాన్ నుంచి తరలిపోతున్న వలసదారుల బస్సుకు మంటలు అంటుకున్నాయి. ఈ ఘటనలో 71 మంది ప్రాణాలు కోల్పోయారు. అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం.. పశ్చిమ హెరాత్ ప్రావిన్స్‌లో ఈ ప్రమాదం జరిగింది. ఇరాన్ నుంచి ఇటీవల బహిష్కరణకు గురైన అఫ్ఘాన్ వలసదారులతో వెళ్తున్న బస్సు, మోటార్‌సైకిల్ ఢీకొన్నాయి. దీంతో బస్సులో మంటలు చెలరేగాయి. వెంటనే అగ్నిమాపక సిబ్బందితో సహా స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో 17 మంది చిన్నారులతో సహా 71 మంది ప్రాణాలు కోల్పోయారు. మరికొంతమంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి.. చికిత్స అందిస్తున్నాం. మోటార్‌బైక్‌పై ఉన్న ఇద్దరు వ్యక్తులు కూడా మృతి చెందారు. నిర్లక్ష్యం, అతివేగం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ప్రాథమిక దర్యాప్తులో తేలింది. దీనిపై పూర్తి స్థాయి విచారణ కొనసాగుతోంది. కాగా.. అఫ్ఘాన్ శరణార్థులపై ఉక్కుపాదం మోపుతున్న ఇరాన్, పాకిస్థాన్ భార డిపోర్టేషన్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ యేడాది ప్రారంభం నుంచి దాదాపు 1.5 మిలియన్ల మందికిపైగా అఫ్ఘాన్‌న్లు ఇరాన్, పాకిస్థాన్ నుంచి బలవంతంగా స్వదేశానికి తిరిగివచ్చారు.

## అగ్ని 5 బాలిస్టిక్ క్షిపణి పరీక్ష విజయవంతం



**భువనేశ్వర్, ఆగస్టు 20:** భారత్ 'అగ్ని 5' బాలిస్టిక్ క్షిపణిని విజయవంతంగా పరీక్షించింది. ఒడిశా తీరం డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం ద్వీపం నుంచి ఈ క్షిపణిని పరీక్షించింది. ఇది అణు సామర్థ్యం ఉన్న స్వదేశీ క్షిపణి. ఇది రక్షణ రంగంలో దేశానికి ఉన్న బలమైన సామర్థ్యాన్ని మరోసారి నిరూపించింది. ఈ పరీక్షను డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఒ) నిర్వహించింది. 'అగ్ని 5' ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి 5,000 కిలోమీటర్ల వరకు లక్ష్యాలను ఛేదించగలదు. ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థం దీని సొంతం. శ్రేణి: 'అగ్ని 5' ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి, ఇది 5,000 కిలోమీటర్ల వరకు లక్ష్యాలను ఛేదించగలదు. టెక్నాలజీ: ఈ కిపణి మూడు దశల ఘన ఇంధన ఇంజిన్‌ను కలిగి ఉంది. లక్ష్యాలను ఛేదించే సామర్థ్యం: 'అగ్ని 5' ఒకేసారి బహుళ లక్ష్యాలను ఛేదించగల సామర్థం దీని సొంతం.

## ఢిల్లీలో కుప్పకూలిన భవనం.. ముగ్గురు దుర్మరణం



**న్యూఢిల్లీ, ఆగస్టు 20:** భవనం కుప్పకూలిన ఘటనలో ముగ్గురు దుర్మరణం పాలయ్యారు. దేశ రాజధాని ఢిల్లీలోని దర్యాగంజ్ పోలీస్‌స్టేషన్ పరిధిలో బుధవారం ఉదయం ఈ ఘటన చోటుచేసుకుంది. ఘటనపై సమాచారం అందిన వెంటనే ఢిల్లీ స్థానిక అధికారులు, ఢిల్లీ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ సిబ్బంది రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదంలో మరణించిన ముగ్గురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ ఆస్పత్రికి తరలించారు. కాగా ఘటనా స్థలంలో భవన శిథిలాల తొలగింపు కొనసాగుతోందని పోలీసులు చెప్పారు. ఘటనకు కారణాలపై నిర్ధారణకు వచ్చిన తర్వాత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

## ఢిల్లీలో పాఠశాలలకు బాంబు బెదరింపులు

**హైదరాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త:** దేశ రాజధాని ఢిల్లీలో పలు పాఠశాలలకు మరోసారి బాంబు బెదిరింపులు వచ్చాయి. దాదాపు 50కి పైగా పాఠశాలలకు కొందరు దుండగులు ఈ మెయిల్స్ ద్వారా బెదిరింపులకు పాల్పడ్డారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు సోదాలు నిర్వహించారు. టెర్రరైజర్స్ 111గా పేర్కొనే ఒక గ్రూపు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు బెదిరింపు మెయిల్స్ పంపించినట్లు పోలీసులు పేర్కొన్నారు. స్కూళ్లలోని కంప్యూటర్లు, కెమెరాలు అన్నీ ప్రస్తుతం తమ అధీనంలో ఉన్నాయన్నారు. 25,000 బిలియన్ డాలర్లు తమకు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు. లేదంటే 48 గంటల్లో బాంబు పేల్చేస్తామని బెదిరించినట్లు వెల్లడించారు. మెయిల్స్ విషయాన్ని పోలీసులకు చెప్తే బాంబు పేల్చేయడంతో పాటు స్కూళ్లకు సంబంధించిన డేటాను లీక్ చేస్తామని హెచ్చరించారన్నారు. ఇదే గ్రూప్ ఇటీవల 5వేల బిలియన్ డాలర్ల కోసం ఇలాంటి బెదిరింపులకు పాల్పడినట్లు అధికారులు పేర్కొన్నారు.

21 -8 pg4.qxd:21 -8 pg4.qxd 1/1/02 7:04 AM Page 1



వార్త

నేను ఏ పని చేయలేను అని అనుకున్నపుడల్లా ఎలాంటి ప్రయోజనం ఉండదు. 'ప్రయత్నిస్తాను' అనుకున్నప్పుడే ఏదైనా సాధించగలుగుతాం.

న-జె. హెలెన్

# జీఎస్టీ భారాల కుదింపు?

జీఎస్‌టి సంస్కరణలతో పన్నుల వడ్డన తగ్గుతుందని, ఇకపై హేతుబద్ధమైన పన్నుల వసూళ్లు మాత్రమే జరుగుతుందని సర్వేసర్వత్రా సంతోషం వ్యక్తమౌతోంది. కొత్తగా రాబోయేజీఎస్‌టి విధానంలో 5,18శాతం శ్లాబులు మాత్రమే ఉంటాయి. వచ్చేనెలలో జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో కూలంకషంగా చర్చించి సూత్రప్రాయంగా అంగీకరిస్తారు. వస్తు సేవల పన్ను (జీఎస్టీ) విధానంలో ప్రస్తుతం నాలుగు శ్లాబులుండగా 12,28 శాతం శ్లాబ్‌లకు స్వస్తి చెప్పడం ఆహ్వానించదగిన పరిణామం. జీఎస్టీ అనగానే సామాన్య వినియోగదారులు వ్యాపారులు సైతం భయపడిపోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతమున్న విధానంలో నిత్యావసర వస్తువులపై 5 శాతం, సాధారణ వస్తువులపై 12 శాతం, ఎలక్ట్రానిక్స్ సేవలపై 18 శాతం, విలాస, హానికారకాలపై 28 శాతం జీఎస్టీ ఉండేది. క్రమేపీ పన్ను సంస్కరణల సమీక్షలో ఎప్పటికప్పుడు విధాన నిర్ణయాలు జరుగుతూనే ఉన్నాయి. సవరించిన విధానానికి లోబడి జౌళి, ఎరువులు, పునరుత్పాదక విద్యుత్తు, ఆటోమేటిక్, హస్తకళలు, వ్యవసాయం, వైద్యం,బీమారంగాలకు పన్నులు తగ్గుతాయి. గృహ వినియోగ వస్తువులపై జీఎస్‌టి తగ్గుతుంది. సమాజానికి హానికారకంగా ఉండే పాన్‌మసాలా,పొగాకు ఉత్పత్తులకు 40శాతం ఉంటుంది. ప్రస్తుతం సంప్రదాయ వాహనాలపై 28శాతం పన్నుండగా అదనంగా 1-22 శాతం పరిహార సెస్ విధిస్తున్నారు. కొత్త జీఎస్‌టి అమలైతే కార్లపై పన్నులు తగ్గి సామాన్యుడికి చిన్నకార్లు అందుబాటులోకి వస్తాయి. వాటికి గిరాకీ, విక్రయాలు పెరుగుతాయి. సామాన్యుడికి సుంకాల భారం తగ్గితేనే జీవన పరిస్థితులను సరిదిద్దుకోగలడు. అలాంటి ప్రయోజనాలు కల్పించే దిశగా కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఆలోచిస్తోంది.జీఎస్టీ శ్లాబులను తగ్గించి వారికిమంచి చేయాలనే సంకల్పంతో ముందడుగు వేస్తోంది.వస్తు సేవల పన్నులు తగ్గితే భారత జీడిపిలో0.6శాతం వృద్ధి కలుగుతుందని ఇప్పటికే ఆర్థిక శాస్త్రవేత్తలు గణించారు. వారి సూచనల మేరకు జీఎస్టీ విధానంలో మార్పులు తెస్తున్నారు. ప్రజాసంక్షేమం కోసం జీఎస్టీ సుంకాల తగ్గింపునకు జీఎస్టీనే క్రమబద్ధీకరించడం మేలైన పద్ధతిగా ఆర్థికవేత్తలే నిర్వచించారు. 'ఒకే దేశం ఒకే పన్ను'వ్యవస్థగా ఎనిమిదేళ్ల క్రితం జీఎస్టీ విధానానికి రూపకల్పన చేసిన కేంద్రం సామాన్యునికి అందుబాటులోకి వచ్చే విధంగా పన్నుల వ్యవస్థలను పునర్వ్యవస్థీకరించడం స్వాగతిద్దాం. చేనేత వస్త్రాలపై ఐదు శాతం జీఎస్టీ విధించిన కేంద్రం 12 శాతానికి పన్ను పెంచాలన్న ప్రతిపాదన చేసింది.వ్యవసాయం తర్వాత చేనేత రంగం ప్రాధాన్యత చెందింది. ఇప్పటికే చేనేత కార్మికులు తమ వృత్తిని వదలేక,ఉన్నవృత్తిలో బతుకలేక దీనావస్థలో ఉండగా ప్రభుత్వ ప్రతిపాదనలు వారి జీవన విధానంపై దాడిచేస్తున్నాయి. ప్రస్తుత చేనేత రంగంపై వాటి ఉత్పత్తులపై పూర్తిగా జీఎస్టీ రద్దు చేయడమొక్కటే కేంద్ర ప్రభుత్వానికి తక్షణకర్తవ్యం కావాలి. సమీపంలో ఎలాంటి ఎన్నికలు లేకపోయినా మొన్న పంద్రాగస్టునాడు ఎర్రకోటపై ప్రధానినరేంద్రమోడీ మాట్లాడుతూ దీపావళి నాటినుండి కొత్త జీఎస్టీ ప్రక్షాళన జరుగుతుందన్నారు. ఇదే జరిగితే సామాన్యుడికి ప్రాణం హాయిగా ఉంటుంది.ఎలాంటి పరిస్థితులనైనా తట్టుకునేందుకు బడుగుజీవులపై పరోక్షంగా పడేసుంకాల భారాన్ని తగ్గించేందుకు ఎన్డీయే ప్రభుత్వపాలన ఎంతగానో కృషి చేయాలని తపిస్తోంది. తొలుత జీఎస్టీ పన్నుల విధానం అమలులోకి వచ్చినప్పుడు కూడా ఎన్నో అభ్యంతరాలొచ్చి పడ్డాయి. ఏమైతేనేం తాజా సంస్కరణలనుబట్టి జీఎస్టీపన్నువసూళ్లను హేతుబద్ధీకరణ జరిగినట్లే భావించాలి. ఇటీవల కర్ణాటకలో వీధి వ్యాపారులు,తోపుడు బండ్ల వర్తకుల ఫోన్ యాప్‌లద్వారా జరిగే చెల్లింపులను ఆసరాగా తీసుకొని ఆ రాష్ట్ర వాణిజ్య పన్నులశాఖ 13వేలమంది చిన్నపాటి వర్తకులకు నోటీసులుపంపి అగచాట్లకు గురిచేసింది. తద్వారా వినియోగదారులపై పన్నుల భారంవేసే ప్రయత్నం జరిగింది. పరోక్షంగా వినియోగదారుల మీద,ప్రత్యక్షంగా వీధి వర్తకుల మీద సుంకాల భారం పడిందన్న మాట.ఈ పన్నులవిధానం పట్ల వినియోగదారుల నుంచి ఎన్నో అభ్యంతరాలొచ్చినప్పుడు దేశంలో సగటు వసూళ్లు రెండు లక్షల కోట్లపై మాటే. ఎంఎస్ఎంఇ పరి శ్రమలు జీఎస్‌టి తకరారుతో చాలా ఇబ్బంది పెట్టారు. వస్తుసేవల ధరలు తగ్గడమంటే సామాన్యుడి నెత్తినపాలు పోసినట్లే. శీతలీకరించిన కూరగాయలు వంటి ప్యాకేజీ ఫుడ్స్, నాన్ ఎలక్ట్రానిక్, గృహోపకరణ పరికరాలు, కంప్యూటర్లునే కాక, వెయ్యి రూపాయలలోపు ఖరీదైన పాదరక్షలు, ఆయుర్వేద ఔషధాలు,వ్యవసాయపరికరాలు, సిమెంట్, గ్లేజ్డ్ టైల్స్ పై కూడా ఎస్టీ తగ్గుతుంది. ఆరోమా కాఫీ, కాఫీ ఉత్పత్తులు ఇటీవల కాలంలో బాగా ధరలు పెరిగిపోయాయి. కొత్త జీఎస్టీ ప్రతిపాదనల్లోవీటిపై సుంకాలు తగ్గనున్నందున కాఫీ ప్రియులకు పసందైన వార్త యిది. మోటారు సైకిళ్ల పై దాదాపు పదిశాతం పన్నులు తగ్గుతాయన్న ఆశాభా వంతో దేశప్రజలు ఎదురుచూస్తున్నారు. ఆన్‌లైన్ గేమ్‌లు సామాన్యుడిని పీల్చిపిండెస్తున్నందున అలాంటి వాటిపై నిషేధం ఒక ఎత్తయితే, అధిక పన్నులు మరొకటి. కనుక 40 శాతం పన్నులు పడ్డాయి. ఇన్నాళ్లు బడుగు వర్తకులు పడిన బాధలు దీపావళి నాటికి కొండెక్కిపోతాయి. అయితే బీమా ప్రీమియంల చెల్లింపుల పై జీఎస్టీని తగ్గించాలని డిమాండ్ చేస్తున్నాయి. కానీ వీటి విషయమై ప్రభుత్వం ఇంకా ఆలోచించినట్లు లేదు. కాగా న్యాయంగా హేతుబద్ధమైన పన్నులతో తెచ్చే ఏ ప్రతిపాదనను భారతీయులెవరూ అభ్యంతర పెట్టబోరు. కొత్త జీఎస్టీ నిషేధం అమలైతే సామాన్యుడు ప్రశాంతంగా ఊపిరి పీల్చుకునే అవకాశం ఉంది.



దేనినైనా అసహ్యించుకోవడం తేలిక, సంస్కరించుకోవడం చాలా కష్టం.

బర్ట్రండ్ రస్సెల్



తెలిసిన వాడు సత్యం కోసం వాడిగా వేడిగా వాదిస్తాడు. తెలియనివాడు తన అభిప్రాయం కోసం వాదిస్తాడు.

టాల్‌స్టాయ్

## ప్రజావాక్కు



### తిరుమల దర్శనం దివ్యంగా కల్పించాలి

కలియుగ వైకుంఠమైన తిరుమలకు ఆపదమొక్కులవాన్ని దర్శనానికి ప్రతి హిందువు అత్యంత భక్తిశ్రద్ధలతో వెళ్తుంటారు తమ కష్టాలను కడ తీరుస్తాడని అపారమైన నమ్మకం!అలిపిరిలో భద్రతా కారణాలతో ప్రతిభక్తున్ని,వారి వెంటఉన్నసంచులను సామాగ్రిని నిశితంగా పరిశీలిస్తారు. ఇది అత్యంత అవసరం.కానీ వయోధికులు స్త్రీలు పిల్లలు తమతమసంచులను ఇతరసామాగ్రిని వాహనాల నుండి దించి పరిశీలన తర్వాత మరల వాహనంలో పెట్టుటకు అత్యంత ప్రయాసలకు లోనుకావలసి వస్తుంది. తిరుమలలో కేంద్ర రిసెప్షన్ కార్యాలయంలో గదులు పొందిన తర్వాత వాటివద్దకు పోవుటకు అత్యంత వ్యయం వెచ్చించవలసి వస్తున్నది. దేవదేవుని దర్శనానికి భక్తులను క్రమబద్ధంగా నిర్వహిస్తున్నవిధానాన్ని దర్శనం తర్వాత బయటకు వెళ్లేంతవరకు కూడా అదే విధంగా కొనసా గించాలి.

- దండంరాజు రాంచందర్ రావు, సికింద్రాబాద్

### సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత

వర్షాల వల్ల రాష్ట్ర వ్యాప్తముగా దగ్గు, జలుబు, జ్వరాల కారణంగా ఇటీవలరాష్ట్రంలోని ఆస్పత్రుల అవుట్‌పేషెంట్ సంఖ్యలో గణనీయమైన పెరుగుదల కనిపిస్తోంది. డెంగీ, మలేరియావంటి వ్యాధులు ఇప్పటికీ నియంత్రణలో ఉన్నప్పటికీ, ఈఏడాది డెంగీ కేసులు మళ్లీపెరగొచ్చే అవకాశం ఉందని తెలుస్తుంది అని వైద్యనిపుణులు హెచ్చరించారు. దీనివల్ల, ఇంట్లో నీరు నిలవకుండా చూసుకోవాలని, జ్వరానికి గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. గతంలో వర్షాకాలంలో ప్రత్యేక ఫీవర్ ఓ పి కౌంటర్లను ఏర్పాటు చేయడం వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించేవారు. కానీ ఈసంవత్సరం అవసరమైనప్పుడు ప్రత్యేకఓపీక్లినిక్‌లు ఏర్పాటుచేస్తామని చెబుతున్నారు.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

### విద్యా ప్రమాణాలు పెంచాలి

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి. ఆధునిక పద్ధతిలో విద్యా బోధన జరపాలి. అలాగే స్మార్ట్ బోర్డులు, ప్రొజెక్టర్లు ఉపయోగించాలి. ప్రభుత్వ పాఠశాలల్లో ఇప్పటికైనా మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలి. ముఖ్యంగా టాయిలెట్‌లు, బెంచీలు,మంచినీరు, తదితర సదుపాయాలు కల్పించాలి.

- డి చాంద్ బాషా, కర్నూలు

### సామాన్యులకు ఊరట కలుగునా?

మొన్న ఆగష్టు 15,2025,శుక్రవారం రోజున ఎర్రకోట వేదికగా దేశాన్ని ఉద్దేశించి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మాట్లాడుతూ, జీఎస్టీ (సరుకులుమరియు సేవల పన్ను) భారం తగ్గించేందుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. మధ్యతరగతి మన ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం. వారి జీవన ఖర్చులు తగ్గేలా జీఎస్టీ స్లాబ్లలను సరి చేయడానికి కౌన్సిల్‌లో చర్యలు జరుగుతున్నాయి. ఈ సవరణలు పేదలు,మధ్యతరగతి వ్యాపారవేత్తలు, చిన్న వ్యాపారులకు ప్రయోజనం చేకూరుస్తాయి అనే భావంతో ప్రకటన చేశారు. ప్రధానమంత్రి మాటల ప్రకారం, దీపావళికి ముందు ఈ సవరణలు అమలు కావచ్చునని ఆశాభావం వ్యక్తమవుతోంది. ఈ కొత్త తరం జీఎస్టీ సవరణలు అమలైతే, హెల్త్ ఇన్సూరెన్స్, విద్య,రోజూవారీ అవసరాల ఖర్చులు తగ్గడంవల్ల సామాన్య కుటుంబాలు ఆర్థికంగా ఊపిరి పీల్చుకోగలరు. ఏదే మైనా, ప్రధానమంత్రి గారి హామీతో జీఎస్టీ స్లాబ్లు తగ్గితే, అది సామాన్యులకు ఆర్థిక ఊరటను అందించడమే.

-దాసం వెంకటరెడ్డి, బెంగుళూరు

### భూ భారతిని అమలు చేయాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూములకు సంబంధించిన సమాచారం కోసం భూ భారతి చట్టాన్ని తీసుకు రావడం జరిగింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకు వచ్చిన ధరణిని పోర్టల్ లో అవకతవకలు జరిగాయి అని కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి తీసుకువచ్చింది. కానీ భూభారతిలో కూడా రైతులకు న్యాయం జరగడం లేదని వాపోతున్నారు. సంబంధిత అధికారులు పట్టాదారు పాసు పుస్తకాలలో తప్పులను సవరించడం లేదు. దీంతో రైతులు ఇబ్బంది పడుతున్నారు.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

### అమెరికా ఎవరినీ ఎదగనివ్వదు

గత వందేళ్లుగా అమెరికా ప్రపంచంలో తిరుగులేని మహాశక్తిగా నిలిచింది. తమ ఆధిపత్యాన్ని సవాల్ చేసిన ఏ దేశాన్నైనా అంతం చేయడంలో వెనుకాడదు. జపాన్ ఎదురు తిరిగితే అణుబాంబులు వేసి పాతాళానికి తొక్కేసింది. అమెరికా శక్తికి ప్రధాన కారణం దాని వ్యాపార సామ్రాజ్యం. ప్రపంచంలోని టాప్ 10 పారిశ్రామికవేత్తల్లో 89 మంది అమెరికన్లే. చైనాకు చెందిన జాక్ మా మూడోస్థానానికి చేరినప్పుడు, అతడిని దెబ్బ తీయడానికి లాబీయింగ్ మొదలుపెట్టారు. ఇప్పుడు భారతీయ పారిశ్రామికవేత్తలైన అదానీ, అంబానీలను టార్గెట్ చేస్తున్నారు.

- డా.దన్నాన అప్పలనాయుడు, చీపురుపల్లి

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com


# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

**ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్‌ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొందగలుగుతాం అని యువత గుర్తించాలి. వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.**



రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్య, కౌమార, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికైనా తప్పనిసరిగా సంభవించే జీవన రేఖలు. ఎండుటాకును చూసి పచ్చటాకు నవ్వింది అని తెలుగులో ఒకసామెత ఉంది.పండిపోయి చెట్టు నుంచి రాలే ఎండు టాకును చూసి చెట్టురెమ్మలకు వేలాడే పచ్చటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదే.. అని పకపకమంటూ ఆ ఎండు టాకు రాలిపోయిందట.మనిషి జీవిత చక్రంలో వచ్చేమార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతివ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూ ఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్దాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరి దశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి, మనిషి శరీరం రోగ నిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. నేడు పిల్లలుగా, యువజనులుగా, నడివయస్కులుగా పాత్రలు పోషిస్తున్న అందరూ వృద్ధుల బృందంలోకి అడుగు పెట్టే పరిస్థితి తప్పక వస్తుంది. యవ్వన దశలో వారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటి తరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తి చేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతి తీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘ సెలవులో ఉన్న జాతి నిర్మాతలేవృద్ధులు. అందుకే వారికీ ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచ వ్యాప్తంగా ఏటా ఆగష్టు 21న అంతర్జాతీయ సీనియర్ సిటిజన్స్ డే జరుపుకుంటున్నారు. ఐక్యరాజ్య సమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి 10 మందిలో ఒకరు ఇప్పుడు 60 ఏళ్ల వయసును కలిగి ఉన్నారు. 2050 నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదు మందిలో ఒకరు 60ఏళ్లు ఆ పైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరు పడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయేందుకు గాను ప్రపంచం వ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. తన కుమారులకు, కుమార్తెలకు, మనుమళ్లకు, ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికను, కొన్ని మార్గదర్శకాలను ప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసం పోషణ, సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది.అయితే, ఈచట్టాలు అమలుకు పూర్తిగా నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతిఒక్కరూ శ్రద్ధచూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతివారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15



కోట్ల మేరకు ఉంటారని అంచనా. వీరిలో సుమారు కోటిన్నర మందికి పైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదేస్థాయిలో అధికమవుతోంది.ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులు ఉన్న దేశంగా చైనా మొదటిస్థానంలో ఉంది. ఇక్కడ 60ఏళ్లకు పైబడినవారు 16.7 కోట్ల మంది, 80 ఏళ్లకు పైబడిన వారు పది లక్షలమంది ఉన్నారు.80ఏళ్లకుపైబడిన వారి సూపర్ సీనియర్ సిటిజన్స్ అంటారు. జపాన్‌లో నూటికి 30 శాతం మంది 60 ఏళ్లు పైబడిన వారు ఉన్నారు. 2050 నాటికి 64 దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయి! అంటే వృద్ధుల జనాభా 120కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మన దేశంలో వృద్ధుల జనాభా 30 కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. హెల్పేజ్ ఇండియా అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత. వయసుడిగిన దశలో తమ వారసుల నుంచి వారు కోరుకునేది ప్రేమపూర్వక పలకరింపు, ఆదరణ,అభిమానాలే తప్ప ఆడంబరాలు, విలాసాలు కాదు.వృద్ధాప్యంలో ఆరోగ్యసమస్యలే కాదు, ఆర్థిక, సామాజిక సమస్యలు వారిని చుట్టు ముడుతాయి. ఇలాంటి సమయంలో వారికి అండగా నిలవాల్సి ఉండాలి. 60 ఏళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవ సారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తిలేదు. పేద, మధ్యతరగతి కుటుంబాల వారే కాదు, సంపన్న కుటుంబాలలోనూ వృద్ధులైన తల్లిదండ్రులను వృద్ధాశ్రమంలో చేర్పించి తమ పని పూర్తయిందనుకుంటున్నారు. రేపు తమదీ ఇదే బతుకని వారు మరచిపోతున్నారు. సంతానం ఉన్నవారు, లేనివారు అనే తేడా లేకుండా పిల్లలు కళ్లముందున్నప్పటికీ కొందరు వృద్ధులు అనాథలుగా మారుతున్నారు. ఆవేదనతో మానసిక క్షోభను అనుభవిస్తున్నారు. సంపాదన అనే వ్యామోహంలో పడి కొందరు యువకులు తల్లిదండ్రుల ప్రేమను పోగొట్టుకుంటున్నారు. మరికొంత మంది బంధాలను దూరం చేసుకుంటున్నారు. జాతీయ స్థాయిలో వృద్ధుల స్థితిగతులపై హెల్పేజ్ ఇండియా వెలువరించిన నివేదికలో అనేక ఆసక్తికర అంశాలు వెలుగుచూశాయి. సొంత కుటుంబ సభ్యులనుంచే నిరాదరణ ఎదురవుతోందంటూ 56శాతం వృద్ధులు స్పందించారు. కుమారుల్లో 57 శాతం, కోడళ్లలో 38 శాతం పెద్దవారిని ఆదరించడం లేదట. తమ హక్కుల సంరక్షణ కోసం రూపొందించిన చట్టాలపై వృద్ధుల్లో కొంతవరకు అవగాహన ఉన్నప్పటికీ, కుటుంబ గౌరవం మంటగలుస్తుందన్న భయంతో పోలీసులను ఆశ్రయించటం లేదన్నది 52 శాతం వృద్ధుల స్పందన. వృద్ధులపై వేధింపుల నిరోధానికి కేంద్రం ఒక చట్టం చేసింది. తల్లిదండ్రులు, వృద్ధుల సంక్షేమ నిర్వహణ చట్టంగా వ్యవహరించే దీని గురించి చాలామంది వృద్ధులకు తెలియదు. గ్రామీణ వృద్ధుల్లో 45 శాతం మంది దీర్ఘకాల అనారోగ్యాలతో బాధపడుతున్నారని జాతీయనమూనా సర్వే తెలిపింది. ఇంట్లో ఎన్ని బాధలు పడుతున్నా నోరువిప్పని వృద్ధులు ఢిల్లీలో 92 శాతం వరకు ఉంటారని హెల్ప్ ఏజ్ ఇండియా అధ్యయనం తెలిపింది. నేటి ఆధునిక కాలంలో వృద్ధాశ్రమాలు ఎక్కువ సంఖ్యలో ఏర్పాటు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. వృద్ధులు ప్రశాంతంగా కాలం గడపడానికి అవసరమైన చేయూత అందచేయడం కుటుంబ సభ్యులందరి కనీస బాధ్యత. వృద్ధాప్యంలో ఉన్నవారితో ప్రతిరోజూ కాసేపైనా గడపాలి. వారి అనుభవాల్ని తెలుసుకోవాలి. ఈరోజు మనం వృద్ధులకు ప్రేమను పంచితే రేపు మన వృద్ధాప్యంలో మనం కూడా ప్రేమను పొందగలుగుతాం అని యువత గుర్తించాలి.వృద్ధులను మన జాతి సంపదగా గుర్తించాలి. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు చేసినా, కుటుంబ వ్యవస్థ విచ్ఛిన్నం అవుతున్నందున వయోధికులకు ఈ పరిస్థితి ఎదురవుతోంది. ఉమ్మడి కుటుంబ వ్యవస్థకు పూర్వ వైభవం వచ్చినపుడే వృద్ధులకు గౌరవం పెరుగుతుంది. అన్నింటికన్నా కుటుంబ సభ్యుల ఆదరణే వారికి కొండంత అండ అన్న సంగతిని విస్మరించరాదు.

# కేన్సర్ విస్తరణను నిరోధించలేమా?

సి.హెచ్. ప్రతాప్

భారతదేశంలో ఆరోగ్య రంగం అనేక సవాళ్లను ఎదుర్కొంటోంది. వాటిలో అత్యంత ఆందోళనకరమైనది క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుదల.గుండె, ఊపిరితిత్తుల వ్యాధుల తరువాత దేశంలో మరణాలకు కారణమవుతున్న మూడవ ప్రధాన వ్యాధి క్యాన్సర్. అయినప్పటికీ దీనిపై తగిన శ్రద్ధ తీసుకోవడంలో లోటు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రస్తుతం దేశంలో దాదాపు ప్రతి లక్ష మందిలో వందమంది క్యాన్సర్‌తో బాధపడుతున్నారని అంచనా. భారత వైద్య పరిశోధన మండలి వివరాల ప్రకారం 2023లో పద్నాలుగు లక్షల మందికిపైగా కొత్త క్యాన్సర్ కేసులు నమోదయ్యాయి. ప్రతి సంవత్సరం సుమారు ఎనిమిది లక్షల కొత్త కేసులు వెలుగులోకి వస్తున్నాయి. కానీ ఈ పెరుగుతున్న వ్యాధి భారానికి సరిపడే వైద్య సదుపాయాలు అందుబాటులో లేవు. క్యాన్సర్ చికిత్స కేంద్రాలు దేశవ్యాప్తంగా వంద పట్టణాలు, నగరాలకే పరిమితం కాగా, ఎక్కువ మంది రోగులు చిన్న పట్టణాలు, గ్రామాల్లో నివసిస్తున్నారు. ఫలితంగా వారు పెద్ద నగరాలకు వెళ్లక తప్పదు. ఖరీదైన ఔషధాలు, రేడియోథెరపీ పరికరాల కొరత, శిక్షణ పొందిన వైద్యుల లేమి రోగులను మరింత ఇబ్బందుల్లోకి నెడుతున్నాయి. ప్రభుత్వం నిర్వహించే ఆసుపత్రుల్లో కేవలం మూడో వంతు రోగులకే చికిత్స లభిస్తున్నప్పుడు, మిగిలిన వారు ప్రైవేటు ఆసుపత్రుల అధిక ఖర్చులు భరించలేక ఆర్థిక కష్టాల్లో కూరుకుపోతున్నారు. చాలామంది కుటుంబాలు ఆస్తులు అమ్ముకుని చికిత్స కోసం నిధులు సమకూర్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. క్యాన్సర్ కేసుల పెరుగుదలకు అనేక కారణాలున్నాయి.వాయు కాలుష్యం, జీవనశైలి మార్పులు, ధూమపానం, మద్యపానం, అస్వస్థకరమైన ఆహారం, శారీరక శ్రమలేమి, వారసత్వ కారణాలు ఇవన్నీ దీనికి తోడ్పడుతున్నాయి. అయితే ప్రధాన సమస్య వేళలో నిర్ధారణ జరగకపోవడం, చాలామంది రోగులు చివరి దశలోనే ఆసుపత్రులకు చేరుతున్నారు. దాంతో చికిత్స ఫలితాలు తగ్గిపోతున్నాయి.భారతదేశంలో క్యాన్సర్‌రోగుల ఐదేళ్ల జీవన శాతం కేవలం ముప్పై శాతం మాత్రమే ఉండగా, యూరప్, అమెరికా దేశాల్లో ఇది తొంభైశాతం వరకు ఉంది.వాస్తవానికి కొన్ని రకాల క్యాన్సర్‌లు పూర్తిగా నివారించదగినవిగా ప్రారంభ దశలో గుర్తిస్తే నయం చేయదగినవిగా ఉంటాయి. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక క్యాన్సర్ మరణాలు నమోదయ్యే దేశంగా నిలుస్తున్నా, సమర్థవంతమైన స్క్రీనింగ్ విధానం అమలు చేయడంలో అలసత్వం ప్రదర్శిస్తోంది. 2010లోనే ప్రారంభించిన జాతీయ క్యాన్సర్, మధుమేహం, గుండె వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్ నివారణ నియంత్రణ కార్యక్రమం (ఎన్‌పిసీడిసిఎస్) ప్రధానంగా గర్భాశయ ముఖం, మోఖికం, వక్షోజ క్యాన్సర్ల స్క్రీనింగ్ పైనే దృష్టి పెట్టింది. ఇవే దేశంలో మొత్తం క్యాన్సర్ కేసుల మూడో వంతును ఆక్రమిస్తున్నాయి. అలాగే ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జనఆరోగ్య యోజన కింద ఒకటిన్నర లక్షకు పైగా ఆరోగ్య, వెల్‌నెస్ కేంద్రాలను క్యాన్సర్ గుర్తింపు కేంద్రాలుగా ప్రకటించారు. కానీ ఫలితాలుమాత్రం నిరుత్సాహకరంగా ఉన్నాయి. నీతి ఆయోగ్ నివేదిక స్పష్టంగా చెప్పినట్లుగా, గ్రామీణ స్థాయిలోనైనా, పట్టణ స్థాయిలోనైనా ప్రాథమిక స్క్రీనింగ్‌లో పెద్దగామార్పు జరగలేదు. నేల స్థాయి వాస్తవాలు కేంద్రం దృష్టికి వచ్చినా సమగ్ర వ్యూహం లేకపోవడం బాధాకరం. క్యాన్సర్ వ్యాధి భారాన్ని తగ్గించాలంటే ముందుగా స్క్రీనింగ్‌ను బలపర్చడం తప్పనిసరి. పాలనా స్థాయిలో కూడా ఈ వ్యాధి తగిన ప్రాధాన్యం పొందడం లేదు.మొత్తం ఆరోగ్య బడ్జెట్‌లో ఐదో వంతుకన్నా తక్కువ నిధులే కేటాయిస్తున్నారు. ఇది సమగ్ర వ్యూహ రూపకల్పనకు పెద్ద అడ్డంకిగా మారుతోంది. అంతేకాకుండా, ప్రపంచవ్యాప్తంగా కొత్త ఔషధాలపై అపార ఖర్చులుపెట్టినా, అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రాథమిక ఔషధాలే అందుబాటులో లేవు. అందువల్ల క్యాన్సర్ మరణాల డెబ్బై శాతం కంటే ఎక్కువ తక్కువ, మధ్యస్థ ఆదాయ దేశాల్లోనే జరుగుతున్నాయి. భారతదేశంలోనూ ఇదే దృశ్యం.ఈ నేపథ్యంలో పాలకులు తక్షణం దృష్టి పెట్టాల్సిన అంశాలున్నాయి. జిల్లాస్థాయి ఆసుపత్రుల్లో స్క్రీనింగ్ సదుపాయాలు ఏర్పాటు చేసి ప్రాథమిక దశలోనే వ్యాధిని గుర్తించే అవకాశం కల్పించాలి. రేడియోథెరపీ పరికరాలు,నైపుణ్యం కలిగిన వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండేలా వైద్యమౌలిక సదుపాయాలను విస్తరించాలి. పేద కుటుంబాలకు సరసమైన ధరల వద్ద ఔషధాలు లభించేలా విధానం రూపొందించాలి.

# భారత్ స్వయం పోషకత్వాన్ని పెంపొందించుకోవాలి



డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

ప్రపంచాన్ని కొన్ని వందల సంవత్సరాలుగా పాలించి శాసిస్తున్న పాశ్చాత్య దేశాలను తట్టుకొని నిలబడాలంటే వాటికి సమాన స్థాయిలో ఎదగాలంటే చైనా లాగా భారత్ కూడా స్వయం సమృద్ధిని సాధించాలి. ట్రంప్ విధించిన సుంకాలకు వ్యతిరేకంగా చైనా ప్రతీకార సుంకాలు విధించినట్లుగా భారత్ కూడా అడుగులు వేయాలి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల ఫలితంగా మన ఎగుమతులు తగ్గిపోతే మిగిలినవి మనదేశంలోనే మనం అమ్ముకోగలమా? లోకల్ మార్కెట్లు విస్తరించేలాగా ప్రభుత్వం బడ్జెట్లో నిధులు కేటాయించి వ్యయం చేయగలదా?దానికి నిధులు ఎక్కడివి? ధనవంతులపై పన్నులు వేయాలి కదా దీనినే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడిదారులు ఒప్పుకోరు.ఫలితంగా దేశంలోస్థూల డిమాండ్ పడిపోతుంది. ఆర్థిక సంక్షోభం వైపుగా భారత్ ఆర్థికవ్యవస్థ పోతే ఉద్యోగిత ఉత్పత్తి ఆదాయాలు తగ్గిపోతాయి. సుంకాలు విధించడం వలన అమెరికాలో అవన్నీ పెరగవచ్చు కానీ మిగతా ఆర్థిక వ్యవస్థలు భవిష్యత్తు ఏమిటి? ప్రపంచ ఆర్థికవ్యవస్థలో స్థూలడిమాండ్ పడిపోతుంది. దీనినే సార్థక డిమాండ్ లేని పరిస్థితి అని అంటారు. అంటే సప్లై డిమాండు సమతుల్య స్థితి లేని పరిస్థితి. అదే 1930లలో ఆర్థిక మాధ్యానికి కారణం.ఒకవేళ ఉత్పత్తులు ఇప్పటికే గణనీయంగా పెరిగి ఉంటే ప్రజలకు ఆదాయాలు కల్పించాలి కాబట్టి పని కల్పించేందుకు గుంతల తవ్వమనండి అదే గుంతలు పూడ్చమనండి. వారికి వేతనాలు మాత్రం ఇవ్వండి తద్వారా ఆదాయాలు పెరిగి ప్రజల డిమాండ్ పెరిగి ఈ పెరిగిన కొనుగోలు శక్తితో మిగులు ఉత్పత్తులను వారు కొని ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుంది. తద్వారా సప్లై డిమాండ్ సమానమవుతుంది. ఇప్పటి ప్రభుత్వాలు ఈ పని చేయగలవా? పెట్టుబడిదారుల చేతుల్లో ఉండే ప్రభుత్వాలు అందుకు పూనుకోలేవు దేశంలో ఆర్థిక వృద్ధి అంతా పెట్టుబడిదారుల చేతుల్లోనే జరుగుతున్నది కదా ప్రజల భాగస్వామ్యం నామ మాత్రమే కదా? అమెరికా విధించిన సుంకాలకు ప్రతీకారంగా మరికొన్ని దేశాలు తమ సుంకాలను కూడా పెంచవచ్చు. కానీ అలా పెంచినంత మాత్రాన ప్రపంచ వస్తు సేవల స్థూల డిమాండ్ పెరగదు. ఈ దేశాలన్నీ దాదాపుగా నయా ఉదారవాదానికి లోబడే వ్యవహరిస్తున్నాయి. అవి తాము పెంచిన సుంకాల వలన వచ్చిన అదనపు ఆదాయాన్ని ప్రజలపై ఖర్చు చేస్తారా? తమ దేశాల్లోనే సంపన్నులకుమరింత రాయితీలు కల్పించడానికి ఖర్చు చేస్తాయి.అంతే తప్పప్రజల ఆదాయాలను డిమాండ్‌ను పెంచేలా ఖర్చు చేయవు.ఆ దేశాలలో అటు దేశీయ కార్మికులకు కొనుగోలు శక్తి పడిపోతుం



ది.ఎగుమతులు తగ్గిపోయి ఉపాధి తగ్గుతుంది.ఇటు దేశీయ వ్యయం పెరగదు దాని ఫలితంగా ప్రపంచ స్థూల డిమాండ్ మరింత పడిపోతుంది. ప్రతీకార సుంకాల విధింపు ద్వారా ఆయా దేశాలు తమ అమెరికా ఎగుమతులు తగ్గించుకొని ఆ మేరకు ఉత్పత్తిని దేశీయ మార్కెట్లోకి మళ్ళించాలి. ప్రపంచ పెట్టుబడేదారి మార్కెట్ మొత్తం మీద చూసినప్పుడు డిమాండ్ తగ్గిపోయి నయా ఉదారవాద ఆర్థిక సంక్షోభం మరింత తీవ్రతరంకాక మానదు.ఇప్పుడు నయా ఉదారవాద విధానాలు మన దేశాన్ని వెనుకకు నెట్టాయి. ఇప్పుడు మన దేశం అటు రైతుల ప్రయోజనాలకైనా బలి చేయాలి లేదా ఫార్మా ఆభరణాల తయారీ వజ్రాల తయారీ వంటి రంగా ప్రయోజనాలనైనా బలి చేయాలి.ఏది జరిగినా మన దేశానికి నష్టమే.అందుచేత అసలు ఈ నయా ఉదారవాద నుండి మన దేశాన్ని బయటకు తెచ్చుకుని ఇప్పుడున్న చిక్కు పరిస్థితుల నుండి విముక్తి చేయాలి. స్వాలంబనతోనే ఆర్థిక అభివృద్ధి జరగాలి. గ్లోబలైజేషన్ వైపు అడుగులు వేయాలి. నయా ఉదారవాద విధానాల నుండి గ్లోబలైజేషన్కు వెళ్లాలి. అలా విధానాన్ని మార్చితే అప్పుడు బడా బూర్జువా వర్గం దానిని వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే ఆ వర్గం ఇప్పటికే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడితో మమేకం అయిపోయి ఉంది. అటువంటి బడా బూర్జువా వర్గ ప్రయోజనలు నెరవేర్చడానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వం డి గ్లోబలైజేషన్ వైపు మళ్లీ ఆలోచన కూడా చేయలేదు. అందుచేత సామ్రాజ్యవాద వాదం బెదిరించినప్పుడల్లా రాజీపడేందుకే సిద్ధమవుతుంది. సామ్రాజ్యవాద పెత్తనం నుండి బయటపడి స్వాతంత్ర్యంగా మనగలడం అంటేనే నయా ఉదారవాద వ్యూహాన్ని తిరస్కరించడం. 1990లకి మునుపు నడిచిన ప్రభుత్వాలు ఈ వాస్తవాన్ని గ్రహించాయి గనుకే ఆ కాలంలో సామ్రావాజ వాదుల ఎత్తుగడలకు అవి భయపడలేదు.నయా ఉదారవాద విధానాలను ఎప్పుడైతే చేపట్టడం జరిగిందో అప్పటినుంచి మన దేశ స్వాతంత్ర్యం విషయంలో పరిమితులు ఏర్పడడం మొదలైంది. జాతీయవాదంతో మనం వలస పాలన పారదోలినట్టు ఈ సామ్రాజ్య వాదుల నయా వలసపాలనకూడా దేశాన్ని గ్లోబలైజేషన్ అనగా అమెరికా,యూరోప్ దేశాలపై ఆధారపడే ప్రభుత్వ విధానాల నుంచి తప్పించి స్వయం పోషకత్వ విధానాలవైపు ప్రభుత్వ విధానాలుండాలి.ప్రపంచ ఆర్థికరంగం ఎదుర్కొంటున్న ఈ సుంకాలవలయం నుంచి బయటకు రావాలంటే మన సొంత ఆర్థిక ప్రయోజనాల కోసం ప్రాధాన్యతఇవ్వాలి.మరలా వలసపాలనకు వ్యతిరేకంగా ఆనాడు విదేశీ వస్త్ర బహిష్కరణ చేసినట్టుగా స్వదేశీ వస్త్రాలైన ఖాదీధరించినట్లుగా ప్రస్తుతం భారతీయులుతయారుచేసిన వస్తువులనే కొనుగోలు చేయాలని కూడా గుర్తించాలి. దీనినే ప్రధానమంత్రి మోడీ79వ స్వాతంత్ర్యదినోత్సవం నాడు ఎర్రకోటనుంచి పిలుపు ఇచ్చారు.ముఖ్యంగా చిన్నపరిశ్రమలను ప్రోత్సహించాలని ప్రధాని కోరారు. దేశీయ తయారీ రంగాన్ని అభివృద్ధి చేయడం అత్యవసరం.

# పథకాలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం


8లో

అసంతృప్తితో రగిలిపోతున్న రాష్ట్ర ప్రజలు -గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి

# అకాడమీ ఫర్ క్రికెట్ ఎక్స్ లెన్స్ రెండవ వార్షికోత్సవం

## పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ -కార్యక్రమంలో విశిష్ట అతిధులుగా పలువురు క్రికెట్ దిగ్గజాలు




విశాఖపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

అకాడమీ ఫర్ క్రికెట్ ఎక్స్ లెన్స్ రెండవ వార్షికోత్సవం కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొన్నారు. అకాడమీ స్థాపించిన రెండవ వార్షికోత్సవంలోనే అనేక మంది క్రీడాకారులను తయారుచేసి నేషనల్ టీమ్‌కి సెలక్ట్ అయ్యేవిధంగా తయారు చేసిన కోచ్‌ను ఈ సందర్భంగా అభినందించారు. అద్భుతమైన గ్రౌండ్‌తో పాటు నాణ్యమైన శిక్షణ కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ను ప్లేయర్స్ ఆరోగ్యవంతంగా చూసుకునే విధంగా ఎంతో కష్టపడి పని చేస్తున్న స్థానిక గ్రౌండ్ స్టాఫ్ ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ 8వ పేజీలో

# ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ విజేతలకు సత్కారం

విశాఖపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రోలర్ స్కేటింగ్ అసోసియేషన్, విశాఖ జిల్లా రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ సంయుక్త ఆధ్వర్యంలో ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు సాధించిన స్కేటర్లకు, వారికి తర్ఫీదు ఇచ్చిన కోచ్‌లకు ఘనంగా సత్కరించారు. బుధవారం సాయంత్రం కళాభారతి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే పివిజిఆర్ నాయుడు(గానబాబు), విఎంఆర్డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమిషనర్ కెవిస్ విశ్వనాథన్ పాల్గొని స్కేటర్లను, తల్లిదండ్రులను, కోచ్ లను సత్కరించారు. వి ఎం ఆర్‌డిఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ క్రీడలకు రాష్ట్ర ప్రభుత్వం



## అర్హత లేకపోయిన దివ్యాంగులు పింఛను పొందే అవకాశం కల్పించిన

# వైద్యులపై చర్యలు

## స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పందన

నర్సీపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త



అర్హత లేకపోయినా ఇప్పటివరకు వికలాంగుల పింఛను పొందిన వారితో పాటు వారికి సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యులపై కూడా అవసర మైన చర్యలు తీసుకోవాలని స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్పందించారు. బుధవారం స్పీకర్ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ ఆయన రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటివరకు లక్ష మంది వరకు అనర్హులైన వికలాంగులు గుర్తించాల్సి ఉంటుందని 40శాతం కంటే తక్కువ ఉన్నవారినిఅనర్హులుగా గుర్తిస్తారని స్పష్టం చేశారు. అనకాపల్లి జిల్లాలో మెఉత్తం 4,148మంది వికలాంగులలో 40శాతం కంటే తక్కువ వైకల్యం ఉన్నవారిని గుర్తించారని అందులో 120 మంది ని ఆరోగ్య పింఛన్లకు ఎంపికచేసినట్లు తెలిపారు. అలాగే 679మందిని వృద్ధాప్య పింఛన్లలోకి మార్చగా 3,349మంది అనర్హులైన వికలాంగుల పింఛన్లు రద్దు చేసినట్లు వెల్లడించారు. వీరిలో అర్హత ఉన్న అనర్హులుగా ఉన్నవారు తాజాగా వైద్యుల ధృవపత్రం తీసుకుని తిరిగి దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించామని చెప్పారు. రద్దేన పింఛన్లపై ప్రభుత్వం నెలకు రూ.2,94కోట్లు, ఏటా రూ.35,28కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. నర్సీపట్నం నియెఆజకవర్గంలో 742మందిని అనర్హులుగా గుర్తించగా, వారిలో 8మందిని అనర్హులుగా గుర్తించగా వారిలో 8మందికి ఆరోగ్య పింఛన్లు 114మందికి వృద్ధాప్య పింఛన్లు మంజూరు చేసి 670మంది వికలాంగుల పింఛన్లు రద్దు చేశామని ఆయన వివరించారు. 40.20లక్షలు ఏటా రూ.4.82కోట్లు ఐదేళ్లకు రూ. 124కోట్లు చెల్లింపులు జరుగుతాయని చెప్పారు. ఈ నిధులతో పలు అభివృద్ధి పనులు చేపట్టే అవకాశం ఉంటుందని స్పీకర్ తెలిపారు.ఈనెల 15వ తేదీ లోపు వైద్యుల ధృవపత్రాలు సమర్పించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అర్హత లేకపోయినా గత ఐదేళ్లగా ప్రభుత్వ నిధులను వాడుకున్నారని, వారికి సర్టిఫికేట్లు జారీ చేసిన వైద్యులపై కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్పీకర్ అయ్యన్నపాత్రుడు తెలిపారు.

# విశాఖ పోర్ట్ అథారిటీని సందర్శించిన రష్యన్ బృందం


8లో

# ఘనంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు




9లో

# అగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్" అవగాహన కార్యక్రమం

విశాఖపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఏపీ చాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ టీమ్ ఇండస్ట్రీస్ కన్సల్టెన్సీ సర్వీసెస్ సంయుక్తంగా బుధవారం "అగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బద్రం కమ్యూనిటీ హాల్ లో జరిగిన ఈ కార్యక్రమంలో కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ అధ్యక్షురాలు అండ్ ఏపీ చాంబర్స్ ఉమెన్స్ వింగ్ చైర్‌పర్సన్ డాక్టర్ గీతా శ్రీకాంత్ మాట్లాడుతూ, మహిళా పారిశ్రామికవేత్తలకు ఏపీ చాంబర్స్ కాన్ఫెడరేషన్ ఆఫ్





# క్రికెట్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతున్న నేరస్తులు అరెస్ట్

## ఇప్పటి వరకు ఈ కేసులో 11మందిని అరెస్ట్ చేసిన పోలీసులు


8లో

# సాగర్ నగర్ బీచ్‌కు మహర్దశ

## రూ. 16 కోట్లతో సుందరీకరణ -రూ.3 కోట్లతో ఈట్ స్ట్రీట్



విశాఖపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

సాగర్ నగర్ బీచ్ అభివృద్ధికి త్వరితగతిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆదేశించారు. సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ.. ఈట్ స్ట్రీట్ నిర్మాణంపై ఎం.వి.పి. కాలనీ క్యాంప్ కార్యాలయం లో బుధవారం జీవీఎంసీ జోన్ ఇంజనీరింగ్

# బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్థిక సమావేశం


8లో

# రష్యా బృందం గీతం సందర్శన


8లో

# ఆసియా కప్ టీమిండియా మేనేజర్‌గా ప్రశాంత్

విశాఖపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆసియా కప్ క్రికెట్‌లో ఆడనున్న టీమిండియా మేనేజర్‌గా పీవీఆర్ ప్రశాంత్ నియమితులయ్యారు. భీమవరానికి చెందిన ప్రశాంత్ ఉమ్మడి పశ్చిమ గోదావరి క్రికెట్ టీమ్‌కు ఆటగాడిగా ప్రాతినిధ్యం వహించారు. ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ (ఏసీఏ) ఉపాధ్యక్షుడిగా సేవలందించారు. వచ్చే నెల 9 నుంచి 28వ తేదీ వరకూ దుబాయ్, అబూదాబిల లో ట్వంటీ ట్వంటీ క్రికెట్ మ్యాచ్ లు జరగనున్న విషయం విదితమే. ఇండియా సహా పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్గనిస్తాన్, బంగ్లాదేశ్, హాంకాంగ్, ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ టీమ్ లు ఆసియా కప్ టోర్నమెంట్ లో పాల్గొంటున్నాయి. గతంలో ఆంధ్రా నుంచి మాజీ మేయర్ డీవీ సుబ్బారావు 8వ పేజీలో



## 50వ వార్డులో పర్యటించిన జోనల్ కమీషనర్



మాధవధార, ఆగస్టు 20, ప్రభాతవార్త

జీవీఎంసీ 50వ వార్డు సత్యానగర్‌లో బుధవారం జోన్-5 జోనల్ కమీషనర్ బొడ్డేపల్లి రాము, 50వ వార్డు టీడీపీ అధ్య క్షులు, విశాఖ పార్లమెంటరి టీడీపీ నియోజక వర్గం అధికార ప్రతినిధి సనపల వరప్రసాద "తో కలిసి పర్యటించారు. గత 3రోజులుగా కురిసిన వర్షాలకు సత్యానగర్‌లో పలు చోట్ల కొండ ప్రాంతంలో కొండ చరియలు విరిగి పడ్డాయని వరప్రసాద్ జోనల్ కమీషనర్ కు వివరించారు. ఈ మేరకు జోనల్ కమీషనర్ వాటిని పరిశీలించి ఇంజనీరింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. కొండ ప్రాంతంలో రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టాలని ప్రజలు ఆయనను కోరారు. తక్షణమే ఈ విషయంపై పరిశీలించి చర్యలు తీసు కుంటామని జోనల్ కమీషనర్ అన్నారు. శానిటరీ ఇన్స్పెక్టర్ బొడ్డేపల్లి సుధాకర్, తెలుగుదేశం కార్యకర్తలు గ్యాస్ నాయుడు, ఈశ్వరరావు,ఆనందరావు,వేణు, రామకృష్ణ,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## 69వ వార్డులో ఘనంగా వినాయకచవితి పందిరి రాట మహోత్సవం

గాజువాక,ఆగష్టు 21,ప్రభాతవార్త



జీవీఎంసీ 69వ వార్డు తుంగలం గ్రామంలో శ్రీ విజయరామ స్వామి ఆలయ ప్రాంగణంలో వినాయక చవితి మహోత్సవాలు సందర్భం గా వార్డ్ కార్పొరేటర్ కాకి గోవింద్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం పందిరి రాట మహో త్సవాన్ని రెడ్డి తుంగలం యూత్ అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రతీ ఏడాది వినాయకచవితి ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నామని ఈ ఏడాది కూడా అదే విదంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగలం గ్రామ పెద్దలు నాయకులు మహిళలు రెడ్డి తుంగలం యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకి కృష్ణాపురంలో ముస్తాబవుతున్న విగ్రహాలు



పద్మనాభం, ఆగస్టు 20,ప్రభాతవార్త

ఈ నెల 27న ప్రారంభం కానున్న వినా యక చవితి ఉత్సవాలు మండలంలో కృష్ణా పురంలో వినాయక విగ్రహాలు ముస్తాబవు తున్నాయి. అడుగు విగ్రహం నుండి పది అడుగుల ఎత్తు వరకు అనేక అవతారాలలో విగ్రహాలను కళాకారుడు పి రమణ తయారు చేస్తున్నాడు. గత 18 సంవత్సరాల నుండి రమణ ఈ విగ్రహాలను తయారు చేసుకొని కుటుంబాన్ని పోషించు కుంటున్నాడు. ముందుగా అప్పులు చేసి విగ్రహాలను తయారు చేస్తే లాభం ఎన్నడూ రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే కళను వదులుకోలేక ఈ విగ్రహాలను తయారు చేసినట్లు చెప్పారు.

## 62వ వార్డులో ఘనంగా అన్నసమారాధన

గాజువాక,ఆగష్టు 21,ప్రభాతవార్త



జీవీఎంసీ 62 వ వార్డు త్రినాధపురం గ్రామంలో శ్రీ మురళీకృష్ణ యాదవ్ సంక్షేమ సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణా జన్మాష్టమి పూజా మహోత్సవంలో భాగంగా ఈ బుధవారం మధ్యాహ్నం అన్నసమారాధన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ వార్డు అధ్యక్షులు మజ్జిమాలి నాయుడు ముఖ్య అతిథిగా పాల్గొని అన్నసమారాధన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మజ్జి మాలినాయుడు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక చింతనతో మెలగాలని అప్పుడే సమాజంలో గుర్తింపుతో పాటు మనశాంతి వస్తుందని అన్నారు. డొప్ప సన్యాసిరావు,గొలగాని అప్పారావు,నీలం రాజు,టిఎన్ పి యాదవ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పెదగదిలిలో వినాయకుడి పందిరి రాట మహోత్సవం



ఆరిలోవ, ఆగస్టు 20, ప్రభాతవార్త

తూర్పు నియోజకవర్గం స్థానిక 12వ వార్డు పరిధిలో గల పెదగదిలి గ్రామంలో వినాయకుని నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా యంగ్ స్టార్ బాయ్స్ యూత్ ఆధ్వ ర్యంలో బుధవారం పందిరి రాట మహోత్స వాన్ని పూజా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు. వినాయకుని నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా వినాయక చవితి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, పందిరి ప్రాంగణంలో పలు సంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవ కమిటీ సభ్యులు దువ్వి సంతోష్ కుమార్ నక్కిన శివ, దువ్వి సాయి కృష్ణ, టేకు వెంకటేష్ పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంతాల జాలర్లుకి ఉపాధి కల్పించిన వర్షాలు

పద్మనాభం, ఆగస్టు 20, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన బారీ వర్షాలు గ్రామీణ ప్రాంతాలలో ఉన్న జాలర్లు కి ఉపాధి కల్పిం చాయి. ఈ వర్షాలకి నదులు, గెడ్డలు, వాగులు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో జాలర్లు చేపల వేట ముమ్మరంగా సాగు తుంది. నాలుగు రోజుల నుండి చేపల వేట సాగుతుండడంతో మండ లంలో మద్దిగ్రామం,పొట్నూరు, పాండ్రంగి, పద్మనాభం, విలాసఖానపాలెం జాలర్లు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## లాడ్జిలో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య



( విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

లాడ్జిలో బీటెక్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఏయూ బీటెక్ విద్యార్థి తమ్మినేని కౌశిక్(22) రామాటాకీస్ సమీపంలోని లాడ్జిలో విగతజీవిగా కనిపించాడు. కాకినాడకు చెందిన కౌశిక్ ఈనెల 10న లాడ్జిలో దిగాడు. ఫోన్ లిఫ్ట్ చెయ్యకపోవడంతో అమెరికాలో ఉన్న అతని అన్నయ్య కౌశిక్ ఫ్రెండ్స్కి కాల్ చేశాడు. వాళ్లు లాడ్జికి వెళ్లి చూడగా మరణించి ఉన్నాడు. సమాచారం అందుకున్న త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## కులంపై కక్ష సాధింపు తగదు..కళింగులను అణగదొక్కేందుకే రాజకీయలు



మాధవధార, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఒక కులాన్ని టార్గెట్ చేస్తూ కక్ష సాధింపులు చేయడం తోటి కులాల వ్యక్తులకు తగదని ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ (విశాఖపట్నం జిల్లా కళింగ సంఘం) అధ్యక్షుడు పేడాడ నర్సింగరావు అన్నారు. ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై కేజీబీవీ ప్రిన్సిపల్ సౌమ్య దళిత మహిళ ముసుగులో చేస్తున్న తప్పుడు ఆరోపణలు ఖండిస్తూ సీతమ్మధారలోని విశాఖపట్నం కళింగ సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నర్సింగరావు మాట్లాడుతూ శ్రీకాకుళం జిల్లాలో కులం పరంగా అగ్రభాగంలో ఉన్న కాళింగ కులాన్ని అనగదొక్కేందుకే కొంతమంది రాజకీయాన్ని అడ్డుపెట్టుకుని కక్ష సాధింపులు చేస్తున్నారని ఆయన అన్నారు. కాళింగుల నుండి దళితులను దూరం చేయడానికే ఈ కుల రాజకీయ క్రీడను సాగిస్తున్నారని అన్నారు. జిల్లాలో కొంతమంది సహచర కులాల వారు శతాబ్దాల చరిత్ర కలిగిన కళింగ కులాన్ని దెబ్బతీస్తు న్నారని, ఇటువంటి పరిణామాలతో యావత్తు కళింగ కుల ఉనికికే దెబ్బతీయడం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు సమగ్ర దర్యాప్తు జరిపించి ప్రిన్సిపాల్ సౌమ్య కళింగ కులంపై వేసిన మచ్చను తొలగించాలని కోరారు. సంఘం గౌరవ అధ్యక్షులు మొదలవలస వెంకటరమణ మాట్లాడుతూ ఎమ్మెల్యే కూన రవికుమార్‌పై తప్పుడు ఆరోపణలు చేయడం తగదన్నారు. రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబం నుంచి వచ్చిన రవికుమార్ రెండు సార్లు ఎమ్మెల్యేగాను, ప్రభుత్వ విప్ గాను, ఎన్నో అచ్చు న్నత పదవులను అలంకరించిన వ్యక్తి పై ఈ విధమైన తప్పుడు ఆరోపణ చేయడం ఖండిస్తున్నా మని తెలియజేశారు. ముమ్ముందు కళింగ జాతిని ప్రతిష్టపాలు చేయాలని చూస్తే జాతి బిడ్డలగా న్యాయ పోరాటాలు చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు. సెక్రటరీ పొందూరు సూర్యనారాయణ, జాయింట్ సెక్రటరీ పొన్నాడ అప్పారావు మాస్టారు, కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు పైల వెంకటరమణ, సనపల కొండలరావు, కింతలి నారాయణ మూర్తి, బగాది ఉపేంద్ర, సనపల సీతారామ్ తదితరులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS
CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, MUMMULURI KRISHNA S/O MUMMULURI CHINNA JAGGANNA previously called MUMMULOORI KRISHNA R/O 63-1-194/48/A, ASHOK NAGAR, MALKAPURAM, VIZAG, now changed my name from MUMMULOORI KRISHNA to MUMMULURI KRISHNA Henceforth I will be called as MUMMULURI KRISHNA for all purposes.
(Ro.19376)

★ I, MUMMULURI KANTHAMMA W/O MUMMULURI CHINNA JAGGANNA previously called MUMMULOORI KANTHAMMA R/O 63-1-194/48/A, ASHOK NAGAR, MALKAPURAM, VIZAG, now changed my name from MUMMULOORI KANTHAMMA to MUMMULURI KANTHAMMA Henceforth I will be called as MUMMULURI KANTHAMMA for all purposes.
(Ro.No.19380)

★ I, MUMMULURI MANGAMMA W/O MUMMULURI KRISHNA previously called MUMMULOORI MANGAMMA R/O 63-1-194/48/A, ASHOK NAGAR, MALKAPURAM, VIZAG, now changed my name from MUMMULOORI MANGAMMA to MUMMULURI MANGAMMA Henceforth I will be called as MUMMULURI MANGAMMA for all purposes.
(Ro.No.19382)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నగరంలో షి టీమ్స్ విస్తృత తనిఖీలు

### ఆహార ఉత్పత్తులలో నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం ఆగస్టు 20 ప్రభాతవార్త

విశాఖ నగర ప్రజల ఆరోగ్య పరి రక్షణ దిశగా జీవీఎంసీ ఏర్పాటు చేసిన షి టీమ్స్ (శానిటేషన్ అండ్ హెల్త్ ఎన్ఫోర్స్మెంట్ టీమ్స్) నగరంలో అన్ని జోన్లలో "ఈట్ రైట్ క్యాంపైన్" ద్వారా విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం, ఆహార ఉత్పత్తులలో నాణ్యత పాటించని వారిపై కఠిన చర్యలు చేపట్టడం జరుగుచున్నవని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. నగరంలో ప్రతి జోన్ పరిధిలో 2 షి టీమ్స్ చొప్పున మొత్తం 16 షి టీమ్స్‌ను ఈట్ రైట్ క్యాంపైన్ ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. షి టీమ్స్ నగరంలోని హెూటల్స్, రెస్టారెంట్లు, బేకరీలు, వీధి ఆహార విక్రయ కేంద్రాలలో ఆహార నాణ్యత, పరిశుభ్రత పాటించని వారి నుండి, నిషేధిత ప్లాస్టిక్ వినియోగిస్తున్న వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు 8 జోన్లలో 76 చోట్ల ఆహార తనిఖీలు నిర్వహించడం జరిగిందని, అలాగే 71 హెూటళ్లకు, రెస్టారెంట్లకు, ఆహార విక్రయ కేంద్రాలకు నోటీసులు ఇవ్వగా 50 చోట్ల ఇప్పటికే రూ.68,600 అపరాధ రుసుము వసూలు చేయడం జరిగిందని తెలిపారు. 1వ జోన్‌లో 8 చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ.21,000, 2వ జోన్‌లో 11 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ 10,000, 3వ జోన్‌లో 11 చోట్ల తనిఖీలు నిర్వహించి 5 చోట్ల రూ 21,000, 4వ జోన్‌లో 10 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ.11,000, 5వ జోన్‌లో 11చోట్ల తనికెళ్ల నిర్వహించి 3 చోట్ల రూ.4,000, 6వ జోన్‌లో 7 చోట్ల తనిఖీలు నిర్వహించి 6 చోట్ల రూ 7,800, 7వ జోన్ లో 6 చోట్ల తనిఖీలు నిర్వహించి 3 చోట్ల రూ.1300, 8వ జోన్‌లో 12 చోట్ల తనిఖీలు నిర్వహించి 10 చోట్ల రూ.11,000లు అపరాధ రుసుములు వసూలు చేయడం జరిగిందని కమిషనర్ తెలిపారు. నగరంలో ఆహార విక్రయదారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని పరిశుభ్రతతో పాటు వారు విక్రయించే ఆహార ఉత్పత్తులపై నాణ్యత కలిగి ఉండాలని, ఆహార ఉత్పత్తులలో కల్తీ, అలాగే నిషేధిత ప్లాస్టిక్ వినియోగం లేకుండా చూడాలని, అలా నాణ్యత పాటించని హెూటళ్లు, రెస్టారెంట్లు, బేకరీలు ఇతర ఆహార విక్రయ కేంద్రాలను సీజ్ చేయడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

## సీపీ శంఖబ్రత బాగ్చి చొరవ అద్వితీయం

### దయనీయ స్థితిలో ఉన్న వృద్ధుడు కుటుంబం చెంతకు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



దయనీయ స్థితిలో ఉన్న వృద్ధుడిని విశాఖ పోలీసులు ఛత్తీస్‌గఢ్‌లో నున్న తన కుటుంబం చెంతకు చేర్చారు. ఈ నెల 16న శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా నగరంలో పర్యటిస్తున్న నగర పోలీసు కమిషనర్ శంఖబ్రత బాగ్చి సాగర్ నగర్ బీచ్ రోడ్‌లో ప్రయాణిస్తున్న సమయంలో వర్షంలో తడుస్తూ దయనీయ స్థితిలో ఒక వృద్ధ వ్యక్తి కనిపించారు. వెంటనే సీపీ ఆ వ్యక్తిని ఎస్కార్ట్ వాహనంలో అక్కడి నుంచి పెదవాల్తేరులో జీవీఎంసీ ఆధ్వర్యంలో నడుస్తున్న రెడ్ క్రాస్ షెల్టర్ హెూంకు తరలించారు. సదరు వ్యక్తిని జ్యోతిర్గమయ కార్యక్రమంలో భాగం చేసి, అతడికి ఆశ్రయం కల్పించి, సదరు వ్యక్తికి కుటుంబం ఉంటే ఆరాతీయమని తెలిపారు. రెడ్ క్రాస్ సిబ్బంది సదరు వ్యక్తికి స్నానం చేయించి, గడ్డం గీయించి, జుట్టు కత్తిరించారు. వివరాలు ఆరా తీయగా తన పేరు రామ్ బగాస్ (87) అని, ఛత్తీస్‌గఢ్‌లోని ఖిలాస్‌పూర్ సమీప సత్నామి అని ఆ వృద్ధుడు తెలియజేశాడు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఇద్దరు అబ్బాయిలున్నట్టు చెప్పాడు. అందరికీ పెళ్లిళ్లయ్యాయని, కొన్నాళ్ల నుంచీ తాను పక్షవాతంతో బాధపడుతున్నానని, మతి స్థిమితం కోల్పోయానని చెప్పాడు. దీంతో కొద్ది సమాచారంతోనే బగాస్ కుమారుడు రతన్ రాంబగస్‌కు రెడ్ క్రాస్ సిబ్బంది తెలియపర్చారు. నాలుగు నెలలుగా తన తండ్రి కనిపించడం లేదని, పోలీసులకు ఫిర్యాదిచ్చామని, ఫలితం దక్కకపోవడంతో ఆయన రాకకోసం ఎదురు చూస్తున్నామని తెలియజేశారు. దీంతో బగాస్ కుమారుడ్ని విశాఖకు రప్పించి బుధవారం క్షేమంగా ఆయన తండ్రి బగాస్‌ను అప్పగించారు. మతిస్థిమితం కోల్పోయి, కుటుంబం నుంచి వేరయి, వేరే రాష్ట్రంలో దయనీయ స్థితిలో ఉన్న తన తండ్రిని, తిరిగి తాము కలుసుకుంటామని అనుకోలేదని, తమ కుటుంబ పెద్దని తమ చెంతకు చేర్చిన జ్యోతిర్గమయ కార్యక్రమానికి, రెడ్ క్రాస్ సిబ్బందికి రామ్ బగాస్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. బుధవారం పోలీసు కమిషనర్ ని కలిసి తమ తండ్రి పట్ల చూపిన చొరవకు తమ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసారు.

## క్రికెట్ బెట్టింగ్ మోసాలకు పాల్పడుతున్న నేరస్తులు అరెస్ట్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

ఆన్లైన్ అండ్ ఆఫ్లైన్ క్రికెట్ బెట్టింగ్" మోసాలు, వాటి కార్యకలాపాల పై ఉక్కు పాదం మోపి, నేరస్తుల కార్యకలాపాలను నిషేధించినప్పటికీ, అక్కడక్కడ వారి ఉనికి చాటుతూనే ఉన్నారు. దీంతో విశాఖ నగర పోలీసులు ఆ తరహా నేరాలను నివారించడంపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. తాజాగా ఆన్లైన్ క్రికెట్ ఇతర గేమింగ్ బెట్టింగ్ ముఠా కార్యకలాపాలు వైజాగ్ సిటీలో నిర్వహిస్తున్నారనే సమాచారం మేరకు విశాఖపట్నం పోలీస్ కమిషనర్ డాక్టర్. శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు సైబర్ ఐ.పీ.ఎస్,. కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి లోతయిన దర్యాప్తు చేశారు. అందులో భాగంగా ఆఫ్లైన్ , ఆన్లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్న విజయనగరం కి చెందిన ముగ్గురు నిందితులు బొడ్డు తిరుపతి(25),గొట్టపు నాగేంద్రబాబు(25),రాపర్తి నాగేశ్వరరావు (25) లను అరెస్ట్ చేశారు. వాళ్ళ వద్ద నుండి 3 స్మార్ట్ మొబైల్ ఫోన్లు స్వాధీన పరుచుకున్నారు. వాటిని పరిశీలించి బెటింగ్ కోసం ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. 3 స్మార్ట్ మొబైల్ ఫోన్లు ను చెక్ చేయగా బెట్టింగ్ కి సంబంధిచి అప్లికేషన్ ఇన్స్టాల్ చేసి ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. ఆ అప్లికేషన్ బెట్టింగ్ కోసం పొందుపరిచినదిగా తెలుసుకున్నారు. ఇప్పటికే ఈ కేసులో మొత్తం ఎనిమిది మంది ముద్దాయిలని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించగా తదుపరి ఈ కేసు దర్యాప్తులో భాగంగా మరో ముగ్గురు ముద్దాయిలను అరెస్టు చేసే రిమాండ్ కు తరలించారు. ఈ కేసులో ఇప్పటివరకు మొత్తం పదకొండు మంది ముద్దాయి లని అరెస్ట్ చేసి జుడీష్యల్ రిమాండ్ కి తరలించారు.


## సాగర్ నగర్ బీచ్‌కు మహర్దశ

7వ తరువాయి ..

అధికారులతో సమావేశమయ్యారు. రామకృష్ణా బీచ్, రుషికొండ బీచ్ లకు ధీటుగా సాగర్ నగర్ బీచ్ కు టూరిస్టులు వస్తున్న నేపథ్యంలో అందర్నీ ఆకర్షించేలా అభివృద్ధి పనులు ప్రతిపాదించాలన్నారు. రూ. 16 కోట్లతో 800 మీటర్ల పొడవున సాగర్ నగర్ బీచ్ సుందరీకరణ ప్రణాళిక సిద్ధం చేశామని.. దానికి సంబంధించిన ప్రెజెంటేషన్ ను ప్రదర్శించారు. అటవీ శాఖ భూమి కావడంతో ఆ శాఖ అధికారులతో కూడా చర్చించి సమన్వయంతో ముందుకు వెళ్లాలని సూచించారు. బీచ్ సుందరీకరణలో భాగంగా ఆలివ్ రెడ్లే తాబేళ్ల జీవన చిత్రాన్ని సాక్షాత్కరించే కేంద్రాన్ని డిజైన్ చేశామని అధికారులు, కన్సల్టెంట్ ఎమ్మెల్యే గంటాకు వివరించారు. దీంతో పాటు పాత్ వే.. కాఫీ షాప్.. పెవిలియన్.. తాత్కాలిక నిర్మాణాలు.. పార్కింగ్.. వాష్ రూమ్స్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సముద్రంలోకి పారే వాడుక నీరు కనిపించకుండా బాక్స్ కల్వర్ట్ నిర్మించాలని ప్రతిపాదించామని చెప్పారు. అలాగే సాగర్ నగర్ బీచ్ రోడ్ జంక్షన్ లో రూ. 3 కోట్లతో నిర్మించనున్న ఈట్ స్ట్రీట్‌లో 18 స్టాల్స్‌లో 220 మంది కూర్చునే సౌకర్యం ఉండేలా ప్రణాళిక రూపొందించామని వెల్లడించారు. ఈట్ స్ట్రీట్ బీచ్ వైపు ఏర్పాటు చేస్తే మరింతగా అందుబాటులో ఉంటుందనే దిశగా ఆలోచన చేయాలని ఎమ్మెల్యే అధికారులకు చెప్పారు. సమావేశంలో ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి రావు, జోన్ -1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శాంతిరాజు, డి.ఇ. టి.మణికుమార్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ఎసెట్ మేనేజ్మెంట్ కన్సల్టెంట్ ఆదిత్య పాల్గొన్నారు.

## మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి : ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ మళ్ల సురేంద్ర

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త



అనకాపల్లి పట్టణం గవరపాలెం నిదానందొడ్డి జీవీఎంసీ ప్రాధమిక పాఠశాలలో మట్టి గణపతిని పూజించండి గణపతి కృపకు పాత్రుల కండి పర్యావరణాన్ని పరిరక్షించండి ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను విడనాడండి అని వినాయక ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ గవర కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర పిలుపునిచ్చారు. జీవీఎంసీ ప్రాధమిక పాఠశాలలో విద్యార్థులకు మట్టి గణపతిని పూజించండి పర్యావరణాన్ని పరిరక్షించండి అనే అంశంపై ప్రచార కార్యక్రమం జరిగింది. వాళ్లతో మల్ల సురేంద్ర అందరూ ఈ సంవత్సరం మీ వీధిలలో ఇళ్లలో మట్టి గణపతిని పూజించాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి అని ప్రమాణం చేయించారు. కె సింహేశ్వరి, జి రాందేవ్, కె శ్రీదేవి, జాన్ చెర్లీ జే కళ్యాణి, పొలిమేర ఆనంద్, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## 23న సివిల్ సర్వీసెస్ పరీక్షపై అవగాహన సదస్సు

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ఏకం ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 23 శనివారం విశాఖ సెంట్రల్ లైబ్రరీలో ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించబడునని ఏకం ఐఏఎస్ అకాడమి మేనేజింగ్ డైరెక్టర్ అబ్బురి శశిరేఖ తెలిపారు. సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు వేస్తున్న విద్యార్థులకు మార్గదర్శకం ఇవ్వడం అలాగే తల్లిదండ్రులకు పిల్లల తయారీలో వారు అందించగల సహకారం గురించి అవగాహన కల్పించడం వంటి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా విశ్రాంతి మేజర్ ఎస్‌పిఎస్ ఒబెరాయ్ హాజరవుతున్నారని వివరించారు. సదస్సులో యుపిఎస్‌సి పరీక్ష విధానం, టైమ్ మేనేజ్‌మెంట్, రివిజన్ పద్ధతులు, ప్రస్తుత వ్యవహారాల ప్రాముఖ్యత, విజయానికి కావలసిన సరైన మైండ్‌సెట్ వంటి అంశాలపై సరయిన అవగాహన మేజర్ ఎస్‌పిఎస్ ఒబెరాయ్ చర్చింస్తారు. ఈ సదస్సు విశాఖ పరిసర ప్రాంతాల విద్యార్థులకు తమ స్వప్నాలను సాదించడానికి సరైన దారిని కనుగోనగలరు.

## సారాతో పట్టుబడ్డ వ్యక్తికి రిమాండ్

రాజవొమ్మంగి, ఆగస్టు 20, ప్రభాతవార్త

లాగరాయి అటవీ ప్రాంతంలో సారా అమ్మతున్న లాగరాయి గ్రామానికి ఓ చెందిన ఓవ్యక్తి పట్టుకొని ఆరు లీటర్ల సారాను స్వాదినం చేసుకొని అరెస్టు చేసి అడ్డతీగల కోర్టులో హాజరుపర్చినట్లు రాజవొమ్మంగి ఎస్. ఐ నరసింహామూర్తి తెలిపారు. సారా విక్రయం చేస్తున్న వ్యక్తిని అడ్డతీగల కోర్టులో హాజరుపర్చగా రిమాండ్ విధించడం జరిగిందన్నారు. సారా తయారీ, రవాణా, అమ్మడం నేరమన్నారు. అలా చేస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ఆసియా కప్ టీమిండియా మేనేజర్‌గా ప్రశాంత్

7వ తరువాయి ..

1997లో వెస్టిండీస్ టూర్ కు అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ గా సేవలందించారు. ఇప్పుడు ప్రశాంత్ కు అరుదైన గౌరవం దక్కింది. ప్రశాంత్ భీమవరం ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ పి. రామాంజనేయులు కుమారుడు. భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అల్లుడు. తెలుగు వాడికి టీమిండియా మేనేజర్ అవకాశం దక్కడం పట్ల క్రికెట్ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## అకాడమీ ఫర్ క్రికెట్ ఎక్స్ లెన్స్ రెండవ వార్షికోత్సవం

7వ తరువాయి ..

ఎదిగిన కొద్దీ ఒదిగి వుండే నైజం అలవాటు చేసుకోవాలని క్రమశిక్షణ తో పాటు ఫిట్నెస్ ఎంతో కీలకపాత్ర పోషిస్తుంది అని అన్నారు. కార్యక్రమంలో నిర్వాహకులు కోచ్ అవినాష్ తో పాటు క్రికెట్ దిగ్గజాలు కైరణ్ ప్రసాద్ , ప్రశాంత్ అశోక్ మల్హోత్రా , ప్రసాద్ పాల్గొన్నారు.

## రష్యా బృందం గీతం సందర్శన

విశాఖపట్నం, ఆగస్టు 20 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డవలప్‌మెంట్ కార్పోరేషన్ (ఎపిఎస్ఎస్‌డిసి), రష్యన్ యూనియన్ ఆఫ్ ఇండస్ట్రీయలిస్ట్ అండ్ ఎంట్రాప్రెన్యూర్స్ (ఆర్ఎస్‌పిపి) మధ్య నైపుణ్యాభివృద్ధి లో వ్యూహాత్మక బాగసామ్య ఒప్పందంలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటిస్తున్న రష్యా నిపుణుల బుధవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఆర్ఎస్‌పిపి డిప్యూటి ఛైర్మన్ ఇవానోవ్ మైఖేల్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సీతాశర్మ ఆధ్వర్యంలో నిపుణుల బృందం రాష్ట్రంలోని సాంకేతిక విద్య, బోధన విధానాలు, మూల్యాంకనం,పారిశ్రామిక శిక్షణ, ఉపాధి అవకాశలపై సుదీర్ఘంగా చర్చించింది. ముఖ్యంగా మెకానికల్, ఎలక్ట్రికల్, మెటలర్జి, వెల్డింగ్ టెక్నాలజీలకు సంబంధించిన సిలబస్‌ల, ప్రయోగశాలలను రష్యా నిపుణులకు తెలియజేశారు. తమ పర్యటనలో భాగంగా గీతం విశ్వవిద్యాలయంలోని మెకానికల్, ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ విభాగాలకు సంబంధించిన ప్రయోగశాలలను రష్యా బృంద సభ్యులు పరిశీలించింది. అనంతరం జరిగిన సమావేశంలో గీతం ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమరావు మాట్లాడుతూ నైపుణ్యం గల మానవ వనరులను అందించడానికి పరిశ్రమలతో కలసి పనిచేస్తున్నామని తెలిపారు. గీతం అధ్యాపకులు 25 కు పైగా పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తున్నారని వారి పరిశోధనలకు 208 పేటెంట్‌లు పొందారని వివరించారు. ప్రతిభగల విద్యార్థులను ప్రోత్సహించడానికి రూ.100 కోట్ల రూపాయలకు పైగా స్కాలర్‌షిప్‌లను అందిస్తున్నామని తెలిపారు. గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, డీన్ ప్రొఫెసర్ వి.రామశాస్త్రీ, అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ కె.కె.ప్రసాద్‌రావు, స్కూల్ ఆఫ్ సైన్స్ డీన్ ప్రొఫెసర్ ఎస్.అనంతరామకృష్ణ, సీనియర్ ప్రొఫెసర్‌లు భరణి చంద్రకుమార్, రాజేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ పోర్ట్ అధారిటీని సందర్శించిన రష్యన్ బృందం

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

ప్రభుత్వ విద్యా రంగం, ప్రవేట్ పరిశ్రమల ప్రతినిధులతో కూడిన 14మంది రష్యన్ బృందం బుధవారం విశాఖపట్నం పోర్ట్ అధారిటీని సందర్శించింది. ఈ బృందానికి పోర్ట్ అధికారులు ఆత్మీయ స్వాగతం పలికారు. ఈ బృందం సందర్శన ప్రధాన ఉద్దేశ్యం విద్య, శిక్షణ, పరిశ్రమ రంగాలలో భాగస్వామ్య అవకాశాలను పరిశీలించడం, అలాగే భారతీయ నైపుణ్య కార్మికులు రష్యాకు వెళ్లడానికి అనుకూలమైన అవకాశాలను కల్పించడం జరిగింది. పోర్టు అధికారులు మౌలిక వసతులు సరుకు నిర్వహణ సామర్థ్యాలు, ఆధునీకరణ, యంత్రీకరణ చర్యలు, కవర్డ్ స్టోరేజ్ సదుపాయాలు సౌరశక్తి వినియోఆగం వంటి విషయాలు తెలిపారు. పారిశ్రామిక అవసరాల కోసం మలినజల శుద్ధి ప్లాంట్‌లు వంటి అంశాలను వివరించారు. అదేవిధంగా విశాఖ పోర్టు ద్వారా ఎగుమతి దిగుమతి వాణిజ్యాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు. ఈ వివరాలను విశాఖ పోర్టు ఆధారిటీ కార్యదర్శి టి.వేణుగోపాల్ తెలిపారు.

## పథకాలు అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

గాజువాక ఆగస్టు 20 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందని,రాష్ట్రప్రజలు అసంతృప్తితో రగిలిపోతున్నారని గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి కూటమి పాలన పై ధ్వజమెత్తారు. జీవీఎంసీ 76వ వార్డు పరిధి నడుపూరు గాంధీ విగ్రహం ప్రాంతంలో ఆ వార్డు వైసిపి అధ్యక్షులు మంత్రి శంకరనారాయణ ఆధ్వర్యంలో బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక వైకాపా సమన్వయ కర్త తిప్పల దేవన్ రెడ్డి పాల్గొని కొత్త నడుపూరు ప్రాంతంలో గడపగడపకు వెళ్లి బాబు షూరిటీ మోసం గ్యారంటీ కరపత్రాలను పంపిణి చేస్తూ అలాగే ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీల తోకూడిన సూపర్ సిక్స్ పథకాలను నేటికీ అమలు చేయకుండా ప్రజలను ఏ విధంగా మోసం చేస్తుందో క్యూఆర్ కోడ్ స్కాన్ ద్వారా ప్రజలకు తెలియజేసారు. ఈ సందర్భంగా దేవన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజల కు సంక్షేమ పథకాలు అందించకుండా ఏ విధంగా మోసం చేస్తుందో ప్రజలకు క్లుప్తంగా వివరించేందుకు తమ అధినేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు 15వేలు ఇస్తానని చెప్పి నేటికీ అమలు చేయకుండా ఆడపడుచులను మోసం చేసిందని, అలాగే నిరుద్యోగ యువతకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి అందిస్తానని సంవత్సరం గడుస్తున్న నేటికీ ఇవ్వకుండా యువతను మోసం చేసిందని మండిపడ్డారు. అలాగే మిగిలిన పథకాలను ఇవ్వకుండా కాలయాపన చేస్తూ ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో పేద ప్రజలకు సొంత ఇల్లు కల నెరవేర్చేందుకు 1సెంటు భూమి ఇచ్చి కొంతమంది కీ పట్టాలు కూడా ఇవ్వడం జరిగిందని, కానీ ఈ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పేద ప్రజల సొంతఇంటి కలను నిరుకార్చిందని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలన కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని, రానున్న రోజులలో కూటమి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెప్పటానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు తలారి నాగేశ్వరావు, చీరం రమణ, బ్రహ్మ రెడ్డి,శరత్. సన్యాసిరావు రమేష్ శ్రవణ్, శ్రీకాంత్, దేవి, రెడ్డి, రేవతి, నాగు, పిల్లి మహాలక్ష్మి, తాతారావు, సుజన్, అప్పలస్వామి, శ్రీనివాస్, శీరం రమణ నర్సింగరావు, ఖాదర్, ఎండ కృష్ణ, ఎండ అప్పారావు నగేష్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్ధిక సమావేశం

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

బ్యాంక్ ఆఫ్ ఇండియా డిఎఫ్ఎస్ ప్రధాన కార్యాలయంలో ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా కుంద్రుమ్ గ్రామంలో ఆర్థిక సమావేశం సాచురేషన్ ప్రచారాన్ని విజయవంతంగా నిర్వహించారు. సిఎఫ్ఓ జనరల్ మేనేజర్ బి కుమార్, జోనల్ మేనేజర్ నికేష్‌కుమార్ సిన్హా, డిప్యూటీ జోనల్ మేనేజర్ ఎన్.సీతారాం, గ్రామ సర్పంచ్, డిఆర్‌డిఏ ఎస్‌జిహెచ్ జిల్లా ఇన్‌చార్జి హాజర య్యారు. ప్రచారం ద్వారా సామాజిక భద్రతా పథకాలు పిఎంఎస్‌బివై పిఎంజెజెబివై, ఏపివైతోపాటు రీ కెవైసి గురించి అవగాహన కల్పించబడింది. జనరల్ మేనేజర్ రీ కెవైసి ప్రాముఖ్యతను, లాభాలపై దృష్టి సారించాలని కోరారు. 300మంది గ్రామస్తులు పాల్గొన్నారు. బిసిఓలు, బిసిలు ప్రత్యక్షంగా నమోదు, సేవలు అందించారు. ప్రత్యేక ప్రచారంలో జోన్ విజయాలు, రీ కెవైసీ 750, పప్‌జీ210, పిఎంఎస్‌బివై 820, యాపీ 65, ఈ విజయవంతమైన ప్రచారం ఆర్థిక సమావేశం గ్రామీణ సాధికారత, సామాజిక భద్రతా, కవరేజ్ పట్ల జోన్ కట్టుబాటును ప్రతిబింబిస్తుంది.

## ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ విజేతలకు సత్కారం

7వ తరువాయి ..

ప్రాధాన్యత ఇస్తుందన్నారు. క్రీడాంధ్ర ప్రదేశ్‌గా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. విశాఖ స్కేటర్లు అంతర్జాతీయ స్థాయిలో అనేక పతకాలు సాధించి విశాఖ కు మరింత పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారన్నారు. విశాఖ స్కేటింగ్ అభివృద్ధికి వీఎంఆర్డీఏ తరుపున ఎలాంటి సహాయ సహకారం కావాలన్న అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వీఎంఆర్ డి ఎ పార్క్ లో స్కేటింగ్ అభివృద్ధి కోసం రూ.3.50 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో స్కేటింగ్ బోర్డు నిర్మాణం చేపడుతున్నామని పేర్కొన్నారు. పతకాలు సాధించిన స్కేటర్లు దేశంలోనే విశాఖలో ఎక్కువగా ఉండటం విశేషమన్నారు. స్కేటర్లను తీర్చిదిద్దిన తల్లిదండ్రులకు పాదాభివందనాలు తెలిపారు. ప్రభుత్వ విప్ పశ్చిమ ఎమ్మెల్యే పివిజి ఆర్ నాయుడు మాట్లాడుతూ స్కేటర్లని అభినందనలు తెలియజేయటం చాలా మంచి కార్యక్రమం అని తెలిపారు. క్రీడాకారులను మరింత ప్రోత్సహించేందుకు అంతర్జాతీయ స్థాయి పోటీలు నిర్వహించేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్‌లో రోలర్ స్కేటింగ్‌కి విశాఖ చిరునామా మారుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు సంబంధించి కొత్త పాలసీ తీసుకువచ్చి క్రీడాకారులను మరింత ప్రోత్సహించటం జరుగుతుందన్నారు. ఆర్ఎస్ఎఫ్ఐ ప్రధాన కార్యదర్శి భగీరథ కుమార్, ఎపిఆర్ఎస్ఎ అధ్యక్షులు జె.సుధాకర రెడ్డి, కార్యదర్శి థామస్, విడిఆర్ఎస్ఎ అధ్యక్షులు వై.రమేష్ చంద్ర, కార్యదర్శి శీలం లక్ష్మణ్, కోశాధికారి ఎ.పాల్, సభ్యులు కే కళ్యాణ్, కె గంగాధర్, కోచ్‌లు పవన్ కుమార్, సత్యనారాయణ, సింహాద్రి, రాజ్‌కుమార్, చిట్టిబాబు, నయీం, క్రీడాకారులు, తల్లిదండ్రులు, ఏషియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీల్లో పతకాలు సాధించిన స్కేటర్లు హరికమల్, అన్మిష, సాయి సంహిత, గ్రీష్మ, దినేష్, క్షేత్ర, శంకర్, రుశీల్, కైవల్య, జెస్సీ,చైతన్య, కార్తికేయ, మౌనేష్, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రో అండ్ ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్"

7వ తరువాయి ..

ఉమెన్ ఎంట్రప్రెన్యూర్స్ ఎల్లప్పుడూ సహకారం అందిస్తూ వస్తున్నాయి అని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమం ద్వారా అగ్రో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో కొత్త వ్యాపారులు పారిశ్రామికవేత్తలకు విలువైన మార్గదర్శకత్వం లభిస్తుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ వి.అదిశేషు మాట్లాడుతూ, ఎంఎస్ఎంఎ వర్గీకరణ పై వివరణ ఇచ్చి, ఆసక్తి కలిగిన పారిశ్రామికవేత్తలకు రిజిస్ట్రేషన్ విధానం సబ్సిడీలు పొందే ప్రక్రియ గురించి వివరించారు. టీమ్ ఇండస్ట్రీస్‌కు చెందిన డి.ఎం.రావు మాట్లాడుతూ, ప్రతి నియోజకవర్గం నుండి 1000 మంది పారిశ్రామికవేత్తలను తీర్చిదిద్దాలన్న నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి నుంచి ప్రేరణ పొంది, తాను పారిశ్రామికవేత్తలను పెంపొందించేందుకు కన్సల్టెంట్‌గా పనిచేస్తున్నానని తెలిపారు. అలాగే ఎన్ఎస్ఐసి నుంచి శటి కమలేశ్వరి, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డీజీఎం ఏ.వి.రామణ మూర్తి, గ్లోబల్ అలయన్స్ ఫర్ మాస్ ఎంట్రప్రెన్యూర్షిప్ గేమ్ నుండి సుభాష్ పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ ఎంఎస్ఎంఈ పథకాలు, రుణాలు, సబ్సిడీలపై కూడా చర్చ జరిపి, వ్యాపారులు కొత్త అవకాశాలను అన్వేషించి, తమ వ్యాపార సామర్థ్యాలను పెంపొందించుకునేలా సూచించారు.

## జాతీయ స్థాయి యోగా పోటీలకు శ్రీ ప్రకాష్ విద్యార్థుల ఎంపిక



పాయకరావుపేట ఆగస్టు 20, ప్రభాతవార్త :

తూర్పుగోదావరి జిల్లా కాకినాడలో జరిగిన సిబిఎస్ఈ సౌత్ జోన్ యోగా పోటీలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానం సాధించారు. ఈ పోటీలలో ముగ్గురు విద్యార్థులు బంగారు, రజత, కాంస్య పతకాలు కైవసం చేసుకున్నారు.అండర్ 14 బృంద విభాగంలో చైతన్య సాగర్ నాయుడు, మౌళీశ్వర్, వి.చైతన్య తేజ,ఆశ్రిత్ చరణ్ కుమార్,వ్యక్తిగత విభాగంలో చరణ్ కుమార్,అండర్ 17 బృంద విభాగంలో జి.సోమ సూర్య చరణ్,బి.దేవాన్ష్ నాయుడు,పి.సోహన్ శ్రీ, సిహెచ్.జయదీప్,సిహెచ్. రక్షిత్, సెప్టెంబర్ 13 నుండి సెప్టెంబర్ 16 వరకు హరియాణా రాష్ట్రం న్యూవల్ లో గల శ్రీరామ్ గ్లోబల్ పాఠశాలలో జరిగే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఇవే కాకుండా సాంప్రదాయ ఈవెంట్ లో జి.సోమ సూర్య చరణ్ బంగారు పతకం,దేవన్ష్ నాయుడు రజత పతకం,సిహెచ్.రాక్షిత్ కాంస్య పతకం,పి.సోహన్ శ్రీ 4వ స్థానం సాధించారు.ప్రతిభ కనబరిచిన విద్యార్థులను విద్యా సంస్థల అధినేత సిహెచ్.వికె నరసింహారావు, సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్,సీనియర్ ప్రిన్సిపల్ ఎంవివిఎస్ మూర్తి,యోగా గురువులు సురేష్,జయంతి, ఉపాధ్యాయులు,విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు అభినందించారు.

## ఘనంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదిన వేడుకలు...

### పట్టణ జనసేన కార్యాలయంలో కేక్ కట్ చేసిన జనసేన పార్టీ ఉత్తరాంధ్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు వెంకట సతీష్ కుమార్ -నియోజకవర్గంలోని ప్రతి పాఠశాలలోని మొక్కలు నాటిన విద్యార్థిని విద్యార్థులు

ఎలమంచిలి, ఆగస్టు 20, ప్రభాతవార్త



నియోజకవర్గం రాంబిల్లి మండలం వెంకటాపురం జనసేన పార్టీ ప్రధాన కార్యాలయంలో ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మామిడి వాడలో గల శ్రీ శ్రీ గుమ్మడమ్మల అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్. ఈ సందర్భంగా వెంకటాపురంలో గల జనసేన పార్టీ కార్యాలయంలో జన్మదిన వేడుకల్లో భాగంగా నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకల్లో అభిమానులు తమ్ముళ్లు రక్తదానం చేయడం ద్వారా మరింత మంది ప్రాణాలు కాపాడడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఎమ్మెల్యే సోదరులు ఉత్తరాంధ్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల ఇన్చార్జ్ సుందరపు సతీష్ కుమార్ ఎలమంచిలి పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పాఠశాల విద్యార్థులు మున్సిపాలిటీ, మండల పరిధిలోగల నాయకుల మధ్య ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. అనంతరం మండలంలోని మున్సిపాలిటీలోని పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఏపీ రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సుందరపు విజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాజాన శేషు,జనసేన పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు బొద్దపు శ్రీనివాసరావు, తెలుగుదేశం పార్టీ పట్టణ పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ, తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు ఇత్తంశెట్టి సన్యాసినాయుడు,మాజీ వైస్ ఎంపీపీ పిట్టా శ్రీనివాసరావు, కూటమి నాయకులు ఊటకూటి రమేష్ నాయుడు, కొటారు శ్రీనివాసరావు, కరణం రవికుమార్, గుర్రాల శేఖర్,పల్లా సత్యనారాయణ చిట్టిబాబు, గంధం శివ, దాడి రమేష్, జనసేన నాయకులు, పాల్గొన్నారు.



## దోమల నివారణకు ఉమ్మడి భాగస్వామ్యం అవసరం

మాకవరపాలెం ఆగస్టు 20 ప్రభాతవార్త



దోమల వ్యాధుల నివారణ ఉమ్మడి భాగస్వామ్యంతో సాధ్యమని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రా వైద్యాధికారి ఎస్.సీతారామ లక్ష్మి అన్నారు. ఈ మేరకు బుధవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం సందర్భంగా స్థానిక పిహెచ్ సి పరిధిలో డాక్టర్ శ్రీనివాసరావు ఆస్పత్రి సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సీతారామలక్ష్మి మాట్లాడుతూ అనాఫిలస్ అనే ఆడ దోమ ద్వారా మలేరియా వ్యాధి వ్యాప్తి చెందుతుందని సర్ రోనాల్డ్ రాస్ గుర్తించిన రోజును ప్రపంచ దోమల నివారణ దినోత్సవం గా జరుపుకోవడం జరుగుతుందన్నారు. దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు ప్రతి ఒక్కరూ సూచనలు పాటించాలన్నారు. ప్రతి ఇంటిలో వారం పైబడి నెలకొన్న నీటి నిల్వలను తొలగించాలన్నారు. దోమల వ్యాధి బారిన పడకుండా దోమతెరలను వాడటం, దోమల నివారణకు మందులు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాసరావు, ఎంపిహెచ్ఇఓ సత్తిబాబు, సూపర్వైజర్ ప్రభాకర్, ఫార్మసిస్ట్ జాస్మిన్,హెల్త్ విజిటర్ ఫ్లోరెన్స్, హెల్త్ క్లినిక్ ఎం ఎల్ హెచ్ పీలు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వరి చెరుకు పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు

కసింకోట, ఆగస్టు 20, ప్రభాతవార్త



ఇటీవల కురిసిన భారీ వర్షాలు కారణంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు బృందం వరి, చెరుకు పంటలను బుధవారం పరిశీలించారు. మండలంలోని చింతల పాలెం, గొబ్బూరు, తాళ్లపాలెం, ఉగ్గ పాలెం గ్రామాల్లో పర్యటించారు. వరి ఉడుపులను, వరి నారు మడు లను పరిశీలించి సరైన సమయంలో ఎరువులను వేయాలని రైతులకు సూచించారు. వరి తెగులు నివారణకు ప్రోపికనాజోల్ మందులను నీటిలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. ఆకుతీతకు 10 రోజులు ముందు కాలిలో ఫ్యూరాన్ గుళికలు ఐదు సెంట్ల భూమికి 800 గ్రాములు వేయాలని రైతులకు సూచించారు. గొబ్బూరు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. తాళ్లపాలెంలో చెరుకు పంటలో ఎర్ర కుళ్ళు తెగులును గుర్తించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు కెవి రమణమూర్తి, ఎన్. రాజ్యకుమార్, వ్యవసాయ అధికారులు ఏ డి ఏ సిహెచ్. సుబ్రహ్మణ్యం, కసింకోట మండల వ్యవసాయ అధికారిని స్వప్న , రైతులు పాల్గొన్నారు

## సుందరపు సుందరపు విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకల్లో "బోడపాటి"

(నక్కపల్లి, ప్రభాతవార్త)



ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పుట్టినరోజు వేడుకల్లో రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివ దత్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. ఆయనతోపాటు పాయకరావుపేట టిడిపి నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కూడా శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## వినాయక చవితి ఉత్సవానికి ఘనంగా పందిరి రాట

పాడేరు, ఆగస్టు20,ప్రభాతవార్త:

లోక నాయకుడు ఆదిదేవుడు శ్రీ వినాయక చవితి ఉత్సవం సందర్భంగా పాడేరు స్టేట్ బ్యాంక్ వద్ద బుధవారం పందిరి రాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. బుదవారం వినాయక పందిరి రాట ఉత్సవ స్టేట్ బ్యాంకు వద్ద పటేలా వారి వీధిలో పందిరి రాట పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెడికల్ కాలేజ్ డిప్యూటీ డిసూపరింటెండ్ డా..తమర్భ నర్సింగరావు,ఉప సర్పంచ్ బూరెడ్డి రాము నాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొర్రా నాగరాజు, సంపత్ వినాయక ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ డిజిటల్ ఉత్సవాలను 5 రోజులు పాటు ఉత్సవాలను నిర్వహిస్తున్నామ అని అన్నారు. మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు..శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు..ఈ కార్యక్రమంలో శివరాత్రి శ్రీనివాస్ కుమార్, ముకుంద, కొట్టగుల్లి రామారావు,దొడ్డి ఈశ్వర్ రావు, సిద్ధిపాటి కొండలరావు, ఉప్పల వెంకటరత్నం,వాసు, సాయి, దీపిక, దిలీప్,బాబురావు, మహిళలు, అర్జున్ రావు,నాగేశ్వరావు, బేరా నాని, రాజేంద్ర,సూరిబాబు,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్యార్థులకు భోజనం కంచాలు ఏర్పాటు.!



(నక్కపల్లి, ప్రభాతవార్త)

మండలం లోని మోడల్ ప్రైమరీ పాఠశాల డిఎల్ పురం-1 నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ నానాజీ కలిసి పాఠశాలలో చదువుతున్న 80 విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయడానికి అవసరమైన ప్లేట్లను 6000 రూపాయలతో కొనుగోలు చేసి, 80 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుంది. వాటిని ప్రేరణగా తీసుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాడెం సత్యనారాయణ, చైర్మన్ నానాజీ, ఉపాధ్యాయులు విజయలక్ష్మి, సతీష్, మంగరత్నం లు కలిసి విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్లేట్లు కొనుగోలు చేసి పాఠశాలలో సిద్ధం చేశారు.

## వైభవంగా జనసేన పార్టీ నాయకుడు దుళ్ళ రామునాయుడు జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల

అగనంపూడి ప్రభాతవార్త



ఆగస్టు 20: జీవీఎంసీ 85 వార్డు ఈ మర్రిపాలెం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సీనియర్ నాయకుడు దుళ్ళ రామునాయుడు జన్మదిన వేడుకలు బుధవారం డిఆర్ఎన్. ఫ్రైడ్ లేఅవుట్లో ఘనంగా జరిగాయి. పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు దుళ్ళ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని పూల బొకే అందజేసి సాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు అభిమానులు పంచకర్ల సమక్షంలో దుళ్ళ తన జన్మదిన కేకును కట్ చేశారు. అనంతరం దుళ్ళ రామనాయుడును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న దుళ్ళ రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజా సేవలో తరించాలని ఆకాంక్షించారు. రామనాయుడుకి తనకు దశాబ్ద కాల స్నేహం ఉందని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. రామనాయుడి రాజకీయ భవిష్యత్తుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మంచి స్థానం కల్పిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమానికి ముందు దుల్లా రామనాయుడు జన్మదినం సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఉచిత రక్తదాన శిబిరంలో పాల్గొన్న దుల్లభిమానులను, జనసైనికులను ఎమ్మెల్యే అభినందించారు.మండలంలో వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులతోపాటు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని రామనాయుడుకి జన్మదిన కుశుభాకాంక్షలు. మాజీ మండల అధ్యక్షులు పైలా జగన్నాధ రావు, మాసవరపు అప్పలనాయుడు, పరవాడ మండలం జనసేన పార్టీ ఇన్చార్జ్ పంచకర్ల ప్రసాద్, మండల తెలుగుదేశం జనసేన పార్టీల అధ్యక్షులు వియ్యపు చిన్నా, బొద్దపు శ్రీను కాసులు, వివిధ గ్రామాలకు చెందిన కూటమి నాయకులు వర్రీ పరదేశి నాయుడు, సుందరపు శ్రీనివాసరావు, మోటూరు సన్యాసినాయుడు, బలిరెడ్డి అప్పారావు, జర్రిపోతుల అప్పారావు, గొల్లవిల్లి పైడిరాజు, కరణం నర్సింగరావు, మడక రమణ, చింతకాయల ముత్యాలు, ఇందల వెంకటరమణ, సాలాపు శ్రీను, శివ, వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు చిరికి లోకేష్, డాక్టర్ ఎండి రాజు, బాబు, జగదీష్, గణేష్, నందవరపు రాము, డిఆర్ఎన్ యూత్ సభ్యులు, జన సైనికులు వీర మహిళలు తదితరులు దుల్లా రామనాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

## సహకార సంఘం సేవలు మరింత విస్తృతం కావాలి.. కౌన్సిలర్ చింతకాయల రాజేష్



### నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం

గొలుగొండ ఆగస్టు 20 ప్రభాతవార్త

సహకార సంఘం ద్వారా రైతులకు సహకారం అందించాలని నర్సీపట్నం కౌన్సిలర్ చింతకాయల రాజేష్ అన్నారు ప్రాథమిక సహకార సంఘం త్రిసభ్య కమిటీ ప్రమాణ స్వీకారం లో పాల్గొన్న ఆయన రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. గత పాలకులు చేసిన తప్పిదాలను పునరాగం కాకుండా రైతులకు సహకార సంఘం అండగా నిలబడాలని సూచించారు. నూతనంగా ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ బుధవారం సొసైటీలో పదవీ బాధ్యతలు చేపట్టారు. సొసైటీ అధ్యక్షులుగా భీమిరెడ్డి సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్లుగా పైల స్వామినాయుడు, నందిపల్లి రమణ లను రాజేష్ సత్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సొసైటీ ద్వారా సకాలంలో రైతులకు రుణాలు పంటల సమయంలో ఎరువులు విత్తనాలు అందేలా చూడాలని అన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అడిగర్ల అప్పలనాయుడు, కౌన్సిలర్ ధనమిరెడ్డి మధు, ర్యం పిఎసిఎస్ అధ్యక్షులు చిటికెల సాంబమూర్తి, సర్పంచులు ఆదుపురెడ్డి గోపాలకృష్ణ, కొల్లు రాంబాబు, కొల్లి సత్యనారాయణ, పలు గ్రామాల సర్పంచులు ముఖ్య నాయకులు కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలి : జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ

పాడేరు,ఆగష్టు20, ప్రభాతవార్త



సెప్టెంబర్ 11వ తేదీ నుండి 13వ తేదీ వరకు పాండిచేరిలో జరుగనున్న జాతీయ జూనియర్ అథ్లెటిక్స్ క్రీడా పోటీలకు ఉమ్మడి జిల్లా నుంచి ఎంపికైన పాడేరు జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న విద్యార్థులు వంతలి సింహాచలం, పాతుకోట రాజశేఖర్, తలారిసింగి సిఎహెచ్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు గల్లెల రామ్ చరణ్, బుల్లేరి చంద్రశేఖర్ క్రీడాకారులను జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ శుభాకాంక్షలు తెలుపుతూ జిల్లాకి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలన్నారు.

## జాతీయ నులిపురుగుల నివారణ ముగింపు దినోత్సవం




పాడేరు,ఆగష్టు20,ప్రభాతవార్త

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ నులిపురుగుల నివారణ ముగింపు దినోత్సవం ఘనంగా నిర్వహించారు, దీనిలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనుము చిట్టబ్బాయి మాట్లాడుతూ ఒక్క 1 నుండి 19వ సంవత్సరం వయసుగల పిల్లలందరికీ నిలుపురుగుల నిర్మాణం కోసం భారతదేశము జాతీయ నులిపురుగుల దినోత్సవం పాటిస్తుందని తెలియజేశారు. నులిపురుగుల వలన పిల్లల శారీరిక మరియు మానసిక ఆరోగ్యాన్ని ప్రభావితం చేయడమే కాకుండా వారి ఆరోగ్యం మీద పడుతుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు ఆల్బెంజ్ జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ జానకిరామ్ మాట్లాడుతూ నులిపురుగుల లక్షణాలు గూర్చి వివరించారు, కడుపునొప్పి వికారము వాంతులు విరోచనాలు ఆకలి లేకపోవడం బరువు తగ్గడం బలహీనత అలసట నిద్రలేమి వంటి లక్షణాలు ఉంటాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టిఎన్ రసూల్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ పి. కోటేశ్వరరావు జువాలజీ విభాగ అధిపతి దామోదర్ రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జి గౌరీ శంకర్,పిడి ప్రసాద్ నాయుడు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పి.వి.టీ.జి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించండి

### సీ.పి.ఎం పార్టీ జిల్లా కార్యదర్శిపి.అప్పల నరస



పాడేరు,ఆగష్టు20,ప్రభాతవార్త:

పాడేరు ఐ.టీ.డి.ఏ కు కుతావేట దూరంలో ఉన్న చింతలవీధి పంచాయతీ ఉప్పెడు పుట్ మెట్ట వీధి గ్రామానికి చెందిన ఆదివాసీ తెగ (కోందు)కు చెందిన పి.వి.టీ.జిలకు త్రాగు నీరు మొదలగు సదుపాయాలు కల్పించాలని పాడేరు ఐ.టీ.డి.ఏ ప్రాజెక్ట్ అధికారి మరియు జిల్లా జాయింట్ కలెక్టర్ కి పాడేరు ఐ.టీ.డి.ఏ వద్ద బుదవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా పి. ఓ కిసిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పి. అప్పల నరస, పాడేరు మండల కార్యదర్శి ఎల్ సుందర్రావు సమస్య తీవ్రతాను వివరించారు. అధికారులకు 4 సార్లు వినతిపత్రం సర్పించిన కనీసం స్పందించడం లేదని, కనీసం ఉన్న బోర్స్ మరమ్మత్తు కూడ అధికారులు చేయడం లేదని తెలిపారు. కొందు తెగ కు చెందిన గిరిజనులు సుమారు 200 మంది ఉన్నారని, అత్యంత దయానియమైన పరిస్థితుల్లో, దుర్భరమైన జీవనం సాగిస్తున్నరీ, మౌలిక సదుపాయాలు కనీసం లేదని వివరించారు. తక్షణమే త్రాగు నీరు కోసం వాటర్ త్యాంక్స్ ద్వారా నీరు అందించాలని కోరారు. పి.ఓ స్పందిస్తూ...పీఎం జర్మన్ స్కీమ్ లేదా జలజీవన్ మిషన్ కింద తక్షణమే త్రాగునీరు సదుపాయంకి నిధులు మంజూరు చేస్తామని తక్షణ ఉపశమనం కోసం త్రాగునీరు బోరు రిపేర్ చేయడానికి మరియు వాటర్ ట్యాంక్ ద్వారా నీళ్లు సరపర చేయుటకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్కి ప్రాజెక్ట్ అధికారి వారు ఆదేశాలు జరిచేశారు. గ్రామాల్లో నెలకున్నా త్రాగు నీరు సమస్య ను పూర్తిగా పరిస్కారం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారులను ప్రశ్నించినందుకు అక్రమ కేసులు.. ఆదివాసీ జె.ఏ.సి

రాజవొమ్మంగి, ఆగస్టు 20, ప్రభాతవార్త

రాజవొమ్మంగి మండల పరిషత్ వద్ద 19 తేదీ మంగళవారం జరిగిన ఉపాధి హామీ మండలస్థాయి సామాజిక తనిఖీ ప్రజావేదికలో అధికారులను ప్రశ్నించినందుకు లాగరాయి గ్రామానికి చెందిన ఆదివాసీ జె. ఏ. సి సభ్యులు సాగిన చిన్నారావుపై సారా అమ్ముతున్నట్లుగా తప్పుడు కేసులను రాజవొమ్మంగి పోలీసులు పెట్టారని జె. ఏ. సి. నాయకులు బి. రామకృష్ణ, వంతు బాలకృష్ణ ఆరోపిస్తూ బుధవారం పత్రికా ప్రకటన పేర్కొన్నారు. కార్యక్రమంలో జి. జి. రాజు, జి. లోవప్రసాద్, డి. రాజబాబు పాల్గొన్నారు.

## ఏకలవ్య పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

### మీడియాలో ప్రచారం చేసినంత భయానక పరిస్థితులు లబ్బూరు ఏకలవ్య పాఠశాలలో లేవు.. చిన్న చిన్న సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులతో చర్చించి సమస్యలు పరిష్కరిస్తా.. వాస్తవ పరిస్థితులను పరిశీలించిన అనంతరం వ్యాఖ్యానించిన ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు, ఆగస్టు 20, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలం జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు తల్లిదండ్రులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్తు చైర్ పర్సన్ జల్లిపల్లి. సుభద్ర పేర్కొన్నారు. ఏకలవ్య పాఠశాలలో సమస్యలపైనా, విద్యార్థులు పడుతున్న ఇబ్బందులపైనా సామాజిక మాధ్యమాలు, ప్రింటర్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలోనూ గత రెండు రోజులుగా విస్తృతంగా ప్రచారం జరిగిన నేపథ్యంలో సుభద్ర బుధవారం పాఠశాలను తనిఖీ చేశారు. ముందుగా విద్యార్థులతోనూ ఆధ్యాపక సిబ్బందితోనూ మాట్లాడారు. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాస్తవ పరిస్థితులపై ఒక్కొక్కరిని పిలిచి వ్యక్తిగతంగా ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. ఎక్కువసేపు విద్యార్థులతో గడిపారు. ఈ సందర్భంగా భారీ వర్షం కారణంగా సుమారు నాలుగు ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిచిపోవడం, దాని ఫలితంగా మోటార్ పనిచేయకపోవడంతో రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి సమస్య తలెత్తింది. విద్యుత్తు లేక పోవడం, పిల్లలు కొత్త ప్రాంతం కావడంతో కొంత ఇబ్బంది పడ్డ విషయాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా సుభద్ర గారు మీడియాతో మాట్లాడుతూ ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెప్పారు. మీడియాలో ప్రచారం చేసిన దుర్భర పరిస్థితులు ఈ పాఠశాలలో లేవన్నారు. భారీ వర్షాల కారణంగా కొన్ని ఇబ్బందులు ఏర్పడ్డ విషయం వాస్తవమే అయినా తల్లిదండ్రుల ఆందోళన చెందాల్సినటువంటి పరిస్థితులు ఇక్కడైతే లేవన్నారు. ప్రతి గదిని పరిశీలించానని ప్రతి విద్యార్థి, అధ్యాపక సిబ్బందితో స్వయంగా మాట్లాడానని సమస్యలు ఏమున్నాయో తెలుసుకున్నామని చెప్పారు. పాఠశాలలో సమస్య ఉత్పన్నమైన వెంటనే మండల అధికారులు స్పందించి విద్యుత్ పునరుద్ధరించడం మోటార్ రిపేర్ చేయడం వంటివన్నీ చేశారని ఇంకా ఏమైనా చిన్న చిన్న సమస్యలు ఉంటాయి వాటిని పరిష్కరించేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారన్నారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు విద్యార్థులకు విద్యార్థులకు తల్లిదండ్రులకు తాను అండగా నిలుస్తానన్నారు. విద్యార్థులకు ధైర్యం చెప్పేలా తల్లిదండ్రులు ఉండాలి తప్ప అనవసరమైన అపోహలతో భయాందోళనలు సృష్టించేలా ఉండొద్దన్నారు. ఏకలవ్య పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి తన పిల్లలేనని వారందరినీ తన పిల్లలు లాగా చూసుకుంటామని అధికారులంతా నిత్యం అప్రమత్తంగా ఉంటారని చెప్పారు.

## మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి

### జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె.అభిషేక్ గౌడ




పాడేరు,ఆగష్టు20, ప్రభాతవార్త:

మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయండి అని జాయింట్ కలెక్టర్ డా.ఎం.జె. అభిషేక్ గౌడ అన్నారు. ప్రధానమంత్రి జన్మాన్ పథకంలో జిల్లాలో పాడేరు మండలం ముంతమామిడి గ్రామంలో నిర్మిస్తున్న బహుళ ప్రయోజన భవనం (మల్టీ పర్పస్ కమ్యూనిటీ సెంటర్) బుధవారం జాయింట్ కలెక్టర్ సందర్శించారు. భవన నిర్మాణ పనులపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భవనం ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన్నారు. ఈ భవనం ఒక మోడల్ భవనంగా తీసుకుని జిల్లాలో మిగిలిన భవనాలు నిర్మాణం చేపట్టాలన్నారు. కావలసిన ఫర్నిచర్ సిద్ధం చేయాలన్నారు. భవనంలో మల్టీ పర్పస్ హాలు, అంగన్వాడి సెంటర్, ఈఎన్ఎం సబ్ సెంటర్ ఉంటాయని, భవనం వాడుకలోకి రావడానికి కావలసిన సిబ్బందిని సిద్ధం చేసుకోవాలన్నారు. పాడేరు ట్రైబల్ వెల్ఫేర్ ఎఈ దుర్గాప్రసాద్, మినుములూరు డాక్టర్, వనుగుపల్లి పంచాయతీ సెక్రెటరీ తదితరులు ఉన్నారు.

## యు.చీడిపాలెం పిహెచ్సిలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

కొయ్యూరు ఆగస్టు 20 ప్రభాతవార్త



మండలంలోని మారుమూల యు. చీడిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బుధవారం ప్రపంచ దోమల నివారణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డా. హేమంత్ చౌదరి, మరియు సిబ్బంది మాట్లాడుతూ- పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యమని, కావున ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, తద్వారా దోమలను నియంత్రించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ల్యాబ్ టెక్నీషియన్ జలుమూరి ఆనంద్, తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## సేవ చేసే వారికి హెచ్ఆర్ఏసిపి అవార్డులు

### రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి


అరకలోయ, ఆగస్టు 20, ప్రభాతవార్త



సమాజంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్న వారిని గుర్తించి వారికి అవార్డులను ప్రధానం చేస్తున్నట్లు మానవ హక్కుల నేల నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి తెలిపారు. బుధవారం విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఈనెల 30వ తేదీన విశాఖపట్నం రామ టాకీస్ దగ్గరలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో, మానవ హక్కుల నేర నిరోధక సంఘం నేషనల్ చైర్మన్ బోడ రాకేష్ నేత్రత్వంలో ఎంపికైన వారికి అవార్డులను అందజేయనున్నట్లు ఆమె చెప్పారు. పంద్రాగస్టు ను పురస్కరించుకొని ఈ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలియజేశారు. స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులు, మీడియా రంగం, క్రీడలు, విద్య, వైద్యం, కళలు, సాహిత్యం పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ, పరిశోధన తదితర రంగాల్లో నిస్వార్థ సేవ చేస్తున్నవారు ఈ అవార్డు కోసం డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ. హెచ్ ఆర్ఏసిపి. ఓఆర్ జి వెబ్సైట్ ద్వారా ఈనెల 25 వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న అర్హులందరూ దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. వివరాలకు 9441293705, 6281198723 అనే నెంబర్లను సంప్రదించాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో హెచ్ఆర్ఏసిపి మండల ఉపాధ్యక్షులు కె సింహాచలం పాల్గొన్నారు.

## బదిలీ ప్రధానోపాధ్యాయునికి ఘనసన్మానం

కొయ్యూరు, ఆగస్టు20, ప్రభాతవార్త



మండలంలోని డౌనూరు గిరిజన సంక్షేమ పాఠశాలలో గత ఆరు సంవత్సరాలుగా పనిచేస్తే బదిలీపై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు శెట్టి ప్రభుదాసుని బుధవారం డౌనూరు పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానిం చారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఈ పాఠశాల అన్ని విధాల అభివృద్ధి చెందటానికి హెచ్ఎం ప్రభుదాస్ విశేషంగా కృషి చేశారని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థుల సక్రమ హాజరుకు, విద్యార్థుల సరైన విద్యా ప్రమాణాలు సాధించడానికి ప్రభుదాస్ ప్రత్యేక శ్రద్ధ కనబరిచే వారని, పాఠశాలకు అవసరమైన భవనాలు మంజూరుకు చాలా కృషి చేసి, నాడు నేడు పనులు కూడా సక్రమంగా చేసి విద్యార్థులకు చక్కని సౌకర్యాలు కల్పించారన్నారు. ఈ ప్రాంతంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని ప్రభుదాస్ అన్నారు.ఇక్కడ పనిచేసిన కాలంలో సిబ్బంది, గ్రామస్తులు ,నాయకులు,విద్యా కమిటి సభ్యులు చక్కగా సహకారం అందించారని వారందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏవి రవికుమార్,పాఠశాల సిబ్బంది పాల్గొని ఘనంగా సత్కారించారు.

## ఫ్యూచర్ రెడీ వైర్ల శ్రేణిని ప్రారంభించిన ఆర్ఆర్ కేబుల్

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

భారతదేశంలో వైర్లు, కేబుల్ల తయారీలో అగ్రగామి అయిన ఆర్ఆర్ కేబుల్ పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, పెరుగుతున్న విద్యుత్ లోడ్లతో గుర్తించబడిన యుగంలో భారతీయ గృహాలు మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి చెందుతున్న డిమాండ్లను పరిష్కరించడానికి రూపొందించిన తదుపరి తరం వైర్ సొల్యూషన్ల శ్రేణిని ప్రకటించింది. కొత్త ఉత్పత్తి శ్రేణిలో ఫ్లామేక్స్ హెచ్ఆర్ ప్లస్ ఎఫ్ఆర్, సూపర్ ఎక్స్ గ్రీన్ హెచ్ఆర్ ప్లస్ ఎఫ్ఆర్, ఫైర్ ఎక్స్ లాసోహ, ఇబీఎక్సెల్ ఉన్నాయి. ప్రతి ఒక్కటి విభిన్న అనువర్తనాల్లో అత్యుత్తమ భద్రత, పనితీరు మరియు స్థిరత్వాన్ని అందించడానికి ఇంజనీరింగ్ చేయబడ్డాయి.

## మీషో మాల్తో భాగస్వామ్యం

ఆరిలోవ, ఆగస్టు 20, ప్రభాతవార్త

మీ షో మాల్, మారికో ఫ్లాట్ ఫామ్లో వ్యక్తిగత సంరక్షణ వెల్నెస్ బ్రాండ్లలో భాగస్వామ్యం కుదుర్చుకున్నాయి. ఈ అనుబంధంతో పారాషూట్ అడ్వాన్సుడ్ బేబీ, లీవోన్, కయా, బయో ఆయిల్ మరియు సెట్వేట్ వంటి విశ్వసనీయ బ్రాండ్ లో ఇప్పుడు టైర్-2 ప్లస్ మార్కెట్లలో అంతకుమించి మీ షో యొక్క మాస్ వినియోగదారులకు అందుబాటులో తీసుకువచ్చాయి. ప్రారంభించిన ఒక నెలలోనే ఈ ప్లాట్ఫామ్ లక్నో, భోపాల్, కొచ్చి సూరత్, గోహితి వంటి అధిక డిమాండ్ ఉన్న ప్రాంతాల నుండి హెయిర్ సిరంలో హెయిర్ ఆయిల్లో రోజువారి వస్త్రధారణ నిత్యవసరాలు వంటి ఉత్పత్తులలో బలమైన ఆకర్షణలు చూసింది. ముందుకు సాగుతున్న మీ షో మరిన్ని బ్రాండ్లను ఆన్ బోర్డ్ చేయడం సరసమైన చిన్న ప్యాక్ లుటేడ్ కాంబోలను పరిచయం చేయడం మరియు దాని పోర్టు పోలియోను విస్తరించే ద్వారా మీ షోలు తన ఉత్పత్తులు కలగలుపులు విస్తరించాలని వస్తుంది.

## ఆశ్రమోన్నత పాఠశాలలో ప్రపంచ దోమల దినోత్సవం



రాజవొమ్మంగి, ఆగస్టు 20, ప్రభాతవార్త

జడ్డంగి గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యా యురాలు వారాతి శైలజ అధ్యక్షతన జడ్డంగి పి. హెచ్.సి వైద్యాధికారి ణి డా.పావని ఆధ్వ ర్యంలో ప్రపంచ దోమల దినోత్సవ కార్య క్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా యం. పి. హెచ్.ఇ. ఓగొాడుగు నాగవాసు మాట్లాడుతూ మన ఊరు మన ఆరోగ్యం మన బాధ్యత అని అన్నారు. విద్యార్థినులుతో కలిసి ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది కలిసి ప్రతిజ్ఞ చేశారు. దోమలు నియంత్రణ కు కృషి చేస్తానని, డ్రై డే.. ఫ్రైడే ని క్రమం తప్పకుండా పాటిస్తామని, మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా, ఫైలేరియా, మెదడువాపు వ్యాదులు ప్రభల కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయు రాలు శైలజ, యం.పి. హెచ్.ఇ.ఓ నాగవాసు, హెచ్.వి లు బి. రమణ, నీలాద్రి లక్ష్మి, ఏ. ఎన్. యం. డి. మంగరాజు, హెల్త్ అసిస్టెంట్స్ కంచెం శ్యామ్యూల్, కోండ్ల రాజబాబు, ఆశ వర్కర్స్ అరుణ కుమారి, వసంతకుమారి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఐక్య పోరాటాలకు సిద్ధం కండి.. సిఐటియు పిలుపు

అరకురూరల్, ఆగస్టు 20, ప్రభాతవార్త




కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె భగత్ రాం పిలుపునిచ్చారు. బుధవారం సిఐటియు అరకులోయ మండల కమిటీ విస్తృత స్థాయి సమావేశం, సాగర ప్రభుదాస్ అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జె.భగత్‌రాం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తీవ్రంగా ఖండించారు. కార్మికుల హక్కులను రక్షించడానికి బదులు, ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టాలు, నిర్ణయాలు కార్మిక వర్గాలను దెబ్బతీస్తున్నాయని విమర్శించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెరగడం లేదని, దీంతో కార్మిక కుటుంబాలు ఆర్థికంగా నష్టం పోతున్నాయని అన్నారు. తక్షణమే అన్ని ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, డైలీ వేజ్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జులై 9న జరిగిన దేశవ్యాప్త సమ్మెలో కోట్లాదిమంది కార్మికులు కేంద్రంలో ఉన్న బిజెపి విధానానికి నిరసనగా జరిగిన సమ్మెను దృష్టిలో పెట్టుకొని నరేంద్ర మోడీ కార్మికులకు ఉపయోగపడే విధంగా నిర్ణయాలు చేయాలని అన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వి.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కార్మికుల శ్రేయస్సు కోసం సిఐటియు పోరాడుతుందన్నారు. వివిధ రంగాల ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు వెంకటలక్ష్మి, మధ్యాహ్న భోజనం వర్కర్స్ యూనియన్ నాయకులు దామోదర్, భవన నిర్మాణం కార్మిక సంఘం నాయకులు ప్రభుదాసు, శ్రీను, ఐకెపి వర్కర్స్ యూనియన్ నాయకులు చిన్ని, ఐటిడిఏ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దాడి రాజు, జిసిసి సోప్ యూనిట్ వర్కర్స్ యూనియన్ నాయకులు సింహాద్రి, ప్రభాకర్, హాస్పటల్ వర్కర్స్, తదితర కార్మికులు పాల్గొన్నారు.

## సుబ్బారావుతోనే జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి పునర్ వైభవం

### కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి



చింతపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త

వంతల సుబ్బారావు నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీకి అల్లూరి జిల్లాలో పునర్ వైభవం రాబోతుందని కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి అన్నారు. రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో అల్లూరి జిల్లా చింతపల్లి మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో ఒరిస్సా మాజీ కేంద్రమంత్రి జైరామ్ పాంగితో కలిసి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. చింతపల్లి విచ్చేసిన ఆమెకు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. పార్టీ అభిమానులు కార్యకర్తలు నాయకులతో కలిసి ఆమె హనుమాన్ జంక్షన్ నుండి పాత బస్టాండ్ లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా వెళ్లారు. అనంతరం ఆర్ ఎండ్ బి కార్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆమె పాల్గొన్నారు. ముందుగా రాజీవ్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ అణగారిన ఎస్సీ, ఎస్టీ వర్గాలకు ప్రత్యేక రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. గిరిజన ప్రాంత పరిరక్షణకు 1/70 చట్టం, చట్టసభలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలలో మహిళలకు 30% రిజర్వేషన్ వంటి పలు సంరక్షణ చట్టాలు కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందని అన్నారు. ప్రపంచంలో మనవారు ఎక్కడ ఉన్నా వారితో నేడు డైరెక్ట్‌గా సంబోధించగలుగుతున్నామంటే అది కాంగ్రెస్ పార్టీ గొప్పతనమేనని, సాంకేతిక రంగానికి నాడు బాటలు వేసింది కాంగ్రెస్ పార్టీయే అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అల్లూరి జిల్లా మాజీ అధ్యక్షులు వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి జిల్లాలో పునర్ వైభవం రానుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అందులో భాగంగా పాడేరు నియోజకవర్గం నాయకత్వ పగ్గాలను సుబ్బారావుకు అప్ప చెబుతూ ఆయనకు తల పాగాను, ఖడ్గాన్ని బహుకరించారు. వంతల సుబ్బారావు ఆధ్వర్యంలో కృపారాణి సమక్షంలో అల్లూరి జిల్లాలో పలు ప్రాంతాలకు చెందిన నాయకులు, వివిధ పార్టీల కార్యకర్తలు సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీ కండువాను వేసుకుని పార్టీలోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో వైకాపాకు చెందిన చింతపల్లి మాజీ ఎంపీపీ వంతల బాబూరావు, చింతపల్లి విశ్రాంత ఉద్యోగులు చల్లంగి కృష్ణారావు, జిమాడుగులకు చెందిన వైసిపి సీనియర్ నాయకులు మర్రి ఆనంద్, అదే పార్టీకి చెందిన లోతుగడ్డ పంచాయతీ మాజీ సర్పంచ్ వంతల బాబురావు, తదితరులు వారి సహచరులతో కలిసి పార్టీలో చేరారు. వారిని పార్టీ పెద్దలు, జిల్లా అధ్యక్షులు, అతిథులు పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షురాలు సుంకర పద్మశ్రీ, కడప మాజీ పీసీసీ అధ్యక్షుడు జి. శ్రీరాములు, పాలకొల్లు నియోజకవర్గ ఇన్చార్జి జానీ బాయ్, ఆర్జీపిఆర్ఎస్ కోఆర్డినేటర్, అరకు నియోజకవర్గం నోగెల చంద్రకళ, శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీనుబాబు, తెలంగాణ సీనియర్ నాయకులు పృథ్వీరాజ్ నాయక్, యువ నాయకులు వంతల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దోమల ద్వారా వచ్చే వ్యాధుల నివారణకు జాగ్రత్తలు తీసుకోవాలి

### విద్యాధికారి డాక్టర్ రాజా రవీంద్రనాథ్

చింతపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త



దోమల నివారణ లక్ష్యంగా దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టడం గురించి ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి అవగాహన కల్పించడం జరిగిందని అటవీ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.రాజా రవీంద్రనాథ్ అన్నారు. బుధవారం మండలంలో దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వైద్యాధికారి మాట్లాడుతూ ప్రపంచంలో దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులను ముఖ్యంగా మలేరియా చికెన్ గున్యా డెంగ్యూ వ్యాధులు వంటి వాటి వల్ల ఎంతోమంది మరణానికి గురవుతున్నారు. దోమ నివారించడానికి ప్రజల్లో చైతన్యం అవగాహన కల్పించే దిశగా దోమల నివారణ దోమలు పెరిగే నీటి నిల్వలు మరియు దోమ కాటు నుండి రక్షణ పొందడానికి దోమతెరలు వంటివి తప్పనిసరిగా వాడాలని అలాగే పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే గిరేకూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో దోమల దినోత్సవం సందర్భంగా పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటామని ప్రతిజ్ఞ వైద్యాధికారులు, సిబ్బంది ప్రజలతో చేయించారు. డాక్టర్ కె. సౌమ్య, హెల్త్ సూపర్వైజర్ త్రినాథ్, ఎంపీహెచ్ఈవో జాన్సన్, సబ్ యూనిట్ ఆఫీసర్ పొరాజు, ఎం టి ఎస్ శ్రావణి, ఎంపీఎస్ పి.లక్ష్మి, ఏఎన్ఎం రమణమ్మ, సాగిన వరలక్ష్మి, నాగరత్నం ,పద్మ ,సాగిన విజయలక్ష్మి, కుమారి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## మూఢ నమ్మకాలను విడనాడండి.. ఎస్.ఐ. చిన్నబాబు

రాజవొమ్మంగి, ఆగస్టు 20, ప్రభాతవార్త



మూఢ నమ్మకాలను విడనాడాలని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు గిరిజనులకు సూచించారు. బుధవారం గొబ్బిలమడుగు గ్రామంలో పోలీసు. జనమైత్రి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్.ఐ చిన్నబాబు మాట్లాడుతూ ఆన్ లైన్ అప్పులు చేసి మోసపోవద్దని అన్నారు. గంజాయి వాడకం, సాగు, రవాణా చట్టవిరుద్ధమన్నారు. అక్రమ సారా తయారీ, విక్రయం ఆరోగ్యానికి హానికరమన్నారు. వాహనాలను నడిపేటప్పుడు రోడ్డు నియమాలు పాటించాలని, హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని అన్నారు. విద్య అభివృద్ధికి దోహదపడుతుందని ఎస్. ఐ. అన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ. చిన్నబాబు, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, సిబ్బంది, స్థానికులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

### కంచరపాలెం సిఐ రవికుమార్

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని కంచరపాలెం సిఐ రవి కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు నగర పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు కంచరపాలెం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా కంచరపాలెం, కప్పరాడ, బర్మా క్యాంప్ తదితర ప్రాంతాల్లో బుధవారం స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. బహిరంగ ప్రదేశాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే తక్షణం పోలీసులకు సమాచారం ఇవ్వాలని స్థానికులకు సూచించారు. అదేవిధంగా అసాంఘిక కార్యకలాపాలు సాగిస్తున్న వారిపై కఠినంగా వ్యవహరిస్తామని కంచరపాలెం సిఐ రవికుమార్ హెచ్చరించారు. ఇకపై నిత్యం సమస్యాత్మక ప్రాంతాల్లో స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## దివ్యాంగుల పింఛన్లపై కూటమి సర్కారు కక్ష

### రీ వెరిఫికేషన్ పేరుతో భారీగా పింఛన్లు కోత -జిల్లా ఛైర్పర్సన్ సుభద్ర, అరకు ఎమ్మెల్యే మత్యలింగం, మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి ప్రభుత్వంపై ధ్వజం



పాడేరు,ఆగస్టు20,ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి చేపట్టిన తరువాత ప్రజలకు పూర్తి స్థాయిలో సంక్షేమ పథకాలు అందించిన సందర్భాలు లేవని, దివ్యాంగుల పింఛన్లపై కూటమి సర్కారు కక్ష కట్టి రీ వెరిఫికేషన్ పేరుతో భారీగా పింఛన్లు కోత విధిస్తున్నారని ఉమ్మడి జిల్లా ఛైర్పర్సన్ జ సుభద్ర,అరకు ఎమ్మెల్యే రేగం,పాడేరు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టగుల్లి భాగ్యలక్ష్మి కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.బుధవారం జిల్లా కేంద్రం పాడేరు తలారిసింగి మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఛైర్పర్సన్ సుభద్ర,ఎమ్మెల్యే మాట్యలింగం,మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి మాట్లాడారు. కరోనా కష్ట కాలంలో కూడా మాజీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అన్ని సంక్షేమ పథకాలు అందించిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చకుండా కోతలకు సిద్ధమై,సామాజిక పింఛన్ లబ్ధిదారులు జాబితాలో నుంచి ఏరివేత పేరుతో అర్హతను తొలగిస్తుండటంతో అన్ని వర్గాల్లో ఆందోళన చేందుతున్నారన్నారు.ఏరివేతలో భాగంగా వికలత్వ పరీక్షల నిర్వహించి వైకల్యం శాతం తగ్గించి నోటీసులు ఇవ్వడంతో లబ్ధిదారుల్లో గుబులు మొదలైందని,వచ్చే నెల నుంచి పెన్షన్ రాదని తెలుసుకొని లబోదిబో అంటున్నారని సుభద్ర ఆవేదన వ్యక్తం చేశారు.అరకు నియోజకవర్గంలోనే మొత్తం 2,191 పింఛన్దారులు ఉంటే సుమారు 463 మంది పింఛన్దారులకు కోత విధించారని ఎమ్మెల్యే మత్యలింగం తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో 2024 ఎలక్షన్ ముందు నాటికి 66.34 లక్షల మందికి పైగా పింఛన్లు ప్రతినెల 1వ తేదీన ఇంటి వద్ద పారిదర్శకంగా వాలంటీర్ ద్వారా అందించగా, కూటమి సర్కారు ఇప్పుడు వీటిని కేవలం 62.19 లక్షలకే పరిమితం చేసింది,అంటే నాలుగు లక్షల పింఛన్లను ఏదో ఒక కోత రూపంలో పెట్టి తగ్గించే ప్రక్రియ చేశారని మాజీ ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఎన్నికల సమయంలో పెన్షన్లు పెంచుతామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పుడు లబ్ధిదారుల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేయడంపై దివ్యాంగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. మాజీ ఎంపిపి సీదరీ మంగ్లన్నదొర, పాడేరు వైస్ ఎంపిపి కనకాలమ్మ,ఎంపీటీసీ లకే రామకృష్ణ, కుంతుర్ల నరసింహమూర్తి,మాజీ ఎంపిటిసి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## డి ఫార్మసీ ప్రవేశం కొరకు దరఖాస్తు గడువు పొడిగింపు

రాజవొమ్మంగి,ఆగస్టు20, ప్రభాతవార్త

కాకినాడలోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్‌లో రెండేళ్ల కాలపరిమితి కలిగిన డి ఫార్మసీ కోర్సులో ప్రవేశం కొరకు ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరణ గడువు ఈనెల 23వ తేదీ వరకూ పొడిగించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.సుజాత తెలిపారు. ఇంటర్మీడియట్ రెగ్యులర్‌తో పాటు దూరవిద్య బైపీసీ, ఎంపీసీ పూర్తి చేసిన విద్యార్థులు సీబీఎస్ఈ, ఐసిఎస్ ఈ బోర్డు నుండి తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు డీ ఫార్మసీ ప్రవేశానికి అర్హులని పేర్కొన్నారు. ఆదాయ ధ్రువీకరణ/ తెల్లరేషన్ కార్డు కలిగిన ఓసి, బిసి, ఎస్సీ, ఎస్టీ, విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా అడ్మిషన్ ఫీజులో మినహాయింపుతో పాటు ఉపకార వేతనంకు అవకాశం ఉందన్నారు. ప్రవేశం పొందిన విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలోనే హాస్టల్ వసతి కలదన్నారు. ఆసక్తి కల విద్యార్థులు అన్ని సర్టిఫికెట్ల, ఫోటోతో బాటు రూ.400లు ధరఖాస్తు రుసుము చెల్లించి హెచ్.టి.టి.పిఎస్ వెబ్ సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఫోన్ నెం.9177237375, 9951287548 సంప్రదించాలని పేర్కొన్నారు.

## డిగ్రీ ప్రవేశాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభం

చింతపల్లి,ఆగస్టు20, ప్రభాతవార్త




చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలకు ఆన్లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.విజయ భారతి అన్నారు. బుధవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు పొందగోరు విద్యార్థులు రిజిస్ట్రేషన్ ఈనెల 25వ తారీకు వరకు ఆన్లైన్ లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అన్నారు. చింతపల్లి డిగ్రీ కళాశాలలో బిఏ ఎకనామిక్స్, హిస్టరీ, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్ ,బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ ,బోటనీ, జువాలజీ, మరియు కెమిస్ట్రీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని ఆసక్తి కలిగిన విద్యార్థినీ విద్యార్థులు వారికి నచ్చిన గ్రూపులో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని ఆమె కోరారు,

## అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు కొండగించంగి గ్రామంలో మూడు ఇల్లు నేలమట్టం



చింతపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం కొండగించంగి గ్రామంలో ఇటీవల అల్పపీడన ప్రభావంతో కురిసిన వర్షాలకు మూడు పూరీలు కూలి పోయాయని జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పుత్తూరు విష్ణుమూర్తి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ గూడెం కొత్తవీధి మండలం జర్రెల పంచాయతీకి చెందిన కొండగించండి గ్రామంలో మూడు ఇల్లు పూర్తిగా వర్షాల కారణంగా కూలిపోయాయన్నారు. సోమవారం రాత్రి రెండేళ్లు మంగళవారం ఉదయం మరొక ఇల్లు కూలిపోయింది అన్నారు. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు పంచాయతీ అధికారి వీఆర్వో గ్రామాన్ని సందర్శించడం జరిగిందన్నారు. పూజారి భీమన్న, జల్లి రాంప్రసాద్, కుర్ర నాగేశ్వరరావు ల యొక్క ఇల్లు వర్షాల కారణంగా పూర్తిగా దోషం అయ్యాయన్నారు. జరిగిన నష్టాన్ని అధికారులు దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గృహాలను వారికి ప్రభుత్వం అండగా నిలిచి ఆదుకోవాలని వారి ఈ సందర్భంగా కోరారు. గృహాలను నష్టపోయిన వారందరూ నిరుపేదలని తక్షణమే ప్రభుత్వం వీరిని ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ విరోజి నాగరాజు, జనసేన పార్టీ అధ్యక్షులు సిహెచ్ అశోక్ భగవా టిడిపి నాయకుడు రాజబాబు బాబురావు వీఆర్వో వెంకటేశ్వర్లు, వీఆర్ఏ అప్పారావు పాల్గొన్నారు.

## పంటల స్థితిగతులపై రైతులకు అవగాహన : ఏ.డి ఆర్.ఆళ్లప్పల స్వామి

చింతపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటల స్థితిగతులపై రైతులకు అవగాహన మరియు సూచనలు అందించడం జరిగిందని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఏడిఆర్ ఆలప్ప స్వామి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న పంట స్థితిగతులపై అవగాహన కార్యక్రమాన్ని పెంపొందించడానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి, డాక్టర్ వెంకటేష్ బాబు, డాక్టర్ జోగారావు ,జీకే వీధి మండలంలోని పెద్దవలస, సాగులు, భూసులు పోరుమామిడి, సంపెంగ, ఎర్రజేరువులు, రింతాడ, దుచ్చెరపాలెం, ఏ బలం గ్రామాలలో క్షేత్ర సందర్శన చేయడం జరిగిందన్నారు. శాస్త్రవేత్తలు వివిధ దశలలో ఉన్న వేరుశనగ, మొక్కజొన్న,రాగి,తీపి దుంప, పసుపు పంటలను పరిశీలన చేశారన్నారు. వర్షాల కారణంగా ఒకటి రెండు చోట్ల కట్టలు తెగి నీరు వరి పొలాల మీదుగా ప్రవహించడం మినహా ఎక్కడ పంట నష్టం జరగలేదన్నారు. తీపి దుంప పంటలో అక్కడక్కడ పురుగులు ఆశించడం వలన ఆకులపై రంధ్రాలు ఏర్పడతాయని దాని నివారణకు లీటరు నీటికి ఐదు నుంచి పది మెల్లి మీటర్ల వేప నూనెను కలిగిన పంటలపై పిచికారి చేయాలని శాస్త్రవేత్తలు డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి ,డాక్టర్ వెంకటేష్ ,డాక్టర్ జోగారావులు సూచించారు. ఈ కార్యక్రమంలో జికే వీధి ఇన్చార్జి వ్యవసాయ అధికారి అనిల్ కుమార్, గ్రామ వ్యవసాయ సహాయక సిబ్బంది సింహాచలం, సౌందర్య మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఎంఎస్ఎంఈ పార్కుకి తీసుకుంటున్న భూములకి నష్టపరిహారం ఇవ్వకపోతే ఆందోళన చేస్తాం : రైతులు వంటా వార్పు



పద్మనాభం, ఆగస్టు, 20, ప్రభాతవార్త

మండలం కృష్ణాపురం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఎంఎస్ఎం ఈ పార్కుకి తీసుకుంటున్న తమ భూములకి నష్టపరిహారం చెల్లించకపోతే ఆందోళన చేస్తారని రైతులు బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో భూముల వద్ద వంటావార్పు కార్యక్రమంను నిర్వహించారు.రైతుల తరుపున సిపిఎం నాయకులు ఆర్ఎస్ఎన్ మూర్తి మాట్లాడుతూ పార్కుకి తీసుకుంటున్న భూములకి, భూములలో తొలగించిన మొక్కలకి నష్టపరిహారం ఇవ్వాలని, పార్కులలో ఏర్పాటు చేయనున్న పరిశ్రమలలో రైతులకి ఉపాధి కల్పించాలని కోరారు. ఏదీ లేకపోతే పూర్వం నుండి సాగు చేస్తున్న భూములను ఇచ్చేదిలేదని రైతులు హెచ్చిరించారు. పోలీసులతో దౌర్జన్యం చేస్తే సహించేదిలేదని వారు మండిపడ్డారు. భూములచదును కార్యక్రమంను అడ్డుకున్నారు. పోలీసులు, రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

## వ్యక్తి అదృశ్యం



### వేరే మహిళతో పారిపోయినట్లు భార్య ఫిర్యాదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తన భర్త అదృశ్యమయ్యాడనీ, వేరే మహిళతో పారిపోయినట్లు అనుమానం వ్యక్తం చేస్తూ ఓ మహిళ పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మద్దుల శ్రీకాంత్ (38) ఈ నెల 19 న మధ్యాహ్నం 2.30 గంటలకు వైయస్సార్ కాలనీ, కొమ్మాదిలో భార్య మద్దుల భారతితో కలిసి నివాసం ఉంటున్నారు. శ్రీకాంత్ సేల్స్ మ్యాన్‌గా పనిచేస్తున్నారు. ఈ మేరకు తన భర్త ఇంటి నుండి బయటకు వెళ్ళాడు కానీ ఇంటికి తిరిగి రాలేదనీ ఆమె ఫిర్యాదుల పేర్కొంది. అతని కోసం అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ తెలియలేదనీ, తన భర్తకు కాంత కుమారి అనే మహిళతో పరిచయం ఉందని ఫిర్యాదుల పేర్కొంది. ఆమెతో కలిసి తన భర్త పారిపోయి ఉండవచ్చని ఆమె అనుమానం వ్యక్తం చేసింది.. ఈ మేరకు పీఎం పాలెం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## వరుస చోరీల కేసులో నిందితుడు అరెస్టు : డి.ఎస్పీ శ్రావణి



చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త

అనకాపల్లి సబ్ డివిజన్ చోడవరం మండలంలో తిమ్మనపాలెంలో ఈనెల 7 నుండి ఆగస్టు 18 వ తేది వరకు చోరీ కేసులో నిందితున్ని అరెస్ట్ చేసినట్టు అనకాపల్లి డిఎస్పి శ్రావణి తెలిపారు. బుధవారం చోడవరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మొత్తం ఐదు ఇళ్లల్లో చోరీకు పాల్పడ్డ వ్యక్తిని చోడవరం పోలీసులు చాకచక్యంగా అరెస్ట్ చేసి అతడు నుండి నాలుగున్నర లక్షలు విలువ చేసే 4½ తులాల భంగారం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు.ఈ నిందితుడు పై తెలిసిన ఊరులోనే వుంటూ ఇళ్ళలో అందరు పొలం పనికి వెళ్ళిన టైంలో ఇళ్ళల్లోకి వెళ్లి బంగారం దొంగతనం చేస్తున్నాడన్నారు. నిందితుడు చోడవరం మండలం తిమ్మనపాలెం గ్రామానికి చెందిన కన్నూరి విష్ణు మూర్తి (19) పరవాడలో గల ఒక ప్రైవేట్ కంపెనీలో హెల్పర్ గా పని చేస్తున్నాడన్నారు. చెడు వ్యసనాలకు బానిసై పనికి వెళ్లకుండా దొంగతనాలు చేస్తూ జలసాలు చేస్తున్నాడని తెలిపారు. అవకాశం చూసుకొని గ్రామంలో గల ఇళ్లల్లో చోరీలు చేస్తున్నాడని చెప్పారు. ఈ నేపథ్యంలో అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో అదనపు ఎస్పీ క్రైమ్స్ ఎల్.మోహన రావు పర్యవేక్షణలో, అనకాపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ శ్రావని ఆధ్వర్యంలో, క్లూస్ టీం, ఐటీ కోర్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సహాయంతో చోడవరం పోలీస్ ఇన్స్పెక్టర్ పీ. అప్పలరాజు వారి సిబ్బంది ఈ కేసు ఛేదించడం జరిగిందన్నారు. అనకాపల్లి డిఎస్పీ శ్రావని మాట్లాడుతూ "ఇలాంటి సంఘటనలు ప్రజలలో భయం కలిగించకుండా, అప్రమత్తతతో ఉండాలని సూచించారు. అనుమానస్పద వ్యక్తులను ప్రశ్నించడం, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం. నేరాలపై కఠినంగా వ్యవహరించడమే కాకుండా, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు."అనకాపల్లి సబ్ డివిజన్ డి ఎస్ పీ శ్రావని , చోడవరం ఇన్స్పెక్టర్ అప్పలరాజు , సబ్ ఇన్స్పెక్టర్స్ నాగ కార్తీక్, జోగారావు లు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆన్లైన్ డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

చోడవరం, ఆగస్టు 20, ప్రభాతవార్త

చోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025 26 విద్యా సంవత్సరమునకు డిగ్రీ అడ్మిషన్ కొరకు, ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆన్లైన్లో ఓ ఎ యం డి సి ద్వారా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 20 నుంచి 26 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని,అడ్మిషన్ల షెడ్యూలు ఆన్లైన్లో చూసుకోవలసిందిగా ప్రిన్సిపాల్ అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఉన్నత విద్యాశాఖవారు వివిధ కోర్సులలో మంజూరైన సీట్లు వివరములు తెలియజేశారు.బీఎస్సీ మేజర్ సబ్జెక్ట్ కెమిస్ట్రీ 40, బీఎస్సీ మేజర్ సబ్జెక్ట్ జువాలజీ 40, బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మేజర్ సబ్జెక్ట్ 40, బీఎస్సీ మేజర్ సబ్జెక్టు ఫిజిక్స్ కంప్యూటర్ సైన్స్ 40, బిఏ ఎకనామిక్స్ మేజర్ సబ్జెక్టు 60, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ మేజర్ సబ్జెక్టు 60, మొత్తం 280 సీట్లను కళాశాల విద్యాశాఖ అడ్మిషన్ల కొరకు అనుమతి జారీ చేసినట్టు తెలిపారు. విద్యార్థులు వారి ఒరిజినల్ రెండు సెట్ల జిరాక్స్ సర్టిఫికెట్లతో ఆన్లైన్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే కళాశాలలో కూడా ఆన్లైన్ రిజిస్ట్రేషన్ చేయబడునని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు అడ్మిషన్ల కళాశాల సమన్వయకర్త డాక్టర్ నారాయణమూర్తి- 8247470250, డాక్టర్ మల్లిబాబు- 9966545448 ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

## ప్రపంచ దోమల దినోత్సవం..

### వ్యాధులు వ్యాప్తికి వ్యాధులు వ్యాప్తికి దోమలే మూలం

గొలుగొండ ఆగస్టు 20, ప్రభాతవార్త



వ్యాప్తి చెందే పలు వ్యాధులకు మూలం దోమని కలుగు కనుగొన్న రోజుగా ప్రపంచ దోమల దినోత్సవంగా క్రీస్తునామని డాక్టర్ శ్యాం కుమార్ అన్నారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు దోమ ద్వారా వ్యాప్తి చెందే మూలాలను కనుగొన్న రోజుగా ప్రతి ఏడాది దోమల దినోత్సవం నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా దోమలు కలిగించే వ్యాధుల గురించి తెలుసుకున్న రోజని తెలిపారు. డెంగు, మలేరియా, ఫైలేరియా తోపాటు పలు వ్యాధులకు దోమ మూలమని శాస్త్రవేత్త గుర్తించిన రోజు అన్నారు. దోమల వ్యాప్తిని అరికట్టి వ్యాధులను తరిమికొడదామని పిలుపునిచ్చారు.

## ఒడ్డిమెట్ట వినాయకుని ఆలయంలో సీఈఓ ప్రత్యేక పూజలు.!



నక్కపల్లి, ప్రభాతవార్త

మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట వినాయకుడి ఆలయంలో ఉమ్మడి విశాఖ జిల్లా సీఈవో పి.నారాయణమూర్తి దర్శించుకున్నారు. సర్పంచ్‌తో పాటు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, ఉపసర్పంచ్ చంటి రాజులు స్వాగతం పలికారు. అనంతరం గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావులు దర్శించుకున్నారు.

## గంజాయి నిర్మూలకై డ్రోన్ సర్వే



గొలుగొండ ఆగస్టు 20, ప్రభాతవార్త

నర్సీపట్నం రూరల్ సర్కిల్ పరిధిలో గంజాయి నిర్మూలనకు డ్రోన్ ద్వారా సర్వే నిర్వహిస్తున్నామని సీఐ రేవతమ్మ తెలిపారు. గొలుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ ఐ రామారావు సిబ్బందితో కలిసి పాకలపాడు, రావణపల్లి, కొమిర, ఏటిగైరంపేట, కోదులపాలెం తదితర గ్రామాలలో డ్రోన్ సహాయంతో అనుబంధ రహదారులను పరిశీలించారు. సందర్భంగా మాట్లాడుతూ పరిసర ప్రాంతాల్లో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు, గంజాయి నిల్వలు, తరలింపు గమనిచే విదంగా సమగ్ర తనిఖీలు చేపట్టామన్నారు. గంజాయి అక్రమ తరలింపులో పాల్గొన్నా, గంజాయి అక్రమ రవాణా ముద్దాయిలకు సహకరించినా చట్టపరమైన చర్యలు తప్పవని చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సర్వేలో స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పైలెట్ ప్రాజెక్టును సందర్శించిన జడ్పీ సీఈవో



(నక్కపల్లి, ప్రభాతవార్త )

మండలంలోని ఉద్దండపురం వద్ద ఉన్న సి పి డబ్ల్యూ ఎస్ వాటర్ పథకాన్ని జడ్పీ సీఈఓ పి.నారాయణమూర్తి బుధవారం పరిశీలించారు. మంచినీటి విషయమై ఏ గ్రామాలకు ప్రాజెక్టు ద్వారా సరఫరా అవుతుంది, ప్రతిరోజు క్లోరినేషన్ చేస్తున్నారా లేదా అనేది అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు క్లోరినేషన్ చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. పైలట్ ప్రాజెక్టు అణువణువు పరిశీలించారు. పంపు చెట్టు దగ్గర నుంచి అన్ని విభాగాలను చూసి పలు సూచనలు చేశారు. అనంతరం రైతు సేవా కేంద్రాన్ని పరిశీలించిన అయిన యూరియా, ఎరువులు పంపిణీకి సంబంధించి వ్యవసాయ శాఖ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలో ఉన్న హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన ఆయన ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలని మందులు అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు సంభవించకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి ఆదేశించారు. ముందుగా దేవవరం గ్రామంలో చెత్త నుంచి సంపద తయారు చేసే కేంద్రాన్ని పరిశీలించిన ఆయన ప్రజల్లో తడి పొడి చెత్త వేరు చేసి చెత్త సంపద కేంద్రానికి చేర్చేటట్లు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని, ప్రతిరోజు ఇంటింటికి తెలియచేయాలని అన్నారు. అనంతరం చెత్త సంపద కేంద్రాల్లో వానపాములను విడుదల చేశారు. గ్రామంలో ప్రతిరోజు ఎక్కడ చెత్త నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. గ్రామానికి సంబంధించిన పలు విషయాలను సర్పంచ్ గొర్ల రాఘవ కుమారితో పాటు మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు గొర్ల నరసింహమూర్తి, ఉప సర్పంచ్ చంటి రాజు, సీఈఓ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన జడ్పీ నుంచి సహకరిస్తామని హామీ ఇచ్చారు. ఆయనతో పాటు ఎంపీడీవో దెందుకూరు సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

## పాత గంజాయి కేసులో నిందితున్ని అదుపులోకి తీసుకున్న రూరల్ పోలీసులు..

ఎలమంచిలి ,ఆగస్టు 20, ప్రభాతవార్త




2021లో రూరల్ పోలీస్టేషన్లో నమోదైన గంజాయి కేసులో తప్పించుకుని తిరుగుతున్న ఏ వన్ ముద్దాయి అయినా అన్వర్ ఖాన్ మధ్యప్రదేశ్ లోని ఉన్నట్లు సమాచారం అందుకున్న రూరల్ ఎస్సై ఉపేంద్ర సిబ్బందితో కలిసి వెళ్లి అదుపులోకి తీసుకొని బుధవారం అరెస్టు చేసి విశాఖపట్నంలో కోర్టులో హాజరు పరిచిన కోర్టు ఉత్తర్వులు మేరకు ముద్దాయిని విశాఖపట్నం సెంట్రల్ జైలు రిమాండ్కు తరలించినట్లు రూరల్ ఎస్సై ఉపేంద్ర తెలిపారు.

## ఆయుర్వేద సూపర్‌ఫుడ్‌లతో రుతుపవనాల ఇబ్బందులకు చెక్

విశాఖపట్నం, ఆగస్టు 20, ప్రభాతవార్త

రుతుపవనాల ప్రభావంతో వల్ల వచ్చే మొటిమలకు వీడ్కోలు చెప్పండి మారుతున్న సీజన్ తేమ, ఉష్ణోగ్రత పరంగా మార్పులను తెస్తుంది, ఇవి తరచుగా స్వేద రంధ్రాలు మూసుకుపోవడం, చర్మం పై అదనపు నూనె ఉత్పత్తి చేయటం, నిరంతర పగుళ్లు వంటి చర్మ సమస్యలకు దారితీస్తాయి. మనం చర్మ సంరక్షణ ఉత్పత్తులపై దృష్టి సారిస్తాం, కానీ మనం తరచుగా ఆహారం యొక్క ప్రభావాన్ని విస్మరిస్తాము. ఆయుర్వేదం ప్రకారం, రుతుపవనాల సమయంలో వచ్చే కాలానుగుణ మార్పులు దోషాలను, ముఖ్యంగా వాత, పిత్త దోషాలను తీవ్రతరం చేస్తాయి. మొటిమలు లేదా దద్దుర్లు వంటి చర్మ సమస్యలకు దారితీస్తాయి. హాట్ డ్రింక్స్, వేయించిన ఆహారాల పట్ల కోరికలు సహజమే అయినప్పటికీ, సరైన చర్మ సంరక్షణతో పాటు, ఆహారం ద్వారా ఈ సీజన్‌లో చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవచ్చు.



## ఉత్తమ ఉపాధ్యాయునికి అభినందనల వెల్లువ

గరివిడి, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండలంలోని కొండపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న డి.రాముకి అభినందనలు వెల్లువెత్తాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్ అంబేద్కర్ ద్వారా పొందిన రాము ఉపాధ్యాయులకి రాష్ట్ర, జిల్లా, మండలస్థాయి యూటీఎఫ్ ప్రతినిధులు ఏ.సత్య శ్రీనివాస్, గొర్లె పద్మావతి, మీసాల అప్పల నాయుడు, అల్లం కనకేశ్వర రావు, రఘునందనరాజు, శ్రీను, నిర్మల, బంగార్రాజు తదితరులు పుష్ప గుచ్ఛాలు అందించి అభినందనలు తెలిపారు. రాము ఉత్తమ ఉపాధ్యాయునిగా సత్కారం పొందడం అభినందనీయమని యూటీఎఫ్ నాయకులు పేర్కొన్నారు.

## కలెక్షన్లే తప్ప.. ప్రజల కష్టాలు పట్టవా.. దేశం నాయకుల తీరుని దుయ్యబట్టిన వైసీపీ నాయకులు

చీపురుపల్లి ఆగస్టు 20 ప్రభాతవార్త



కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది గడుస్తున్నప్పటికీ ఆ పార్టీ నాయకులు కలెక్షన్ల పైన పెట్టిన దృష్టి ప్రజల కష్టాలు పైన పెట్టడం లేదని చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పిలి అనంతం, మీసాల వరహాల నాయుడు, బెల్లాన త్రినాథ్ తదితరులు ఆరోపించారు. బుధవారం చీపురుపల్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడారు. రైతే దేశానికి వెన్నుముక అంటూ ఎన్నికల సమయంలో ప్రగల్భాలు పలికిన దేశం నాయకులు ప్రస్తుతం రైతులు ఎదుర్కొంటున్న కష్టాల పైన కనీసం దృష్టి సారించకపోవడం విచారకరమన్నారు. వ్యవసాయ సీజన్‌కి సంబంధించి రైతులుకు అవసరమైన యూరియాను కూడా కనీసం సరఫరా చేయలేని దౌర్భాగ్య స్థితిలో దేశం ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. వరి జొన్న పంటలకు సంబంధించి అత్యవసరమైన ఎరువులను రైతులకు అందించకుండా అధికారులు సైతం మీనమేషాలు ఎక్కడ ఉన్నారు. చేతికొచ్చిన పంట కళ్ళు ఎదురుగా నాశనం అవుతుండడంతో రైతుల ఆవేదన వర్ణాతీతంగా ఉందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో వ్యవసాయ సీతనకు సంబంధించి రైతులుకు అవసరమైన ఎరువులు మందులు ముందస్తుగానే రైతు భరోసా కేంద్రాల్లో నిలవ ఉండేవని గుర్తు చేశారు.



## మెగా అభిమానుల రక్తదానం..

చీపురుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలోని మెగాస్టార్ చిరంజీవి అభిమానులు రెండు రోజుల ముందుగానే చిరంజీవి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహిస్తూ మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. చీపురుపల్లి పట్టణంలోని వైశ్య వర్తక సంఘ భవనంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. చిరంజీవి రాష్ట్ర యువత జిల్లా కార్యదర్శి ఎస్‌వి జి శ్రీనివాసరావు, కింతలి మధు, కందుల కృష్ణ, ఎం.రమణ, తదితరుల ఆధ్వర్యంలో ఘనంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. చిరంజీవి 70వ జన్మదిన సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో చీపురుపల్లి జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ విసనగిరి శ్రీనివాసరావు హాజరై రక్తదానం చేసిన వైశ్య వర్తక సంఘ యువతను, స్థానిక సత్య రామా డిగ్రీ కాలేజ్ విద్యార్థులను అభినందించారు. విజయనగరం మహారాజ హాస్పిటల్ సిబ్బంది వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడమే లక్ష్యం.. నీట్ ర్యాంకర్ డా.చందన రెడ్డి

చీపురుపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త



పేద ప్రజలకు వైద్య సహాయం అందజేయడమే లక్ష్యంగా కృషి జరుపుతానని ఎన్ఈఈటీ పిజి ర్యాంకర్ డా.కర్రి చంద్రారెడ్డి తన లక్ష్యాన్ని వివరించారు. బుధవారం ఫలితాలు విడుదలైన సందర్భంగా 2025 పరీక్షలలో ఆల్ ఇండియా 95, 97 ర్యాంకు సాధించిన నేపధ్యంలో చీపురుపల్లిలోని పలువురు ఆమెను అభినందించారు. తండ్రి సోమిరెడ్డి, తల్లి మాధవి, ప్రోత్సాహంతో ప్రాథమిక తరగతి నుండి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని లక్ష్యంతో చదువును కొనసాగించారని వారు వివరించారు. అల్లూరి సీతారామరాజు అకాడమీ ఆఫ్ మెడికల్ సైన్స్ ఏలూరులో సీటు కూడా ఎంబిబిఎస్‌లో సాధించానని వారు వివరించారు. ఎంబిబిఎస్‌లో ఫస్ట్ డివిజన్లో ఉత్తీర్ణులు కావడం వల్ల చీపురుపల్లి ప్రాంతంలోని పలువురు ఆమె కృష్ణ అభినందించారు.



## ఘనంగా ప్రపంచ దోమల నివారణ దినోత్సవం

లక్కవరపుకోట, ఆగస్టు 20, ప్రభాతవార్త

లక్కవరపుకోట మండల కేంద్రంలో ఎల్ కోట పీఎచ్‌సి డా.భి. అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల నివారణ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించడం జరిగింది. మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి దోమల ద్వారా వచ్చే జ్వరాలు వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. మలేరియా టైఫాయిడ్ డెంగీచికెన్ గునియా ఫీవర్ దోమలు కుట్టడం ద్వారా ఎలా వస్తాయో వివరించారు. ఇంట్లోకి దోమలు రాకుండా దోమ తెరలు మేష్‌లు వాడుకోవాలని అనిల్‌కుమార్ సూచించారు. ఎల్.కోట జడ్పీ హైస్కూల్ సిబ్బంది, పాల్గొన్నారు.

## రైతుల అభ్యున్నతే ధ్యేయంగా పరిపాలన జరుగుతుంది:ఎమ్మెల్యే కోళ్ల

శృంగవరపుకోట,ఆగస్టు20,ప్రభాతవార్త



రైతుల అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి తెలిపారు.బుధవారం మండలంలోని కిల్తపాలెం పంచాయతీ కృష్ణమహంతిపురం కో-ఆపరేటివ్ బ్యాంక్ కార్యాలయంలో జరిగిన పిఏసీఎస్ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమంలో ఎమ్మెల్యే కోళ్ల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.పిఏసీఎస్ చైర్మన్‌గా మేడపురెడ్డి శ్రీను, డైరెక్టర్‌గా ఇందుకూరి శ్రీనువాసరాజు ప్రమాణస్వీకారం చేశారు.మరోక డైరెక్టర్ ప్రమాణస్వీకారం చేయాల్సి ఉంది. అనంతరం ఎమ్మెల్యే కోళ్ల అలాగే ప్రమాణస్వీకార కార్యక్రమంలో మరోక ముఖ్యఅతిథిగా పాల్గొన్న విజయనగరం ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ గొంప క్రిష్ణలు కలిసి చైర్మన్ డైరెక్టర్‌లను సాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు జీఎస్ నాయుడు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, మండల టీడీపీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం,బీజేపీ నాయకులు సీహెచ్ ఆర్కే ప్రసాద్,రామకోటి,టీడీపీ నాయకులు బిశెట్టి అరుణ,గుమ్మడి భారతి, సర్పంచ్ జి.సన్యాసి,ఎ.మహేష్, ఎంపీటీసీ జి.తులసి,కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవిత బీమా ఏజెంట్లు ధర్నా

గరివిడి, ఆగస్టు,20 ప్రభాతవార్త



తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బీమా కార్యాలయం వద్ద ఎల్ఐసి ఏజెంట్లు ధర్నా చేశారు. తమ డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని వారు నినదించారు. ఇప్పటికే అంగీకరించిన డిమాండ్లను అమలు చేయాలన్నారు. గ్రూపు ఇన్సూరెన్స్ వయోపరిమితి 69 నుండి85 ఏళ్లకు పెంచాలన్నారు. జీఎస్‌టి కవరేజ్15 లక్షలు నుండి 25 లక్షలకు పెంచాలని కోరారు. సంక్షేమ నిధి,హామీ పింఛను అమలు చేయాలని, అలాగే ఏజెంట్ల కు మెడీ క్లైము సౌకర్యం కల్పించాలని ఏజెంట్‌లు నినాదాలు చేశారు. ధర్నాలో బీమా ఏజెంట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సత్యనారాయణ, కార్యదర్శి ఎల్లంనాయుడు,కోశాధికారి రామకృష్ణ, తదితర ఏజెంట్లు పాల్గొన్నారు.

## నాటు కోళ్లు పెంపకం కేంద్రాన్ని పరిశీలించిన డి.ఆర్డి.ఏ. పి.డి.సుధారాణి



పాచిపెంట, ఆగస్టు,20 ప్రభాతవార్త

మండలంలో కర్రివలస పంచాయతీ చాపరాయివలస గ్రామంలో గల మహిళా సంఘం సభ్యురాలు కూనేటి లక్ష్మీ కు పీఎం ఈ జీపి పథకం ద్వారా మంజూరైన రూ .10 లక్షలు రుణంతో నాటుకోళ్ళు పెంపకం కేంద్రాన్ని పార్వతీపురం మన్యం జిల్లా డీఆర్డిఏ పిడి ఎం సుధారాణి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నెలకు ఎంత ఆదాయం వస్తుందని వివరాలును లక్ష్మీ అడిగి తెలుసుకున్నారు. అలాగే అక్కడే ఉన్నా డైరీ ఫామ్ యూనిట్, బాతులు పెంపకం యూనిట్‌ను పరిశీలించారు. ఈ సభ్యురాలు ఉదయ్ ఆక్వా ప్రాజెక్ట్ ప్రొపోజెల్స్ పెట్టాలని వెలుగు ఏపిఎం శ్రీరాములుకు సూచించారు. అనంతరం అమ్మవలస గ్రామం మేఘా గోకులం ఆవులు పెంపకం యూనిట్ పరిశీలించారు. వెలుగు కార్యాలయాన్ని సందర్శించి రైతు ఉత్పత్తిదారులు సమక్యను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిపిఎం రాజ్యలక్ష్మి, ఏపిఎంలు శ్రీరాములు, సత్యంనారాయణ సీసీలు పాల్గొన్నారు.

## ఆధునిక సాగుకు పొలం బడి ఎంతో బాధపడుతుంది..

పాచిపెంట, ఆగస్టు,20 ప్రభాతవార్త



ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించుకునేందుకు పొలంబడి కార్యక్రమంతో దోహదపడుతుందని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరపతి రావు అన్నారు. మండలంలో ఏజెన్సీ గిరిజన వేమమైన తుమ్మరవల్లిలో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సాయి గణేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పోడు పంటలో బస్తాల ఎరువులు వేసే కంటే నానో ఎరువులు నానో డిఏపి నానో యూరియా వంటివి పిచికారి చేసుకోవాలని సూచించారు. సర్పంచ్ అప్పమ్మ సిబ్బంది పాల్గొన్నారు.



## 15 లీటర్ల నాటు సారాతో వ్యక్తి అరెస్ట్

కురుపాం, ఆగస్టు 20, ప్రభాతవార్త

15 లీటర్ల నాటు సారాతో ఒక వ్యక్తిని పట్టుకొని అరెస్ట్ చేసినట్లు నీలకంఠపురం ఎస్ఐ నీలకంఠా రావు తెలిపారు. బుధవారం. కురుపాం మండలం పెద్దఅంటీ జోల గ్రామ సమీపంలో అక్రమంగా నాటు సారా అమ్ముతున్న వారిపై దాడులు చేశామన్నారు. ఈ దాడుల్లో ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకొని 15 లీటర్ల సారాను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆయన మాట్లాడుతూ అక్రమంగా నాటు సారా తయారు చేసిన అమ్మకాలు జరిపిన కఠిన చర్యలు తప్పు అని హెచ్చరించారు.

## వాడి వేడిగా ఎల్.కోట సర్వ సభ్య సమావేశం .. పాల్గొన్న ఎమ్మెల్సీ రఘురాజు



### వికలాంగుల పెన్షన్ నిలిపి వేత బాధాకరం అన్న ఎంపీపీ

లక్కవరపుకోట, ఆగస్టు 20, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు అధ్యకతన బుధవారం జరిగిన ఎల్ కోట మండల సర్వ సభ్య సమావేశం వాడి వేడిగా జరిగింది. ముఖ్య అతిదిగా ఎమ్మెల్సీ ఇందు కూరి రఘురాజు పాల్గొన్నారు. ముందుగా ఎంపీడీఓ ఎస్ అప్పారావు మండల ప్రగతి గత సమావేశ తీర్మాణాలు వాటి ప్రగతిపై సభకు వివరించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతు ప్రభుత్వం వికలాంగుల పెన్షన్ రీ వెరిఫికేషన్ పేరుతో నిలిపి వేయడం బాధా బాధాకరం అని గతంలో అధికారులు ఇచ్చిన సర్టిఫికెట్‌ల ఆధారంగా పెన్షన్ మంజూరు చేసి మళ్ళీ అదే అధికారుల ద్వారా రీ వెరిఫికేషన్ చేయించడం ఏంటి అని ప్రభుత్వం అందరికి పెన్షన్ మంజూరు చేయాలి అని సూచించారు. మండల అభివృద్ధి కీ 190 పనులు మంజూరు కాగా వాటిలో 96 పనులు పూర్తి అయ్యాయి అని జేఈ వీరలక్ష్మి తెలుపగా మిగిలిన పనులు రాజకీయాలు చేయకుండా గ్రామంలో అభివృద్ధి కోసం ఎవరు ద్వారా అయినా చేయించాలని ఎమ్మెల్సీ సూచించారు. అధికారం ఎవరికీ వున్నా అభివృద్ధి మాత్రం అందరికి జరగాలన్నారు.

## ఉత్తమ ఎంఈఓ అవార్డు గ్రహీత మూర్తికి ఘన సత్కారం

నెల్లిమర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త



జిల్లాలో ఉత్తమ మండల విద్యాశాఖ అధికారిగా ఎంపికై రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు చేతుల మీదుగా అవార్డు, సత్కారం అందుకున్న నెల్లిమర్ల ఎంఈఓ 1 ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తిని మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అభినందించారు. స్థానిక ఎం ఆర్ సి భవనం వద్ద జరిగిన కార్యక్రమంలో ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అవార్డు గ్రహీత సూర్యనారాయణమూర్తితో పాటు, ఎంఈఓ 2 జ్ఞాన శంకరును దుస్సాలులతో సత్కరించారు. పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందజేశారు. ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎం ఆర్ సి కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి



గజపతినగరం, ఆగస్టు 20, ప్రభాతవార్త

మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజవర్గ ఇంచార్జ్ డాక్టర్ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరిగింది. ముందుగా రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు రొట్టు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ హయంలో దేశము ఎంతో ప్రగతి సాధించిందన్నారు. దేశంలో కంప్యూటర్ యుగానికి నాంది పలికిన గొప్ప ముందు చూపు ఉన్న నాయకుడు అన్నారు. ఈ కార్యక్రమంలో గజపతినగరం, బోండపల్లి, దత్తిరాజేరు, గంట్యాడ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు బోని రవితేజ, రాంబాబు, సాయిరాజేష్, బుచ్చిరాజు, డోల రామోజీ,పాల్గొన్నారు.

## హెచ్‌ఎం అసోసియేషన్ జిల్లా కౌన్సిలర్‌ల ఎన్నిక

నెల్లిమర్ల, ఆగస్టు 20, ప్రభాతవార్త



మండలంలోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం నుంచి జిల్లా సంఘానికి కౌన్సిలర్లుగా ముగ్గురు హెచ్‌ఎంలను ఎన్నుకున్నారు. మండల ప్రధానోపాధ్యాయుల సంఘం సమావేశం నెల్లిమర్లలో జరిగింది. ఈ సమావేశంలో ముగ్గురు ప్రధానోపాధ్యాయులు సిద్ధాంతం త్రినాధరావు (పారసాం), నగేష్ కుమార్ (రామతీర్థం), ఈశ్వరరావు (బొప్పడాం)లను జిల్లా కౌన్సిలర్‌గా ప్రధానోపాధ్యాయులు ఎన్నుకున్నారు. వీరు ముగ్గురిని నెల్లిమర్ల మండల విద్యాశాఖ అధికారులు ఉపాధ్యాయుల సూర్యనారాయణమూర్తి, జ్ఞాన శంకర్‌లతోపాటు ప్రధానోపాధ్యాయులందరూ పుష్పగుచ్ఛాలు అందజేసి సత్కరించారు.



## పరిశీలన పేరుతో అర్హులకు పింఛన్లు ఆపేస్తారా?!

### వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ

నెల్లిమర్ల, ఆగస్టు 20, ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం కొత్తగా పింఛన్లు మంజూరు చేయకపోగా పరిశీలన పేరిట అర్హుల పింఛన్లను భారీగా కోత విధిస్తోందని మండల వైస్ ఎంపీపీ, వైసిపి జిల్లా ఉపాధ్యక్షులు పతివాడ సత్యనారాయణ విమర్శించారు. నెల్లిమర్లలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వంలో భర్త చనిపోతే భార్యకు తక్షణమే పింఛను మంజూరు చేసేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేదన్నారు. కొన్నేళ్లుగా పింఛన్లు అందుకుంటున్న వారికి కొత్త నిబంధనలతో కొర్రీ పెడుతుందన్నారు. గత సదరం సర్టిఫికెట్లను రద్దు చేసి వికలాంగత్వం తక్కువ ఉందనే నెపంతో వేలాది మందిని పింఛన్లకు దూరం చేస్తున్నారని, అర్హులైన వారిని అనర్హులంటూ నోటీసులు ఇవ్వడంతో వారు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. మంచానికే పరిమితమై రూ.15వేలు పింఛను అందుకుంటున్న వికలాంగులకు వైకల్యం శాతం తగ్గించి రూ.6వేలు పింఛనకు పరిమితం చేస్తున్నారని చెప్పారు. అధికారమే పరమావధిగా భావించిన కూటమి నాయకులు గత ఎన్నికలలో ఇబ్బడిముబ్బడిగా హామీలు గుప్పించి గద్దెనెక్కిన తర్వాత సంక్షేమ పథకాలలో కోత విధించడం తగదన్నారు. వైసిపి హయాంలో ప్రతినెలా కొత్త పింఛన్లు మంజూరు చేసేవారని, కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాదిన్నర పైబడినా కొత్తగా ఒక పింఛను కూడా మంజూరు చేయలేదన్నారు. తక్షణమే తొలగించిన అర్హుల పింఛన్లు పునరుద్ధరించాలని సత్యనారాయణ డిమాండ్ చేశారు.

## రోగుల పట్ల వివక్ష చూపించ వద్దు

కురుపాం, ఆగస్టు 20, ప్రభాతవార్త



సమాజంలో రోగుల పట్ల వివక్ష చూపించ వద్దు అని వైటిసి సభ్యురాలు అరిక గీతారాణీ అన్నారు. బుధవారం కురుపాం కేటీఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఎయిడ్స్ ఇతర సుఖ వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు హెచ్ఐవి సోకకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు టీబి లక్షణాలు ఏబి సి తదితర అంశాలపై వివరించారు. ప్రిన్సిపాల్ తిరుపతిరావు అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.



## వివాహిత ఆత్మహత్య

గజపతినగరం: ఆగస్టు 20, ప్రభాతవార్త

మండలంలోని పిడిశీల గ్రామానికి చెందిన ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఎస్సై కే.కిరణ్ కుమార్ నాయుడు బుధవారం అందించిన వివరాల ప్రకారం, కర్రోతు సాయి సుధ(29) అనే వివాహిత ఇంట్లో ఎవరూ లేని సమయంలో బెడ్ రూమ్‌లోని ఫ్యాన్‌కు చీర కట్టి ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. ఆత్మహత్య చేసుకున్న సాయిసుధకు భర్త గురు నాయుడు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మృతురాలి తల్లి పిల్లా వరలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు తెలిపారు.

## ఎరువుల దుకాణంలో తనిఖీలు

గజపతినగరం, ఆగస్టు 20, ప్రభాతవార్త



స్థానిక వ్యవసాయ సహాయ సంచాలకులు(ఏడిఏ) ఏ.నిర్మలా జ్యోతి బుధవారం పురిటిపెంట మెంటాడ రోడ్డులో గల శ్రీ సత్య ట్రేడర్స్ ఎరువుల దుకాణంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా రికార్డులు పరిశీలించారు. గోడౌన్‌లో గల ఎరువుల స్టాక్ నకు, రికార్డుల లెక్కలకు సరిపోవడంతో సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రస్తుతం మండలంలో ఉన్న రెండు ప్రైవేటు దుకాణాలలో యూరియా అందుబాటులో ఉందని, రైతులు విధిగా తమ ఆధార్ కార్డు తీసుకువెళ్లి ఎరువులు తీసుకోవాలని ఆమె కోరారు.అలాగే రెండవ విడత యూరియా వేసే రైతులు యూరియా స్థానంలో నానో యూరియా పిచికారీ చేస్తే మంచి ప్రయోజనం ఉంటుందని సూచించారు. ఈ తనిఖీల్లో వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ కూడా పాల్గొన్నారు.

## వీరు ప్రభుత్వ పెన్షన్‌కు అర్హులా అనర్హులా ....!

సాలూరు ఆగస్ట్ 20 ప్రభాతవార్త



కూటమి సర్కార్ కళ్లుండి గుడ్డిగా ధృతరాష్ట్రుని పాలన సాగిస్తుందని అలాగే అర్హులైన ఎంతోమంది పెన్షన్లు తీసివేయడం దారుణమని పలువిమర్శలు వెల్లువెత్తున్నాయి. ఈ ఫోటోలో ఉన్న ఆమె సాలూరు మండలం కూర్మరాజుపేటకు చెందిన వర్రి. అప్పల రాము గత 15ఏళ్లుగా అంగవైకల్యం ప్రభుత్వ పెన్షన్ అందుకుంటుంది. నిన్న అప్పలరాము పెన్షన్ తొలగిస్తూ ఉత్తర్వులు జారీ అప్పడంతో కన్నీరు మున్నీరుగా ఏడుస్తూ ఆవేదన చెందుతుంది. వివరాలు కొద్దిగా చూద్దాం ఆమెకు ఒక కన్ను కనపడకపోవడంతో కాలువల జారిపడిపోయి ఒక కాలు విరిగిపోవడంతో ఎటూ కదలేని పరిస్థితులో ఉండిపోయింది.అలాగే ఆమె భర్త చనిపోవడం అంతేకాకుండా ఆమెకు చూసే దిక్కు (పిల్లలు) లేక గవర్నమెంట్ ఫెన్షన్ తోనే జీవనాధారం నెట్టు కొస్తుంది. ఇలాంటి వారి పెన్షన్ ఆగిపోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది. అలాగే తన ఆవేదన అర్థం చేసుకొని వెంటనే అధికారులు స్పందించి పెన్షన్ ఇప్పించవలసిందిగా అప్పలరాము వేడుకుంటుంది.

విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years



## సొసైటీ చైర్మన్ ఎంపికపై టీడీపీ తీవ్ర అసంతృప్తి..

శృంగవరపుకోట,ఆగస్టు20,ప్రభాతవార్త

మండలంలోని కిల్తపాలెం పంచాయతీ కృష్ణమహంతిపురం పిఏసీఎస్ చైర్మన్ ఎంపికపై టీడీపీ నాయకులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ నిరసనలు తెలిపారు.బుధవారం పలువురు టీడీపీ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ సొసైటీలో మొత్తం 750మంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారని ఇందులో కిల్తపాలెం, బొడ్డవర,పెదఖండేపల్లిలో అధికంగా రైతులు ఉన్నప్పటికీ కేవలం 20మంది సభ్యత్వం ఉన్న ముషిడిపల్లి పంచాయతీలో ఉన్న వ్యక్తికి సొసైటీ చైర్మన్ పదవి ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎంపీపీ ఎస్.సోమేశ్వరరావు, రాష్ట్ర టూరిజం డైరెక్టర్ ఐ.సుధారాణి, మాజీ ఎంపీపీ ఒంటి అప్పారావు, సర్పంచ్ యాళ్ళ రమణ, టీడీపీ నాయకులు సూరప్పారావు, కాంద్రేగుల శివ,ఆడారి అప్పారావు, వై.సూర్యనారాయణ, పెంటకోట క్రిష్ణ పాల్గొన్నారు.

## ఉద్దవోలు సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే..

పార్వతీపురం, ఆగస్టు20,ప్రభాతవార్త



పార్వతీపురం మన్యం జిల్లా, కురుపాం నియోజకవర్గం, గరుగుబిల్లి మండలం, ఉద్దవోలు గ్రామ సర్పంచ్ దివాకర్ సోదరుడు ఆరోగ్యం బాగోలేక ఇటీవల కాలంలో స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారంవారి స్వగృహానికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. వారికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మీకు పార్టీ అండగా ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట నాయకులు మఠ్రాపు పురుషోత్తం నాయుడు, మరడాన తవిటి నాయుడు, అక్కేన మధుసూదనరావు, అంబటి రాంబాబు, నారాయణ స్వామి నాయుడు, అంబటి రామకృష్ణ స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## ఓటర్ జాబితా అభ్యంతరాలు తెలపండి : సుధారాణి

సాలూరు, ఆగస్ట్ 20, ప్రభాతవార్త

సాలూరు పట్టణ తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం ఉదయం నియోజకవర్గ ఎన్నికల ప్రత్యేక అధికారి ఎం సుధారాణి రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఓటర్ జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలన్నారు. అలాగే చనిపోయిన ఓటర్లను గుర్తించాలని అంతే కాకుండా ఎన్నికల బూత్‌ల గురించి అభ్యంతరాలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలని పలు విషయాలపై సూచనలు చేశారు. ఎమ్మార్వో నీలకంఠరావు, ఎలక్షన్ డీటీ శేఖర్,టీడీపీ మండల అధ్యక్షుడు ఆముదాల పరమేష్, కాంగ్రెస్ లీడర్ సిగడాపు బంగారయ్య రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి : ఎమ్మెల్సీ రఘురాజు

శృంగవరపుకోట,ఆగష్టు20,ప్రభాతవార్త

సిబ్బంది ఎప్పుడూ అంకితభావంతో పనిచేయాలని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు తెలిపారు. బుధవారం మండలంలోని కిల్తంపాలెం నూతన గ్రామ సచివాలయంను ఎమ్మెల్సీ రఘురాజు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ కిల్తంపాలెం పంచాయతీలో మొత్తం 18 గ్రామాలు ఉన్నాయని ఎక్కువ జనాభా కలిగి ఉన్నారని అందువలన ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన సేవలు అందించాలని తెలిపారు.అలాగే ప్రతీ ప్రభుత్వ పథకం అందరికీ చేరేలా సిబ్బంది పని చేయాలని సచివాలయం సిబ్బందికి సూచించారు. ఐ.శ్రీనురాజు, సత్తిబాబు రాజు,సుంకరి బుల్లి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## రాజకీయ పార్టీలకు అతీతంగా మేధావుల సమావేశం

పార్వతీపురం, ఆగస్టు20, ప్రభాతవార్త



రాజకీయ పార్టీలకు అతీతంగా మేధావుల సమావేశం అనే కార్యక్రమం సొంటి సంజీవి మాస్టారు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పి.వి.ఎన్ మాధవ్ హాజరయ్యారు. రెల్లి సంఘ నాయకులు ఆయనను కలిసి సన్మానించి తమ సమస్యలపై వినతిపత్రం అందించారు. డాక్టర్లు, సాంకేతిక నిపుణులు,, పలువురు న్యాయవాదులు, విశ్రాంత ఉద్యోగ సంఘ నాయకులు, ఏపీ ఎన్జీవో నాయకులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, రెల్లి సంఘం నాయకులు బొత్స గణేష్ మాస్టర్, బొమ్మాలి శ్రీనివాసరావు , సొండి డి సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో సకాలంలో రహదారి నిర్మాణం పూర్తి చేయాలి : పంచాయతీ రాజ్ ఈఈ జి.రవి

కురుపాం,ఆగస్ట్20 ప్రభాతవార్త



నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ బి.టి రహదారి నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలని పంచాయతీ రాజ్ ఇన్చార్జి ఎస్ ఈ జి.రవి ఆదేశించారు. బుధవారం మండలంలో నాబార్డ్ నిధులు 130లక్షల రూపాయలతో పునర్నిర్మాణం జరుగుతున్న టి.జి రోడ్డు-ఉదయపరం వయా కలిగొట్టు రహదారి ,,పిఎం జన్మాన్ పథకం నిధులు తో నిర్మాణం జరుగుతున్న గుజ్జువాయి -డేరింగ్ పాడు బి.టి రహదారి నిర్మాణం పనులు ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా నిర్మణానికి సంబంధించి పలు సూచనలు చేశారు. అలాగే నూతనంగా మంజూరైన ఆవిరి ఆర్ అండ్ బి రోడ్డు-మర్రిపాడు (4.68కోట్ల), ఆవిరి-దిమిటి జోల (4.46కోట్లు) రహదారులను పరిశీలించారు. ఈసందర్శనలో డిఈఈ లోకనాధం, ఎఈఈ మురళీధర్ తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ ల్యాబ్ పరికరాలకు లక్ష రూపాయలు సహాయం అందించిన బొత్స సందీప్

గరివిడి ఆగస్టు,20 ప్రభాతవార్త



శ్రీరాం నగర్ స్త్రీ శిశు సంక్షేమ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వికలాంగుల పాఠశాల లాబ్ పరికరాలు కొనుగోలుకుగాను లక్ష రూపాయల సహాయాన్ని ధీర ఫౌండేషన్ అధినేత, వైకాపా యువనేత డా.బొత్స సందీప్ అందించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. లక్ష రూపాయల చెక్కుని పాఠశాల పరిపాలనాధికారి మూర్తి,కొండపాలెం సర్పంచ్ ప్రతినిధి పి.కుమార్‌కి సందీప్ అందించారు. కాగా గత నెలలో పాఠశాల సైన్స్ ల్యాబ్ కి పరికరాలు అవసరమని సందీప్ దృష్టికి కుమార్ తీసుకు వెళ్లిన నేపథ్యంలో ఆయన హామీ ఇచ్చి నెలరోజులు వ్యవధిలో లక్ష సహాయం అందివ్వడం పట్ల కుమార్,మూర్తి,పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

## తనిఖీలు పేరిట దివ్యాంగులు పింఛన్లు తొలగింపు

### మండలంలో 421 మందికి పైబడి నోటీసులు

గుర్ల ఆగస్టు 20 ప్రభాతవార్త

దివ్యాంగుల పింఛన్లు రద్దుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం అన్యాయమని వైకాపా మండల పార్టీ అధ్యక్షుడు పొట్నూరు సన్యాసినాయుడు అన్నారు. బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దివ్యాంగులకు రూ.6 వేలు పింఛన్ అందజేస్తున్నామని గొప్పలు చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు పింఛన్లు రద్దు చేస్తూ నోటీసులు అందిస్తుండడంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారన్నారు. ప్రభుత్వ ఏర్పడి నేటికీ కొత్తగా ఒక దివ్యంగునడికి కూడా పింఛన్ మంజూరు చేయకుండా,ఇప్పుడు వెరిఫికేషన్ పేరిట 421 మందివి రద్దు చేసేందుకు నిర్ణయం తీసుకోవడం మంచి పద్ధతి కాదు అని అన్నారు.దివ్యాంగుల్లో బోగస్ పింఛన్ పొందుతున్న వారు ఉన్నారని ముఖ్యమంత్రి చెబుతుండడం హాస్యస్పదంగా ఉందన్నారు.ఇప్పుడు పింఛన్ రద్దు అయిన వారిలో గతంలో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే పింఛన్ ముంజరైన వారు ఉన్న విషయాన్ని గుర్తించాలని పేర్కొన్నారు. నాడు చంద్రబాబు హయాంలో ముఖ్యమంత్రి ఉన్న సమయంలోనే ఆధార్ కార్డులు మార్పు చేసుకుని తెలుగుదేశం నాయకులు, జన్మభూమి కమిటీ సభ్యులు లబ్ధిదారులైన విషయం కూటమి నాయకులు గుర్తురగాలని వివరించారు.మరోసారి వైద్యఅధికారులతో పింఛన్ రద్దయిన దివ్యాంగుల దివ్యాంగత్వాన్ని పరిశీలించాలని డిమాండ్ చేశారు. అవసరమైతే దివ్యాంగుల తరపున న్యాయ పోరాటం చేస్తామన్నారు.

## చిరంజీవి సేవా కార్యక్రమాలు కోట్లాది మంది అభిమానులకు స్ఫూర్తిదాయకం : జనసేన నేత గురాన అయ్యలు



విజయనగరం, ఆగస్టు 20 ప్రభాతవార్త

చిరంజీవి సేవా కార్యక్రమాలు కోట్లాది మంది అభిమానులకు స్ఫూర్తిదాయకమని జనసేన నేత గురాన అయ్యలు అన్నారు. విజయనగరం జిల్లా చిరంజీవి యువత, అంజనీపుత్ర చిరంజీవి ప్రజాసేవాసంఘం, బ్లడ్ డోనర్స్ క్లబ్ మరియు అంజనీపుత్ర చిరంజీవి వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో మెగాస్టార్ చిరంజీవి పుట్టినరోజు వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజు (బుధవారం) మెగాభిమానులకు చిరు సత్కారాలు నిర్వహించారు. జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు త్యాడ రామకృష్ణారావు (బాలు),చిరంజీవి యువత ప్రతినిధులు, జనసేన యువనాయకులు పిడుగు సతీష్, లాలిశెట్టి రవితేజ, కొయ్యాన లక్ష్మణ్ యాదవ్‌లో పింటి కళ్యాణ్,ఎంటి రాజేష్, అడబాల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

21- 8pg 9 cheli.qxd:21- 8pg 9 cheli.qxd 1/1/02 6:38 AM Page 1



# అడవులతో పర్యావరణానికి మేలు



విలువైన జీవ వైవిధ్యానికి నెలవైన అడవులవి. పేదలైన వాటి యజమానులకు డబ్బు ఆశ చూపి అక్కడి చెట్లను కొట్టేస్తుంటారు వ్యాపారులు. పశ్చిమ కనుమల్లోని ఆ విశిష్ట అడవులతో పర్యావరణానికి మేలని భావించారు అర్చనా జగదీష్ గాడ్బోలే. భావించడమే కాదు, వేల ఎకరాలను కాపాడుతున్నారు. దానికోసం ఆమె ఏం చేస్తున్నారంటే...

వృక్ష పరిశోధకురాలైన అర్చన మొదట్లో 'బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా'లో శాస్త్రవేత్తగా పనిచేసేవారు. అరుదైన మొక్కల్ని గుర్తించి వాటికి పేర్లు పెట్టడం ఆమె విధులు. కానీ వృక్ష సంపదను, పర్యావరణాన్ని పరిరక్షి ంచాలన్న ఆమె లక్ష ్యం అక్కడ నెరవేరలేదు. దాంతో ఉద్యోగం వదిలి 1995లో పుణె కేంద్రంగా 'అప్లైడ్ ఎన్విరాన్మెంటల్ రిసర్చ్ ఫౌండేషన్(ఏఈఆర్ఎఫ్)'ను స్థాపించారు. ఆమె లక్ష ్యం ప్రస్తుతం పర్యావరణ పరిరక్షణ నచ్చే దిశగా పనిచేస్తున్న జయంత్ శర్నాయిక్ తోడొచ్చారు. జీవవైవిధ్యాన్ని కాపాడటానికి వివిధ మార్గాల్లో ప్రయత్నిస్తుంది ఆ సంస్థ. ఆ ప్రాజెక్టునే మహారాష్ట్రలో విస్తరించిన పశ్చిమ కనుమల్లోని ప్రైవేటు అడవుల్లో భారీగా చెట్లను నరికేస్తున్నట్టు పేర్కొన్నారు. తమ ఆర్థిక అవసరాల కోసం ఎంతో విలువైన చెట్లను వర్తకులకు అమ్మేవారు యజమానులు. దీన్ని ఆపడానికి ఓ వినూత్న పరిష్కారాన్ని చూపే అర్చన, అడవుల్లో చెట్లను కొట్టకుంటే రైతులకు డబ్బులిస్తామని చెప్పారు. మొదట్లో వీరి మాటల్ని ఎవరూ నమ్మలేదు. అనేక కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహించడంతో ఇది ఆచరణలోకి వచ్చింది. 2007లో 100 ఎకరాలతో చట్టబద్ధంగా మొదటి ఒప్పందం కుదుర్చుకున్నారు.



దీని ప్రకారం భూ యాజమాన్య హక్కులు రైతులకే ఉంటాయి. అయిదేళ్లపాటు రైతులు చెట్లు కొట్టరు. బదులుగా ఏడాదికి కొంత మొత్తం వాళ్లకి చెల్లిస్తారు. రత్నగిరి, పుణె, రాయగఢ్, సింధుదుర్గ్ జిల్లాల్లో ప్రధానంగా ఏఈఆర్ఎఫ్ రైతులతో పనిచేస్తోంది.

పవిత్ర తోటలు.. ఈ అడవులను పవిత్ర తోటలుగా పిలుస్తారు స్థానికులు. వీటిలో ఆలయాలు ఉంటాయి. ఒక్కో కుటుంబానికి 5-10, 50-100 ఎకరాలు ఉంటాయి. చెట్ల నుంచి వచ్చే పండ్లు, కాయలు, బెరడు... లాంటి వాటిని మాత్రం రైతులు తీసుకొని అమ్ముకోవచ్చు. మొదట్లో దీనికి నిధులు సమకూర్చడం కష్టమయ్యేది. క్రౌడ్ ఫండింగ్, స్పాన్సర్ ఏ ఫారెస్ట్... కార్యక్రమాలు చేపట్టి విజయవంతమయ్యాం. ఇప్పుడు మాకు మద్దతు తెలిపేవారు చాలామంది ఉన్నారు. గ్రామస్థుల నమ్మకాన్ని పొందడం ఇక్కడ కీలకం. ఏ చిన్న కష్టం వచ్చినా రైతులూ, గిరిజనులూ అడవులవైపే చూస్తారు. అందుకే మేమూ ఆర్థిక ప్రయోజనం చూపించాం. చెట్లను కొట్టుకుంటూ పోతే చివరకు ఆదాయమే ఉండదన్న సంగతి గుర్తుచేశాం అని చెబుతారు. ఈ అటవీ ఉత్పత్తుల్లో ఔషధ లక్షణాలు ఉన్నవాటికి ఏఈఆర్ఎఫ్ మార్కెట్నీ చూపుతోంది. మహారాష్ట్రలో 25 లక్షల ఎకరాలు ప్రైవేటు అడవులు ఉన్నాయి. ఏఈఆర్ఎఫ్ ద్వారా 13వేల ఎకరాల అడవులను సంరక్షి స్తున్నారు. బదులుగా కోట్ల రూపాయలు ఇస్తున్నారు. రైతులు ఒప్పందాన్ని ప్రతి అయిదేళ్లకూ సమీక్షి ంచి పునరుద్ధరిస్తారు. ఈ అడవుల వల్ల లక్షల టన్నుల కార్బన్ డయాక్సైడ్ పర్యావరణంలో కలవకుండా ఆగుతోంది. ఇక్కడ విభిన్న వృక్షాలే కాదు, పక్షులు, జంతువులు ఉన్నాయి. వీటితోపాటు పశ్చిమ తీరంలోని కొన్ని ప్రైవేట్ మడ అడవులు, మహారాష్ట్రలో గోండియా, ఛత్తీస్ గఢ్లో కేంకర్ లాంటి ప్రాంతాల్లో అడవులు సంరక్షి స్తోంది. రఫాల్డ్ స్మాల్ గ్రాంట్స్ ఫౌండేషన్, ఎల్అండ్టీ, యాపిల్, ప్రజ్ ఇండస్ట్రీస్, ఇన్నోవేటివ్ ఇండస్ట్రీస్, పక్కా హెర్బ్స్ సహా పలు కార్పొరేట్ సంస్థలు వీరికి నిధులు అందిస్తున్నాయి. 'జీవవైవిధ్యం లేని పర్యావరణంతో లాభంలేదు. కలిసి కట్టుగా పనిచేస్తే ఎలాంటి పర్యావరణ సమస్యలకైనా పరిష్కారం చూపించవచ్చు.

# కళ్లు కళగా ఉండాలంటే..



సరిపడినంత నిద్ర లేకపోవడం, థైరాయిడ్, ఉప్పు అధికంగా ఉన్న ఆహారపదార్థాలు తీసుకోవడం.. ఇలాంటి కారణాల వల్ల కళ్ల చుట్టూ వాపు, కళ్ల కింద నల్లటి వలయాలు, కళ్లు అలసిపోయి నట్లుగా కనిపించడం.. వంటి సమస్యలు తలెత్తుతాయి. ఇవి కంటి అందాన్ని దెబ్బతీస్తాయి కూడా! మరి, ఈ సమస్యలకు చెక్ పెట్టాలంటే ఈ చిన్న చిట్కాలు పాటించాలని నిపుణులు అంటున్నారు.

**కీరాదోసతో కూల్గా..** ముందుగా కీరాదోసను పలుచని చక్రాల్లా కోసుకొని కాసేపు ఫ్రిజ్లో ఉంచాలి. తర్వాత వాటిని తీసి కళ్ల మీద పెట్టుకొని పది నిమిషాలు రిలాక్స్ అయితే చాలు. కళ్ల చుట్టూ ఉన్న వాపు తగ్గి మోము కాంతులీనుతుంది. కీరాదోసకు బదులుగా యాపిల్ కూడా ఉపయోగించవచ్చు. ఫ్రిజ్లో భద్రపరచిన యాపిల్ తీసుకొని పలుచని ముక్కల్లా కోసి నేరుగా కళ్ల మీద పెట్టుకుంటే సరి. అందులో ఉండే ఇన్ఫ్లమేటరీ గుణాల కారణంగా కళ్ల చుట్టూ ఉన్న వాపు ఇట్టే తగ్గిపోతుంది.

**బంగాళదుంప రసంతో...** ఒక బంగాళాదుంప తీసుకొని తొక్కేసి ముక్కలుగా కోసి మెత్తగా చేసుకోవాలి. దాని నుంచి రసం వేరు చేసి అందులో దూది ముంచి కళ్ల కింద అప్లై చేసుకోవాలి. 20 నిమిషాలు అరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఈ విధంగా చేయడం వల్ల కళ్లకు రక్తప్రసరణ సక్రమంగా జరిగి వాపు తగ్గుతుంది. రోజూ రాత్రి పడుకొనే ముందు ఈ చిట్కా పాటిస్తే కళ్ల కింద నల్లటి వలయాలు కూడా తగ్గుముఖం పడతాయి.

**రోజ్ వాటర్..** రోజ్వాటర్లో ముంచిన దూదిని కళ్లపై పెట్టుకొని పలుచని వస్త్రంతో కప్పేయాలి. పావుగంట తర్వాత కళ్లను చల్లని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఫలితంగా వాపు తగ్గి, అలసిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

**బేబీ ఆయిల్ తో..** గోరువెచ్చని నీటిలో కొన్ని చుక్కల బేబీ ఆయిల్ వేసి బాగా కలపాలి. ఈ మిశ్రమంలో ముంచి దూదిని కళ్లపై ఉంచి 15 నుంచి 20 నిమిషాల పాటు విశ్రాంతి తీసుకోవాలి. బేబీ ఆయిల్ ఉండే విటమిన్ 'ఇ' వల్ల ఉబ్బిన కళ్లు తిరిగి సాధారణ స్థితికి చేరుకుంటాయి.

# సొరకాయ చపాతీలు



పాలక్ చపాతీ, ఆలూ చపాతీ, మేతీ చపాతీ ఇలా చాలా రకాలుగా రుచుల చపాతీలను చేసుకోవచ్చు. కానీ చపాతీలు చేయాలంటే.. మెత్తగా వస్తాయో రావోనని చాలామందికి భయం. పిండి సరిగ్గా కలపక పోయినా, ఇంగ్రీడియంట్స్ సమపాళ్లలో పడకపోయినా, చపాతీలు మన మాట వినవు. మరి సొరకాయ చపాతీ ఎపుడైనా ట్రై చేశారా? మెత్తగా దూదుల్లాంటి సొరకాయ చపాతీ ఎలా చేయాలో చూద్దాం.

**కావలసినవి :** సొరకాయ తురుము-రెండు కప్పులు, పచ్చిమిర్చి తరుగు-టీ స్పూన్, గోధుమపిండి-రెండున్నర కప్పులు, గరం మసాలా- అర టీ స్పూన్, ఉప్పు-చిటికెడు, ఇంగువ-చిటికెడు, నూనె-రెండు టేబుల్ స్పూన్లు.


**తయారీ:** వెడల్పుగా ఉన్న పాత్రలో గోధుమపిండి, సొరకాయ తురుము, తరిగిన పచ్చిమిర్చి, గరం మసాలా పొడి, ఉప్పు, ఇంగువ వేసి కలపాలి. మొదట తేమ సరిపోదనిపించినప్పటికీ సొరకాయలో నీరు వదిలేకొద్దీ సరిపోతుంది. పది నిమిషాల సేపు పక్కన ఉంచితే నీరు బయటకు వస్తుంది. నీరు వదిలిన తర్వాత పిండిని కలిపి చూసుకుని అప్పటికీ పొడిగా అనిపిస్తే కొద్దిగా నీటిని చిలకరించుకుని మిశ్రమం మొత్తాన్ని చపాతీ పిండిలా చేసుకుని వస్త్రాన్ని కప్పి పావు గంట సేపు పక్కన ఉంచాలి. పిండిని పెద్ద నిమ్మకాయంత గోళీలు చేసుకుని చపాతీల్లా వత్తుకుని పెనం వేడి చేసి నూనె వేస్తూ చపాతీని రెండు వైపులా కాల్చాలి.


## చెలిచిట్కా

తలకే కాకుండా శరీరానికి కూడా నూనెను పట్టించి మర్ధన చేయడం వలన శరీరానికి చక్కని వ్యాయామం లభించి దేహపుష్టి కలుగుతుంది.

# కురులకు ముత్యాల సిరులు










ఓవైపు పేరంటాలు, మరో పెళ్లి పిలుపులు. హడావుడంతా మనదే దుస్తులు, నగలు... వీటితో సిద్ధమైనట్టేనా? పూర్తి లుక్ ఆకర్షించాలంటే కురులకీ గ్లామర్ హంగులద్దాలి. వేడుకైనా సంప్రదాయ దుస్తుల్లో సిద్ధమైనా ఆధునిక అమ్మాయినే అనిపించుకోవాలన్నది నేటి అమ్మాయిల తత్వం. అందుకే పట్టు చీర, ఓణీ కట్టినా, లెహెంగాలో సిద్ధమైనా కురుల విషయంలో మాత్రం ఆధునికతకే ప్రాధాన్యమిస్తారు. కాస్త చిన్న, మధ్యస్థ పొడవుంటే హెయిర్ లీవ్కి మించిన ఉత్తమ మార్గం మరొకటి ఉంటుందా చెప్పండి? అలాగని ఓ పఫ్, రెండు క్లిప్పులతో వదిలేస్తే బాగుంటుంది? అందుకే కురులనీ ఆకర్షించేలా ఎన్నో ఆప్షన్లు. ఈ పెరల్ క్లిప్స్ అలాంటివే నల్లని కురులపై తెల్లగా మెరుస్తూ భలే అందంగా ఉన్నాయ్ కదూ? వాటి ఆకర్షణ మరింత పెంచుతూ కుందన్లు, రంగుల రాళ్లు, గవ్వలు వగైరా మరింత జత కుదిరాయి. చూడటానికి భారీతనం తెస్తూ చక్కగా ఉన్నావు కానీ... ఇవి దగ్గరుంటే సిద్ధమవడమూ చిటికేసినంత సేపే! కర్ల్స్, మెస్సీ, స్ట్రెయిట్... ఏరకంగా స్టైలింగ్ చేసుకుంటూ హెయిర్ లీవ్ చేసి సరే! చివర్లో వీటిని తగిలిస్తే చాలు. కురులకే కాదు... మీకూ స్టైలిష్ లుక్ని ఇస్తాయి. ప్రత్యేకంగా కనిపించేలా చేస్తుంది. త్వరలో వేడుక ఉందా? స్పెషల్గా కనిపించడం తప్పనిసరా? అయితే ఇంకేం ఈ పెరల్ యాక్సెసరీలను తెచ్చేసుకోండి. చిటికెలో సిద్ధమైపోండి







# తాజాదనం ఎక్కువసేపు..

ఎంత మదిదోచే పెర్ఫ్యూమ్ అయినా.. కాసేపటికే దాని ప్రభావం తగ్గిపోతుంది. అలా కాకుండా ఎక్కువసేపు పరిమళాలు వెద జల్లుతూ.. మిమ్మల్ని ఉత్సాహంగా ఉంచాలంటే..

దగ్గరగా ఉంటాయి. అందుకే మెడ దగ్గర స్ప్రే చేస్తే పరిమళం చక్కగా వ్యాపిస్తుంది. ఎక్కువ సేపు ఆ తాజాదనం నిలిచి ఉంటుంది. కానీ రాళ్లు పొదిగిన ఆభరణాలపై పడితే వాటి నాణ్యత దెబ్బతినే అవకాశం ఉంది.

**చెవుల వెనుక :** ఇక్కడ చర్మం చలా సున్నితంగా ఉంటుంది. సువాసన నిలిచి ఉండాలన్నా, వ్యాపించాలన్నా పరిమళాన్ని అక్కడ స్ప్రే చేయాలి. పార్టీలు, వేడుకలప్పుడు.. ఆత్మీయులతో కాస్త దగ్గరగా మసులు తుంటాం కాబట్టి ఈ విధంగా ప్రయత్నించి చూడండి. అలాగని అతిగా ఉపయో గించొద్దు.చర్మానికి హాని కలగొచ్చు.

తలనొప్పి వంటి సమస్యలూ ఎదురవుతాయి.

**మెడ చుట్టూ :...** ఇక్కడ రక్తనాళాలు చర్మ ఉపరితలానికి

**మణి కట్టు :** చర్మం సున్నితంగా ఉంటుందిక్కడ. ఇక్కడ పెర్ఫ్యూమ్ రాసి, రుద్దితే..

చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.

**మోకాళ్ల వెనుక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ పెర్ఫ్యూమ్ రాసి, రుద్దితే..

చేతి కదలికల వల్ల సువాసన వ్యాపిస్తుంది. రోజంతా తాజాగా ఉన్న భావన కలుగుతుంది.


**మోకాళ్ల వెనక :** ఈ ప్రాంతంలో వెచ్చగా ఉంటుంది. ఇక్కడ స్ప్రే చేస్తే సుమాసన చుట్టుపక్కలకు సులభంగా వ్యాపిస్తుంది.

# ఒకసారి శరణు వేడిన చాలు!

ఆధ్యాత్మికం

**నల్ల మస్తాన్ గారు** గుంటూరుకు వచ్చిన తొలి దినాలలో ఒక రోజు ఉరుములు, మెరుపులతో కుంభవృష్టిగా వాన కురవసాగింది. విశేషమేమిటంటే ధ్యానం చేస్తున్న మస్తాన్ గారి ఇంటిపై ఒక వర్షపుచుక్క కూడ పడకపోవటం. ఇంతలో పిడుగు పడి ఒక మేక పిల్ల. ఒక మనిషి మరణించారు. వర్షం తగ్గింది. మస్తాన్ గారు సమాధి నుండి లేవగానే మరణించిన మేకపిల్ల కనిపించింది. ఆయన దానివద్ద కూర్చొని, భగవధ్యానం చేసి, దాని చుట్టూ ముమ్మారు తిరిగి 'ఉఠో' అన్నారు. ఆ మేకపిల్ల లేచి మస్తాన్ గారి పాదాల సందునుండి దూరి వెళ్లిపోయింది. ఈ వార్త ఊరంతా వ్యాపించగా పిడుగుపాటుతో మరణించిన వ్యక్తి తల్లి వచ్చి, మస్తాన్ గారి పాదాలను పట్టుకుని వల, వల దుఃఖించింది. కరుణా సముద్రుడు ఆ తల్లి దుఃఖం చూడలేకపోయాడు. శవం వద్దకు పోయి దైవ ధ్యానం చేసి, శరీరాన్ని తాకాడు. వెంటనే విగత జీవికి ప్రాణం వచ్చింది. లేచి కూర్చున్నాడు. సంగతి గ్రహించి మస్తాన్ గారి పాదాలపై పడ్డాడు. మహనీయుల కరుణకు పాత్రమైన ఏ జీవి అయినా అదృష్టవంతులే, జంతువు కావచ్చు, మనిషి కావచ్చు.

షిరిడీలోని ద్వారాకామాయిలో కొలువై ఉన్న సాయి ఇందుకు భిన్నుడు కాదు. అది 1917వ సంవత్సరం. వైశాఖ మాసం (మే నెల). ఎండలు మండిపోతాయని ప్రత్యేకంగా చెప్పనక్కర లేదు. ఒక పిచ్చి కుక్కచే కరవబడిన ఒక చిన్ని కుక్క వెంటబడ్డారు. దిక్కులేని వారికి దేవుడే దిక్కు అనే నానుడి జంతువులకు కూడా



వర్తిస్తుంది. అది ద్వారకా మాయిలోనికి పరుగు తీసింది. గ్రామస్తులందరు అది బయటకు వస్తే చంపటానికి బయట నిలబడి 'బాబా! ఆ కుక్క పిచ్చిది. వెలుపలకు తరమండి, దానిని చంపెదము అనగా, సాయిబాబా పిచ్చివారలారా! దూరంగా పొండు. దిక్కులేని ఈ చిన్న జీవిని చంపదలచినారా. అన్నాడు. ఆ జీవి రక్షణ పొందింది. అంతియే కాదు దాని పిచ్చి కూడా మటుమాయమైంది. సాయినాథుని పాదధూళితో పరమ పావనమైన ద్వారకామాయిని శరణు వేడిన వారికి ఆపదలు ఆమడ దూరం పోతాయి. సాయి రక్షణ పొందిన చాలు - భీతికి తావు ఉండదు.

- యం.పి.సాయినాథ్

# వ్యథ: ఒత్తిడి వల్ల అతిమూత్రం



ఎన్.బి.సుధాకర్‌రెడ్డి
సైకాలజిస్టు

**ప్రశ్న:** నా వయస్సు 40 ఏళ్లు. ఒక ప్రైవేటు సంస్థలో కీలకమైన బాధ్యత నిర్వహిస్తున్నాను. దీనివల్ల కొంత మానసిక ఒత్తిడి ఉంటుంది. చెడు అలవాట్లు ఏవీ లేనప్పటికి రోజు నాలుగైదు సార్లు కాఫీ తాగుతుంటాను. పని ఒత్తిడి వల్ల ఒక్కోసారి వేళ తప్పి భోజనం చేస్తుంటాను. దీనివల్ల కొంతవరకు జీవనశైలి గాడి తప్పిందని చెప్పవచ్చు. గత మూడునెలల నుంచి మూత్ర విసర్జన సమస్య తలెత్తింది. పగలు ఎన్నిసార్లు మూత్ర విసర్జన చేసినా సమస్య అనిపించదు. కానీ రాత్రులో నాలుగైదు సార్లు మూత్ర విసర్జన కోసం లేవాల్సి వస్తోంది. దీని వల్ల నిద్ర సరిపోవడం లేదు. రాత్రి 11 గంటలకు పడుకుని ఉదయం ఐదు గంటలకు నిద్రలేవవలసి వస్తోంది. అయితే మూత్ర విసర్జన సమస్య వల్ల నిద్ర చాలడం లేదు. దీని వల్ల పగలు అలసట, విసుగు, కోపం వస్తున్నాయి. ఒక్కో సారి నీరసంగా ఉంటోంది. ఈ లక్షణాలను బట్టి మధుమేహ సమస్య తల ఎత్తి ఉంటుందని మిత్రులు చెప్పారు. డాక్టరును కలిసి పరీక్షలు చేస్తే షుగర్ లెవెల్స్ సక్రమంగా ఉన్నట్టు తేలింది దీనితో ఇతర ఆరోగ్య పరీక్షలు చేశారు. శారీరకంగా ఎలాంటి లోపాలు లేవని చెప్పారు. మానసిక ఒత్తిడి, నిద్రలేమి, అతిగా టీ కాఫీలు, మద్యం సేవించడం కూడ కారణం కావచ్చని డాక్టరు చెప్పారు. ఆయన చెప్పిన లక్షణాలు లేదా కారణాలలో మూడు ఉన్నాయని చెప్పాను. ఎక్కువగా ఎసి రూములో ఉండటం కూడ ఒక కారణం కావచ్చని మరీ తక్కువగా కాకుండా చూసుకోమని సలహా ఇచ్చారు. అలాగే సైకాలజిస్టును కలసి కౌన్సెలింగ్ తీసుకోమన్నారు. ఒత్తిడి నిర్వహణ పద్ధతులు పాటించమన్నారు. నాలో ఒత్తిడి తగ్గడానికి,నిద్రబాగా పట్టడానికి, మూత్రవిసర్జన సమస్య తగ్గడానికి తగిన సలహాలు ఇవ్వండి.

- ఒక సోదరి, కడప.

**జవాబు :** అమ్మా సహజంగా ఎక్కువ సార్లు మూత్ర విసర్జన చేయాల్సి వస్తోంది అనగానే అందరికి గుర్తుకు వచ్చేది మధుమేహమే. అయితే ఇతర కొన్ని శారీరక సమస్యలు ఇందుకు కారణం కావచ్చు. అలాగే ఇతర జబ్బుల కోసం వాడే మందుల వల్ల సమస్య తల ఎత్తవచ్చు. అయితే డాక్టరు పరీక్షలు చేసి శారీరక సమస్యలు ఏవీ లేవని చెప్పడం వల్ల మానసిక కోణంలో ఆలోచించాలి. అలాగే అలవాట్లు లేదా జీవన శైలిని పరిశీలించాలి. మీ సమస్యకు మానసిక ఒత్తిడి, అలవాట్లు కారణంగా భావించవచ్చు. ఒత్తిడి వల్ల అతి మూత్ర సమస్య తలెత్తే అవకాశం ఉంది. అలాగే భయం ఆందోళన వల్ల కూడ మూత్ర విసర్జన జరిగే అవకాశం ఉంది. టీ, కాఫీలు ఎక్కువగా తాగడం వల్ల అందులోని కెఫిన్‌వల్ల కూడ సమస్య రావచ్చు. రోజుకు కనీసం ఎనిమిది గంటలు నిద్ర అవసరం ఉంటుంది. కొందరికి గంట తగ్గినా పరవాలేదు. మీరు రోజు ఆరు గంటలే నిద్రపోతున్నారు. మూత్ర సమస్యవల్ల ఆ సమయం కూడ తగ్గపోతున్నది. దీని వల్ల శరీరం మరింత ఒత్తిడికి గురి అవుతుంది. దీనితో నీరసం, నిస్సత్తువ, చిరాకు, కోపం తలెత్తుతుంది. కాబట్టి మీరు సాయంత్రం నాలుగు లేదా ఐదు గంటల తరువాత టీ, కాఫీలు తాగడం మానేయండి. సాయంత్రం తప్పని సరిగా వాకింగ్ లేదా చిన్న వ్యాయామాలు చేయడం అలవాటు చేసుకోండి. రాత్రి సమయాలలో నీరు తక్కువగా తాగండి. ఎసి గదిలో పడుకునేటట్టు అయితే మరీ తక్కువ కాకుండా సాధారణ ఉష్ణోగ్రత కంటే కొద్ది తక్కువగా పెట్టుకోండి. నిద్ర పోయే సమయం పెంచుకోండి సమయ పాలన పనుల్లో ప్రాధాన్యత క్రమం పాటించండి. ధ్యానం లేదా ఇతర ఉప శమన మార్గాలు పాటించండి. అవసరం అయితే కొద్ది రోజులు మందులు వాడండి.



# 29న రానున్న 'త్రిబాణధారి బార్బరిక్'

**ఓ సినిమాను** తెరకెక్కించడం కంటే సరైన రిలీజ్ టైం, కావాల్సినన్ని థియేటర్లను బ్లాక్ చేసుకుని ప్రేక్షకుల ముందుకు తీసుకు వెళ్లడమే గొప్ప విషయం. సరైన రిలీజ్ డేట్ దొరికి.. అనుకున్నన్ని థియేటర్లు లభిస్తే.. భారీ రిలీజ్ దక్కితే ఆ చిత్రానికి విజయావకాశాలు ఎక్కువగా ఉంటాయి. అందుకే మంచి రిలీజ్ డేట్ కోసం చూసినచి 'త్రిబాణధారి బార్బరిక్' టీం మూవీని ఆగస్ట్ 29న భారీ ఎత్తున విడుదల చేయనుంది. స్టార్ డైరెక్టర్ మారుతి సమర్పణలో వానర సెల్యూలాయిడ్ బ్యానర్ మీద విజయ్ పాల్ రెడ్డి అడిదెల నిర్మించిన'త్రిబాణధారి బార్బరిక్' చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్న సంగతి తెలిసిందే. మోహన్ శ్రీవత్స దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో పాన్ ఇండియన్ యాక్టర్ సత్య రాజ్ ప్రధాన పాత్రను పోషించగా.. వశిష్ట ఎన్ సింహా, సత్యం రాజేష్, ఉదయభాను, క్రాంతి కిరణ్, సాంచీ రాయ్ వంటి వారు కీలక పాత్రల్ని పోషించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పాటలు, టీజర్ ఇలా అన్నీ అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ట్రైలర్ ఒక్కసారిగా అంచనాలు పెంచేసింది. విజువల్స్, ఆర్ ఆర్ ఇలా అన్నీ కూడా ఆకట్టుకున్నాయి. మోహన్ శ్రీవత్స మేకింగ్, ఇన్ఫ్యూజన్ బ్యాండ్ సంగీతం ఇప్పటికే అందరిలోనూ ఆసక్తి పెంచేసింది. నిర్మాత విజయ్ పాల్ రెడ్డి మొదటి ప్రాజెక్ట్ అయినా కూడా ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా భారీ ఎత్తున నిర్మించారు. ఇక ఆదిత్య మ్యూజిక్ ద్వారా విడుదల అయిన పాటలు అయితే శ్రోతల్ని ఎంతో ఆకట్టుకున్నాయి. మరీ ముఖ్యంగా ఈ చిత్రానికి కుశేందర్ రమేష్ రెడ్డి అందించిన విజువల్స్ అందరినీ ఆశ్చర్య పరిచేలా ఉన్నాయి. బార్బరిక్ కాన్సెప్ట్ ఇప్పటికే సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయిన సంగతి తెలిసిందే. ఇప్పటికే డిఫరెంట్ ప్రమోషన్స్ చేస్తూ సినిమాను జనాల్లోకి తీసుకెళ్తున్నారు. 'త్రిబాణధారి బార్బరిక్' మూవీ ఆగస్ట్ 22న విడుదల కావాల్సి ఉంది. కానీ సరైన రిలీజ్ డేట్, కావాల్సినన్నీ థియేటర్లు లభించడం కోసం ఆగస్ట్ 29కి వాయిదా వేశారు. ఇక ఈ 'త్రిబాణధారి బార్బరిక్' మూవీ ఆగస్ట్ 29న గ్రాండ్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది.



# 'చాయ్ వాలా' చిత్రం అందరికీ నచ్చుతుంది

## టీజర్ లాంచ్ ఈవెంట్‌లో నిర్మాత రాజ్ కందుకూరి..



**యంగ్, ప్రామిసింగ్** యాక్టర్ శివ కందుకూరి హీరోగా 'చాయ్ వాలా' అనే చిత్రాన్ని హర్షిక ప్రొడక్షన్స్ బ్యానర్ మీద రాధా విజయ లక్ష్మి, వెంకట్ ఆర్. పాపుడిప్పు భారీ ఎత్తున నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి ప్రమోద్ హర్ష రచన, దర్శకత్వం వహించారు. రీసెంట్‌గా రిలీజ్ చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ అందరినీ ఆకట్టుకుంది. ఇక బుధవారం (ఆగస్ట్ 20) నాడు ఈ మూవీ టీజర్‌ను రిలీజ్ చేశారు. 'నా చాయ్ విలువ రూ. 15.. అంతకన్న ఒక్క రూపాయి ఎక్కువ తీసుకున్నా.. నా విలువ పడిపోతుంది' అంటూ రాజీవ్ కనకాల చెప్పిన డైలాగ్‌తో టీజర్ అద్భుతంగా ఆరంభమైంది. ఈ సందర్భంగా ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి మాట్లాడుతూ.. .. 'చాయ్ వాలా' టైటిల్‌ను నిర్మాత వెంకట్ గారే నిర్ణయించారు. అందరికీ కనెక్ట్ అయ్యే టైటిల్ ఇది. 'చాయ్ వాలా' చిత్రాన్ని చూసిన తరువాత ఎమోషన్‌తో బయటకు వెళ్తారు. రాజీవ్ కనకాల గొప్ప యాక్టర్. రెండేళ్ల క్రితం కథ చెప్పినప్పుడే రాజీవ్ కనకాల తండ్రి పాత్రను పోషించిస్తారని డైరెక్టర్ ప్రమోద్ చెప్పారు. ఇమ్రాన్ రైటింగ్ చాలా అద్భుతంగా ఉంటుంది. తేజు అశ్వినికి తెలుగులో చక్కటి భవిష్యత్తు ఉంటుంది. ప్రమోద్ రాసిన మంచి కథకు, మంచి నటీనటులు కలిసి వచ్చారు. శివ స్నేహితుడిగా ఇందులో కసిరెడ్డి చాలా చక్కగా నటించారు. క్రాంతి గారు చక్కటి విజువల్స్ ఇచ్చారు. త్వరలోనే ఈ చిత్రం థియేటర్లోకి రానుంది. ప్రమోద్ హర్ష అనే వ్యక్తి మంచి దర్శకుడిగా నిలబడతారు.. శివకు మంచి పేరు వస్తుంది.. నిర్మాత వెంకట్ గారు ఇలాంటి మంచి చిత్రాలెన్నో నిర్మించాలి. 'చాయ్ వాలా' చిత్రం ఎమోషనల్‌గా అందరికీ కనెక్ట్ అవుతుంది. ఈ మూవీ అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది అని అన్నారు. శివ కందుకూరి మాట్లాడుతూ.. .. 'చాయ్ వాలా' టీంతో నాకు మంచి బంధం ఏర్పడింది. ప్రమోద్ చెప్పిన కథ నాకు చాలా నచ్చింది. మా నిర్మాత ఈ కథను మాకంటే ఎక్కువగా నమ్మారు. ఈ ప్రయాణంలో ప్రమోద్ నాకు మంచి స్నేహితుడిగా మారిపోయారు. రైటర్ ఇమ్రాన్, డీఓపీ క్రాంతి, ఆర్ట్ సుప్రియ ఇలా మంచి టీంతో ప్రమోద్ మూవీని తెరకెక్కించారు. ఈ చిత్రాన్ని చూసి వచ్చిన తరువాత తండ్రితో కాసేపు మాట్లాడతారు. థియేటర్ నుంచి ఓ మంచి ఎమోషన్‌తోనే బయటకు వస్తారని మాత్రం కచ్చితంగా చెప్పగలను. రాజీవ్ కనకాల గారితో పని చేసిన క్షణాల్ని నా జీవితాంతం గుర్తు పెట్టుకుంటాను. ఆయ న్నుంచి నేను ఎంతో నేర్చుకున్నాను. తేజుతో కలిసి నటించడం ఆనందంగా ఉంది. ఆమె చాలా మల్టీ టాలెంటెడ్. మా 'చాయ్ వాలా' చిత్రం త్వరలోనే థియేటర్లోకి రానుంది. అందరినీ ఆకట్టుకునేలా మా మూవీ ఉంటుంది' అని అన్నారు. దర్శకుడు ప్రమోద్ హర్ష మాట్లాడుతూ.. .. 'శివకే ఈ కథను చెప్పాను. కథకు తగ్గట్టుగా ఫేస్‌లోనే ఓ సెన్సిబిలిటీ, ఓ జాలీ కనిపించాలి. అందుకే శివకి 'చాయ్ వాలా' కథను చెప్పాను. నేను రాసుకున్న పాత్రలు, కథ నుంచే'చాయ్ వాలా' టైటిల్‌ను తీసుకున్నాను. ప్రతీ మనిషి జీవితంలో జరిగే సంఘటనలే మా చిత్రంలో ఉంటుంది. ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అయ్యేలా మా సినిమా ఉంటుంది అని అన్నారు. నిర్మాత వెంకట్ ఆర్. పాపుడిప్పు మాట్లాడుతూ ఈ మూవీ లోని కొన్ని సీన్లను ఆల్రెడీ చూశాను. ఇదొక సెన్సిబుల్ లవ్ స్టోరీ. అందరినీ ఆకట్టుకునేలా ఈ మూవీని తీశార'ని అన్నారు. తేజు అశ్విని మాట్లాడుతూ.. .. 'తెలుగులో నాకు 'చాయ్ వాలా' మొదటి చిత్రం. రాజీవ్ కనకాల వంటి సీనియర్ ఆర్టిస్ట్‌తో పని చేయడం ఆనందంగా ఉంది. శివ గారు అద్భుతమైన కో ఆర్టిస్ట్. క్రాంతి గారు మా అందరినీ అందంగా చూపించారు. సెట్‌లో మా అందరినీ రాజ్ కందుకూరి గారు ఎంకరేజ్ చేస్తుండేవారు. 'చాయ్ వాలా' అందరికీ నచ్చుతుంది' అని న్నారు. రాజీవ్ కనకాల మాట్లాడుతూ.. ..'నిర్మాత వెంకట్ రెడ్డి 'చాయ్ వాలా' కోసం ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా నిర్మించారు. 'చాయ్ వాలా' కథ నాకు చాలా నచ్చింది.ప్రమోద్ ఏడాదికి కనీసం రెండు చిత్రాలైనా చేయాలి. ప్రతీ సీన్‌ను ఎంతో వివరించి నటీనటుల నుంచి నటనను రాబట్టుకునేవాడు. రాజ్ కందుకూరి గారు ఈ సినిమా మీద మా అందరి కంటే ఎక్కువ నమ్మకంగా ఉండేవారు. కసిరెడ్డి అద్భుతమైన నటుడు. మా డీఓపీ క్రాంతి ఎంతో వేగంగా పని చేసేవారు. రచయిత ఇమ్రాన్ గారు కూడా సెట్స్‌కి వచ్చి సపోర్ట్ చేస్తుండేవారు. సుప్రియ గారి ఆర్ట్ వర్క్ కూడా అద్భుతంగా ఉంటుంది. తేజు అశ్వినితో నాకు కొన్ని సీన్లే ఉంటాయి. తేజు చాలా చక్కగా నటించారు. శివ కందుకూరి బోలెడంత ఆకలితో ఉన్న ఆర్టిస్ట్. నా పక్కన ఎక్కడా తగ్గకుండా ఉండాలని ఎంతో తపన పడి నటించేవాడు. ఆ ఆకలితో ఉన్న శివ కందు కూరి ఎంతో ఎత్తుకు వెళ్లాలని కోరుకుంటున్నాను. 'చాయ్ వాలా' అందరికీ నచ్చుతుందని ఆశిస్తున్నాను' అని అన్నారు. నటుడు రాజ్ కుమార్ కసిరెడ్డి మాట్లాడుతూ.. .. ప్రమోద్ నాకు నాలుగేళ్లుగా తెలుసు. ఈ కథ ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది. అందరినీ ఆకట్టుకునేలా ఈ మూవీని తెరకెక్కించారు. రాజీవ్ కనకాల గారు పండించిన ఎమోషన్, ఆయన పాత్ర ప్రతీ ఒక్కరికీ కనెక్ట్ అవుతుంది. శివతో నటించడం చాలా ఆనందంగా ఉంది. శివతో మళ్లీ మళ్లీ నటించాలని ఉంది. తేజు అశ్వినీ గారు అద్భుతంగా నటించారు. రాజ్ కందుకూరి గారే మాలాంటి కొత్త వాళ్లందరినీ మొదటగా అభినందించారు. కొత్త వారిని ఎంకరేజ్ చేసేందుకు ఆయన ఎప్పుడూ ముందుంటారు. 'చాయ్ వాలా' చిత్రం అందరినీ ఆకట్టుకుంటుంది' అని అన్నారు.



# సుకృతి వేణిని అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి

**ఇటీవల** ప్రకటించిన జాతీయ అవార్డ్స్ లో 'గాంధీ తాత చెట్టు' చిత్రానికి గాను ఉత్తమ బాలనటిగా అవార్డుకు ఎంపికైన ప్రముఖ దర్శకుడు సుకుమార్ కూతురు సుకృతి వేణిని ముఖ్యమంత్రి రేవంతి రెడ్డి అభినందించారు. మంగళవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఉత్తమ బాలనటిగా పురస్కారానికి ఎంపికైన సుకృతి వేణితో పాటు ప్రముఖ దర్శకుడు సుకుమార్, చిత్ర సమర్పకురాలు, సుకుమార్ సతీమణి తబితా సుకుమార్ 'గాంధీ తాత చెట్టు' చిత్ర నిర్మాతలు వై.రవిశంకర్, శేష సింధురావులు సిఎం రేవంత్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సుకృతివేణితో పాటు నిర్మాతలను ఈ సందర్భంగా సత్కరించారు. 71 జాతీయ అవార్డ్స్‌లో 'గాంధీ తాత చెట్టు' చిత్రానికిగాను సుకృతివేణి ఆ చిత్రంలో ఉత్తమ నటనకు ఉత్తమ బాలనటిగా పురస్కారం దక్కించుకున్నారు. పద్మావతి మల్లాది దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్, గోపీ టాకీస్, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై శ్రీమతి తబితా సుకుమార్ సమర్పణలో నవీన్ ఎర్నేనీ, వై.రవిశంకర్, శేష సింధురావులు ఈ చిత్రాన్ని నిర్మించారు. అందరి హృదయాలను హత్తుకున్న చిత్రంగా 'గాంధీ తాత చెట్టు' ప్రశంసలు అందుకున్న సంగతి తెలిసిందే.

# క్రేజీ కింగ్స్ స్టూడియోస్ ఎల్‌ఎల్‌పి బేనర్‌లో నూతన చిత్రం ప్రారంభం



**రోహిత్ వర్మ** కథానాయకుడిగా రియా సుమన్ నాయికగా నటిస్తోన్న నూతన చిత్రం మంగళవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. క్రేజీ కింగ్స్ స్టూడియోస్ ఎల్.ఎల్.పి. బేనర్‌లో నజీర్ జమాల్ నిర్మిస్తుండగా, గోవిందరెడ్డి చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. హీరో హీరోయిన్లపై తీసిన ముహూర్తపు సన్నివేశానికి విజయ్ కనకమేడల క్లాప్ కొట్టగా, సీనియర్ దర్శకుడు రామ్ ప్రసాద్ కెమెరా స్విచాన్ చేశారు. మరో దర్శకుడు మల్లిఖార్జున గౌరవ దర్శకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కనకాల, ప్రగతి, వర్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం చిత్రం గురించి నిర్మాత నజీర్ జమాల్ మాట్లాడుతూ.. తెలుగులో నాకిది మొదటి సినిమా. కథ విన్న తర్వాత బాగా నచ్చి సినిమా చేయడానికి ముందుకు వచ్చాను. రోహిత్ హీరోగా నటిస్తున్నాడు. ఇందులో పాటలు అద్భుతంగా వుంటాయి. దర్శకుడు కథకు అనుగుణంగా నటీనటుల ఎంపిక చేయడం జరిగింది. కథానాయకుడు రోహిత్ వర్మ మాట్లాడుతూ.. దర్శకుడు అద్భుతమైన కథ చెప్పారు. ఈ సినిమాతో తెలుగులోకి రావడం చాలా ఆనందంగా వుంది. సినిమాకి సీనియర్ సాంకేతిక సిబ్బంది పనిచేస్తున్నారు. తెలుగు ప్రేక్షకులకు మంచి సినిమా ఇవ్వాలని నా మనసులో కోరిక వుండేది. ఈ చిత్రంలో అది కుదిరింది. చిత్రం కోసం తెలుగు బాగా నేర్చుకుంటున్నాను. అందరూ మెచ్చే సినిమా అవుతుందని నమ్మకం ఉంది. హీరోయిన్ రియా సుమన్ మాట్లాడుతూ.. ఈ సినిమాలో పనిచేయడం ఆనందంగా వుంది. మంచి పాత్రను పోషిస్తున్నాను. ఇందుకు దర్శక నిర్మాతలకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అలాగే ఈ సినిమాకు మంచి టైటిల్ పెట్టబోతున్నారు. వినాయకచవితికి తెలియజేయనున్నారు. తొలుత మోంటేజ్ సాంగ్‌లో రేపటినుంచి షూటింగ్ ప్రారంభిస్తున్నాం. చక్కటి సాహిత్య, సంగీతం ఈ కథకు బాగా కుదిరింది. నటుడు నిఖిల్ దేవేదుల మాట్లాడుతూ.. ఈ రోజు మంచి ముహూర్తంతో ప్రారంభించినందుకు ఆనందంగా వుంది. చక్కటి పాత్రను పోషిస్తున్నాను. అందరూ ఆశీస్సులు కావాలి.నటి అక్షర మాట్లాడుతూ.. సినిమాలో భాగమైనందుకు ఆనదంగా వుంది. అందరూ చూడతగ్గ సినిమా ఇది అన్నారు. దర్శకుడు గోవిందరెడ్డి చంద్ర మాట్లాడుతూ.. క్రేజీ కింగ్ ప్రొడక్షన్‌లో క్రేజీ కథతో రాబోతున్నాం. ఛోటాకె. ప్రసాద్, మణిశర్మ వంటి సీనియర్స్ ఈ సినిమాకు పనిచేస్తున్నారు. కథ అందరికీ కనెక్ట్ అయ్యేవిధంగా వుంటుంది. రోహిత్ హిందీలో చేశాడు. తెలుగులో మొదటి సినిమా. రియా కథ నచ్చి బాగా సపోర్ట్ చేసింది. ఇది పక్కా కమర్షియల్ సినిమా అవుతుందనే నమ్మకముంది. పూర్తి వివరాలు వినాయకచవితికి తెలియజేస్తాం అన్నారు.

## పాయల్ రాజ్‌పుత్



# 'కాంతార చాప్టర్-1' నుంచి గుల్షన్ దేవయ్య ఫస్ట్ లుక్ విడుదల



**మోస్ట్ ఎవైటెడ్** బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీ కాంతార చాప్టర్ 1 నిర్మాతలు బాలీవుడ్ నటుడు గుల్షన్ దేవయ్య ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. రిషబ్ శెట్టి బ్లాక్‌బస్టర్ కాంతారకు ప్రతిష్టాత్మక ప్రీక్వెల్‌లో కులశేఖర పాత్రలో నటిస్తున్నాడు గుల్షన్ దేవయ్య. ఈ అనౌన్స్ మెంట్ ఫ్రాంచైజీ అభిమానులలో ఉత్సాహాన్ని నింపింది. ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమవు తోంది. రిషబ్ శెట్టి రచన, దర్శకత్వం వహించి తానే మళ్లీ సెంట్రల్ క్యారెక్టర్‌గా నటిస్తున్న 'కాంతార చాప్టర్-1' మొదటి పార్ట్‌లో ఉన్న యూనివర్స్‌ని ఇంకా విస్తరించబోతోంది. తొలి సినిమా రా, ఫోక్‌లోర్, ఆధ్యాత్మికత, భావోద్వేగా లతో రూటెడ్ స్టోరీటెల్లింగ్‌కి కొత్త నిర్వచనం ఇచ్చింది. ఈ ప్రీక్వెల్ మాత్రం మూలాలను ఇంకా లోతుగా ఎక్స్‌ప్లోర్ చేస్తూ, మరింత ఇంటెన్సిటీ, భావోద్వేగం జోడించబోతోంది. ఈ సినిమా విజువల్ విజువల్ వండర్‌గా ఉండబోతోంది. సినిమాటోగ్రఫీని అర్వింద్ ఎస్. కాశ్యప్ అందిస్తుండగా, ఫస్ట్ పార్ట్‌లో ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసిన బి. అజనీష్ లోక్నాథ్ మ్యూజిక్ ఇస్తున్నారు. హోంబాలే ఫిలిమ్స్ విజయ్ కిరగందూర్ నెక్స్ట్ లెవల్ లో నిర్మిస్తున్నారు. కులశేఖర పాత్రలో గుల్షన్ దేవయ్య ఫస్ట్ లుక్ బయటికి రావడంతో సినిమా మీద మరింత హైప్ పెరిగింది. ఈ మోస్ట్ లవ్డ్ యూనివర్స్‌లో అతని రోల్ ఎలాంటి మలుపులు తీసుకొస్తుందో అన్న ఆసక్తి పెరుగుతోంది. ఈ చిత్రం కన్నడతో పాటు తెలుగు, హిందీ, తమిళం, మలయాళం, బెంగాలీ, ఇంగ్లీష్ లో అక్టోబర్ 2, 2025న గ్రాండ్‌గా వరల్డ్‌వైడ్ రిలీజ్ కానుంది.

# నీలి నీలి ఆకాశం పాటకు సీక్వెల్ పాట



**నీలి నీలి ఆకాశం** క్రియేషన్స్, ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్ బ్యానర్స్‌పై అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్ ముఖ్య తారాగణం తో '30 రోజుల్లో ప్రేమించడం ఎలా' సినిమాతో మంచి విజయాన్ని అందుకున్న డైరెక్టర్ మున్నా ధులిపూడి దర్శకత్వంలో వస్తున్న మరో ఎంటర్టైనర్ చిత్రం 'బ్యాడ్ గాళ్' కానీ చాలా మంచోళ్లు అనేది ట్యాగ్ లైన్. శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్ ఈ చిత్రానికి నిర్మాతలు. ఆస్కార్ విన్నర్ లిరిసిస్ట్ చంద్రబోస్ సాహిత్యం అందిస్తుండగా మెలోడీ కింగ్ అనూప్ రూబెన్స్ తన చక్కని బాణీలతో ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఇటీవలే ఈ చిత్రానికి సంబంధించిన మోషన్ పోస్టర్ 5 మిలియన్ వ్యూస్‌తో సోషల్ మీడియా లో ట్రెండింగ్‌లో నడుస్తోంది. ఇప్పుడు మరో మెలోడీ పాటను తెలుగు ప్రేక్షకులకు త్వరలో అందించబోతున్నారు. 'ఇలా చూసుకుంటానే' అనే పాటకి చంద్రబోస్ సాహిత్యం అందించగా సిద్ శ్రీరామ్ పాడారు. ఈ పాటకు సంబంధించి విడుదల అయిన ప్రీ టీజర్ దూసుకుపోతుంది, ఈ ప్రీ టీజర్ లో చంద్ర బోస్ గారు కూడా యాక్టింగ్ అద్భుతంగా చేశారు. ఈ చిత్ర దర్శకుడు మున్నా ధూళిపూడి మాట్లాడుతూ ఇప్పుడు 'ఇలా చూసుకుంటానే' అనే పాట 'బ్యాడ్ గాళ్స్' చిత్రం ద్వారా త్వరలో విడుదల చేస్తున్నాం. చంద్ర బోస్ గారు అందించిన లిరిక్స్, సంగీత దర్శకుడు అనూప్ రూబెన్స్ స్వర పరిచిన పాట మరియు సిద్ శ్రీరామ్ పాడిన పాట 'నీలి నీలి ఆకాశం' పాట కంటే గొప్పగా వచ్చింది. త్వరలో విడుదల చేస్తాం. 'బ్యాడ్ గాళ్స్' అనేది పూర్తి ఎంటర్టైనర్ చిత్రం. జాతి రత్నాలు, మ్యాడ్ లాంటి హిలేరియస్ చిత్రాలు అమ్మాయిలు చేస్తే ఎలా ఉంటుందో అలాంటి చిత్రం మా 'బ్యాడ్ గాళ్స్' అని తెలిపారు.

తారాగణం: అంచల్ గౌడ, పాయల్ చెంగప్ప, రోషిణి, యష్ణ, రోహన్ సూర్య, మొయిన్

సాంకేతిక బృందం: దర్శకుడు: మున్నా ధులిపూడి, బ్యానర్స్: ప్రశ్విత ఎంటర్‌టైన్‌మెంట్, నీలి నీలి ఆకాశం క్రియేషన్స్, ఎన్‌వీఎల్ క్రియేషన్స్,

నిర్మాతలు: శశిధర్ నల్లా, ఎమ్మాడి సోమ నర్సయ్య, రామిశెట్టి రాంబాబు, రావుల రమేష్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: కె ఎమ్ కుమార్, సంగీతం: అనూప్ రూబెన్స్, లిరిక్స్: ఆస్కార్ చంద్ర బోస్, సాహిత్యం: చంద్రబోస్, సినిమాటోగ్రాఫర్: ఆర్లి గణేష్, ఎడిటర్: బొంతల నాగేశ్వరరెడ్డి

# 'నేనెవరు' టైటిల్ లోగో లాంచ్



**ఇటీవల కాలంలో** చాలా సెలెక్టివ్‌గా సినిమాలు చేస్తున్న నటకిరీటి డా: రాజేంద్ర ప్రసాద్, 'నువ్వేకావాలి, ప్రేమించు' వంటి సూపర్ హిట్ ఫిల్మ్స్ ఫేమ్ సాయికిరణ్, జోగిని శ్యామల ముఖ్యపాత్రల్లో యువ ప్రతిభాశాలి చిరంజీవి తన్నీరు దర్శకత్వంలో తెరకెక్కుతున్న సందేశభరిత వినోదాత్మక చిత్రం 'నేనెవరు?' జై చిరంజీవ మూవీ మేకర్స్ పతాకంపై సరికొండ మల్లిఖార్జున్ సమర్పణలో అండేకర్ జగదీష్ బాబు సకినాన భూలక్ష్మి ్మ సంయుక్తంగా నిర్మించిన ఈ చిత్రంతో వైజాగ్ సత్యానంద్ శిష్యులు అభిలాష్, సాయిచెర్రి హీరోలుగా పరిచయమవుతున్నారు. దీపిక, సోనాక్షి , జబర్దస్త్ రాజమౌళి.... ఇతర పాత్రల్లో నటించిన ఈ చిత్రం షూటింగ్ ముగించుకుని, ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది!! త్వరలో విడుదల తేది ప్రకటించుకోనున్న ఈ చిత్రం టైటిల్ లోగోను తెలుగు నిర్మాతల మండలి అధ్యక్షులు ప్రముఖ నిర్మాత కె.ఎల్.దామోదర్ ప్రసాద్, ప్రముఖ దర్శకులు రేలంగి నరసింహారావు, వి.సముద్ర ఆవిష్కరించి చిత్ర యూనిట్ కి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ లోని, తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ప్రివ్యూ థియేటర్‌లో జరిగిన ఈ వేడుకలో చిత్రబృందం పాల్గొని, ఈ సినిమా తామందరికీ పేరు తెచ్చిపెడుతుందని పేర్కొన్నారు! ఈ చిత్రానికి పి.ఆర్.ఒ: ధీరజ్ అప్పాజీ, మాటలు: శ్రీనివాస్, పాటలు: ఎస్.ఎస్.వీరు, మ్యూజిక్: చిన్నికృష్ణ, ఎడిటర్: నందమూరి హరి తారకరామారావు, సినిమాటోగ్రఫీ: నాయుడు ప్రసాద్ కొల్లి, సమర్పణ: సరికొండ మల్లిఖార్జున్, నిర్మాతలు: అండేకర్ జగదీష్ బాబు సకినాన భూలక్ష్మి ్మ, రచన దర్శకత్వం: చిరంజీవి తన్నీరు!!

## మహిళల ఛాంపియన్‌షిప్
# తొలి మ్యాచ్‌లో విజయం



**న్యూఢిల్లీ:** శాఫ్ అండర్ 17, మహిళల ఛాంపియన్‌షిప్ 2025లో ప్రారంభ మ్యాచ్‌లో భారత్ నేపాల్‌ను ఓడించింది. భూటాన్‌లోని థింపులోని చాంగ్లిమితాంగ్ స్టేడియంలో బుధవారం జరిగిన ఈ ఛాంపియన్‌షిప్‌లో భారత మహిళల జట్టు నేపాల్‌పై 7-0 తేడాతో విజయం సాధించి అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చింది. భారత్ తరఫున అబిస్టా బస్నెట్ (16, 41), నీరా చాను లాంగ్‌జామ్ (25, 56), అనుష్క కుమారి (33, 62), జులన్ నోంగ్‌మైథెమ్ (45+1) గోల్స్ చేశారు. యువ టైగ్రెస్‌లు మొదటి అర్ధభాగాన్ని 5-0 ఆధిక్యంతో ముగించాయి. 16వ నిమిషంలో అభిస్తా బాస్నెట్ గోల్ చేయడం మ్యాచ్‌కు ఊపునిచ్చింది. కాగా 2023లో జరిగిన మ్యాచ్‌లో భారత్ నేపాల్‌ను 4-1 తేడాతో ఓడించింది. తాజా విజయం నేపాల్‌పై భారత్ అజేయ పరంపరను కొనసాగించింది. ఇక ఈ టోర్నమెంట్ ఫార్మాట్‌లో నాలుగు జట్లు భారతదేశం, నేపాల్, బంగ్లాదేశ్, ఆతిథ్య భూటాన్ డబుల్ రౌండ్‌రాబిన్ లీగ్‌లో ఒకదానితో ఒకటి ఆడతాయి. ఇది ఏడవ టోర్నమెంట్. ప్రతి జట్టు ఆరు మ్యాచ్‌లు ఆడుతుంది. ఈ నెల 31న జరిగే చివరి మ్యాచ్ తర్వాత పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచిన జట్టు ఛాంపియన్‌గా నిలుస్తుంది. భారత్ ఈ నెల 22న బంగ్లాదేశ్‌తో తలపడనుంది.

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో
# సురుచి, సౌరభ్ జోడీకి కాంస్యం



**న్యూఢిల్లీ:** ఆసియా షూటింగ్ ఛాంపియన్‌షిప్-2025లో ఎయిర్ పిస్టల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత జంట సురుచి సింగ్ మరియు సౌరభ్ చౌదరి కాంస్య పతకాన్ని గెలుచుకున్నారు. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో బుధవారం జరిగిన ఎయిర్ పిస్టల్ మిక్సెడ్ ఈవెంట్‌లో ఈ జంట 4 పాయింట్ల లోటు నుండి పుంజుకుని సత్తా చాటింది. మొదటి కాంస్య పతక మ్యాచ్‌లో చైనీస్ తైపీ జోడీ హెంగ్ యులియు మరియు హ్సియాంగ్ చెన్‌హ్సూహాలను 17-9 స్కోరుతో ఓడించింది. అర్హత రౌండ్‌లో, భారత జంట మొత్తం 578 (20+)తో 5వ స్థానంలో నిలిచింది. ఇందులో సురుచి 292తో టాప్ స్కోరర్‌గా నిలవగా, సౌరభ్ 286తో వెనుకబడి ఉన్నాడు. ఇక రెండో భారత జంట పాలక్ గులియా మరియు ఆదిత్య మల్రా పతక పోరులో పాల్గొనలేకపోయారు. అర్హత రౌండ్‌లో మొత్తం 575 (20+) పాయింట్లతో 10వ స్థానంలో నిలిచారు. కాగా సీనియర్ పోటీలో ఇది భారతదేశానికి నాల్గవ పతకం, 1 రజతం మరియు 3 కాంస్య పతకాలు సాధించింది. జూనియర్ ఎయిర్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో, భారత జంట వంశిక చౌదరి మరియు జోనాథన్ గవిట్ మొత్తం 578 (18+) పాయింట్లతో బంగారు పతక పోరులో తమ స్థానాన్ని బుక్ చేసుకున్నారు.




## యూరప్ స్మాష్‌లో క్వార్టర్ ఫైనల్స్‌కు
# మనుష్, దియా జోడీ
### శ్రీజ నిష్క్రమణ

**న్యూఢిల్లీ:** యూరప్ స్మాష్-2025లో భారత్ మిక్స్‌డ్ జోడీ మనుష్-దియా క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకోగా, మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణి, తెలంగాణకు చెందిన ఆకుల శ్రీజ టోర్నీ నుండి నిష్క్రమించింది. అలాగే మహిళల డబుల్స్‌లో దియా చిటాలే-యశస్విని ఘోర్పడే ద్వయం రెండో రౌండ్‌కు చేరుకున్నారు. స్వీడన్‌లోని మాల్మో అరీనాలో బుధవారం జరిగిన ఈవెంట్‌లో ఆరో సీడ్, భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్ షా-దియా చిటాలే క్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు.

ఈ జంట బలమైన సింగపూర్ జంట యూ ఎన్ కోయెన్ పాంగ్-జెంగ్ జియాన్‌లను 11-8, 11-7, 8-11, 12-10 తేడాతో నాలుగు గేమ్‌లలో ఓడించి, ఈ ఏడాది మూడవ డబ్ల్యూటిటి గ్రాండ్ స్మాష్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. తదుపరి ఈ నెల 21వ తేదీన జరిగే క్వార్టర్ ఫైనల్స్‌లో రొమేనియన్ ద్వయం ఎడ్వర్డ్ ఐయోనెస్కు-బెర్నాడెట్ స్జోక్స్‌తో తలపడనున్నారు. మరోవైపు, మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారిణి ఆకుల శ్రీజ రెండో రౌండ్‌లో ఏడో సీడ్ జు యులింగ్ (మకావో) చేతిలో 9-11, 8-11, 11-6, 2-11 తేడాతో ఓడిపోవడంతో ముగిసింది. ఇక మహిళల డబుల్స్ విభాగంలో దియా చిటాలే-యశస్విని ఘోడ్పాడేతో కలిసి తొలి రౌండ్ విజయాన్ని సాధించి, ఈజిప్టు ద్వయం హనా గోడా-దినా మెష్రెఫ్‌లను ఓడించింది. ఈ జంట 11-6, 11-7, 11-5 తేడాతో వరుస గేమ్‌ల విజయం సాధించి 16వ రౌండ్‌కు చేరుకుంది.

## అసియా కప్ టీంలో..
# బ్యాడ్‌లక్ హీరోస్
### ఒక్క మ్యాచ్‌కూ నో ఛాన్స్.. భారత్ జట్టులో స్టాండ్‌బై ఆటగాళ్లు



**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025లో పాల్గొనేందుకు భారత క్రికెట్ నియంత్రణ మండలి తన 15 మంది సభ్యుల జట్టును ప్రకటించింది. ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన భారత్ జట్టులో అనుభవంతో పాటు, ఇప్పటి వరకూ ఈ టోర్నీలో బెర్త్ దక్కించుకోని యువకులకూ గొప్ప మిశ్రమంగా మారింది. ఈ జట్టును నడిపించే బాధ్యత సూర్యకుమార్ యాదవ్ చేతుల్లో ఉంటుంది. అతను కొంతకాలంగా ఈ ఫార్మాట్‌లో టీమ్ ఇండియాకు నాయకత్వం వహిస్తున్నాడు. అదే సమయంలో, శుభ్‌మాన్ గిల్ కూడా టీ20 జట్టులోకి తిరిగి వచ్చాడు. అతను వైస్ కెప్టెన్ బాధ్యతను కూడా వ్యవహరిస్తాడు. దీంతో పాటు, ఈ టోర్నమెంట్‌లో ఒక్క మ్యాచ్ కూడా ఆడలేని ఐదుగురు ఆటగాళ్లను కూడా బీసీసీఐ సెలక్టర్లు ఎంపిక చేశారు. 15 మంది సభ్యుల జట్టుతో పాటు, ఐదుగురు ఆటగాళ్లను స్టాండ్‌బైగా బీసీసీఐ ఎంపిక చేసింది. వీరిలో ప్రసిద్ధ్ కృష్ణ, వాషింగ్టన్ సుందర్, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్ ఉన్నారు. స్టాండ్‌బై ఆటగాళ్లను ప్రధాన జట్టులో చేర్చలేదు. కాబట్టి వారికి మ్యాచ్‌లు ఆడే అవకాశం లభించదు. అయితే, జట్టుకు అవసరమైతే, ఈ ఆటగాళ్లలో ఎవరినైనా ప్రధాన జట్టులోకి తీసుకోవచ్చు. అప్పుడు వారు ప్లేయింగ్ 11లో కూడా భాగం కావొచ్చు. స్టాండ్‌బై ఆటగాళ్ళు నేరుగా టోర్నమెంట్‌లో పాల్గొనరు. కానీ, వారు జట్టుకు బలమైన బ్యాకప్‌గా ఉంటారు.

ప్రధాన జట్టులోని ఒక ఆటగాడు గాయం లేదా ఇతర కారణాల వల్ల టోర్నమెంట్‌కు దూరంగా ఉంటే, ఈ స్టాండ్‌బై ఆటగాళ్లకు అవకాశం లభిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో, అవసరమైతే జట్టుకు మ్యాచ్ విన్నర్లుగా నిరూపించగల ఆ ఐదుగురు ఆటగాళ్లను బిసిసిఐ స్టాండ్ బైలో ఉంచింది. ప్రసిద్ధ్ కృష్ణ తన ఫాస్ట్ బౌలింగ్‌తో, వాషింగ్టన్ సుందర్ తన ఆల్ రౌండ్ సామర్థ్యంతో, రియాన్ పరాగ్, యశస్వి జైస్వాల్ తమదూకుడు బ్యాటింగ్‌తో, ధ్రువ్‌జురెల్ తన వికెట్ కీపింగ్, బ్యాటింగ్‌తో ఎప్పుడైనా జట్టులో చేరడానికి సిద్ధంగా ఉంటారు.



## తొలి వన్డేలో
# దక్షిణాఫ్రికా విజయం
### 98 రన్స్ తేడాతో ఆస్ట్రేలియా చిత్తు

**న్యూఢిల్లీ:** తొలి వన్డేలో ఆస్ట్రేలియాపై దక్షిణాఫ్రికా విజయం సాధించింది. కైర్న్స్‌లో వన్డే ఇంటర్నేషనల్ సిరీస్ తొలి మ్యాచ్‌ను 98 పరుగుల తేడాతో కైవసం చేసుకుంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన దక్షిణాఫ్రికా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 296 పరుగులు చేసింది. మార్క్‌రమ్ (81 బంతుల్లో 82, 9 ఫోర్లు) టాప్ స్కోరర్ కాగా, కెప్టెన్ తెంబా బవుమా (74 బంతుల్లో 65, 5 ఫోర్లు), మాథ్యూ బ్రీజ్కే (56 బంతుల్లో 57, 7 ఫోర్లు, 1 సిక్స్) అర్ధ శతకాలు సాధించారు. రికెల్టన్ (33, 3 ఫోర్లు), ముల్డర్ (26 బంతుల్లో 31 నాటౌట్, 2 ఫక్షర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ఆస్ట్రేలియా బౌలర్లలో ట్రావిస్ హెడ్ 9 ఓవర్లు వేసి 57 పరుగులిచ్చి 4 వికెట్లు తీశాడు. అనంతరం లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియా తడబడింది. కేశవ్ మహరాజ్ 5 వికెట్లుతో చెలరేగి ఆస్ట్రేలియా బ్యాటింగ్ ఆర్డర్‌ను కుదేల్ చేశాడు. దీంతో 40.5 ఓవర్లలో 198 పరుగులకే ఆలౌట్ అయింది. కెప్టెన్ మిచెల్ మార్ష్ (96 బంతుల్లో 88, 10 ఫోర్లు) మినహా టాపార్డర్ విఫలమైంది. లబుషేన్ (1), కామెరూన్ గ్రీన్ (3), జోష్ ఇన్‌గ్లీస్ (5), అలెక్స్ కేరీ (0), అరోన్ హార్డీ (4) సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు.

తొలి వికెట్‌కు హెడ్ (24 బంతుల్లో 27, 6 ఫోర్లు)తో కలిసి 60 పరుగులు జోడించిన మార్ష్ ఏడో వికెట్‌కు డ్వార్షుయ్ (52 బంతుల్లో 33, 3 ఫోర్లు) తో కలిసి 71 పరుగులు జోడించాడు. దక్షిణాఫ్రికా బౌలర్ కేశవ్ మహరాజ్ లబుషేన్ (1)తో పాటు, కామెరాన్ గ్రీన్ (3), జోష్ ఇంగ్లిస్ (5), అలెక్స్ క్యారీ (0) రూపంలో నలుగురు కీలక బ్యాటర్లను ఔట్ చేశాడు.

## వాణిజ్యం



# స్వల్ప నష్టాల్లో సూచీలు, సెన్సెక్స్‌లు

**హైదరాబాద్,ఆగస్టు20, ప్రభాతవార్త:** అంతర్జాతీయ సంకేతాలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లు బుధవారం నష్టాల్లో ట్రేడింగ్‌ను మొదలుపెట్టాయి. ఉదయం వేళల్లోనే సెన్సెక్స్ 108పాయింట్లు నష్టపోయి 81,536, నిఫ్టీ 33పాయింట్లు కుంగి 24,947వద్ద కొనసాగుతున్నాయి. అయితే గెలాక్సీ సర్ఫాక్ట, పిఎస్ గాడ్గిల్ జ్యువెలర్స్, మాక్స్ఎస్టేట్, లాయిడ్స్ మెటల్స్ లాభాల్లో ఉండగా..నజరా టెక్నాలజీస్, డెల్టాకార్ప్, సిఎస్‌బి బ్యాంక్, పవర్ మైక్ ప్రాజెక్ట్స్ నష్టాల్లో ఉన్నాయి. నాలుగు రోజులుగా సూచీలు భారీగా పెరగడంతో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపారు. ఈ క్రమంలో రూపాయి మారకం విలువ భారీగా పతనమై ట్రేడింగ్‌ను ప్రారంభించింది. నిన్నటితో రూ.86.95తో పోలిస్తే 21పైసలు తగ్గి రూ.87.16వద్ద ఉంది. ఇక ఆసియాలో ఫసిఫిక్ మార్కెట్ ప్రధాన సూచీలు ఆస్ట్రేలియా ఎసిఎక్స్200, న్యూజిలాండ్ ఎస్‌జెడ్ఎక్స్ 50 మినహా మిగిలిన ప్రధాన సూచీలన్ని కుంగాయి. చైనాకు చెందిన షాంఘై, జపాన్, నిక్కీ, హాంకాంగ్, హెచ్ఎస్ఐ, దక్షిణ కొరియా కోస్పి, తైవాన్ సూచీలు పతనమయ్యాయి.

## ఎగుమతుల్లో సత్తాచాటుతున్న
# తెలుగు రాష్ట్రాలు



**హైదరాబాద్,ఆగస్టు20, ప్రభాతవార్త:** కొంత కాలంగా ఎగుమతుల్లో తెలుగు రాష్ట్రాలు గణనీయమైన వృద్ధిని నమోదు చేస్తున్నాయి. గతంలో ఎక్కువగా ధాన్యం, ఎలక్ట్రానిక్స్, ఔషధాల ఎగుమతుల్లో ముందుండగా ఇటీవలి కాలంలో ఇంజినీరింగ్ ప్రొడక్ట్స్ ఉత్పత్తిలో ముందు వరుసలో ఉంటున్నాయి. ఇప్పుడు ఏపీ, తెలంగాణ వరుసగా 6,7 స్థానాల్లో నిలవగా.. త్వరలో టాప్ 5 లో చోటు దక్కించుకునే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎగుమతుల్లో సత్తా చాటుతున్నాయి. కొంత కాలంగా చూస్తే ఆసక్తికర వృద్ధిని కనబరుస్తున్నాయని చెప్పొచ్చు. ఇక్కడ ప్రతి సంవత్సరం ఎగుమతులు పెరగడమే కాకుండా.. ఎగుమతుల శ్రేణి కూడా విస్తరిస్తూ వస్తోంది. ఇంకా తెలుగు రాష్ట్రాల నుంచి చాలా ఏళ్లగా ఎక్కువగా ఎగుమతి అవుతున్నటువంటి వస్తువుల జాబితాలో వ్యవసాయ ఉత్పత్తుల్లో ముందుంటూ వచ్చాయి. ఇప్పుడు మాత్రం పరిస్థితి మారుతోంది. దానిని దాటేసి ఇంజినీరింగ్ ప్రొడక్ట్స్ ఎక్కువగా ఎగుమతి అవుతున్నాయి. దీనికి తోడు ఫార్మా ప్రొడక్ట్స్ (ఔషధాలు), కెమికల్స్, ఎలక్ట్రానిక్స్ వంటి ఎగుమతులు కూడా ఎగబాకుతూనే ఉన్నాయి. ఇటీవలి పరిస్థితుల్ని గమనిస్తే ఇంజనీరింగ్ ప్రొడక్ట్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు సాధిస్తున్న ప్రగతి దేశానికే ఆదర్శంగా ఉంది. రాబోయే రోజుల్లో ఈ ఉత్పత్తులకు సంబంధించి ఇంకా మెరుగైన రికార్డులు నమోదవుతాయని, అందుకు తగిన పరిస్థితులు ఇక్కడ ఉన్నట్లు పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం (2024-25) అత్యధికంగా ఎగుమతులు సాధించిన రాష్ట్రాల లిస్టులో ఆంధ్రప్రదేశ్ 6వ స్థానంలో ఉండగా తెలంగాణ ఏడవ స్థానంలో నిలిచింది. త్వరలోనే ఈ రెండు రాష్ట్రాలు టాప్5లోకి వచ్చే అవకాశం ఉందని కూడా అంచనా వేస్తున్నారు. మన దేశంలోనే తెలంగాణ రాష్ట్రం.. అంతరిక్ష, రక్షణ రంగ పరిజ్ఞానానికి వెన్నెముకగా నిలుస్తోందనే మాట వినిపిస్తోంది. రక్షణ ఉత్పత్తుల తయారీకి హైదరాబాద్ మూలకేంద్రంగా ఉంది. మిధాని, బీడీఎల్, డీఆర్‌డీఎల్ వంటి సంస్థలు ఉండటమే కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా ఎన్నో సంస్థలు కీలక రక్షణ ఉత్పత్తుల్ని భారత సైన్యానికి అందిస్తున్నాయి. ఇంకా పెద్ద ఎత్తున విదేశాలకు ఎగుమతి కూడా చేపట్టాయి.

## ఏంజెల్ వన్ అసెట్ మేనేజ్‌మెంట్
# 'గోల్డ్‌పథకాలు

**హైదరాబాద్,ఆగస్టు20, ప్రభాతవార్త:** ఏంజెల్ వన్ అసెట్ మేనేజ్మెంట్ కంపెనీ రెండు సరికొత్త కొత్త గోల్డ్ పథకాలను ప్రారంభించింది. గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్‌తో ఏర్పాటు చేసినట్లు ఎంఎంసి వెల్లడించింది. పథకాల సబ్‌స్క్రిప్షన్స్ బుధవారం మొదలైనట్లు వివరించింది. ఇందులో కనీస సిప్ పెట్టుబడి రూ. 250 ఉండగా, లాంగ్ సిప్ పెట్టుబడి రూ. 1000గా ఉంది. బంగారం ఆధారితంగా రిటర్న్లు అందించేలా గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్స్ తీసుకొచ్చింది. అవే ఏంజెల్ వన్ గోల్డ్ ఈటీఎఫ్ ( ఏంజెల్ వన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ ఉన్నాయి. దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలను ట్రాక్ చేస్తూ రిటర్న్లు అందించేలా ఈ ఫండ్స్ తీసుకొచ్చినట్లు ఏజెంల్ వన్ తెలిపింది. ధరల్లో పారదర్శకత, సులభంగా పెట్టుబడి పెట్టే అవకాశాన్ని తమ ఇన్వెస్టర్లకు కల్పిస్తున్నట్లు



వెల్లడించింది. సబ్‌స్క్రిప్షన్స్ సెప్టెంబర్ 3, 2025 వరకు కొనసాగుతుంది. ఎన్ఎఫ్ఓ ముగిసిన తర్వాత సైతం ఇదే పెట్టుబడితో యూనిట్లు కొనుగోలు చేయవచ్చని తెలిపింది. అలాగే డిమ్యాట్ అకౌంట్ లేకున్నప్పటికీ బంగారంపై పెట్టుబడులు పెట్టే అవకాశాన్ని ఈ ఫండ్స్ కల్పిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే ఇందులో సిస్టమెటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ పెట్టుబడి ఉంటుంది. బంగారం ధరలు భారీగా పెరుగుతున్న క్రమంలో ఆయా లాభాలను అందుకునేలా ఈ రెండు ఫండ్స్ అవకాశం కల్పిస్తున్నారు. స్కీమ్‌లో ఎన్ఎస్ఈలో లిస్ట్ అవుతుంది. 99.5 శాతం ప్యూర్ గోల్డ్ ప్రకారం ట్రేడింగ్ నిర్వహిస్తుంది. దీంతో మేకింగ్ ఛార్జ్, స్టోరేజ్ రిస్క్ ఉండదని తెలిపింది. అలాగే ఏంజెల్ వన్ గోల్డ్ ఈటీఎఫ్ ఫండ్ ఆఫ్ ఫండ్ సిప్ పెట్టుబడి రోజుకు రూ.250, వారానికి, 15 రోజులకు, నెల రోజులకు రూ.500గా నిర్ణయించగా మూడు నెలలకు ఒకసారి రూ. 1500గా నిర్ణయించినట్లు ఏఎంసీ తెలిపింది.




# ఇన్ఫోసిస్ ఉద్యోగులకు 80% బోనస్ పెంపు

**హైదరాబాద్,ఆగస్టు20, ప్రభాతవార్త:** ప్రముఖ ఐటి కంపెనీ ఇన్ఫోసిస్ ఉద్యోగులకు భారీ వేతనాలు పెంచింది. ఏప్రిల్, మే, జూన్ త్రైమాసికానికి పనితీరు ఆధారిత బోనస్‌లను ప్రకటించింది. అర్హులైన ఉద్యోగులకు సగటున 80శాతం చొప్పున చెల్లించనుంది. ఆగస్టు నెల వేతనంతో మొత్తం ఇవ్వన్నుట్లు సంస్థ వెల్లడించింది. ఇందుకై ఇంటర్నల్‌గా మెస్సేజ్‌లను పంపిస్తుంది. అయితే క్యూ1లో మెరుగైన పనితీరు నేపథ్యంలో కంపెనీ ఈ స్థాయిలో బోనస్‌లను ప్రకటించడం విశేషం. పనితీరు ఆధారంగా చెల్లింపులు లెవల్ పీఎల్4 ఉద్యోగుల్లో అత్యుత్తమ పనితీరు కనబరిచిన వారికి అత్యధికంగా 89శాతం బోనస్ చెల్లిస్తారు. అంచనాలు అందుకున్న ఉద్యోగులకు 80శాతం చొప్పున చెల్లింపులు చేయనున్నారు. అలాగే లెవల్, పిఎల్5, లెవల్ పిఎల్6 ఉద్యోగులకు 78-87శాతం, 75-85 శాతం చొప్పున చెల్లిస్తారు. పీఎల్4, పిఎల్5, పిఎల్6 కేటగిరిల్లో దృష్టిసారించాల్సిన ఉద్యోగులకు కూడా 80 శాతం, 75, 70, శాతాల చొప్పున బోనస్ ఇవ్వనున్నట్లు ఇంటర్నల్ మెమోలో ఇన్ఫోసిస్ తెలిపింది.

వ్యక్తిగత బోనస్ లెటర్లను ఉద్యోగుల ఇ-డాకెట్స్‌లో అప్‌లోడ్ చేస్తామని వివరించిదంది. అయితే జులై 23న వెలువరించిన త్రైమాసిక ఫలితాల్లో సంస్థ అంచనాలను మించి రాణించింది. గతేడాదితో పోలిస్తే కంపెనీ నికర లాభం 8.7శాతం వృద్ధి చెంది రూ.6921 కోట్లుగా నమోదైంది. ఆదాయం సైతం 7.5శాతం వృద్ధితో రూ.42,279 కోట్లుగా పేర్కొంది. రెండు మెట్రిక్స్‌లోనూ అంచనాలను మించిన పనితీరు కంపెనీ సాధించింది.

## టిసిఎస్‌లో లేఆఫ్‌లపై
# ఆందోళనలు!

**హైదరాబాద్,ఆగస్టు20, ప్రభాతవార్త:** ప్రముఖ ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్‌లో తలపెట్టిన లేఆఫ్‌లను యూనియన్ ఆఫ్ ఐటీ, ఐటీఈఎస్ ఎంప్లాయిస్ (యునైట్) తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. లేఆఫ్‌ల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, ప్రభుత్వం జోక్యం చేసుకోవాలని కోరుతుంది. అయితే లేఆఫ్‌ల కారణంగా దాదాపు 30వేల మందిపై ప్రభావం పడుతుందని యూనియన్ ఆరోపించగా టిసిఎస్ స్పందించింది. కేవలం 12వేలమంది



ఉద్యోగులను తొలగించాలన్న నిర్ణయానికి వ్యతిరేకంగా చెన్నైలో ఆందోళన చేపట్టారు. టిసిఎస్ సీనియర్, మేనేజర్‌స్థాయి ఉద్యోగులను తొలగిస్తుందని, దీంతో సుమారు 30వేల నుంచి 40వేల మందిపై ప్రభావం ఉంటుందని యునైట్ సభ్యురాలు జనని ఆవేదన వ్యక్తం చేశారు. అనుభవజ్ఞులైన స్థానంలో కొత్త వాళ్లను 80 నుంచి 85శాతం తక్కువ జీతానికి నియమించుకుంటుందని యునైట్ ఆరోపిస్తుంది. ఉద్యోగులను తొలగించే బదులు వారి నైపుణ్యాలను పెంచాలని డిమాండ్ చేసింది. రూ.2.55లక్షల కోట్ల ఆదాయం కలిగిన కంపెనీ లాభార్జన కోసం ఉద్యోగులను తొలగించడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేసింది. 30వేల మందిని తొలగిస్తున్నామనే ఆరోపణలను టిసిఎస్ ఖండించింది. ముందస్తుగా చెప్పినట్లు కేవలం 2శాతమే దాదాపు 12వేలమందిని తొలగించనున్నట్లు పేర్కొంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.